
# తెలంగాణ పదకోశం

డా॥ నలిమెల భాస్కర్



# తెలంగాణ పదకోశం

డా॥ నలిమెల భాస్కర్

తెలంగాణ రచయితల వేదిక

**తెలంగాణ పదకోశం**

**డా॥ నలిమెల భాస్కర్**


ప్రచురణ : తెలంగాణ రచయితల వేదిక.

ప్రథమ ముద్రణ : జూలై, 2003

ద్వితీయ ముద్రణ : నవంబర్, 2010

ప్రతులకు : రాష్ట్రంలోని అన్ని పెద్ద పుస్తకాల షాపుల్లో

**జూలూరు గౌరీశంకర్**
జర్నలిస్ట్, సంపాదకుడు,
1-8-702/33/20ఎ
పద్మాకాలనీ, నల్లకుంట,
హైదరాబాద్-500 044

వెల : **రూ. 90/-**

కంపోజింగ్ & లే అవుట్ : ఫాంట్‌లైన్ గ్రాఫిక్స్
బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్ - 44
ఫోన్ : 2760000

ముద్రణ : కర్షక్ ఆర్ట్ ప్రింటర్స్
(మల్టీకలర్ ప్రింటర్స్ & డిజైనర్స్)
విద్యానగర్, హైదరాబాద్-44.
ఫోన్ : 040-27618261



C.7155
494.82703
92720

**ఆచార్య రవ్వా శ్రీహరి**
మాజీ ఉపాధ్యక్షులు
ద్రావిడ విశ్వవిద్యాలయం
కుప్పం.

# అభినందనం

ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని ప్రాంతాల ప్రజలు మాట్లాడేది తెలుగు భాషే ఐనా అది అంతటా ఒకేరూపంలో వినిపించదు. ప్రజల వ్యవహారంలో, ఒకే భాషలోని పదాల్లోనూ, ఉచ్చారణంలోనూ, పదాల అర్థాల్లోనూ, ప్రత్యయాల్లోనూ తేడాలు ఉంటాయి. ఒకే భాషకు చెందిన ఈ భేదాలను మాండలికాలు అని అంటారు. ప్రాంతాన్ని బట్టి, వృత్తిని బట్టి, విద్యార్హతలను బట్టి, వేరు వేరు ప్రాంత భేదాన్ని బట్టి ఏర్పడిన మాండలికాలున్నట్లుగ భగవత్పతంజలి మహాభాష్యంలోని ఈ క్రింది వాక్యం తెలియజేస్తుంది.

శవతిర్గతికర్మా కంబోజేష్వవ భాషితో భవతి, వికారమేవైనమార్యాభాషంతే శవ ఇతి (గత్యర్థకమైన 'శవ' ధాతువుకు ఆ అర్థంలో కంబోజదేశంలోనే వ్యవహారం. ఆర్యులు మాత్రం దీనిని గత్యర్థంలో వాడక 'శవము' అనే అర్థంలోనే వాడుతారు)

వృత్తి పదపరిశీలన ఆధారంగా ఆచార్య భద్రిరాజు కృష్ణమూర్తిగారు తెలుగుదేశాన్ని నాలుగు భాషా మాండలికాలుగా విభజించవచ్చునని నిరూపించినారు. అవి 1. పూర్వమండలం (శ్రీకాకుళం, విశాఖపట్టణం జిల్లాలు), 2. దక్షిణ మండలం (రాయలసీమ, నెల్లూరు, ప్రకాశం జిల్లాలు), 3. ఉత్తర మండలం (తెలంగాణా – మహబూబ్‌నగర్, ఖమ్మం జిల్లాల్లో కోస్తా– రాయలసీమలను ఆనుకున్న తాలుకాలు ఆయా భాషా మండలాల్లో కలుస్తాయి) 4. మధ్య మండలం (ఉభయ గోదావరులు, కృష్ణా, గుంటూరు జిల్లాలు)

ఈ విభజన ప్రకారం తెలంగాణా ప్రాంతం ఒక ప్రత్యేకమైన భాషా మండలంగా భావింప బడుతుంది.

ప్రస్తుతం డా నలిమెల భాస్కర్ గారు తెలంగాణా ప్రాంతంలోని ప్రజల వ్యవహారంలో ఉండే మాండలిక పదాలను, పదబంధాలను ఒక కోశంగా కూర్చి మనకందిస్తున్నారు. ప్రాచీన నిఘంటుకారులు ప్రధానంగా లిఖిత వాఙ్మయంలోని పదజాలాన్ని మాత్రమే నిఘంటువుల్లోకి చేర్చడానికి ప్రయత్నించినారు కానీ మాండలికాలను గానీ,

జనవ్యవహారంలోని పదాలను గానీ నిఘంటువుల్లో చేర్చడం కనిపించదు. దీనివల్ల జన వ్యవహారంలోని అనేక పదాల స్వరూపంకానీ, వాటి అర్థాలు కానీ జిజ్ఞాసువులకు తెలియడానికి అవకాశం లేదు. నలిమెల భాస్కర్ గారి ఈ తెలంగాణా పద కోశం వంటి నిఘంటువులు ఈ లోపాన్ని తీరుస్తాయనడంలో సందేహం లేదు.

డా॥ నలిమెల భాస్కర్ గారు బహుభాషావేత్తలు, బహుగ్రంథకర్తలు. అనువాద ప్రక్రియలో మంచి అనుభవం సంపాదించినవారు. ప్రస్తుతం నిఘంటు నిర్మాణ ప్రక్రియను కూడా చేపట్టినందుకు వారిని అభినందిస్తున్నాను. అనేక కారణాల వల్ల తెలంగాణ ప్రజలే తమ తెలుగుభాషా వ్యవహారాన్ని, విలక్షణతను, విశిష్టతను మరచిపోతున్న సందర్భంలో తెలంగాణంలోని పదాలను, పదబంధాలను సేకరించి 'తెలంగాణ పదకోశాన్ని' ప్రచురించి నందుకు వారిని అభినందిస్తూ తెలంగాణా ప్రాంతపు మాండలికభాషా విషయంలో తమ కృషిని కొనసాగిస్తారని ఆశిస్తున్నాను.

రవ్వా శ్రీహరి

# కడుపు లోని మాట

అది 2001 వ సంవత్సరం. అక్టోబర్ నెల. బహుశా రెండో వారం అనుకుంటాను. సిద్ధిపేటలో మంజీర రచయితల సంఘం సభలు జరుగుతున్నాయి. అవి పదిహేనవ వార్షికోత్సవాలు. రెండు రోజుల సభలు. రెండో రోజు సమావేశం తెలంగాణ సంస్కృతీ సాహిత్యాలకు సంబంధించినది. మిత్రుడు నందిని సిధారెడ్డి నన్ను తెలంగాణ భాష గురించి మాట్లాడవలసిందిగా పిలిచాడు నేను కాజీపేట నుండి సిద్ధిపేటకు వెళ్ళే ప్రయాణ సన్నాహాల్లో వున్నాను ఇంతలో మా ఆవిడ సావిత్రి *"పిలిచేటోడు మంచిగనే పిలిచిండు. పొయేటోనివి మంచిగనే పోతున్నవ్. ఇంతకు నీకు తెలంగాణ భాషొత్తదా?"* అంది అంతే! నా ఉత్సాహం క్షణాల్లో నీరు గారి పోయింది పదునాల్గు భారతీయ భాషలకు సంబంధించిన పరిచయ జ్ఞానం పటాపంచలైంది. ఎంతో కొంత తెలుసు అన్న నా అహం బదాబదలైంది. "అదేంటమ్మా? అట్లా మాట్లాడుతున్నావు? నాకు తెలంగాణ భాష రాదా ఏంటి?" అని జవాబయితే యిచ్చాను గానీ నా మనస్సు మనస్సులో లేకుండా పోయింది. ఏమైతేనేం కాజీపేటలో బస్సు ఎక్కింది మొదలు సిద్ధిపేటలో దిగేంతవరకు దాదాపు నాలుగు గంటల ప్రయాణం నన్ను నేను తవ్వుకోవడానికి సరిపోయింది. నేనెవరిని? నా జన్మభూమి ఏది? నా మాతృభాష ఏమిటి? నేను పుట్టి పెరిగిన ఊళ్ళో మాట్లాడిన భాష, ఊపిరి తీసుకున్న శ్వాసలేవి? నా బాల్యంలో నేను నా మిత్రులతో ముచ్చటించిన మాటలేవి? అన్నీ ఏమై పోయినై? నా భాషకు నేనే ఎంతగా పరాయివాణ్ణయ్యాను? జన్మనిచ్చిన తల్లితో సంభాషించి, కడుపు గట్టుకుని సాది సంరక్షించిన తండ్రితో ముచ్చటించి, కుటుంబ సభ్యులతో మాట్లాడి, మిత్రబృందంతో అలవోకగా సల్లాపించిన నా సమస్త పదజాలం ఎక్కడ మరుగున పడింది? తొక్కు పలుకుల నుండి, నాకు ఊహ తెలిసిన నాటి నుండి నాలో ఒక అవిభాజ్య అంగమైన నా మాట యివాళ నా నోటే యింతగా తత్తరపడుతూ తడబడుతున్నదెందుకు? అన్నీ ప్రశ్నలే! బస్సు ఏకాంత ధ్యాన మందిరం కదా!! ఇలా ఆలోచిస్తూనే వున్నాను. జవాబులు క్రమంగా స్పష్టమవుతున్నాయి. ప్రశ్నల మంచు నిదానంగా విచ్చిపోతున్నది. లీలగా సమాధానం గోచరిస్తున్నది.

నేనింతగా పరాయివాణ్ణి కావడం 1968-69 ల్లోనే మొదలైంది. ఆంధ్రులకు వ్యతిరేకంగా 69 ప్రాంతాల్లో తెలంగాణ ఉద్యమం ఉధృతంగా సాగుతున్న రోజులవి. అప్పుడు నేను తొమ్మిదో తరగతిలో ఉన్నాను. ఉద్యమం ఊపులో విద్యాలయాలు మూత

బడ్డాయి. కాలక్షేపం కోసం మా వూరు నారాయణపురం (ఒకప్పటి సిరిసిల్లా తాలూకాలోని ఇప్పటి ఎల్లారెడ్డిపేట మండలంలోనిది) లో వున్న చందాదారుల గ్రంథాలయాన్ని ఆశ్రయించాను. అక్కడ... వందలాది పుస్తకాలున్నాయి. శరత్, ప్రేమ్‌చంద్‌ల సాహిత్యం, కాశీమజిలీ కథలు, చందమామలు, డిటెక్టివ్ నవలలు, సాంఘిక నవలలు... యిలా ఎన్నెన్నో గ్రంథాలు. ప్రధానంగా వచన సాహిత్యం చదివాను... ఇంకేం...ఇప్పుడు మనందరికి పరిచయమున్న కోస్తాంధ్ర భాష అలవాటయింది. అప్పటినుండి అంటే నా పదమూడేళ్ళ ప్రాయం నుండి నేను 'నాది కాని భాష' లో మాట్లాడాను. అందుకే మా ఆవిడే కాదు... మా బంధువర్గంలో వరసకు బావమరిది ఒకాయన నన్ను యిప్పటికీ "నువ్వు *ఆంద్రోనివా? అట్ల మాట్లాడుతవ్*" అంటూ ఆటపట్టిస్తూనే వుంటాడు. ఇట్లా ఒకప్పటి తెలంగాణ ఉద్యమం వల్ల దొరికిన తెరపి నన్ను తెలంగాణ భాషకు దూరం చేస్తే, తెలుగు సాహిత్యంలోని యిప్పటి "స్థానీయత" నన్ను మళ్ళీ నేను కోల్పోయిన మాటకు దగ్గర చేసింది. సిద్ధిపేటలో జరిగిన సభలో ఆ రోజు ఏకధాటిగా అరగంటసేపు తెలంగాణ భాష గురించి తెలంగాణ భాషలోనే మాట్లాడాను. ఆ భాష యితర భాషలకీ, ముఖ్యంగా ఈనాటి రెండున్నర జిల్లాల భాషకీ ఏమాత్రం తీసిపోదని శాయశక్తులా నిరూపించాను.

తెలంగాణ పదాల సొగసు, మాధుర్యం, నాదం, ఆత్మ, ఆత్మీయత, సృజనాత్మకత, మౌలికత, సార్థకత, మట్టివాసనలు అన్నీ ఆవిష్కరించడానికి ఆ సభ ప్లస్ మా ఆవిడ చాలా తోడ్పడ్డారని చెప్పవచ్చును. అట్లా మొదలైన భాషకు సంబంధించిన తృష్ణ రానూ రానూ అనేక రహస్యాలను తేటతెల్లం చేయసాగింది. అప్పటివరకు పదస్వరూపం తెలియని, తెలిసినా ఆసక్తి లేని, పదాలకు సరిగా అర్థం తెలియని, అనేకానేక తెలంగాణ పదాలు, పదబంధాలు సరికొత్త జీవంతో నా కళ్ళముందు కదలనారంభించినాయి. తీగ లాగితే డొంకంతా కదిలినట్లు నా తపన ముందుకు మరింత కొనసాగింది. తెలంగాణ రచయితల వేదిక ప్రథమ మహాసభలు వరంగల్‌లో జరిగినప్పుడు మళ్లీ నేను భాష గురించి మాట్లాడ్డం, వేదిక పత్రిక "సోయి" లో తెలంగాణ భాష గురించి ఒక వ్యాసం రాయడం, నిజామాబాద్ జిల్లా మహాసభల్లో మళ్ళీ తెలంగాణ భాష గురించి మాట్లాడ్డం... ఇవన్నీ తదనంతర పరిణామాలు. ఈ క్రమంలోనే కనీసం ఐదువేల పదాలు, పదబంధాలు సేకరించి ఒక పదకోశం ప్రచురిస్తే ఎలా వుంటుందన్న ఆలోచన కలిగింది. ఇంకేం? అనువాదాలు దాదాపు ఆపేశాను. పదాదుల సేకరణ మొదలెట్టాను. అదుగో అట్లా మీ ముందున్నదే ఈ చిన్న పుస్తకం.

తెలంగాణ ప్రజలు ఎంతో అర్థవంతమైన భాష మాట్లాడుతున్నారు. ఉదాహరణకి **మేర** అన్న పదాన్ని పరిశీలించండి. ఈ పదాన్ని ఇతర ప్రాంతీయులు "దర్జీ" అంటున్నారు. అది ఉర్దూ పదం. మేరల (హద్దుల) మేరకు గుడ్డల్ని కత్తిరించి కుట్టే వ్యక్తి మేర. ఇదేమో తెలుగు పదం. తెలంగాణలో వ్యవహరించబడే **కాపోల్లు, కాపుదనపోల్లు** అనే మాటలు అసలు సిసలు తెలుగు పదాలు. పంట పండించి వాటికి **కాపు** (కాపలా) గా వుండే వాళ్ళు కాపోల్లు. దీనికి సమానార్థకంగా ఆంధ్ర ప్రాంతంలో రైతులు అంటున్నారు. రైతు ఉర్దూ పదం. మెత్తగా వుండునట్లు తలకింద పెట్టుకునేది **మెత్త** (దిండు), రోట్లో వేసి నూరినప్పుడు, తొక్కితే ఎట్లా మెత్తనవుతుందో అట్లా తయారైనది **తొక్కు** (పచ్చడి), తన్నితే, తంతే పడి వుండేది **తంతె** (మెట్టు), చల్లగా వుండేది **చల్ల** (మజ్జిగ), ఎర్రగా వుండేది **ఎర్ర** (వానపాము), వర్షాకాలంలో నీటి ప్రవాహంతో ఒర్రేది, అరిచేది కాబట్టి ఒర్రె, వాగునది, వాగేది కనుక **వాగు**, నదించేది, శబ్దించేది కనుక **నది**. ఇవన్నీ నిఖార్సైన నికాలస్ తెలుగు పదాలు. అంగాన్ని లేదా శరీరాన్ని కప్పి ఉంచేది **అంగీ** (చొక్కా), లాగుతూనే వేసుకొని లాగుతూనే తీసి పారేస్తాము కనుక **లాగు** (పంట్లాము), గుల్లగా అంటే ఖాళీగా ఉండేది **గుల్ల** (గంప), లోన బోలుగా వుంటాయి కనుక **బోలు ప్యాలాలు** (మరమరాలు), జిహ్వకు రుచి కలిగించేవి **జిమ్మలు** (చేపలు), తినేటపుడు కంచంలో ఒక అంచుకు, పక్కకు పెట్టుకున్నందువల్ల మాట్లాడే **అంచుకు వెట్టుకునుడు** (నంజుకోవడం), సున్నపురాయి, కోడిగుడ్లు, జిగురు మొ।నవి కలిగి బాగా 'దంగు' నట్లు ప్రత్యేకంగా తయారు చేయబడిన పాతకాలంనాటి **డంగ్ సున్నం**, కంకుతూ తింటాము కనుక **కంకి** (పొత్తు), చిట్టిగా, చిన్నగా వుండే **జిట్టపులి** (చిరుతపులి), గోళాకారంలో వుండే **గోలి** (మాత్ర), తడి కల్గిన భూమి **తరి** (మాగాణి), శుష్కమై ఎండిన నేల **కుష్కి** (మెట్ట), గిరుక్కున తిరిగే గిరక (గిలక), గిరకమీంచి తాడు జారి సందులో పడగా వ్యవహరించే **సందెన వడుదు**, గుడి ఆవరణలో గుండ్రంగా వుండేది **గుండం** (పుష్కరిణి), కళ్ళు బైర్లు కమ్ముతూ మన కళ్ళ ముందు చక్రం తిరిగినట్లు తిరిగే **చెక్కరచ్చుడు** (తల తిరగడం), ఉన్నట్టుండి వెలుగుపడే **బీరిపోవుడు** (ఆశ్చర్యపోవడం), గుండ్రంగా వుండే **గుండీ** (బొత్తాం), దెబ్బలు, గాయాలు మొ। వాటితో గజ్జలో దిగిన వాపుతో గగ్గోలు పడే **గగ్గోడు**, ఆకాశమ్మీది నుండి వెళ్ళే మీది మోటార్, స్టార్టు చేయగానే కుట్ కుట్ అని చప్పుడు చేసే **కుట్కుటు మోటర్**.... ఇవి సరళమైన, అర్థవంతమైన, నిరాడంబరమైన సాఫ్‌సీదా తెలుగు పదాలు.

ఇంకా చూడండి :

1. **కారడ్డం మాటలు** = (వెటకారమ్మాటలు) నిజానికివి కాలడ్డం మాటలు. కాలు అడ్డు పెట్టబడిన మాటలు. ఈ కాలు+అడ్డే మాటలే కాలొడ్డే మాటలయ్యాయి ఉదా॥ (సిరి రా మోకాలొడ్డినట్లు.....)

2. **కాపాయం** = పొదుపు ; కాపు+ఆయం = కాపాయం. ఆయం అంటే ఆదాయం. (ఆయా వ్యయాల్లో ఆయం వుంది కదా!) ఈ ఆయాన్ని కాపు చేసుకోవడం అంటే కాపాడుకుని పొదుపు చేయడమే కాపాయం.

3. **కమ్మగ కాయి పాయి చేసుకుని తినుడు** = ఇష్టమృష్టాన్నాల్లాగా అన్నపానాదులు ఆరగించడం. కాయి (ఖాద్యం) = అన్నం, ఆహారం; పాయి = (పేయం) పానీయం.

4. **అన్నం కచ్చె పెక్క ఉడుకుడు** = అన్నం ఉడికీ ఉడక్కపోవడం. కచ్చా అంటే పచ్చి. ఉడకనప్పుడు కచ్చాగానే ఉంటుంది. పెక్క (పక్క పక్కా) అంటే పక్వం. ఉడికినప్పుడు పక్వమై పక్క పెక్కగా మారుతుంది.

5. **తడలు గొట్టుడు** = ఉప్పొంగడం, తటాకాదుల్లోని అలలు గాలితో కదల్కొనడం.

6. **మన్ను దుల్లు దుల్లు అవుడు** = బాగా దున్నినందువల్ల నేల 'వదులొదులు' కావడం.

7. **కుల్లుల్లు చేసుడు** = చక్కగా తేరుకుని తేటగా వున్న ఏటి నీటిని కుదుపి కదిపి అడుగున వున్న మట్టీ బురదలకు చెందిన కుళ్ళూ, మకిలలతో మురికి చేయడం.

8. **పూస పేర్లోల్లు** = పూసలు, పేరులు (దండలు), అద్దాలు, దువ్వెండ్లు మొ॥ నవి అమ్ముకునేవాళ్ళు.

9. **పేర్నాల వెట్టుడు** = పేరులు, నామాలు పెట్టి నిందించడం.

10. **మాట తొందురు తొందురు పోవుడు** = తొందర తొందరగా మాట్లాడితే వచ్చినట్లు పక్షవాతాదుల వల్ల మాటలు తడబడడం.

11. **బూమి దామార నానుడు** = వర్షాదుల వల్ల భూమి తన దాహం ఆరేలా తడిసిపోవడం

ఏ భాషకైనా జవజీవాలు జాతీయాలూ, సామెతలే! తెలంగాణ వాసుల పలుకు పలుకులో నుడికారం వుంటుంది. జానపదత్వం తొంగి చూస్తూ వుంటుంది. మట్టివాసన గుబాళిస్తూ వుంటుంది. వీళ్లకు ఏది కొందామన్నా "**అగ్గిల చెయి పెట్టినట్లు**" ంటుంది. తమకు యిష్టం కాని వాళ్ళను చూసినప్పుడు "**పెయ్యి పొంట ముండ్లు**" వస్తయి. "**కాల్లు కడుపులు పట్టుకుని**" బతిమాలి బామాలే సందర్భాలు వీళ్లక్కూడా వుంటాయి. వీళ్లు తమ

బతుకుల్ని దాదాపు "*గుద్ది కొంగలోలె*" ఎల్లదీస్తూ వుంటారు. అయిష్టమైన పనులు చేస్తున్నప్పుడు "**ముండ్ల మీదున్నట్లు**" భావిస్తారు. కరువులు, కాటకాల వల్ల యిక్కడి బతుకులు "*మంటల పడ్డట్లు*" అవుతాయి. అయితే తెలంగాణలో కూడా "**కాని తూట్ల కెల్లి క(రెపిట్టను ఈగి**"ంచగలిగిన అఘటన ఘటనా దురంధరులున్నారు. "**వంగితే పిచ్చులు మాయం చేసెటోల్లు**" కూడా వున్నారు. వెనకబాటు తనం వల్ల తెలంగాణ వాసుల బతుకు "**పల్లేరు కాయల్లల్ల బోర్లిచ్చినట్లు**" ఉంటుంది. వీళ్ళు మనస్ఫూర్తి కాక "**కడుపునిండ**" మాట్లాడుకుంటారు. (ఆ మనస్సు ఎక్కడుందో తెలియని అమాయకులు కదా!) వానకాలంలో ఎప్పుడు "**మొగులు మెత్తపడు**"తుందా అని ఎదురుచూస్తూ వుంటారు. "*దొంగ చీకటి ఒక్కటయినట్లు*" (పులిమీద పుట్రలా) ఉన్న పరిస్థితుల పట్ల కలత చెందుతారు. అన్యాయంగా "**బట్టగాల్చిమీద పారేస్తే**" (నీలాపనిందల పాలు చేస్తే) కంట తడి పెడతారు. అందరికీ "**నోట్లెవందు**" (తలలో నాలుక) లాగా వుండాలని తాపత్రయపడతారు. "**పానం కొలికిలకు వచ్చినా**" (తల(పాణం తోకకు వచ్చినా) పని చేయాలనుకుంటారు. "*గుట్కిల్లు మింగరు*" (నీళ్లు నమలరు), "**గట్టుకు కుక్క మొరిగినట్లు**" (అరణ్యరోదనంలా) బతుకు ఆగమైపోయినా వణ్కరు జెన్కరు. తెలంగాణలో సైతం కొన్ని "**ముద్దీ లేని ముంతలు**"ంటయి (వ్యక్తిత్వం లేనివాళ్ళు). "**ఎన్నపెడితే నాకని, ఏలు పెడితే చీకని**" కొరకరాని కొయ్యలుంటయి. "**తల్లి కడుపుల పొద్దు పడుతుండంగ**" అలసి సొలసిన దేహాలతో యిళ్ళకు తిరిగొస్తారు. పిల్లలు తమ తల్లిదండ్రుల పోలికలన్నింటినీ పుణికి పుచ్చుకున్నప్పుడు ఈ పోరగాండ్లు వాళ్ళ "**నోట్లెకెల్లి ఊశిపడ్డట్లు**" ఉన్నారంటారు. "నోట్లో బంగారు చెంచాతో పుట్టాడు" అనడానికి బదులు "**బొడ్లె వరాలు పోసుకుని పుట్టిండు**" అంటున్నారు. మోసం చేయడంలోగాని, మొత్తానికి మొత్తంగా ప్రవర్తనలో గాని ఒకరికి మరొకరితో సారూప్యం ఉన్న సందర్భంలో "**వీడు వాని జుట్లకెల్లి ఎల్లిండు**" అంటున్నారు. ఇట్లా ఒకటి కాదు రెండు కాదు బొచ్చెడు ఉదాహరణలు చూపవచ్చు ఇంత సొగసుతో వున్న భాషని సినిమాల్లో గుండాలు మొ॥ న పాత్రలకు పెట్టి సొమ్ము చేసుకుంటూ పరిహసించడం తెలుగు సాహిత్యంలో పెద్ద విషాదం.

తెలుగు ద్రావిడ భాషల్లో ఒకటి. తెలంగాణ తెలుగు ద్రావిడానికి చాలా దగ్గర. అయిపోవడం, నిండుకోవడం అనే అర్థంలో తెలంగాణలో 'ఒడిశిపోవుడు' ఉన్న మాటవుంది. మలయాళంలో "ఒడువిల్" అంటే చివరికి, అఖరుకు అని అర్థం. ఒడిశిపోవుడు అంటే చివరికొచ్చి అయిపోవడమే మరి తెలుగు పిల్లన(గోవిని తమిళంలో

పుళ్ళాంగుళల్ అంటున్నారు. తెలంగాణలో దీన్నే పుల్లంగొయ్య (కొన్ని ప్రాంతాల్లో పిల్లం గొయ్య)గా వ్యవహరిస్తున్నారు. తమిళ పుల్లాంగుళల్ కు తెలంగాణ పుల్లంగొయ్య దగ్గరగా వున్నది. తద్ధర్మార్థక భావార్థం తెలంగాణలో చేసుడు, చూసుడు, వచ్చుడు మొ॥ రూపాల్లో వుంది. దీన్ని అందరికీ తెలిసిన భాషలో చేయడం, చూడడం, రావడం మొ॥ మాటలతో పేర్కొంటున్నాం. అయితే యితర ద్రావిడ భాషల్లో ఈ త. భావార్థం ఎలా వుందో చూడండి. చెయ్వుదు (చేసుడు), పార్ప్పదు (చూసుడు), వరువుదు (వచ్చుడు)... ఇలా ఇవి తమిళంలోనివి. ఇక కన్నడంలో యివే మాడువుదు, నోడువుదు, బరువుదు మొ॥ ఈ రీతిలో వ్యవహృతాలు. తమిళ, కన్నడాలు రెండింటిలోనూ ఉన్న పదాంత 'దు' వర్ణం తెలంగాణ 'దు' వర్ణం ఒక్కటే! మలయాళంలో వీటినే చెయ్యుక, నోక్కుక, వరుక అంటున్నారు. నల్లగొండలో వ్యవహరించే చేస్కం, చూస్కం, వచ్చుకం లాంటి 'కం' అంతాలకు మలయాళం దగ్గరగా లేదూ! తెలంగాణలో తుకం పోసిన తర్వాత పొలాన్ని ఆరనిస్తారు. తదుపరి నీరు పెట్టడాన్ని తన్నీరు అంటారు. ఆఖరు తడి పెడుతున్నప్పుడు కూడా "**తన్నీరు కట్టుడు**" అంటారు. ఈ తన్నీరు తమిళ తన్నీర్ ఒక్కటే! వచ్చిన చుట్టాల బాగోగులు బాగా తెలుసుకోవడం, కనుక్కోవడం, వాళ్ళను గౌరవించడం అనే అర్థంలో తెలంగాణలో **అర్సుకునుడు** అంటున్నాం. ఇది మలయాళంలో "అఱియుక"కు సమీపం, పురుగు పుట్రా అనే పదానికి తెలంగాణలో **పురుగుబూచి** వ్యవహారంలో వుంది. ఈ "బూచి" "పూచ్చి" లోంచి వచ్చింది. పూచ్చి అంటే పురుగు (తమిళం). "తీసుకుని వెళ్ళు" అనే మాటలకు బదులుగా తెలంగాణలో **కొంటవో** (కొంట పో) అంటున్నారు. ఇది తమిళంలోని "కొండు పో"కు దగ్గర. కొండు అంటే కొని, గైకొని, తీసుకొని అని అర్థం. పో అంటే పొమ్మని చెప్పడం. **అడకత్తెర** అన్న మాటను తీసుకోండి. మలయాళంలో అడయ్క్క అంటే వక్క (పోకలకు సంబంధించినది) దాన్ని కత్తిరించే సాధనం అడకత్తెర.

తెలంగాణలో లయబద్ధమైన భాష ఉన్నది. నాదాత్మకమైన మాట వున్నది. మాట మాట్లాడితే చాలు ఏదో ఒక సంగీతం జాలువారుతున్నది. మాట్లాడ్డమే కాదు తిట్టినా వీళ్ళకు నాదమే ఆత్మ. అందుకే "తల్లాలిని తిట్టినా తాళం తప్పొద్దురా" అన్న సామెత పుట్టుకొచ్చింది. "కోతి అయినా కొమ్మ తప్పి దుంకదు" అన్న రహస్యం వీళ్ళకు బాగా తెలుసు. పాట ఎంత ముఖ్యమో తెలంగాణ వాసులకు మాట కూడా అంతే ముఖ్యం. లయబద్ధంగా మాట్లాడుకునే మాట తీరే తెలంగాణ పాటకు ఎక్కడలేని బలాన్ని యిచ్చింది. తెలంగాణ మాట ఎంత నాదమయమో చూద్దాం.

తెట్టన తెల్లారుడు, పట్టన గుండె వల్గుడు, బెక్కన బెంగటిల్లుడు, చెటాన చెంపదెబ్బ ఏసుడు, పిటాన పిరం, మూట ముగ్గురు... యిలాంటివి ఎన్నింటినో చూపవచ్చు. మధ్య మాండలికంలో "తెట్టన తెల్లవారుడు" లోని యతిమైత్రికీ, "భళ్ళున తెల్లవారడం"లోని ప్రాసయతికీ తేడా లేదూ!

తెలంగాణలో వ్యవహరించబడే అతులం కుతలం, కల్గం పుల్గం, తల్లడం మల్లడం, ఇచ్చుకం పుచ్చుకం మొదలైన మాటల్లోని శ్రుతి సుభగత్వం అతలాకుతలం, కలగాపులగం, తల్లడిల్లడం, ఇచ్చి పుచ్చుకోవడాల్లో వుందా? అతలాకుతలంలోని అతలాను అతులంగా మార్చుకోవడానికి వీళ్లకు ఏ వ్యాకరణ వేత్తల, పండితుల అనుమతి అవసరం లేదు. వీళ్ళకు కావలసింది "కుతలం" అనే మాటకు అనుకూలంగా 'అతలా'ను 'అతులం'గా మార్చుకోవడమే! తల్లడిల్లడంలోని 3+5 మాత్రల ఏర్పాటు నచ్చలేదు. వెంటనే 5+5 మాత్రల తల్లడం మల్లడం గా మార్చారు. అట్లాగే యితర మాటలు. ఇట్లా ఉచ్చారణా విధేయంగా పదాలు, పదబంధాలు, జాతీయాలు, సామెతల్ని మార్చుకోవడంలో వెనుకంజ అన్న ప్రశ్నే లేదు వీళ్ళకు. ప్రజల భాషకు పండితుల పట్టింపులు ఉండవు. వీళ్ళా పదాలను అనుకుంటే ఒక్క దగ్గరికి ముద్ద చేయగలరు. అనుకూలంగా లేకుంటే తీగలుగా సాగదీయడమే కాక రేకులుగా పర్యాప్తం చేయగలరు. మాటను "నాదమయం" చేసే ఈ "పనితనం" సోమన, పోతన, నారన, కొరవి గోపన, కంచర్ల గోపన్న, దాశరథి, సినారె, కాళోజి, అలిశెట్టి, గద్దర్, వెంకన్న, అందెశ్రీ, దేశపతి... యిట్లా ఎందరిలోనో కనిపిస్తుంది. తెలంగాణలో శ్వాసాలు నాదాలుగా మారడానిక్కూడా వాన్ని గొట్టుడు, వీన్ని దిట్టుడు, ఇర్గ జూసుడు, ఇర్గ వడుడు, కయ్య గోసుడు, గడ్డి దొక్కిచ్చుడు... ఇత్యాదులు.

తెలంగాణ భాషను నాదమయం చేయడంలో "పూర్ణానుస్వారం" పాత్ర కూడా చాలా గొప్పది చూడండి:

ఇచ్చంత్రం (విచిత్రం), నాగుంబాము (నాగుపాము), తాంబేలు (తాబేలు), లచ్చిందేవి (లక్ష్మిదేవి), చిమ్మంజీకటి (చిమ్మచీకటి), తెల్లందాక (తెల్లవారుదాకా, తెల్లవార్లూ), పుంటికూర (పుల్లటి కూర, గోంగూర), పొద్దుందాక (పొద్దుగూకేదాక), పొద్దుంజాముల (పొద్దుగూకే వేళ), చాంతాడు (చేదత్రాడు), వరంగల్ (ఒరుకల్), తెలంగాణ (తెలుగు స్థానం), డ్రంబు (డ్రమ్ము), గాంచునూనె (గ్యాస్‌నూనె), సరింగ (సరిగా), ఎదురుంగ (ఎదురుగా), రాంగ ('రాగా), పోంగ (పోగా), అనంగ అనంగ (అనగా అనగా), యాసంగి (వేసవి) మొ॥ నవి. ఇట్లాగే తెలంగాణ మాటను లయబద్ధం చేయడానికి కొన్ని అక్షరాలను

ద్విత్వం చేస్తున్నారు చిత్తగించండి.
మస్సి (మసి), మస్సాల (మసాల), గస్సాలు (గసగసాలు), అనగల్ల మాట (అనగల మాట), దయగల్ల తల్లి (దయగల తల్లి), ఆత్మగల్ల చెయ్యి (ఆత్మగల చెయ్యి), గాలిబొయ్య బొయ్య ఇసురుడు (గాలి బొయ్యిమని వీచడం), కాల్లు తట్టతట్ట కొట్టుడు (కాళ్లు తటతటా కొట్టడం), గొర్ర గొర్ర గుంజుకపోవుడు (గొర గొరా లాక్కుపోవడం), పొల్ల కిస్స కిస్స నవ్వింది (కిసుక్కున నవ్వడం), లప్ప లప్ప తినుడు, గుట్ట గుట్ట తాగుడు, పల్లపల్ల ఏడ్సుడు, మిట్ట మిట్ట చూసుడు, బర్ర బర్ర గోకుడు, లట్ట లట్ట తాగుడు, పస్స పస్స తినుడు, పిస్స పిస్స మాట్లాడుడు, తుప్ప తుప్ప ఊంచుడు మొ॥నవి. ఇంతేకాదు పదంలోని అసంయుక్తాక్షరాలను సంయుక్తాలుగా మార్చి నాదమయం చేస్తారు దీన్ని గమనించండి.

సూత్కం (సూతకం), జాత్కం (జాతకం), పాత్కం (పాతకం), నీట్కం (నీటుకం), కైలాట్కం (కైలాటకం) మొ॥నవి. జంజాట్కం, పూట్కం, దోప్కం, దాప్కం, కమస్కం (కమ్‌సేకమ్). మాటలో సరిసమానమైన 'తూగు'ను పాటించడంలో కూడా ఈ నాదాన్ని విడిచి పెట్టకూడదన్న రహస్యం దాగి వుంది. "కాం(డించి ఉమ్మాడు" అన్న వాక్యంలోని "కాం(డించి" ని తెలంగాణలో "కాం(డకిచ్చి" అంటున్నారు. కాం(డించి లో ఐదు మాత్రలుంటే "కాం(డకిచ్చి" లో 3+3=6 మాత్రలు ఏర్పడి "తూగు" సమానమైంది. "ఎండిపోవుడం" అనే మాట తెలంగాణలో "ఎండుకపోవుడు"గా వుంది. 3+5 మాత్రలుగా వున్న మాట తెలంగాణకొచ్చేసరికి 4+4 గా మారింది. తెలంగాణ పదాలకూ, పదబంధాలకూ, సామెతలకూ, పొడుపులకూ ఈ "లయ" ప్రాణం. పిల్ల పుట్టకముందే కుల్ల గుట్టినట్టు; తీరు తీరు చీరెలు గట్టుకొని తీర్తానికి పోతె, ఊరుకొక్క చీరె ఊశిపోయిందట; పంట గంజి పాసు పాసు, కైకిలి గంజి కమ్మకమ్మ; నాబికాడ సల్లవడితె నవాబ్‌తోని జవాబ్ చెప్పొచ్చు... యివన్నీ నాదమయమైన సామెతలు. ఏతావాతా చెప్పేదేమంటే తెలంగాణ మాటకు నాదం అద్దితే పాట – సంగీతం రుద్దితే పాట – లయను దిద్దితే పాట – అసలు తెలంగాణమే తెలుగు గానం.

తెలంగాణ భాష అందమైన భాష. చిన్న పిల్లల ముక్కుల్లోంచి చీమిడి కారుతున్నప్పుడు "ముక్కు వచ్చింది, తియ్యండి" అంటారు. "కళ్ళ కలక"ను "కండ్లు వచ్చినయినీ", గవద బిళ్ళల వ్యాధిని "కుత్కెలు వచ్చినయనీ" లేదా "చెంపలచ్చినయినీ" వ్యవహరిస్తారు. చేతి, కాలి వేళ్లకు అరుదుగా వచ్చే "జెట్టరోగం" పేరు ఉచ్చరించడానికే భయపడతారు. మల విసర్జనకు వెళ్ళిన వ్యక్తిని వాడు "సుట్టాల మార్గం బోయిండు" అంటారు. అందమైన

నవ్వును "శిల్క నవ్వు" గా పేర్కొంటున్నారు. సౌందర్యాన్ని "సక్కదనం, రామసక్కదనం" పదాలతో మాట్లాడుతారు అలికి పూతలు పెట్టే ఎర్రమన్నును "పుట్ట బంగారం" అంటారు. తెలంగాణ భాష ఆత్మీయమైన భాష. "అన్నా ఎటు వోతున్నవే?", "ఓ అవ్వా! మంచిగున్నవా?", "తమ్మీ! జెర పైలం", "తాతా ! ఏం పరాశికాలే?", "మర్దలు పిల్లా! ఈ నద్మల జెర్ర నిగనిగ అయినవ్", "నాయినా! నా మొర ఏ దేవునికి ముడుతదో!", "చెల్లే ! బావ బతుకమ్మ పండుక్కు పంపలేదానే?"... ఇట్లాంటి ఆప్యాయమైన వాక్యాలు, వావి వరసలు, సహజాతి సహజాలు. తెలంగాణ భాష గ్రాంధికానికీ, కావ్యభాషకీ చాలా దగ్గరైన భాష సృజనాత్మకమైన సుసంపన్నమైన భాష. మూల ద్రావిడానికి దగ్గరైన భాష. భాషావేత్తలకూ, వ్యాకర్తలకూ, నిఘంటుకారులకూ వలసినంత సమాచారాన్ని యివ్వగల్గిన అక్షయపాత్ర తెలంగాణ ప్రాంతం. ఏది ఏమయినా. ఒక్కటి మాత్రం నిజం. ఇవాళ తెలంగాణ భాష లేని తెలుగు సరస్వతిని ఊహించడమే కష్టం. అట్లాంటి చదువుల తల్లి చిత్రపటం వుంటే గింటే అది అసమగ్రమే!

ఇంక ఈ పదకోశం ఎలా తయారైందో కొన్ని మాటలు... ఇదొక పద్ధతి ప్రకారం చేసిన పని కాదు కేవలం నా జ్ఞాపకశక్తి మీద ఆధారపడి తెలంగాణ పదాలను సేకరించాను. ఈ నాటి రెండున్నర జిల్లాల భాషకు పరిచయం కాని, అయినా అంతగా ప్రభావితం కాని నా చిన్ననాటి వాతావరణంలోకి వెళ్లి, జీవించి తెలంగాణ మాటల్ని గుర్తుకు తెచ్చుకున్నాను. గుర్తుకొచ్చిన పదాలను, పదబంధాలను, సామెతలను వెంట వెంటనే కాయితాల మీద రాసుకున్నాను. మళ్ళీ వాటిని ఆకారాది క్రమంలో రిజిష్టరులో నమోదు చేశాను. (కార్డులు రాసుకుని వుంటే బావుండేది కాని అనువాదాల నుండి దూరమై మొత్తంగా ఈ పనిలోనే కూరుకుపోతాననే భయంతో ఆ పని చేయలేక పోయాను). ఇట్లా పదజాలాన్ని గుర్తుకు తెచ్చుకునే క్రమంలోనే నాకు అందుబాటులో వున్న శ్వేతరాత్రులు, ఊటబాయి మొదలైన వచన సాహితీ సంపుటుల్ని చదివి మరికొన్ని సేకరించాను. కొన్ని పదాలను మిత్రులు కూడా యిచ్చారు. అయితే ఇది కేవలం ఆరు నుండి ఎనిమిది నెలల మధ్య కాలంలో తయారైన పదకోశం. ప్రెస్‌లోనే ఆయా అనేక కారణాల వల్ల ఒక ఏడాది పాటు వుండిపోయింది. "ఏనుగు ఎల్లింది తోక జిక్కింది" లే అని హాయిగా ఊపిరి తీసుకుందామనుకున్న ఆఖరు క్షణంలో మరో సాంకేతిక కారణంతో మళ్ళీ మొదటికొచ్చి మరలా కంపోజు చేయించాల్సి వచ్చింది. 13-7-2003 నాటి తెలంగాణ రచయితల వేదిక, కరీంనగర్ జిల్లా సభల్లో "ఆవిష్కరణ" జరగాలన్న ఒత్తిడిలో అకారాది క్రమంలోనూ,

యితరత్రానూ కొన్ని తప్పులు దొర్లాయి.

ఇక.... ఈ కోశంలో తెలంగాణ పదాలకు అర్థాలు దాదాపు కోస్తా భాష (మధ్య మాండలికం) లో యివ్వబడ్డాయి. ఇక్కడి పదాలను యిక్కడి వాళ్ళకేగాక యితర ప్రాంతీయులకూడా పరిచయం చేయాలన్నది దీనికి ఒక కారణం. తెలంగాణలో వున్న పదజాలం అంతా ఇందులో వుంటుందేమో అన్న వాళ్ళకు ఆశాభంగం తప్పదు. మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాల పదాలతో నాకు పెద్దగా పరిచయం లేదు. అందువల్ల ఈ కోశంలో అవి లేకపోవచ్చు. నా లక్ష్యం కేవలం ఐదువేల పదాలతో పుస్తకం వేయడం. ఇప్పుడిది దాదాపు ఏడు వేల పదాలతో మీ ముందుకు వస్తున్నది. ఇందులో నేను యిచ్చిన అర్థావల్ల పదాలకు అర్థస్ఫూర్తి సరిగా కలగడం లేదనుకున్న సందర్భంలో ఉదాహరణలుగా వాక్యాలను యిచ్చాను, మరో విషయం...

ఈ పుసక్తంలోని పదాలకు సాధారణార్థాలు యివ్వలేదు. అవి అందరికీ తెలిసినవే! అందుకని విశేషమైన అర్థాలను మాత్రమే యిచ్చాను. ఇందులో వున్న పదాలు ఖచ్చితంగా తెలంగాణవే అని చెప్పడానికూడా లేదు. ఇక్కడా, యితర ప్రాంతాల్లోనూ వుమ్మడిగా వున్న పదజాలంకూడా కోశంలో వుండడానికి వీలుంది. తెలంగాణ పదాలకు తెలిసినంత మేర అర్థ నిర్ణయం చేశాను. తెలియనప్పుడు చేతులెత్తేసి ప్రశ్నార్థకం పెట్టేశాను. పద స్వరూపం సరిగా తెలిసినప్పుడు మాత్రమే అర్థాన్ని ఖాయం చేయగలం. పదస్వరూపం విషయంలో ఒకే జిల్లాలో అనేక రూపాలు గమనించాను. మరు వెండ్లి /మారు వెండ్లి, పీతాంబురం / పట్టు పీతాంబురం, కిర్మి / కిర్మ, శిప్పల పండు / సితపల్క పండు, పతానపుంగరం /పతానపుటుంగురం, పంచతం / పంచితం, పసాదం /పశాదం, సూత్ మార్కాన్ / సూర్‌మార్కాన్, పుల్లంగొయ్య / పిల్లం గొయ్య, సుట్టి /సుట్టు ఇలా ఆయా ప్రాంతాల్లో ఆయా పదాలు చలామణిలో వున్నాయి. కనుక భాషా దృష్టితో అన్నీ సాధు రూపాలుగానే భావించాలి.

తెలంగాణ ప్రజల వ్యవహారంలో మహాప్రాణాలులేవు కనుక ఈ కోశంలో వాటిని పరిహరించాను. పదాది హకార, వకారాలు అకారంగా పలుకుతారు కనుక అలాగే యివ్వడం జరిగింది. తెలంగాణ భాష అనగానే 'ఉర్దూ' గుర్తుకొస్తుంది. బహమన్లు, అసఫ్‌జాహీలు, కుతుబ్‌షాహీల పరిపాలన వల్ల తెలంగాణ భాషలో పర్షియన్, టర్కిష్, అరబిక్ భాషా పదాలు కలిసిపోయాయి. ఆ పదాలకు మూలాలు తెలిసినప్పుడు పక్కనే బ్రాకెట్టులో అవి ఏ బాషా పదాలో తెలిపే సంకేతాక్షరాలు (పర్షియన్ అయితే 'ప' అనీ, అరబిక్‌కు 'అ'

అని, టర్కిష్‌కు 'ట' అని) యిచ్చాను. తెలియని సందర్భంలో వదిలేశాను. ఆంగ్లభాషలోంచి వచ్చిన పదాలు యిటీవలివి కనుక వాటిని ప్రత్యేకించి ఏ అక్షరంతోనూ సూచించలేదు.

నిఘంటు నిర్మాణం లోతైన పని. అదొక బృహత్కార్యం. ఎంతో సున్నితమైన అంశం. అది ఒకరిద్దరితో అయ్యేది కాదు. అంకిత భావంతో కనీసం ఐదారుగురు ఒక దశాబ్దం పాటు సమిష్టిగా నెరవేర్చాల్సిన తపస్సు. ఇదొక సామూహిక సంపద. తెలంగాణ నలు చెరగులా వ్యయప్రయాసలకు ఓర్చి తిరిగి సేకరించవలసిన పద సంపత్తి ఎంతో వుంది. ఓపిక, సమయం, ఆసక్తి, ప్రేమ, ఆర్థికపరమైన వెసులుబాటు, ఆరోగ్యం, పరిశ్రమ, వ్యాకరణ భాషా సాహిత్యాదుల పట్ల లోతైన అవగాహన లాంటి అనేకానేక అంశాలతో ముడిపడిన కార్యమిది. పైగా తెలుగు సంప్రదాయ నిఘంటువుల్లాగా తెలంగాణ నిఘంటు రచన నల్లేరు మీద బండి నడక కాదు. నాకయితే ఈ రంగంలో అనుభవమే లేదు. నేను వేస్తున్న ఈ పదకోశం ఒక చిత్తు ప్రతి లాంటిదే ! ఈ రంగంలో యింతకు ముందు ఆచార్య రవ్వా శ్రీహరి నల్గొండ జిల్లా పదకోశం వేసి గొప్ప కృషి చేశారు. దాన్ని ఈ ఫిబ్రవరిలో చూశాను. వేముల పెరుమాళ్ళు వేసిన "తెలంగాణ జాతీయాలు" అలాంటిదే

చివరగా మరికొన్ని విషయాలు చెప్పుకోవాలి. ఈ పదకోశాన్ని మరింత విస్తృతంగా వేస్తే బావుంటుందేమో అనుకున్న సందర్భంలో పెద్దలు ఆచార్య కోవెల సంపత్కుమారాచార్య గారు చక్కని సలహా యిచ్చారు. ఇప్పుడున్న పరిమిత పదజాలంతో పుస్తకం వేయమనీ, తదనంతర కాలాల్లో యింకా అదనంగా సేకరించగల్గితే వాటితోనే అనుబంధం 1, అనుబంధం 2,... యిలా వేసుకోవచ్చనీ ధైర్యం చెప్పారు. ప్రూఫ్‌ల దగ్గర్నించి పుస్తకాన్ని భుజాన వేసుకుని పదస్వరూప, అర్థ నిర్ణయ విషయాల్లో తోడ్పడి ఈ రూపంలో రావడానికి సాయం చేసిన వాళ్లిద్దరు. ఒకరు డా జి. లక్ష్మణరావు, మరొకరు తత్వాది ప్రమోద్‌కుమార్.

మరొక్కమాట.... నాకు తెలిసింది తక్కువ. తెలుసుకోవలసింది ఎక్కు. తెలిసిందాన్ని తెలిసినట్లు నలుగురితో పంచుకోవాలన్న మక్కువ మాత్రం ఎక్కువ. సహృదయంతో యిందులో వున్న లోపాలు ఎత్తి చూపితే సవరించుకుంటాను. ఏది ఏమైనా తప్పులు నావి.... గుణాలు తెలంగాణవి.

– డా॥ నలిమెల భాస్కర్

# కండ్లు పోయే కాటుక

తెలంగాణ ఉద్యమం తొలి దశల ఉన్నప్పుడు నా "తెలంగాణ పదకోశం" జూలై 2003ల మొదటిసారి వచ్చింది. అప్పుడు వెయ్యి కాపీలు అచ్చు గొట్టినం. అయిదారు నెలలల్లనే అవ్వి అన్ని అమ్ముడు పోయినై. ఇగ అప్పటికెల్లి శురువైంది నా మీద ఒత్తిడి. హైదరాబాదుల ఉన్న పుస్తకాల షాపుల వాళ్ళు (ప్రత్యేకించి నవోదయ) "అయితే మేము వేసుకుంటం, లేకుంటే మీరన్న వెయ్యుండ్రి సార్" అన్నరు. నేను వెంటనే సమాధానం చెప్పలేక పోయిన. కారణం... తొల్త సారి ప్రచురించినప్పుడే నాకు అస్సలు తృప్తి లేకుండె అది ఉత్త చిత్తు ప్రతి అసొంటిది. అయినాగని దాన్ని అప్పుడున్న పరిస్థితులల్ల అట్లనే తీసుక రావల్సి వచ్చింది. మల్ల దాన్ని ఉన్నది ఉన్నట్లు రెండో సారి అచ్చు వెయ్య బుద్ధి గాక ఎవ్వలు అడిగినా ఇప్పటిదాక జరుపుకుంటనే వచ్చిన. నా ఉద్దేశ్యం ఏందంటే మొదటి పదకోశాన్ని అటు ఇటు సదిరి సవరించి చాతనైనంతవరకు మునుపటికన్న మంచిగ తీసుక రావాలెనని. ఒక్క పట్నం బుక్‌షాపుల వాళ్ళే గాదు, అమెరికాల ఉన్న సిరిసిల్ల శ్రీనివాస్ లాంటి నా శిష్యులు కొంతమంది మేం పదకోశం వేస్తం సార్ అన్నరు. ఉహు... పై కారణం చేతనే మనా చేసిన. కరీంనగర్ సతీశ్ బుక్‌స్టాల్ వాల్లు అడిగిండ్రు. ఇంక గౌరవమిత్రులు బి. నరసింగరావు, సుంకిరెడ్డిలు అడిగిండ్రు. ఎందరు అడిగినా నా నుంచి ఒక్కటే జవాబు. మొదటి పదకోశాన్ని సవరించినంకనే వేసుకుందామని. ఇప్పుడు రెండవ ముద్రణతోని మల్ల పదకోశం వస్తున్నది. గిది తెలంగాణ ఉద్యమంల మలి దశ. తొలి దశల మొదటి ముద్రణ. మలి దశల రెండో ముద్రణ. ఇది అనుకోకుంట యాదృచ్ఛికంగ జరిగిన పనే ! మొదటి పదకోశానికి దగ్గెరదగ్గెర ఒగ మూడు వెయిల వరకు మాటలు కల్పిన. మరి ఇప్పుడన్న ఇది సమగ్రంగ తయారైందా? అస్సలు కాలేదు. ఎందుకు? అది నా లోపం కొంత అయితే సాంకేతికపరమైన ఇబ్బందులు మరికొన్ని. నేను 2004 నుండి కండ్లకు సంబంధించిన రెండు మూడు రోగాలతో బాధపడుతున్న. మీదికెల్లి ఒంటిరెక్క పానం. "ముందే ముక్కిడి మొఖం అండ్ల దగ్గు పడిశెం" అన్నట్టు 2006ల ఉద్యోగంల ప్రమోషన్, పని ఒత్తిడి. పేనం మీదికెల్లి పొయ్యిల వడ్డట్టు అయ్యింది నా పరిస్థితి. ఉద్యోగ ధర్మం నాకు చాలా ముఖ్యం. ఇంతకు ముందే చెప్పిన గదా! ఒక మూడు వెయిల వరకు కొత్తగా పదాలు చేర్చిన. అయితే అవ్వీటిని అకారాది క్రమంల చేర్చుతున్న సిల్‌సిలల మల్ల కండ్లు పాడైనై. దెబ్బకు భయమైంది. ఇగ ఆడికి చాలిచ్చిన. నా దగ్గర ఇంక ఐదారు

వెయిల పదాలుండె. అవ్వీటిని ముట్టుకోలేదు. ఎట్లయితేంది? ఈడికి ఇదే మహా భాగ్యం అనుకొని రెండో ముద్రణకు ఇచ్చిన. ఇగ మొదలైనయి సాంకేతిక పరమైన ఇబ్బందులు. ఆఖరికి ఆ కష్టాలన్నీటిని దాటిచ్చిన మిత్రులు ముగ్గురు. వాల్లు అనుకోకుంట ఆంధ్రోల్లు ఒకలు బి. శ్రీనివాస్ కుమార్, ఇంకొకలు ఆంధ్రభారతి శేషశాయిలు, మూడో మనిషి కరీంనగర్ హరీష్. నిజంగ వాల్లను ఎంత కష్టపెట్టిన్నో! ఇవ్వన్ని దాటుకుంట వచ్చినప్పటికి గూడ అకారాది క్రమంల మల్ల అక్కడక్కడ పొరపాట్లు వచ్చినై. ఇగ నాతోని కాలేదు. నిజం చెప్పాల్నంటే ఒక్కొక్క పదానికి ఒక్కొక్క కార్డు రాసుకునే సిస్టమే మంచిది. నాకున్న పరిస్థితులల్ల నేను ఆ పని చెయ్యలేక పోయిన. అయితే ఒక్క గ్యారంటి ఏందంటే మునుపటి కన్న ఎక్కువ పదాల తోని ఇది వస్తున్నది.

ఇప్పుడు ఈ పదకోశం తెలంగాణ రచయితల వేదిక తరపున వస్తున్నది. మొదట "నయనం" ప్రచురణల తరుపున వేసినం. మిత్రుడు నందిని సిధారెడ్డికి ఇచ్చిన మాట ప్రకారం రెండో ముద్రణ తె.ర.వే. పక్షాన వస్తున్నది. మరి ఈ పదకోశంల తెలంగాణ మాటలు అన్ని ఉంటయా? ఉండయి. ఎందుకంటే... ఇండ్ల నేను తెలంగాణ ప్రాంతంల ఉన్న ఇల్లు, తల్లి, తండ్రి, రోలు, రోకలి మొ॥న మామూలు మాటలు చేర్చలేదు. ఇవ్వి ఆంధ్రప్రదేశ్‌ల మిగిలిన ప్రాంతాలల్ల కూడ ఉన్నయి. ముఖ్యంగ ప్రత్యేక అర్థంల వాడుతున్న పదాలను, దాదాపు తెలంగాణల మాత్రమే వాడుతున్న పదాలను పదకోశంలో చేర్చిన. అర్థ నిర్ణయంల కూడ కొన్నిసార్లు తప్పులు జరిగి ఉంటయి. ఒక్క మాటల చెప్పాల్నంటె ఇది ఒకరిద్దరు చేసేటి పని కాదు. చాల మంది కలువాలె. కాని కలువరు. కలిస్తె కవిత్వం రాస్తరు. లేకుంటె కథలు రాస్తరు. కాకుంటె నవలలు రాస్తరు. ఏది ఏమన్నగాని మన నిఘంటువులు మనం నిర్మించుకోవాల్ననే, మన చరిత్రలు మనం రాసుకోవాల్ననే, మన సంస్కృతిని మనం కాపాడుకోవాల్ననే సోయి మనకు తక్కువ. ఇది వెనుకబడ్డ జాతి లక్షణమా, లేక ఆంధ్రుల వల్ల కల్గిన అవలక్షణమా తెల్వదు. పోనీ తెలంగాణ సోయి వచ్చినంకనన్న మనం నిర్మాణాత్మకమైన పనులు చేస్తున్నమా? అది గూడలేదు. అసలే చేస్తలేము అంటలేను గని చెయ్యవలసినంత చేస్తలేము అన్నది నిజం. మనకన్న ఆంధ్రోల్లు బాగ చేసుకుంటుండ్రు అన్న ఏడ్పు కూడ ఈ చేసుకోకపోవుడులకెల్లే వచ్చి ఉండవచ్చు అని అన్పిస్తుంది నాకు. నిఘంటు నిర్మాణం అసోంటి పెద్ద పెద్ద పనులు యూనివర్సిటీలు చెయ్యాలె. కని అవ్వి చెయ్యయి. చేసినా ఇంకొాగ తీరుగ ఉంటయి. పోని సంస్థలు చెయ్యాలె. అవ్వి గూడ గంతే ! ఏం చెయ్యక పోవుడు కన్న "గుడ్డిల మెల్ల నయం"

అనుకొని ఈ పని చేసిన. నా ఆరోగ్యం మంచిగుంటే ముందు ముందు ఇంక కొన్ని కల్పి మంచిగ తీసుకొచ్చే ప్రయత్నం చేస్త. ఇక్కడ ఇంకొగ ముచ్చెట చెప్పుకోవాలె. తెలంగాణ నిఘంటు నిర్మాణంల మొదటి ప్రయత్నం రవ్వా శ్రీహరి గారి "నల్లగొండ జిల్లా పదకోశం". తెలంగాణ భాషకు వ్యాకరణం రాసింది కూడ ఆయిన్నే. "తెలంగాణ జాతీయాలు" ప్రచురించిన వేముల పెరుమాళ్ళు చేసిన కృషి తలుచుకోవల్సినదే ! యశోదారెడ్డి గారు రామసక్కని తెలంగాణ భాషల రేడియో ప్రసంగాలు, కథలు మొ॥వి మస్తు చేసింద్రు, రాసింద్రు. కాళోజీ గారైతే తన జీవిత కాలమంత రెండున్నర జిల్లాల భాషకు వ్యతిరేకంగ, తెలంగాణ భాషకు పర్యాయపదంగ నిలవడ్డ మనిషి. నేను తెలంగాణ భాషా సాహిత్య వ్యాసాల వయ్యి "బాణం" అని అచ్చు వేసిన. నా తర్వాతల కూడ రాకేశ్ తెలంగాణ పదాల పట్ల పిచ్చి ప్రేమ పెంచుకున్నడు. తెలుగు యూనివర్సిటీ తరఫున కూడ ఆయా జిల్లాల పదకోశాలు వెల్వడుతై అని విన్న. ఇగ ఈ పుస్తకం వచ్చేతందుకు ఒక్కలా ఇద్దరా నన్ను ఎనుకపట్ల ఉండి పొడిచి నడిపిచ్చింది మస్తుమంది. గూడూరి సీతారాం, జూకంటి జగన్నాథం, నిజాం వెంకటేశం, జూలూరి గౌరీశంకర్, అన్నవరం దేవేందర్, పెద్దింటి అశోక్‌కుమార్, పత్తిపాక మోహన్, తవుటు నాగభూషణం, మద్దికుంట లక్ష్మణ్, బి. చంద్రశేఖర్, డా॥ కె. ముత్యం, వెంకట్రావు సార్ ........... ఇట్ల ఎంతో మంది. తెలంగాణ భాషల కథలు రాసిన, రాస్తున్న అల్లం రాజయ్య, తుమ్మేటి రఘోత్తం రెడ్డి, కాలువ మల్లయ్య, బి.ఎస్.రాములు మొదలైన ఎందరెందరో భాషకు పరోక్షంగ తోడ్పడినవారే !

కొనాకరికి ఒక్కటే మాట. పదకోశం నిర్మాణం అంటే పర్వతంతోని గుద్దుకొని పండ్లు పోగొట్టుకునుడు కండ్లు పోయే కాటుక పెట్టుకునుడు.

**– డా॥ నలిమెల భాస్కర్**

తెలుగు లెక్చరర్

ఎస్.ఆర్.ఆర్. ప్రభుత్వ డిగ్రీ & పి.జి.కళాశాల

కరీంనగర్.

## అ

**అంక శండాలం కడుగుడు** : బండ బూతులు తిట్టడం
**అంక(తిన్నంక, వచ్చినంక)** : తర్వాత, అక(తిన్నాక, వచ్చాక)
**అంకులు** : అక్షరాలు, అంకెలు
**అంగ వడుడు** : ఒళ్లు వంచి (శ్రమించడం
**అంగట్ల అమ్ముకచ్చుడు** : ఒక వ్యక్తిని, అతని (ప్రవర్తనను పూర్తిగా బహిరంగపరచడం, చులకన చేయడం, నిందించడం.
**అంగడి** : సంత
**అంగడి అంగడి అవుడు, అంగడి జేసుడు** : ఇంట్లోని సామాన్లను చిందరవందర చేయడం
**అంగడి పెట్టుడు** · ఇంట్లోని సామాన్లను బయట వేయడం
**అంగడి సాగుడు** : సంత జరగడం
**అంగామా (హంగామా) (ప)** : హడావుడి, ఆడంబరం
**అంగి రైకె పెట్టుడు** : పిల్లలకు చొక్కా, తల్లికి రవిక పెట్టడం (సాధారణంగా కట్నాలు పెట్టునప్పుడు వాడుతారు)
**అంగి లాగు** : చొక్కా మరియు ప్యాంటు లేదా నిక్కరు ((డ్రెస్)
**అంగి, అంగీ** : చొక్కా
**అంగుడు పొద్దు** : అస్తమయ సమయం
**అంగూట** : వేలిము(ద్ర వేయడం(అంగుష్ఠం)
**అంగూట్ ఒత్తుడు** : సంతకం •
**అంగూర్లు** : (ద్రాక్షలు
**అం(గ్రేజి** : ఆంగ్లం
**అంచన** : ఆచారం
**అంచుకు పెట్టుకునుడు** : నంజుకోవడం
**అంచె** : చిన్నగంప
**అంచె కల్లు** : ఇతర (ప్రాంతాల నుండి బళ్ళమీద వచ్చేది
**అంజనం ఏసుడు** : అరచేతిలో కాటుక వంటి వాటిని పెట్టుకుని తప్పిపోయినవాటిని చూపించడం, చూడడం
**అంజుమాన్** : సహకారపద్ధతి
**అంజూరు** : సీమ మేడిపండు
**అంటర్** : కొరడా
**అంటిచ్చు కునుడు** : మానవ సంబంధాలు కలిగి వుండడం
**అంటిచ్చుడు** : కొట్టడం, పొయ్యి మొదలగు వాటిని వెలిగించడం, దోమలు కుట్టడం
**అంటు కునుడు** : తాకడం
**అంటుకు, సొంటుకు లేదు** : సంబంధం లేదు
**అంటుకు, సొంటుకు రావద్దు** : ఛాయలకు రావద్దు
**అంటుడు కడుపు** : లోపలకు పోయిన సన్నని కడుపు
**అంటె అనద్దు గని** : ఏది ఏమైనా
**అంట్లు** : మెతుకులు
**అండ, అండా** : వివాహాది కార్యాల్లో అన్నం వండే పెద్ద ఇత్తడి బిందె లాంటిది
**అండర్ వెల్** : అండర్ వేర్
**అండెం** : ఆసనం, నడుము, ముడ్డి, ఎండు మిరప కాయలను ఈత చాపలో చుట్టడం
**అండ్ల** : అందులో
**అండ్ల దండ్లనే** : స్వగతంగా, లోలోపల
**అండ్ల వోంగ** : అంతేకాకుండా, పైగా, ఉపరి, విశేషించి, మీదుమిక్కిలి
**అండ్లేం లేదు బోంచేసి పో** : ఒక జాతీయం
**అంత గొడితే** : మహా అంటే, అంతాకూడితే, మొత్తమ్మీద
**అంత దూరం నుంచే** : అల్లంతదూరం నుండే
**అంత పూర్తి** : అంతవరకు
**అంతట్లకు** : అంతలో
**అంతన పొంతన** : పొంతన
**అంతలు** : రెట్లు
**అంతు** : వంతు, అదృష్టం
**అంతో ఇంతో** : కొద్దో గొప్పో
**అం(త్రం మోటర్** : విమానం
**అం(త్రాల బస్సు** : డబుల్ డెక్కర్ బస్సు
**అం(త్రాల మల్లె** : అంతరువులుగా ఉన్న ఒక రకం మల్లె
**అం(త్రాలు** : అంతస్థులు

అందాద (అందాజ్ (ప) లోంచి వచ్చిన పదం) : అంచనా, సుమారు, అందుబాటు, అధీనం (ఇది జర్ర నీ అందాదల పెట్టుకో నేను మల్ల వచ్చి తీసుకుంట)
అందు వాటు : సామీప్యం(అందుబాటు)
అందుకని : అందువల్ల
అందుకు : కొరకు, కోసం (ఎక్కెతందుకు, దిగెతందుకు మొదలగునవి)
అందుగు చెట్టు : చిల్ల చెట్టు
అందుడు : చనిపోయినవారి బంధువులు శవయాత్రకు ముందే రావడం
అంపుల కాడ : వంపుగా ఉన్న చోట, అతిథి కాళ్ళు కడుక్కోవడానికి నీళ్ళు పెట్టే స్థలం
అంబటాల్ల : అంబటి పొద్దు (రా.సీమలో)
అంబటి బీర కాయలు : నేతి బీరకాయలు
అంబట్ల తెద్దు, అంబట్ల తొర్రి : ఉభయతారకంగా వుండేవాడు, తటస్థుడు
అంబలి · అంబకళము, ఒక రకం జావ
అంబాడుడు : పాకడం, బోరపాకడం(అంబా అనే చతుష్పాద జంతువులా రెండు చేతులూ రెండు కాళ్ళ మీద నడవడం), వెదకడం
అంబిల్లు కొరుకుడు : పెదాలు బిగ్గరగా లోపలికి తీసుకుని కొరకడం
అంబేదోడు : అమాయకుడు
అంల(హమ్ లా) : దాడి
అంశ : అదృష్టం, దశ, భాగం
అంశమంతుడు : అదృష్టవంతుడు
అంస పాదులు : బావికి రెండువైపుల పాతిన గుంజలు
అంసరం, అంసురం : అవసరం (తెలంగాణలో పదాది తర్వాతి "వ" "ం" గా మారుతున్నది)
అకడాయించుడు : విర్ర వీగడం
అకల్(అ) : బుద్ధి, మెదడు
అకీమ్ (హకీమ్) : డాక్టర్
అకే మాలిక్ పైసలు : ఈత చెట్లుకు సర్కారు ఇచ్చే డబ్బులు
అక్క : అక్కయ్య తల్లి
అక్కడ : వైపు(మనక్కడ ఇట్ల మాట్లాడరు)
అక్కలు : నక్సలైట్ స్త్రీలు
అక్కలు ముక్కలు చేసుడు : పని నాజూకుగా చేయక మోటుగా చేయడం
అక్కల్ల తిరుగుడు : (అక్కల్లు అంటే అక్కడలు అని అర్థం) చాలా చోట్ల తిరగడం (ఎన్ని అక్కల్ల తిరుగుత, నేను ఒక్కన్నే అయితి, నాలుగు అక్కల్ల తిరుగాలంటే అయితదా మరి)
అక్క (అ) : హక్కు
అక్కల్లు : ఒక రకం వరి
అక్కెర : అవసరం
అక్కెరకు అచ్చుడు : ఉపయోగానికి రావడం
అక్బార్ : పత్రిక
అగ జూడు : అదుగో చూడు
అగ వచ్చె యిగ వచ్చె అనుకుంట : అదుగో యిదుగో అనుకుంటూ
అగ, అగా : కుదువ
అగడు : ఎండవేడిమి, ధగడు, ఎండధగ, దురాశ, అత్యాశ, తొందర
అగర్(సె) : ఒకవేళ
అగస్తాన : అకస్మాత్తుగా
అగాదం జగన్నాదం : అయోమయం, అంతూ పొంతూ లేని స్థితి
అగిర్త లేసుడు : మూత్రం మంటగా రావడం, వచ్చినట్లు అనిపించి రాకపోవడం
అగులు బుగులు అవుడు : భయం కావడం
అగో, అగ్గో : అదుగో
అగోలిచ్చుడు : బాధపడడం, అఘోరించడం
అగ్గ జాము : వేకువ జాము, సాయంత్రం
అగ్గడు బగ్గడు : మోటు, అగడ్ బగడ్ (హిందీ)
అగ్గి : నిప్పు, మలం
అగ్గి కుర్సుడు : ఎండ చంద్ర నిప్పులు చెరగడం
అగ్గి డబ్బి : అగ్గిపెట్టె
అగ్గి దల్లుడు : నాశనమవడం
అగ్గి పగ : బద్ధ వైరం, పచ్చిగడ్డి భగ్గుమనే పగ
అగ్గి పట్టుడు, అగ్గి పెట్టుడు : తలకొరివి పెట్టడం
అగ్గి పిండం : అసాధ్యుడు, అఖండుడు

అగ్గి పిరం : అతి ప్రియం, ధరలు మండడం
అగ్గి పొగ ఏసుడు : ప్రేరేపించడం(చెడు పన్లకు)
అగ్గి బుగ్గవుడు : సర్వనాశనం కావడం, అగ్గిమీద గుగ్గిలంలా అవడం
అగ్గి రాత : కలిపిరాత, గొలుసుకట్టు రాత
అగ్గి వట్టుడు : (తల) కొరివి పెట్టడం
అగ్గిల చెయ్యి పెట్టినట్లు ఉండుడు : కొనపోతే కొరివి అన్నట్లు ధరలు మండడం (ఏది కొందామన్నా అగ్గిల చెయ్యి పెట్టినట్లుంది)
అగ్గురమైన కోపం : ఉగ్రమైన కోపం
అగ్గువ : చవక, సరసమైన ధర
అగ్గెన గండ గరువు : మహాకాటకం
అగ్గెనగాండ్ల బొండిగ పిసుకుడు : అత్యంత కష్ట సమయంలో పీక పిసికి చంపడం
అగ్గో సగ్గో : అగ్గువ సగ్గువ
అగ్బార్ : పత్రిక
అగ్యానం : అజ్ఞానం
అచానక్ : అనుకోకుండా, అకస్మాత్తుగా
అచ్ఛ, అచ్ఛా : మంచిది, సరే
అచ్ఛం : ఉన్నదున్నట్లు
అచ్చింతలు . అక్షింతలు
అచ్చు కాయిదం : కార్బన్ పేపర్
అచ్చు గుద్దినట్లు : ఉన్నదున్నట్లు
అచ్చు గొట్టిచ్చుడు : ముద్రింపించడం
అచ్చు వాటు : అనుకూలత, సయోధ్య
అచ్చులు : ముద్రలు, గుర్తులు (కాలి అచ్చులు మొదలుగునవి)
అజం : బలం
అజబ్, అజీబ్ : వింత, కొత్త
అజార్ (హజార్)(ప) : వెయ్యి
అజీర్తి : అజీర్ణం
అజ్రమ్మ : వజ్రమ్మ
అటాంకల : అటువైపు, అటుకేసి, ఆ ఛాయలకు, అటువంకల
అటావలెల్లుండి : ఈరోజు మొదలుకొని ఐదవ రోజు
అటు చేసి యిటు చేసి మొత్తానికి, అటు పెట్టి యిటు పెట్టి మొత్తానికి : మొత్తమ్మీద
అటుకు : అటక
అటూ యిటు తిర్గుడు : పచార్లు చేయడం
అటెన్క : ఆ తర్వాత, అటు వెనక, తర్వాత, అనక
అటేటు : అటువైపు
అట్కాయించుడు : ఆపడం
అట్ట : పరీక్ష మొదలైనవి రాయడానికి వాడే ప్యాడ్
అట్ట చెమ్మ : అష్టచెమ్మ
అట్టకు అట్ట వుండుడు : దిట్టంగా అట్టలా గట్టిగా లావుగా వుండడం (అట్ట = శరీరం?)
అట్టలు గట్టుడు : తలవెంట్రుకలు జడలు గట్టడం, పుళ్ళపై చర్మం గట్టిపడడం
అట్టు : దోసె
అట్టుకు జుట్టు కోసుకోవడం : పంతం చెల్లించు కోవడం (అల్ప విషయానికే)
అట్ల : అలా
అట్ల పోయి ఇట్ల వచ్చుడు : త్వరలో తిరిగి రావడం
అట్ల(కెల్లి) : అటువైపునుండి
అట్లట్లనే : అంతంతమాత్రమే (వాళ్ళిద్దరికి జెర్ర అట్లట్లనే)
అట్లనా : అలాగా
అడంగళ్ : Contents
అడకత్తెర : అడకొత్తు
అడల్ : హడలు
అడి, అడీ : ఛీ పో, తిరుగు (కుక్కను అడీ అంటూ యింట్లోంచి వెళ్ళగొట్టడం-తమిళంలో అడీ అంటే కొట్టు అని అర్థం)
అడిగిన : అడిగాను
అడివి జేసుడు : అన్యాయం చెయ్యడం
అడివిపంది : అడవిలో పుట్టి పెరిగిన పంది
అడివిల పొద్దు గూకినట్లు : పులి మీద పుట్రలా
అడు మోటు : చాలా మొరటు
అడుక్క తినుడు : యాచించి తినడం
అడుగంటుడు : వంట మాడిపోవడం (అడుగున అంటుకోవడం)

అడుగు వట్టుడు : నాశనమవడం(అడది చేస్తే అడుగు పడుతది-మొగోడు జేస్తే మొగులు ముడుతది-సామెత)
అడుగున వడుడు : విస్మృతికి గురి కావడం
అడుగులు బొడుగులు : పాత్రలు మొదలగు వాటిల్లో చివరికి మిగిలేది
అడుప దడుపల, అడుసు పద్దల : అకస్మాత్తుగా, అడపా దడపా అన్నట్లు
అడే గంట : రెండున్నర గంటల కాలం
అడ్డ : నాలుగు తవ్వలు
అడ్డ గాడిద : అడ్డంగా పెరిగిన చూపుల గాడిద
అడ్డ గోడ : వంటపొయ్యికి గాలి రాకుండా కట్టిన గోడ
అడ్డ గోలు : విపరీతమైన
అడ్డ దారి : దగ్గరిదారి
అడ్డ వడుడు : సాయం చేయడం(వానికి ఏ దేవుడన్నా అడ్డపడడా, పడతాడని నమ్మకం)
అడ్డ బిటాయించుడు : బిష్ఠ వేయడం, బైఠాయించడం
అడ్డ మాకు : మోటబాయికి అడ్డంగా వేసిన పెద్ద దుంగ
అడ్డ రోడు : క్రాసింగ్ , కూడలి , అడ్డదారి, అడ్డదోవ
అడ్డ, అడ్డా : కూలీలు ఉండే స్థలం, నివాస స్థలం, లొకాలిటీ, జనసమ్మర్దంగల ప్రాంతం
అడ్డం పొడుగు : ఒడ్డూ పొడుగు
అడ్డం పొడుగు మాట్లాడుడు : అడ్డ దిడ్డం మాట్లాడడం
అడ్డం బడుడు : కిందపడిపోవడం, ఆటంక పరచడం
అడ్డం వచ్చుడు : ఆటంకాలు కల్పించడం
అడ్డదిడ్డం పనులు : అవక తవక పనులు
అడ్డమైన : ఏదిపడితే అది అని, ప్రతీదీ అని
అడ్డమైనోడు : ఎవడు పడితే వాడు (ఎదురుపడినవాడల్లా)
అడ్డమొచ్చినోల్లు : జోక్యం చేసుకున్న వాళ్ళు
అడ్డి మార్ గుడ్డి దెబ్బ : ఏదో ఒకటి తగలక పోతుందా అని కొట్టిన గురి లేని దెబ్బ
అడ్డికి పావు సేరు మిత్తి : అధికవడ్డీ
అడ్డు : ఎదురు, తిరుగు, ఆటంకం(వీనికి అడ్డు లేదు గని)
అడ్డు అదుపు లేదు : ఎదురు లేదు, అదుపు లేదు
అడ్తి దుకానం : కమీషన్ తీసుకునే కొట్టు
అడ్తి వాళ్ళు : ఆయా కులాల యాచకులు
అడ్వాస్ గ : పుష్కలంగా (అడ్వాన్సు లోంచి వచ్చిందా?)
అతమతమై పోవుడు : సతమతమై హతమైపోయినట్లు కావడం
అతార పతార : పరపతీ, పలుకుబడి వుండడం... ఆయుధం కూడానా?
అతారె : ఆయుధం, పనిముట్టు(హత్యార్ నుండి వచ్చింది)
అతి చేసుడు : అవసరం కన్నా ఎక్కువ చేయడం
అతి తెలివి : ఉండవలసిన తెలివికన్నా ఎక్కువ తెలివి
అతి లావు : మహా ఎక్కువ
అతి లావు కట్టం : ఎక్కువ కష్టం
అతికారం : అధికారం
అతికిచ్చుడు : అతికించడం
అతుకు వెట్టుడు : అంటించడం
అతులం కుతులం : అతలాకుతులం
అత్త గారిల్లు : మెట్టినిల్లు
అత్తర బుత్తర పనులు : పనులు వేగంగానూ , సరిగానూ చేయకపోవడం(అత్తరం=ఆత్రం, బిత్తరం=చంచలం)
అత్తర్ : సెంటు
అత్తాయి : అత్తయ్య
అత్తి పిత్తి మాటలు, అత్తిరి బిత్తిరి మాటలు : అర్థం పర్థం లేని మాటలు(అత్తరం = ఆత్రం; బుత్తరం = చంచలం)
అత్తిర్కం : అత్తగారి పెత్తనం
అత్తె బాయి : తండ్రి సోదరి, మేనత్త
అత్తెసరు : వంటకు సరిపడా నీళ్ళు పోయడం
అత్రాపుల : చుట్టుపక్కల(అత్రాఫ్-పర్షియన్ పదం)
అదల్ బదల్లు : తారుమారు, ఒకరిది మరొకరికి పోవడం

అదల్ బదల్ పెండ్లి : కుండమార్పిడి పెళ్ళి
అదాలత్ (అ) : కోర్టు, న్యాయస్థానం
అది : మగగురి, మగతనం
అదిక మాసం : కొన్ని ఏండ్లకు ఓ సారి అధికంగా వచ్చే తెలుగు నెల (హిందూ కాలమానంలో)
అదిక మెట్ట · అడిక్ మెట్
అదిమి పట్టుడు . ఒత్తి, నొక్కి పట్టడం
అదిర్పిత్తులోడు . పిరికిపంద
అదిలిచ్చుడు, అదుమాయించుడు : పశువుల్ని కొట్టి నడిచేలా చేయడం
అదురు, అద్రు : భయం
అదురుట్టం : అదృష్టం
అదురుడు : వదలడం, వాగడం
అదులుడు : కదలడం (నిన్న రాత్రి భూమి అదిలింది) (నా కన్ను అదులుతుంది, ఎవ్వరో వస్తరు గని)
అదువర్దాక : అంత వరకు, అంత దాకా
అదృష్టం వంకర అవుడు : దురదృష్టం వెంటాడ్డం
అదె పాయె తియ్యి : అయితే కానివ్వండి
అదె? : ఎందుకు?
అదైర్య పడుడు · ధైర్యం వదలడం
అదో గతి : అధో గతి
అద్ నా, అదనా (ఆడది)(అ) : కేవలం (ఆడది) అని చెప్పడం, అధమం (ఆడది) అనడం
అద్గరిచ్చి బుద్గరిచ్చి : నయానా భయానా
అద్ద గంట : అర్ధగంట
అద్ద రూపాయి : అర్ధ రూపాయి
అద్ద శేరు : అర్ధ, ఒక కొలత
అద్దమోలె వున్నది(మొకం) · ముఖం శుభ్రంగా అందంగా ఉంది
అద్దాలు : కళ్ళద్దాలు
అద్దాలు కనవడుడు : నిక్కరు మొదలైన వాటి వెనకాల చిరిగి పోవడం
అద్దు బద్దు(లేకుంట) : హద్దూపద్దూ(లేకుండా)
అద్దు, హద్దు (అ)(రాయి) : హద్దు (రాయి)
అద్దుమానాత్రి, అద్మనాత్రి : అర్థరాత్రి
అద్మానం : అధ్వాన్నం
అన గల్ల మాట : చెప్పదలచుకొన్న మాట
అన రాదు యిన రాదు : ఏమీ చేయలేని అసహాయ స్థితి
అన, అనా : ణ
అనంగ అనంగ : అనగా అనగా, చెప్పగా చెప్పగా
అనంతారం : హుజూరాబాద్
అనాతం : అమాంతం, ఒక్క ఉదుటున
అనామత్ కాత : Suspense account
అనామత్గ : తాత్కాలికంగా
అని : కొరకు(లడ్డూలు నీకు అని తెచ్చిన)
అని చెప్పి : అని
అనిగి మనిగి వుండుడు : అణిగి మణిగి వుండడం
అనిష్ట : అరిష్టం
అను : జరుపు, కదిలించు (ఆ సొరుగులో ఉన్న దాన్ని కాస్త కిందికి అను)
అనుకున్నట్టు : ముందే ఊహించినట్టు
అనుకున్నా ఆదుకున్నా : ఎన్ని బేదాభిప్రాయాలున్నా
అనుట్ల : అనడంతో(అనుటవలన–అనుట వల్ల–అనుటల్ల–అనుట్ల)
అనుమానం పాతరోగం : అనుమానం పెనుభూతం
అనుమాన్లు · హనుమంతుడు, హనుమాన్
అనుసూజ : అనసూయ
అనె వరకల్లా : అనే సరికి
అనెటాల్లకే : అనే సరికి
అనేటి : అనే(అనెడి)
అన్క అవుడు : బండికి ఒకవైపు బరువు కావడం
అన్క జబ్బలు : వీపు, జబ్బలుకు పక్కగా నున్నవి
అన్కచ్చుడు : మాట్లాడ్డం, మాట కదపడం
అన్గ పట్టుడు : దొరకబుచ్చుకోవడం, ఒడిసిపట్టడం
అన్న : అన్నయ్య
అన్న : అయినా(ఇండ్ల ఏమన్నొన్నదా?)
అన్నం అగారము లేక · ఏమీ లేక పస్తులుండి
అన్నం దొర్కకుంట అవుడు : ఉపాధి లేకుండా పోవడం

అన్నం బెట్టినోనికి సున్నం బెట్టుడు : తిన్న యింటి వాసాలు లెక్కబెట్టడం
అన్నం బెట్టుడు : జీవనోపాధి చూపించడం (వాడు నాకు అన్నం బెట్టిండు)
అన్నట్టు : అన్న మాట
అన్నలు : నక్సలైట్లు
అన్నాజి : తండ్రి
అన్నాడి గాడు : అనాగరికుడు, అమాయకుడు
అన్నాలం, అన్నాలం : అన్యాయం
అన్నాలమా అపకీర్తా ? : అన్యాయమా?
అన్ని గనం : చాలా, అన్ని ఘనం (నీ దగ్గర అన్నిగనం పైసలున్నయి కొన్ని యియ్యరాదు)
అన్నీస్ : పిల్లిని పిలవడం
అన్నెలు వడుడు : వన్నెలు, షోకులు పడడం (వన్నెల విసనకర్ర ఇలాంటిదే)
అన్మాండ్లకు చెందిరం బూసుడు : హనుమంతునికి సిందూరం (చందనం) పూసే ఆచారం
అప రాత్రి : రాత్రిగాని రాత్రి, అర్ధరాత్రి
అపురూపం : అరుదు, అపూర్వం
అప్ప కండెడు : చాలా, వ్యంగ్యంగా ' కొన్ని' అని చెప్పడం
అప్ప జెప్పుడు : అప్పగించడం (జ్ఞాపకం చేసిన వాటిని గురువులకు అప్పగించడం, దబ్బులు అప్పగించడం)
అప్పకేడ్సుడు : దరిద్రంతో తిండికి దేబిరించడం
అప్పటి మందం : తాత్కాలికంగా
అప్పనంగ : పున్నేనికి
అప్పయ్య, చిన్నాయన : బాబాయి
అప్పలిచ్చుడు : నోరు తెరవడం, అప్పళించడం
అప్పలు, అప్పాలు : గారెలు మెదలైనవి
అప్పుడు : రోజుల్లో (మా చిన్నప్పుడు)
అప్పులు జేసి కొప్పులు పెట్టుట : అప్పుచేసి పప్పు కూడు తినడం
అప్పులోని గుర్రం : రోకలి బండ పురుగు
అప్రతిష్ట : అప్రధిష్ట
అప్రశస్తపు ముండకొడుకు : ఒక తిట్టు
అప్సర్లు : ఆఫీసర్లు
అఫ్సోస్ (అ) : ఆశ్చర్యం, విచారం మొదలైనవి
అబే : తిట్టేటప్పుడు వాడే పదం (అబే, ఏమొ బాగ మాట్లాడుతున్నవ్)
అబ్బ , అబ్బా : తండ్రి
అబ్బన్న : దద్దమ్మ, వాజమ్మ, అబ్బకాడు, మూర్ఖుడు
అబ్బా : సంభాషణలో బతిమాలుతూ వాడే పదం (అబ్బా జెర్ర గీందాక రారాదు)
అబ్యాసం : అలవాటు
అమలవుడు (అ) : అమల్లోకి రావడం
అమల్ జేసుడు : ఆచరించడం
అమాయకం : అమాయకుడు, అమాయకురాలు, అమాయకత్వం
అమాలి : కూలీ
అమాస : అమావాస్య
అమాసకో పున్నానికో : ఎప్పుడో ఒకసారి
అమిది తీసుడు : పూడిక తీయడం
అమీన్ (అ) : ఎస్ . ఐ.
అముదాలోల్లు : కవలపిల్లలు
అమేష : ఎల్లవేళలా
అమ్మ తల్లి : మశూచికం
అమ్మక్క : తల్లి అక్క
అమ్మడు : అబ్బాయి, పిల్లవాడు
అమ్మలక్కలు : ఆడవాళ్ళు
అమ్మలాలా : అమ్మలారా
అమ్మాయి : తల్లితల్లి, అమ్మమ్మ
అమ్మి : అమ్మాయి పిల్ల
అమ్ముడు వోయి బాకి గట్టుడు : తలతాకట్టు పెట్టి అయినా అప్పు చెల్లించడం
అమ్మోరు మచ్చలు : స్ఫోటకం మచ్చలు
అమ్రింది పట్టుడు : అమరింది పట్టుకుపోవడం
అమ్లు(హమ్లా) : దాడి
అయి రాక పోవుడు : అచ్చిరాక పోవడం
అయి వచ్చుడు : అచ్చి రావడం
(అయిటి) మూనుడు : (తొలకరి) మొదలవడం, పూనడం, పూనుకోవడం
అయితారం, ఐతారం : ఆదివారం (ఇత్ వార్ లోంచి వచ్చింది), ఆదిత్యవారం

అయితే అత్మార్ లేకుంటే బాత్మార్, అయితే ఆర్ లేకుంటే పార్ : ఏదో ఒకటి ఖాయమని (పరాజయం లేక పరారీ అని)
అయిరలు, ఐరలు : కంటి ఐరలు
అయిస్క్రీమ్లు : ఐస్ క్రీములు
అయె పటికె : కాబట్టి(నువ్వు అయెటపటికె ఊకున్న, లేకపోతెనా.....)
అయే పాయే పానాలు చేసుడు : చావుబతుకుల స్థితి
అయ్య : నాయన, తండ్రి, శ్రీ వైష్ణవుడు
అయ్య బాంచెన్ : చిత్తం దొరా (బాంచెన్ =బానిసను), అయ్
అయ్య ముగ్గురు తొమ్మండుగురు : చాలా తక్కువ మంది (వ్యంగ్యం)
అయ్యగార్లు, అయ్యవార్లు, అయ్యరోల్లు : శ్రీ వైష్ణవులు
అయ్యల్లా : అకటా
అయ్యా : ఆర్యా
అయ్యోదా? : తండ్రి వంక వారా?
అయ్యోర్ పిట్లు : ఐ.ఆర్. ఫిట్టీలు
అర శోదు బియ్యంల బోద పరాశికం : ఒక సామెత
అరక : నాగలి
అరటి పండు ఒల్చి నోట్లె పెట్టినట్టు : అరటిపండు ఒలిచి చేతిలో పెట్టినట్టు, కదలీపాకం
అరబ్బులోని తీరుగ : కాబూలీవాలాలా
అరమ్మకోరు శెర దీసుడు, అరమ్మోరి బాదలు పడుడు : చాలా కష్టాలు పడడం
అరర గోస : విపరీత కష్టం
అరాంకోర్ (హరామ్ కోర్) (అ) : ద్రోహి
అరి గోస : పెద్దకష్టం (వాడు నన్ను అరిగోస పెట్టడు- అరి అంటే శత్రువు కదా... శత్రువులు పెట్టే కష్టం లాంటిది లేదా అరి అంటే పన్ను. పూర్వం సుంకాలు ఎక్కువ. అలాంటి బాధ)
అరి చేతుల పని : కరతలామలకం, వెన్నతో పెట్టిన విద్య, కొట్టిన పిండి
అరికంట్లం, అరికట్లం : చలికాలంలో చెవుల్ని కప్పుతూ తలపై నుండి చుట్టుకునే గుడ్డ
అరికాలి మంట నెత్తికెక్కుడు : కోపం నషాళానికి అంటడం
అరికాల్లకు మన్ను అంటకుంట పెంచుడు : పిల్లల్ని అతి గారాబంగా పెంచడం
అరిపిరాల : ఇప్పటి కరీంనగరానికి పాత పేరు
అరివి గడ్డలు : చేమగడ్డలు
అరీస్ : రంజాన్ మాసంలో ముస్లిములు ఉపవాసం విడిచి తినే ఒక ఆహార పదార్థం
అరుగు : తిన్నె, గద్దె
అరుగుడు : జీర్ణంకావడం, తరిగిపోవడం
అరువ మోటు కట్టం : అరవ చాకిరీ
అరువందం చేసుడు (ఇల్లు) : పాడు చేయడం
అరే తురే అనుడు : అరేయ్ ఒరేయ్ అనడం
అరేయ్ : ఒరేయ్, రేయ్
అరొక్క : రకరకాల
అరొక్కటి : ప్రతి ఒక్కటి (హర్ నుండి వచ్చింది)
అర్కతి బర్కతి లేక పోవుడు : ఎప్పుడూ వెలితితో లేమితో వుండడం
అర్మీజు (ప) : ఎట్టి పరిస్థితుల్లోను, ఎల్లప్పుడూ
అర్చేతిల ఎంటికెలు పీకుడు : రాతికి నార తీయడం
అర్చేతుల ప్రాణాలు : గుప్పిట్లో ప్రాణాలు
అర్మ వట్టుడు : కొల్ల గొట్టడం
అర్తం : డబ్బు(అర్తం లేని బతుకు ఎర్తం...సామెత)
అర్తాల్ : సమ్మె
అర్దక్కెడు : అరతక్కెడ
అర్దాసు ముండ : హరిదాసుముండ
అఱ్ర : అర, గది
అఱ్రాసు : వేలం
అఱ్రెం : బతుకమ్మ ఏడవరోజు ఆడకపోవడం
అర్ష మొలలు : మొలలు
అర్సు కునుడు : ఏం కావాలో తెలుసుకోవడం, కనుక్కోవడం, మర్యాదచేయడం, కొట్టడం, వద్దన చేయడం
అల, అలా : ళ
అలగు : వేరే
అలగుండుడు : వేరు కాపురం
అలగ్ నిరంజన్ : ఏకో నారాయణ

అలగ్ సలగ్ : వేరుగా వుండడం
అలాయ్ బలాయ్ : కౌగిలింత
అలాల్ చేసుడు : సాయెబులు కోడి మొదలైన వాటిని మంత్రోచ్చారణతో మెడ సగం కోసి చంపడం
అలికిడి : జనసంచారం, చప్పుడు
అలిమి బలిమి చేసుడు : బలవంతం చేయడం
అలిష్ట : అలసట
అలిసింత : అలసంద
అలీప్ బేలు : ఉర్దూలో మొదటి అక్షరాలు
అలుపు : అలసట
అలుసు : చులకన
అల్క తక్కువ : గౌరవం తక్కువ, చులకన
అల్క పాటి : చవకరకం, తక్కువ ధరలో
అల్కగ : తేలికగా, సులువుగా, అలవోకగా
అల్కు జల్లుడు : కళ్ళాపి చల్లడం
అల్కు పిడస, అల్కు బట్ట : అలుకు చుట్ట
అల్కు పూతలు : అలకడం మొదలైనవి
అల్కుడు : మొలక అలకడం
అల్గ వోవుడు : పెళ్ళిళ్ళలో అల్లుడు అల్గవోవడం (ఇదొక ఆచారం)
అల్గం : వరికట్టల్ని బంతికొట్టేందుకు వీలుగా కల్లంలో అమర్చడం
అల్గమల్గం : చిందర వందర
అల్గుడు : అలుక వహించడం, చిన్న బుచ్చుకోవడం
అల్చల్(హల్ చల్) : సంచలనం
అల్మారి (పో) : అలమారి, అల్మైరా
అల్ము కునుడు : ఆలింగనం చేసుకోవడం, అలముకోవడం, వాటేసుకోవడం
అల్ల నేరేడు పండు : నేరేడు పండు
అల్లం : సింగినాదం జీలకర్ర లాంటి మాట, ఏమీ లేదని చెప్పడం(నా దగ్గర ఏముంది అల్లమా?)
అల్లకం : అల్లిక
అల్లపావ : అల్లం, మామిడి ముక్కలు కలిపి చేసిన పచ్చడి
అల్లమురబ్బా : అల్లం, చక్కెరతో చేసిన తీపి (పైత్యానికి విరుగుడిది)
అల్లర : విచారం (నాకెప్పుడు మా పెద్దోని గురించే అల్లర, వాడెప్పుడు మంచిగయితడో ఏందో)
అల్లల్లాడుడు : అల్లాడటం
అల్లా : దేవుడు
అల్లి పువ్వు : లిల్లీ
అల్లి రాని : అర్జునుని మరో భార్య
అల్వ (అ) : హల్వా
అల్వాటు : అనవాయితీ
అల్వాటు దొబ్బుడు : అలవాటు పడడం(చెడు పనులకు)
అల్వాట్ల పొర్పాటు : ఫ్లూక్ గా జరిగిన బాబతు
అల్వి : అలవాటు
అల్శింత కాయ : బొబ్బెరలాంటి కూరకు పనికొచ్చే కాయ, అలచంద
అవతారం : వేషం
అవద్దం : అబద్ధం (వభయోరభేదః)
అవస్త : వేషం, కష్టం
అవాజ్ : చప్పుడు, అల్లరి
అవాయి చెప్పులు : స్లిప్పర్లు
అవాయి జాజు : విమానం
అవార గాడు : బేవార్సుగాడు? అవారాగాడు
అవాల్తి : పూచీ, జామీను
అవుతల ఇవుతలకు పోవుడు : ఒకటి రెండులకు వెళ్ళడం, నేచురల్ కాల్స్ కు వెళ్ళడం
అవుతల వడుడు : చనిపోవడం,. పరలోక గతుడవడం
అవుతలెల్లుండి : ఎల్లుండి తర్వాత రెండో రోజు
అవుర్ : ఇంక, మరియు, మరల
అవుసర పూర్తి : అవసరం మేరకు
అవుసు పోరడు : పడుచు పిల్లవాడు
అవుసుల : అగసాలి, కంసాలి
అవ్వ : తల్లి, అమ్మమ్మ, నానమ్మ, ముసలిది
అవ్వ గారిల్లు : పుట్టినిల్లు, తల్లిగారిల్లు
అవ్వ బాకి : తల్లిఋణం
అవ్వ బిడ్డా! : అకటా!
అవ్వయ్య : తల్లిదండ్రులు
అవ్వల్ : మొదటి తరగతి
అవ్వల్ తాలూక్దార్ : కలెక్టర్

**అవ్వల్ దర్జగ (అ)** : చాలా చక్కగా, ప్రప్రధమంగా, ఉత్తమంగా, దర్జాగా
**అవ్వల్లా** : అకటా!
**అవ్వి** : అవి, అయ్యి
**అవ్విచ్చుడు** : సూది మొనతో చీము పట్టిన బొబ్బల్ని చిట్ల చేయడం, అవియించడం
**అవ్వీటిని** : వాటిని(అవట్రై - తమిళం)
**అవ్వేద్వంగ బిడ్డేడ్సినట్టు** : అంధ పరంపర న్యాయం
**అవ్వోడా** : తల్లి వంక వారా?
**అశుద్ధం** : మలాదులు
**అసరు** : ప్రభావం
**అసలు (అ)** : నిజప్రతి, మంచిది, వడ్డీకి యిచ్చిన సొమ్ము
**అసలు సంగతి** . వాస్తవం, నిజం
**అసలుది** : మగతనం
**అసలేరు** : అశ్లేష
**అసల్ దార్ కాన** : పహాణిలో పట్టాదారుని కాలం
**అసింత** : కాస్త అటువైపు, అటు వంక
**అసిలిత్తు మాట అన్లేదు** : చిన్నమాట కూడా అనలేదు
**అసోంటి** : అటువంటి, లాంటి
**అసోయ్ దూలా** : పీరీల పండుగనాడు ఆడే ఆట
**అస్కిని బుస్కిని చేసుడు** : తిమ్మిని బమ్మిని చేయడం
**అస్తర్** : చొక్కా కాలర్ మొదలైన వాటికి ఆలంబనగా వేసే గుడ్డ
**అస్తున్నడు** : వస్తున్నాడు
**అస్తకార్** : గోడలకు సన్నపు సిమెంట్ వేయడం
**అస్త్రగాలం** : వస్త్రగాలం
**అస్రె పిల గాండ్లు** : ఏమీ తెలియని పిల్లలు
**అస్సలు** : ఏమాత్రం

## ఆ

**ఆ అంటే ఓ రాదు ఓ అంటే నా రాదు** : ఏమీ తెలియదు అని అర్థం (ఓనమాలు రావనీ, అక్షరజ్ఞానం లేదనీ), అం అంటే దం అనలేనివాడు
**ఆ పూర్తి** : అంత మాత్రాన
**ఆ యంక** : ఆనక(ఆ వెనుక, అటు పిదప)
**ఆ యింత** : ఆ తర్వాత, మొత్తం
**ఆ యిన్ని** : ఉన్న (వి) అన్నీ
**ఆ యిల్ల** : రాత్రి
**ఆ సందుల** : అమధ్య, అప్పట్లో
**ఆ సందుల** : ఆ మధ్య, అప్పట్లో
**ఆం, ఆము** : అన్నము (చిన్న పిల్లల్ని ఉద్దేశించి ఆం తిన్నావా అంటాము)
**ఆంకారం** : అహంకారం(సహాయం "సాయం" అయినట్లు)
**ఆందాక** : అక్కడిదాకా, అప్పటివరకు
**ఆందెం** : అముదం
**ఆంద్రోల్లు** : ఆంధ్రులు
**ఆంబుక్క పెట్టుడు** : అన్నపు ముద్ద ఒకేసారి పెట్టుకోవడం, మరచిపోవడమ
**ఆంబోతు** : బలిష్టమైన కోడె, ఆబోతు
**ఆంరస్త** : జనసంచారం, రద్దీ గల రోడ్డు
**ఆకరి చూపులు** : అంతిమదర్శనం
**ఆకలైతుంది అంటే రోకలి మింగు మనుడు** : ఒక జాతీయం
**ఆకు** : ముక్క, పేక ముక్క
**ఆకు ఏసుకునుడు** : కిళ్ళీ వేసుకోవడం, తాంబూలం
**ఆకు జింపుడు** : చిత్రగుప్తుడు తన ఖాతా లోంచి సదరు వ్యక్తికి చావు నిర్ణయించడం
**ఆకు దేలు** : పచ్చని చెట్టుపైన ఉండే ఒక రకం పురుగు
**ఆకు పట్టుడు** : కల్లు తాగేటప్పుడు మర్రి మొదలైన ఆకులు పట్టి తాగడం
**ఆకు పురుగు** : ఆకు తెగులు
**ఆకు పొడి** : ఉప్పుకలుపని మిరపపొడి
**ఆకు పోకలు** : ఆకులు పోకలు
**ఆకు సిపాయి** : పేద్ద మొనగాడు
**ఆక్ తూ అని ఊంచుడు** : తుపుక్కున ఉమ్ముడు
**అగ పడుడు** : త్వరపడడం, తొందరపడడం
**ఆగం** : తొందర (వేగం లోంచి వచ్చి ఉంటుంది)
**ఆగనన్న ఆగడే గూనిపోశి మొగడే అన్నట్లు** : లేడికి లేచిందే పరుగన్నట్టు
**అగాయి బుగాయి తిర్గుడు** : పనీపాటా లేక తిరగడం

ఆగు : వాగు, ఏరు
ఆగుడు : మన్నడం (బట్టలు మొదలగునవి)
ఆగుతనే లేదు(రైలు) : ఆగడమే లేదు(రైలు)
ఆగులమాస : పసిరిక పాము
ఆగ్గెల వున్నడా : అదుపాజ్జల్లో వున్నాడా? (లేదని అర్థం)
ఆచ్చి పిట్ట ఎత్తుక పోవుడు : సంచార పక్షుల్లాంటివి, మనకిష్టమైన వాటిని తన్నుకొని పోవడం
ఆచ్చి పోవుడు : గ్రామాంతరం వెళ్ళడం (చిన్న పిల్లల భాష)
ఆజర్ (అ) : హాజరు, ఉపస్థితి
ఆజాద్ : విచ్చలవిడితనం, విశృంఖలత్వం, స్వేచ్ఛ, స్వాతంత్రం
ఆజాద్ మనిషి : బాధ్యతా, బాదరబందీ లేని స్వేచ్ఛా జీవి
ఆజు బాజుల : చుట్టు పక్కల
ఆట : షో
ఆట కమ్ముడు : రసకందాయంలో, రసపట్టులో పడడం
ఆట కోయిలి పిల గాండ్లు : ఆటపాటల మీద ఆసక్తిగల పిల్లలు
ఆట గాల్లు : క్రీడాకారులు
ఆట మీది టీట : ఆటల్లో పొరపాటున దెబ్బలు తగిలితే 'మాఫీ' చెప్పడం
ఆటల సారు : పి.ఇటి, వ్యాయామ ఉపాధ్యాయుడు
ఆటలు సాగయి : పప్పులు ఉడకవు
ఆటాన : అర్థరూపాయి, ఎనిమిదణాలు
ఆడ : అక్కడ.
ఆడ రాక పందిరి కురుస అన్నట్టు : ఆడలేక మద్దెల ఓటన్నట్లు
ఆడక్కలు : ఆడవాళ్ళు (కామాక్షమ్మ, వామాక్షమ్మల్లాంటి వాళ్ళు), అమ్మలక్కలు
ఆడర్ : ఆర్డర్
ఆడి గుట్లోడు, ఆడి గుల్లోడు, ఆడి బట్లోడు : ఆడంగి వెధవ
ఆడి పిల్ల : ఆడ శిశువు, అమ్మాయి, ఆడపడుచు
ఆడి పోరి : అమ్మాయి
ఆడి పోసు కునుడు : నిందించడం, ఆరళ్ళు పెట్టడం
ఆడి బిడ్డ, ఆడి విల్ల : ఆడపడుచు
ఆడి మనిషి : స్త్రీ
ఆడికాడికి : బొటాబొటిగా
ఆడికీడికి తిరుగుడు : పచార్లు చేయడం
ఆడిపిద్దం : ఆడించి ఉండే వాళ్ళం, ఆడిపించి వుండేవాళ్ళం
ఆడు : వాడు
ఆడుడు(గాలి మొదలైనవి) : వీచడం (గాలి) (అస్సలే గాలి ఆడుత లేదు-ఉడుక పోస్తున్నది)
ఆత్ కీ సపాయి : హస్త లాఘవం
ఆత్కడి (హాత్కడి) : చేతుల సంకెళ్ళు
ఆత్మ : ప్రేమ, దయ
ఆత్మ గునం : ప్రేమ స్వభావం
ఆదాబ్ : నమస్కారం
ఆదారం : బతుకు తెరువు
ఆనంగ : అక్కడినుండి (వాడు ఆనంగ వచ్చిండు, నేను ఈనంగ పోతున్న)
ఆనంద కలర్ : అల్లనేరేడు రంగు, జాంబురంగు, రామాగ్రీన్?
ఆనది : సరిపోదు, కన్పించదు (అది వానికి ఏ మాత్రం ఆనది)
ఆనలు : వానలు
ఆనిచ్చుడు : వాల్చడం
ఆనుడు : ఒరగడం, వాలడం
ఆనెలు : అనెకాయలు
ఆన్కం : పాకం పట్టడం (అరిసెలు మొదలైన వాటికి)
ఆన్గర్ర : ఊతకర్ర
ఆన్గెపు కాయ : సొరకాయ, అనపకాయ
ఆన్నుంచి : అక్కణ్ణించి
ఆన్వాలు పట్టుడు : గుర్తు పట్టడం, ఆనవాలు పట్టడం
ఆప సోపాలు : మల్లగుల్లాలు
ఆపతి : ఆపద, అత్యాశ (వానికి డబ్బులంటే అడ్డగోలు ఆపతి)
ఆపతి వడంగ పోతె అంబాడంగ వచ్చినట్లు : ఒక సామెత
ఆపతి వడుడు : ప్రసవ వేదన

ఆపతి సంపతి : ఆపద సంపదలు
ఆపస్ల : పరస్పరం
ఆపాచ్చున : అపేక్ష
ఆపారం : వ్యాపారం
ఆపారం అంగి · నిలువు చొక్కా? హాఫ్‌షర్టు
ఆబాది : పాత ఊరు (మాది కొత్త జమ్మికుంట గాదు ఆబాది జమ్మికుంట)
ఆబి తాబి : ఖరీఫ్, రబీ (ఆబ్ = Water)
ఆబ్కారి : ఎక్సయిజ్
ఆమడ : నాలుగు కోసులు, 8 మైళ్ళు
ఆమె : ఆవిడ
ఆమ్ దాన్ (ప) : ఆదాయం
ఆయమ్మ : అమ్మమ్మ
ఆయా (పో) : దాది, నర్సు
ఆయాల్ చాయాల్ : మెదడు, కాలేయం, హృదయం, మూత్రపిండాల్లాంటి ముఖ్య భాగాలు
ఆయి : తల్లి, జ్వరం
ఆయి బాయి : కావాల్సిన వాళ్ళు
ఆయి మనుడు : మంచిగవడం, హాయిగా వుండడం, శాస్తి జరగడం (ఇప్పుడు నీకు ఆయిమందా?నిందార్థంలో)
ఆయిటీ పూనుడు : తొలకరి రావడం
ఆయిషు పోసుకుని బతుకుడు : ఎదుటివాళ్ళ ఆయుపును తీసుకొని జీవించడం (నా ఆయుషు పోసుకుని బతుకు బిడ్డా)
ఆయిష్షు, ఆవుసు : ఆయుష్షు
ఆయె పాయె అల్లం సొంటాయె : ఒక సామెత
ఆయె పాయె చేసుడు : చావు బతుకుల్లో వుండడం
ఆరం : బలి, హార్యం
ఆరతి కర్పూరం : కర్పూరం
ఆరాం : విశ్రాంతి, విరామం
ఆరాం కుర్చి వాలు కుర్చీ, పడక కుర్చీ
ఆరాం జేసుడు : మేనువాల్చి విశ్రాంతి తీసుకోవడం
ఆరాం వుండుడు : బ్రహ్మాండంగా, విరామంగా వుండడం (నాకేంది?మంచిగ ఆరాం వుంది)
ఆరాటం : తపన (వానికి పైసలు సంపాదించాలన్న ఆరాటం ఎక్కువ)
ఆరి తేరుడు : ప్రావీణ్యం సంపాయించడం
ఆరీ : ఓరీ
ఆరు నూరయినా నూరు ఆరయినా : ఏది ఏమైనా
ఆరున్నొక్కటి : ఏడు(ధాన్యాదుల్ని కొలిచేటప్పుడు ఇలా అంటారు)
ఆరె : మరాఠీ వాళ్ళు, చెప్పులు కుట్టే సూది
ఆర్నె తాడు : నాగలి కోలకు కానికి కట్టేది
ఆర్మని : హార్మోనియం
ఆర్శీలు : కళ్ళజోడు, ఆర్సా, అద్దం -మరాఠీ పదం
ఆల : స్టెతస్కోపు
ఆలత్ (హాలత్)(అ) : పరిస్థితి
ఆలాద్రి : రైల్వే స్టేషన్ లోని బ్రిడ్జి
ఆలాపన : దృష్టి,జ్ఞప్తి (వానికెప్పుడూ మనస్సులో అదే ఆలాపన), యావ
ఆలి ముండ మొయ్య : ఒక తిట్టు
ఆలిశెం (లేదు) : తరువాయి, తోటే, వెంటనే (నేను అక్కడ దిగుడు ఆలిశెం లేదు బస్సు దొరికింది)
ఆలీ (హాలి) (పైసలు) (అ) : ఒకప్పుడు హైదరాబాద్ లో ఉండిన డబ్బులు
ఆలు గడ్డలు : బంగాళ దుంపలు
ఆల్బు కునుడు : వాల్బుకునుడు
ఆల్తు పాల్తు · అల్లాటప్పా?చెడ్డ
ఆల్వ : పీర్ల గుండం
ఆల్శెం : ఆలస్యం
ఆవ తొక్కు : మామిడిముక్కలు, కారం, ఆవాల పచ్చడి
ఆవటిల్లుడు : బెంగపడడం
ఆవటీల పెట్టుడు : పచ్చి మాంసానికి పసుపూ, కారం మొదలైనవి కలిపి తెల్లవారి వండుకోవడానికి వీలుగా వుంచడం
ఆవల : అవతల
ఆవలెల్లుండి : ఎల్లుండి తర్వాత రోజు
ఆశ పడుడు : ఆశించడం, ఎదురు చూడడం
ఆశ పుట్టుకచ్చుడు : ఆశ కలుగడం

ఆశ పెట్టుడు : కంటికి కురుపులు కావడం (వాడు ఎవరికో ఆశ పెట్టిండు- అందుకే కంటి కురుపులు అయినయి)
ఆశ పెట్టుడు : ప్రలోభ పెట్టడం
ఆశ(లు)పెట్టుకునుడు : ఆశించడం
ఆశన్న ఊశన్నలు : హసన్ హుసేన్‌లు
ఆశీర్వచనం : ఆశీష్మ
ఆసర : ఆధారం, ఒంట్లో సత్తువ
ఆసర పట్టుడు : బరువులు మొదలైన వాటిని ఎత్తడంలో సాయం చేయడం
ఆసాంతం : మొత్తం, ఆద్యంతం
ఆసామి : రైతు
ఆసు పాసుల : చుట్టుపక్కల
ఆస్కం మాస్కం : అషామాషీ
ఆస్టల్ : హాస్టల్,'వసతి గృహం
ఆస్తి : ఆశ (వాడు ఆస్తికి తాగుతడు) బహుశః ఆస్థలోంచి వచ్చుండాలి
ఆస్మాన్ : నీలం రంగు
ఆస్లెన్ : వ్యాజ్ లెన్
ఆస్సర్లు : హార్స్ పవర్లు, h.p.లు (మోటర్లు మొదలైన వాటివి)

## ఇ

ఇంక : తర్వాత
ఇంకా నిన్ను గంక : ఒక విషయం చెప్పేటప్పుడు ఎదుటి వ్యక్తి ఇంకా ఏమైంది అంటే ఇలా అంటారు
ఇంకోడింకోడైతే : మరొకడయి వుంటే
ఇంగటుకులు : ఇంగువతో తాలింపు వేసిన అటుకులు
ఇంగిలీకం : ఒకచేప, పెద్దతేలు
ఇంగిలీపీసు : ఇంగ్లీషు
ఇంగులం : నిప్పు
ఇంగో : ఇక, ఇదుగో
ఇంటామె : ఇంటావిడ, ఇల్లాలు
ఇంటాయిన : మావారు
ఇంటి ఇల్లాదులు : ఇంటిల్లిపాదీ
ఇంటి దేవుడు : ఇలవేల్పు, కులదైవం
ఇంటి నక్ష : ఇల్లు ప్లాన్
(ఇంటి) పట్టి : (ఇంటి) పన్ను
ఇంటి పట్టున : ఇంటి దగ్గర
ఇంటి మీద ఉండుడు : భర్తపోయిన మొదలైన స్త్రీలు పుట్టింటిలోనే వుండడం
ఇంటి మూడు సుట్లు దిర్గుడు : సాయం కోరి రావడం, ఆశ్రయించడం
ఇంటి మొకం పట్టుడు : తిరుగు ముఖం పట్టడం
ఇంటింటి (మా) రాజులు : ఇంటిల్లిపాదీ
ఇంటింటికి మంటి పొయ్యి : గృహచ్ఛిద్రాలు అని, ప్రతి యింటి దోసెకూ తూట్లే అని
ఇంటిది : ఇంటావిడ, ఇల్లాలు
ఇంటోదు దొంగల్ల కల్సినట్లు : ఇంటి దొంగను ఈశ్వరుడు కూడా పట్టలేడు
ఇంట్ల : ఇంటిలో
ఇండె తప్పుడు, ఇండె తిరుగుడు : చేతి కీళ్ళు, ఎముకలు మొదలైనవి తిరిగి పోవడం
ఇంద్ల : ఇందులో (ఇందులో-ఇందుల-ఇందుల-ఇంధ్ల) (దప్పి దప్పిలా)
ఇంధ్లల్లకు పోవుడు : గృహ ప్రవేశం
(ఇంత) మందిమి : (ఇంత) మంది
ఇంతట్లకే : ఇంతలోపే
ఇంతల : ఇంతలో
ఇంతలు : రెట్లు (ఇది దానికన్న ఎన్నింతలు ఎక్కువ?)
ఇంతాంత : ఆశ్చర్యార్థకం, చాలా
ఇంతెజాము(అ) : ఏర్పాట్లు చేయడం
ఇందు : విందు
ఇందూరు : నిజామాబాదు
ఇందె : మణికట్టు, మొదలైన వాటికి గట్టిగా దారంతో కడితే ఏర్పడే గుర్తు
ఇందే, ఇద్దే : ఇటుతీసుకురా, ఇటుతే
ఇంద్రజిత్తు : చాలా తెలివివరుడు (మాయోపాయాలు కల్గిన వాణ్ణి ఇలా పిలుస్తారు..అమ్మో వాడా ఇంద్రజిత్తు)
ఇంద్రజిత్తు మందిల పిత్తు : ఒక పలుకుబడి
ఇంద్రియం : వీర్యం

ఇక ఇకలు పక పకలు . నవ్వులు
ఇకారం దప్పిన ముచ్చెట్లు : వికారమైన రోత మాటలు
ఇకిలిచ్చుడు : పళ్ళు కనబడేలా నోరు తెర్వడం
ఇక్మత్ (హిక్మత్) (అ) : ఉపాయం
ఇగ : ఇక
ఇగ రాదు అగ రాదు : ఎంతకూ రాదని చెప్పడం (ఇదిగో రాదు అదుగో రాదు)
ఇగం : విపరీతమైన చలి (హిమం)
ఇగిలిచ్చుడు : పళ్ళు కనబడేలా నోరు తెరచి నవ్వడం
ఇగురం : లౌక్యం, ఉపాయం, తెలివి, వివరం, సమయస్ఫూర్తి
ఇగురు : చిగురు
ఇగురు వెట్టుడు : కాస్త లావు కావడం, చిగుర్చడం
ఇగురుడు : ఇంకి పోవడం
ఇగో, ఇగ్గో : ఇదుగో
ఇగ్గుడు : లాగడం
ఇగ్గులాడుడు : ఆడవాళ్ళను బలాత్కరించడం
ఇచారం జేసుడు : ఆలోచించడం, విచారించడం
ఇచ్చ : ఎవరంతటవాళ్ళు, స్వచ్ఛందంగా, స్వేచ్ఛగా (స్వ+ఇచ్చగా) ఇచ్చ (ఆ మీటింగ్‌కు వాళ్ళు పిల్వలేదు నా యిచ్చ నేను పోయిన)
ఇచ్చ గొట్టుడు : విడదీయడం
ఇచ్చంత్ర పడుడు, ఇచ్చంత్ర పోవుడు : ఆశ్చర్యపోవడం
ఇచ్చంత్రం, ఇచ్చిత్రం : విచిత్రం (విచిత్రాన్ని యిచ్చంత్రం అని పలకడంలో పూర్ణానుస్వారంతో ఏర్పడిన నాదం ఉంది)
ఇచ్చకాయలు కచ్చకాయలు : వివరాలు
ఇచ్చరిల్లి పచ్చవారినై . (విస్తరిల్లి సస్యశ్యామలంగా మారినై)
ఇచ్చిచ్చి అడుగుడు : వివరాలు(విచ్చివిచ్చి) అడగడం
ఇచ్చుక జడ అవుడు : చౌరవకొరవడి ఒంటరి అవడం
ఇచ్చుక పోవుడు : విఫలం కావడం (సంబంధాలు మొదలైనవి)
ఇచ్చుకం పుచ్చుకం : ఇచ్చిపుచ్చుకోవడాలు
ఇచ్చుకునుడు పుచ్చుకునుడు : లావాదేవీలు (లేనాదేనా, లావోదేవో)
ఇచ్చులు కచ్చకాయలు : వివరాలు
ఇచ్చుల్లారం : పాడుపాడై పోవటం
ఇజారం : ఆదివారం ? (ఉర్దూ ఇత్ వార్ లోంచి వచ్చిందా ?) (ఇల్లు ఇజారం పొయ్యి బుజారం – సామెత)
ఇజ్జత్ : గౌరవం, సిగ్గు, పరువు, ప్రతిష్ఠ
ఇజ్జత్ కా సవాల్ : ఆత్మగౌరవ సమస్య
ఇజ్జత్ తక్కువ పనులు : సిగ్గుచేటు పనులు, అగౌరవమైన పనులు
ఇజ్జత్ దార్ మనిషి : గౌరవనీయుడు
ఇజ్జత్ దావ (అ) : పరువు నష్టం కేసు
ఇజ్జత్ వంచనామ అవుడు : పరువంతా గంగపాలు కావడం
ఇజ్జె : విద్య
ఇజ్జె గల్లోడు బుద్ధి గల్లోడు పైస గల్లోనికి బాంచ : పసిడిగల్లువాని బానిస కొడుకులు
ఇజ్జ గాడు (హిజ్‌రా) : నపుంసకుడు
ఇటాంకల : ఇటువంకల, ఇటుకేసి, ఇటీవల (ఇటువంకల-ఇంటుఅంకల-ఇటాంకల)
ఇటుక మల్లె : ఒకరకం మల్లెపూలు
ఇటున్న పుల్ల అటు పెట్టడు : ఏమీ సాయం చేయడని అర్థం
ఇటేటు : ఇటువైపు
ఇట్టం : ఇష్టం
ఇట్టం లేని మొగుని మీద తల్వాలు పోసినట్లు : ఒక సామెత
ఇట్ల : ఇలా, (ఇట్లు)
ఇడం బెట్టుడు : వధువుకు పెళ్ళికి ముందు పూలూ, పండ్లు, మొదలైనవి పెట్టడం, తాంబూలాలివ్వడం (విడియం ఇడం అయ్యింది)
ఇడిశిన ముల్లె : బహిరంగమైనది, విడిచిపెట్టినది
ఇడుపు కాయిదం : విడాకులు (విడి పోయేందుకు రాసుకునే ఆకులు విడాకులు అయినట్లే విడిపోయే కాయిదాలు ఇడుపు కాయిదాలు)
ఇడ్డెన్లు : ఇడ్లీలు
ఇతల్ల చేసుడు : తెలియచేయడం, కబురు పెట్టడం

ఇత్తారాకులు, ఇత్తార్లు : విస్తరాకులు, విస్తర్లు, విస్తళ్ళు, ఆకులు

ఇత్తు ఈదునం : విత్తనాలూ గట్రా

ఇత్తునం : మగతనం

ఇత్తునాలు ఏసుదు : విత్తడం

ఇత్తులు : అక్షింతలు, శిక్ష, విత్తులు

ఇదువర్దాక : ఇప్పటిదాకా, ఇదివరదాక

ఇద్దరీట్ల : ఇద్దరిలో

ఇద్దుం : రెండు తూములు, ఇచ్చి ఉండేవాళ్ళం

ఇద్దెలు : విద్యలు, ఉపాయాలు, మాయలు

ఇద్దెలు వడుదు : ఉపాయాలు పన్నడం (వాదు మస్తు యిద్దెలు వడుతడు.. అంటే చాలా ఉపాయాలు, విద్యలు అన్నీ చూపుతాడు అని)

ఇనవర్స, ఇనవర్సె, ఇలవర్స : పద్ధతి, ఇంటి పద్ధతి(ఇలవర్స-ఇనవరస)

ఇనాం బూములు : నిజాం కాలంలో సుంకర్లు మొదలైన వారికి ఇవ్వబడిన భూములు

ఇనాం(అ) : కానుక, బహుమానం

ఇనుకుదు : ఇంకడం

ఇనుస్నార్ : రెండు వందలు

ఇప్ప సార : విప్పపూలతో కాచిన సారాయి

ఇమరస, ఇమరసం : విమర్శ, విచక్షణ

ఇమాకత్ : గర్వం, పొగరు

ఇమానం : కృతజ్ఞత, వినయం

ఇమానం లేనోదు : కృతఘ్నుదు

ఇమానంగ : ప్రమాణంగా

ఇమాన్ దార్ : కృతజ్ఞుదు

ఇముదుదు : ఒంటికి పడదం

ఇమ్మడి : రెండు రెట్లు

ఇమ్మడిచ్చుదు : ఒకటికి రెండుసార్లు ఇనుమడిస్తూ అడగడం, నిలదీయడం

ఇమ్మత్ (హిమ్మత్) : ధైర్యం

ఇమ్ల : డిక్టేషన్, ఉక్తలేఖనం

ఇయ్యం : వియ్యం

ఇయ్యక పోదునా? : ఇచ్చివుండే వాడిని కదా..(పోవుదునా నుండి వచ్చిందే పోదునా)

ఇయ్యర మయ్యర తిట్టుదు : చెడా మదా తిట్టడం

ఇయ్యాల్ల ఇంట్ల రేపు మంట్ల : పుట్టినవాదు గిట్టకపోదు అని

ఇయ్యాల్ల రేపు : నేడురేపు, ప్రస్తుతం (Now a days, these days), (ఇయ్యాల్ల+రేపు)

ఇయ్యేదు : (ఈ+ఏదు) ఈ సంవత్సరం

ఇర గోల : (వీరగోల)కొరదా

ఇర వోసుకునుదు : జుత్తు విప్పుకొని వుందడం

ఇరట్న పెట్టుదు : ఇరకాటంలో పెట్టడం

ఇరాం : విరామం

ఇరాం లేకుంట : అవిరామంగా, నిర్విరామంగా, అవిశ్రాంతంగా

ఇరాద : కోరిక

ఇరాని చాయ : హైద్రాబాదు హోటళ్ళలో సాధారణంగా లభించే ఇరానీ టీ

ఇరిక్కాయలు : కూరకు వాదే ఒక రకం కాయలు

ఇరుగ : విరగ, చాలా, తెగ

ఇరుగుదు : పరిష్కారం, పాలు విరగడం

ఇరుస : రెండు కుంచాలు (ధాన్యం కొలత)

ఇర్కదు దొర్కదు : చిక్కదు, దొరకదు

ఇర్కాటం : గొడవ, ఇరుకున పెట్టడం

ఇర్కుటం : ఇరుకు

ఇర్గ జూసుదు : బాగా చూడడం

ఇర్గ దన్నుదు : ఎముకలు విరిగేలా తన్నడం, ఇరగదీయడం

ఇర్గ వడుదు : ఒకరిమీద ఆధారపడడం (ఎక్కడి దరిద్రమో వాదు నా మీద యిర్గ వడ్డదు)

ఇర్తి : వృత్తి

ఇర్రిర్రు మనుదు : చలికి ఒళ్ళంతా పగిలి ఒకరకమైన బాధ కలగడం

ఇర్వాలు దున్నుదు : రెండుసార్లు దున్నడం

ఇర్సుక వడుదు : నడిచేటప్పుదు ఘోరంగా పడిపోవడం, దెబ్బలు తాకేలా పడిపోవడం

ఇల పీట : కత్తిపీట

ఇలం, పలం : ప్రతిఫలం

ఇలాక : ప్రాంతం

ఇలాయి బంతులు : ఒకరకం బంతిపూలు

ఇలాయిచీలు : ఏలకులు

ఇల్టం : ఇల్లటం, ఇల్లరికం
ఇల్లు ఇచ్చుల్లారం అవుడు : ఇల్లంతా పాడవడం (వేరు కాపురాలు మొదలైన వాటితో)
ఇల్లు గల్లోల్లు : ఇంటియజమాని తాలూకు
ఇల్లు చెడ గొట్టుడు : కులనాశనం చేయడం
ఇల్లు నింపడం : గృహప్రవేశం, కొత్త దంపతులను ఇల్లుచేర్చడం
ఇల్లు బంగారం అవుడు : ఇల్లు సిరిసంపదలతో నిండిపోవడం
ఇల్లు లేదు ముంగిలి లేదు ఇల్లూ వాకిలీ లేదు
ఇల్లు శిన్న వోయినట్లు అనిపిచ్చుడు . ఇల్లు బోసి వోయినట్లుండడం
ఇల్వ : విలువ, గౌరవం
ఇల్వారం : గుమ్మిపైమూత
ఇవతలకి : బయటకు
ఇవలచ్చునం : సలక్షణం
ఇవ్వి : ఇవి, ఇయ్యి
ఇవ్వీటిని : వీటిని (ఇవట్టై - తమిళం)
ఇశారం విచారం, ఆలోచన, (ఇత్తు చిన్నది, ఇశారం పెద్దది - పొడుపుకథ) (దీపం)
ఇశై : ఉపకరణం, వడ్రంగులు, కమ్మరులు మొదలైన వారు వాడే పనిముట్టు
ఇశ్శీ : ఛీ, ఇస్సీ
ఇష పాత్కం మనిషి : విషపాతకుడు
ఇష పాత్కులు : విష పాతకులు
ఇషార (అ) : సైగ
ఇష్ట పూర్తం, ఇష్ట పూర్తి, ఇష్ట పూర్తెంగ : ఇష్టపూర్వకంగా, ఇష్టపూరితంగా, మనస్ఫూర్తిగా
ఇసం లేకుంట : నిష్కల్మషంగా
ఇసం, ఇసమిసం : విషం, ఉప్పు, అధికం
ఇసంత : ఇటువైపు, ఇటువంక
ఇసపు బామనోల్లు : విశ్వబ్రాహ్మణులు, ఐద్దాయులు (వడ్ల, కమ్మర, కంచర, కాశె అగసాలులు)
ఇసప్పురుగు : దుర్మార్గుడు, విషప్పురుగు
ఇసాబ్ (హిసాబ్) (అ) : లెక్క
ఇసిరిసిరి కొట్టుడు : వాన విసిరిసిరి జోరుగా కురవడం
ఇసురుడు : వీచడం (గాలి)
ఇసుర్రాయి, ఇసుర్రవుతు : తిరగలి, విసుర్రాయి
ఇస్కు : విసుగు
ఇస్కుడు ఇస్కుడు అవుడు : బట్టలు ముడతలు పడడం
ఇస్కూలు : బడి, స్కూల్
ఇస్పీటు, ఈస్పేటు : చీట్లపేక
ఇస్పెషల్ ఇంతెహాన్ : పబ్లిక్ పరీక్ష
ఇస్క్రూ డ్రైవర్ : స్క్రూడ్రైవర్
ఇస్వీ : క్రీ.శ.
ఇస్స (హిస్సా)(అ) : పాలు, వంతు, భాగం
ఇస్సె దార్ : (వ్యాపారంలో, ఇంటిలో) భాగస్వామి, భూసంబంధమైన వాటిలో వాటాదారు

## ఈ

ఈ గడ్డ అ గడ్డ పట్టుకొని పారుడు : గట్లు ఒరసి ప్రవహించడం
ఈ నడ్మల : ఈ మధ్య, ఇటీవల
(ఈ) పాత : (ఈ) తేప
ఈ సందుల : ఇప్పట్లో, ఈ నడమ
ఈంచు : ఇంచ్, అంగుళం
ఈందాక : ఇక్కడిదాకా
ఈక గాదు తోక గాదు : లెక్కలోకిరాదు
ఈక లేదు తోక లేదు : తలాతోకాలేనిది
ఈకలు పీకిన కోడి తీరుగ : చిక్కి శల్యమై పోయినట్లు
ఈకుడు : కొట్టడం
ఈగలు జోపుకునుడు : గోళ్ళు గిల్లుకోవడం (పనిలేని సమయంలో)
ఈగుడు : చొరడం, దూరడం, ప్రవేశించడం
ఈడ : ఇక్కడ
ఈడిగ : గవుండ్ల
ఈడిగిల్ల వడుడు . ప్రాధేయపడడం, అడిగింది ఇచ్చేదాక పట్టుబట్టడం
ఈడు : వయస్సు
ఈడు మీద ఉండుడు : మాంఛి వయస్సులో ఉ ఒడడం
ఈడోల్లు : సమానవయస్కులు

ఈడ్చి ఇరవై తిట్టుడు : చెడామడా తిట్టడం
ఈడ్చి ఇరువై నాల్గు దెబ్బలు ఏసుడు : ఎడాపెడా విపరీతంగా కొట్టడం
ఈడ్చుకచ్చుడు : లాక్కురావడం
ఈడ్డులు : పేలగుడ్లు, ఈపి?, ఈరు?
ఈడ్చుక పోవుడు : గొర్రెలు మొదలైనవాటి గర్భస్రావం కావడం, చిక్కిపోవడం, ఈచ పోవడం
ఈత కఱ్ఱ . ఈటె కఱ్ఱ
ఈతలు : గేదె మొదలగువాటి ప్రసవాలు, కాన్పులు
ఈదర : (చలి) ఈదురు
ఈదులు : ఈతచెట్లు
ఈద్ ముబారక్ : బక్రీద్ శుభాకాంక్షలు
ఈనం : హీనం
ఈనంగ : ఇక్కడినుంచి, ఈ వైపునుంచి
ఈనుడు : ప్రసవించడం
ఈపు : వీపు
ఈపు యిమానం మోత మోగుడు : మంచి శాస్తి జరుగుతుందని చెప్పడం
ఈపు సాప్ చేసుడు : దేహశుద్ధి చేయడం
ఈపుకు సున్నం బెట్టుడు : వీపుకు దెబ్బలు తగిలేలా కొట్టి మళ్ళీ సున్నం పెట్టడం
ఈపుల పాపయ్యను లేపుడు · దెబ్బలతో వీపు బాధడం
ఈపుల ముల్లు పెరుగుడు : గర్విష్టి కావడం
ఈర్వెన : పేలదువ్వెన, పేనుగుడ్ల దువ్వెన
ఈల పీట : కత్తిపీట
ఈసం : వీసం, అణా
ఈసడిచ్చుకునుడు : ఈసడించుకోవడం
ఈస్పరయ్య · ఈశ్వరయ్య
ఈస్పరి . ఈశ్వరి

## ఉ

ఉంకు చెండి : మేలైన బంతి? ఎగిరే బంతి
ఉంకో పాలి : ఇంకొక పర్యాయం
ఉంకో, ఊకో : ఊరుకో, ఇంకా, ఇంకొక
ఉంగుటం : చెప్పు ఉంగుటం
ఉంగురం : ఉంగరం
ఉంచు కొన్నది : ఉంపుడు గత్తె(ఉంచుకొన్నది పోయింది ఉన్నది పోయింది– ఒక సామెత)
ఉంటది : ఉంటుంది
ఉంటి (ని) : ఉన్నాను
ఉంటె ఉట్ల పండుగు లేకుంటె అట్ల పండుగు : ఒక సామెత
ఉంటె వైకుంటం లేకుంటె ఊకుంటం : ఒక సామెత
ఉండ : దారపుండ, ఊబ్బుండ
ఉండమాను : కట్న కానుకలు
ఉండి : హుండీ
ఉండుంటే : ఉంటే(ఉండి వుంటే)
ఉండుట్ల : ఉండడంవల్ల, ఉండుట వల్ల (మీరక్కడ ఉండుట్ల మేం రావలసి వచ్చింది)
ఉండె : ఉన్నది, ఉండింది
ఉండె దప్పుడు : కీలు పట్టడం
ఉండేది లేదు : ఉండను అని అయిష్టంగా చెప్పడం
ఉండేలు : వడిసెల
ఉకుం (హుకుం) ఉక్మత్ (హుకూమత్)(అ) : అధికారం
ఉక్కులు : హుక్కులు(జాకెట్ మొదలైన వాటివి)
ఉక్మా : ఉప్మా
ఉగ, ఉగా : ఉత్సాహం
ఉగ్గ పట్టుడు : ప్రాయోపవేశం, ప్రాణాలు బిగపట్టుకోవడం
ఉగ్గం కట్టుడు : పాత్రను తాళ్ళతో ఉట్టిలో వలె కట్టడం
ఉగ్గు : బియ్యపు రవ్వ మొదలైన వాటితో పిల్లలకు తయారు చేసేది
ఉగ్రం : శివం, కోపం
ఉచితార్తంగ, ఉచ్చితార్తంగ : ఊరికినే , అనవసరంగా
ఉచ్చ : మూత్రం
ఉచ్చ గుంట : ఉచ్చ చెలమ
ఉచ్చ గుంటల చాపలు పట్టుడు : నీచమైన తగని పని
ఉచ్చ పీతి ఎత్తి బోసుడు : మలమూత్రాదులు తీయడం, సేవలు చేయడం

ఉచ్చ పోసు కునుడు : భయపడడం, చిన్న పిల్లలు పక్క తడపడం
ఉచ్చిలోల్లు/ఉచ్చిడోల్లు ఎంగిలి తినే బానిసలు, చిల్లర మనుషులు
ఉచ్చిల్ గునం : కొంచెపుతనం (ఉచ్చిల్, ఉచ్చిష్టం, ఎచ్చిల్ – ఎంగిలికి తమిళ సమానార్థం)
ఉచ్చిష్టం, ఎచ్చిల్ : ఎంగిలి
ఉజ్జత్ మొండిపట్టు
ఉజ్జో : కుక్కని రమ్మని పిలవడం
ఉట్టి శేర్లు : ఉట్ల తాళ్ళు
ఉట్టిగ, ఉత్తగ, ఉత్తిగ, ఉత్తుత్తగ . ఊరికినే, ఉచితంగా
ఉడాన్ : కఱ్ఱసాములో ఎగరడం
ఉదాయించుడు : తప్పించుకుపోవడం
ఉడిగిపోవుడు : కాయలు ఎండిపోవడం
ఉడుం పట్టు : గట్టి పట్టుదల
ఉడుక పెట్టుకునుడు : వండుకోవడం
ఉడుక పోత : ఉక్కపోత
ఉడుకు . వేడిమి
ఉడుకు నీల్లు : టీ, వేడినీళ్ళు
ఉడుకు నెత్తురు మీదున్నోల్లు : పడుచు పిల్లలు
ఉడుకుడు, ఉడుక పోసుడు : ఉక్కపోయడం
ఉడుగు పండ్లు : ?
ఉతారు దిగుడు, పల్లం, బ్రాట్ ఫార్వర్డు?
ఉత్కం : నీళ్ళు
ఉత్త బఱ్ఱయ్య ఎందుకూ కొరగానివాడు
ఉత్త మన్ని గాదు : గర్భిణి స్త్రీ
ఉత్తగ · అప్పనంగా(అర్పణంగా అని)
ఉత్తగ లేదు పచ్చిగ లేదు : ఏదీ ఉచితంగా లేదని చెప్పడం
ఉత్తరం ఏసుడు : ఉత్తరం రాయడం
ఉత్తరాసి : సరిగా గడపపై భాగం
ఉత్తరిచ్చుడు : మాటకదపడం, ప్రత్యుత్తరం యివ్వడం
ఉత్తరేని : ఉత్తరేను
ఉదరు : మినహాయింపు? పరిష్కారం? ముగింపు? ముక్తాయింపు?
ఉదార్ : ఉద్దెర, అరువు
ఉదార్నం : ఉదాహరణ, నిదర్శనం
ఉదెం : హృదయం
ఉద్దరిచ్చుడు · ఉద్ధరించడం
ఉద్దాన : మెడకు
ఉద్దార్కం : ఉద్ధారం, ఉద్ధరణ, అభివృద్ధి
ఉద్దునూర్తంగ : ఉత్త పున్నేనికి
ఉద్దులు : ఆటగాళ్ళు
ఉద్దెం : యుద్ధం (యుగాది ఉగాది అయినట్లు)
ఉద్దెర : అరువు, ఎరువు
ఉద్రాక్ష : ఒక రకం పూలు, రుద్రాక్ష?
ఉన్క : ఊక
ఉన్క మీది రోకలి లెక్క ఎగురుడు : ఎగిరెగిరి పడడం, ఊక దంపుడు
ఉన్న జమ గాదు లేని జమ గాదు : లెక్కలోకి రాని పరిస్థితి
ఉన్న మారాజులు : సంపన్నులు
ఉన్న మారాజులు లేని మారాజులు : ధనికులు, బీదలు
ఉన్నదున్నట్లు · యథాతథంగా
ఉన్నయి ఊడవ్వ అవుడు : ఉన్నడబ్బులు ఊడగొట్టుకోవడం
ఉన్నోడు లేనోడు : ధనిక, పేదలు
ఉప శాంతి కోసం : ఉపశమనం కోసం
ఉప సర్పంచ్ : సర్పంచ్ తరువాతి వ్యక్తి లేదా పదవి
ఉపదేశం తీసికొనుడు : ఆధ్యాత్మిక గురువు గారితో బోధ పొందడం
ఉపాసం : ఉపవాసం, పస్తులు
ఉపాసముంటె అప్పుతీరది, ఊపిరి వట్టె బొఱ్ఱ నిండది : ఒక సామెత
ఉప్పప్పు ఉండుడు : ఉప్పగా ఉండడం
ఉప్పరి పని : మట్టి తవ్వడం, మోయడం లాంటి పనులు
ఉప్పలమ్మకు చేసుడు : ఒక గ్రామదేవతకు తిరునాళ చేయడం
ఉప్పసో వూరటో : పిచ్చాపాటీ, మనసు తేలిక పడే కబురులు
ఉప్పావ : కారంలేకుండా మామిడి ముక్కలు

ఉప్పుతో చేసినది
ఉప్పాసు : ఉప్పు, పసుపు, కారం మెత్తగా నూరి పశువుల నాలుకలకు రాసే మందు (నాలుక శేర్ల వ్యాధికి)
ఉప్పిసం : తెగ ఉప్పగా ఉండడం
ఉప్పు కారం దిన్న శరీరం : చీము నెత్తురున్న శరీరం (కామ క్రోధాదులు తప్పనిసరి)
ఉప్పు తిని బత్కుడు : ఒకరికి బానిసగా బతకడం
ఉప్పు నీల్లు : కఠినజలం
ఉప్పు పుట్టక పోవుడు : పరపతి లోపించడం
ఉప్పు పుట్టుడు : పరపతి ఉండడం
ఉప్పు పేరుడు : పచ్చళ్ళలో ఉప్పు పేరడం, శరీరం పైన బట్టల పైన చెమట పేరుకు పోవడం
ఉప్పు రాయోలె ఉండుడు : దిట్టంగా ఉండడం
ఉప్పుంటే పప్పుండది : పప్పుంటే వుప్పుండది (ఉప్పు అంటే ఊరగాయ ఉండదు)
ఉప్పుడు : బాధపెట్టడం (ఉడకబెట్టడం) , పిండి ఉప్పడం, రొట్టెలు చేయుటకు వేడి నీటిలో పిండి ఉప్పడం
ఉప్పుడు ఉపాసం : ఉపవాసాలు
ఉప్పుడు పిండి : ఉప్మా
ఉప్పుడు బియ్యం : బాయిల్డ్ రైస్
ఉప్పుతో తొమ్మిది పప్పుతో పది : సంసారం గడవడానికి చాలా వస్తువులు కావాలని చెప్పడం
ఉప్పుప్పు : ఉప్పు
ఉప్పులం : పుట్టగొడుగు (ఉప్పులం యింట్లో మొలిస్తే ఏదో ఉపద్రవం వచ్చినట్లు భావిస్తారు. ఉపప్లవం, లేదా విప్లవం లోంచి ఈ పదం రావచ్చు)
ఉబ్బరిచ్చుడు · ఉక్క పోవడం
ఉబ్బు : ఊబ, ఉత్కంఠ, ఊబి, గర్వం, ఉబలాటం
ఉబ్బు (దు)గాలె : పొగడ్తలకు పొంగిపోయేవాడు
ఉబ్బు ఆగక : ఉండబట్టలేక
ఉబ్బు పెయ్యి : ఊబ కాయం
ఉబ్బుడు : వాయడం, ఉబ్బిపోవడం
ఉమరు : అత్తెసరు వరన్నం
ఉమర్ ఖైదు : యావజ్జీవ కారాగార శిక్ష
ఉమ్మగిల్లుడు : అన్నం క్రమంగా ఉడకడం
ఉమ్మయ్య జక్కయ్య : దారినపోయే దానయ్య (ఎవరు పడితే వారని)
ఉమ్మర్ (అ) : వయస్సు
ఉమ్మిరి మీదుండుడు : తీవ్రంగా వుండడం(ఉమ్మర్ వయస్సు మీద వుండడం)
ఉరుం : గజ్జిల్లో దిగిన వాపు
ఉరుపు : ఇల్లంతా ఉరవడం
ఉర్కుడయ్యరోల్లు : దాదాపు పరిగెడుతున్నట్లు నడిచే శ్రీవైష్ణవులు, తొందరపడేవారు, ఇత్తడి చెంబును నెత్తిపై పెట్టుకుని పరుగెడుతూ, ఆగుతూ బియ్యం యాచించే వాళ్ళు
ఉర్కుడు : పరుగెత్తడం
ఉర్కులాట : హడావుడి, ఉరుకులు పరుగులు, ఉ బలాటం, మిడిసిపడడం
ఉర్దు : హిందూస్థానీ భాష, ఉర్దూ
ఉర్దు మిడిల్ : ఇంగ్లీషు రాయని ఏడో తరగతి
ఉర్రడ్గ : గట్టిగ?ఒరవడిగ?
ఉర్సు : మహమ్మదీయ గురువుల సమాధుల వద్ద జరిపే జాతర
ఉర్సుడు : ఇల్లు కురవడం
ఉలాల్ : బండి వెనుక బరువు ఎక్కువై ముందు భాగం పైకి లేవడం
ఉలిపి కట్టె : నారు మళ్ళలో గడ్డిని వేరుచేసే పనిముట్టు
ఉలుకు లేదు పలుకు లేదు : ఉలుకూపలుకూ లేదు
ఉల్కి పడుడు : ఉలిక్కిపడడం
ఉల్ట కర్చులు : అనవసరమైన పనికిరాని ఖర్చులు
ఉల్ట కుట్టు : తిబ్బి
ఉల్ట పల్ట : తారుమారు
ఉల్టా : పైగా
ఉల్ల/ఉల్లా : సంభాషణలో వాడే పదం(ఏందుల్ల ఎటో చెయ్యవడితిరి)
ఉల్లారుడు : లోపల ఆరి బయట ఆరక పోవడం
ఉల్లాసం : ఉత్సాహం
ఉల్లి గడ్డ బాంబు : దీపావళి టపాసుల్లో ఒకటి
ఉల్లి గడ్డ శాస్త్రం : ఒజ్జల పుచ్చకాయ, పరాయివాళ్ళకి

చెప్పి తాను ఆచరించని శాస్త్రం
**ఉల్లి గడ్డల పులుసు** : చింతపండు, ఉల్లిపాయలతో చేసిన చిక్కని పులుసు
**ఉల్లి గడ్డలు** : ఉల్లిపాయలు
**ఉల్లుల్లు** : వదులొదులు
**ఉల్లూ గాడు** : గుడ్లగూబ లాంటివాడు?
**ఉల్లూరంగ** . వదులుగా
**ఉల్లో** : పండ్లు అమ్మటానికి ముందు వాడే పదం
**ఉల్లోపల** . ఇంటికి సంబంధించి లోపలి కొలత (Inner measurement)
**ఉశ్కె చేసుడు** : పప్పులు మొదలైన వాటి లోంచి ఇసుకను చేటలతో చెరిగి తీసివేయడం
**ఉశ్కె జాలి** : భవన నిర్మాణంలో ఇసుకను పట్టే ఒక సాధనం
**ఉశ్కె బంతులు** : ఒక రకం బంతి పూలు
**ఉశ్యార్ (ప)** : చురుకైన తనం, తెలివితేటలు, హుషార్
**ఉషారుగ ఉండుడు** : ఆరోగ్యం కుదుటపడడం
**ఉష్ మనుడు** : ఉసూరుమనడం, ఉస్సురనడం, ఈసురోమనడం
**ఉస్కెల ఉచ్చ పోసినట్లు** . చేసిన మేలు మరచినట్లు, వ్యర్థం కావడం
**ఉసుకు లగా** : ఉసిగొల్పడం, ఉస్ కో లగావ్?(కుక్క మొదలైనవాటిని)
**ఉసురు పోసుకునుడు** : చాలా కష్టపెట్టడం, ప్రాణం తీయడం
**ఉసుల్ల పుట్ట** : కాణాచి
**ఉసుల్లు** : ఇసుళ్ళు
**ఉసూల్** : పద్ధతి
**ఉస్కె** : ఇసుక
**ఉస్కె ఉడికినట్లు** : అట్టుడికినట్లు
**ఉస్కెటెక్క** . కోకో
**ఉస్కో అనుడు** : ఉసిగొల్పడం(కుక్క మొదలైన వాటిని)

## ఊ

**ఊ అనక ఉప్పు రాయి అనక** : ఏమీ అనక, మాటకు బదులివ్వక
**ఊ అనుడు** : ఊ కొట్టడం
**ఊ లేదు ఆ లేదు** · ఏమీ లేదు
**ఊం, ఊము** : ఉమ్మి, ఉమ్ము
**ఊకుంచుడు** : ఓదార్చడం
**ఊకుండ బుద్ధి గాక** : ఉండబట్టలేక
**ఊకుడు**,('నూకు' లో పదాది నకారలోపం) ఊద్చుడు : ఊద్చడం, చిమ్మడం
**ఊకూకె** . మాటి మాటికి
**ఊకె** : ఊరికే, మాటిమాటికీ
**ఊకెనన్న** : అనవసరంగా
**ఊగుడు** : సమ్మతించడం
**ఊగులాట** : ఊగిసలాట (ఎంతకాలం ఈ ఊగులాట)
**ఊగులాడుకుంట వచ్చుడు** : రిక్త హస్తాలతో వేలాడేసుకుని రావడం
**ఊడిగెం** : చాకిరి
**ఊదర పట్టుడు (కడుపంతా)** : కడుపంతా బిగుతుగా వుండడం
**ఊదు** : సాంబ్రాణి
**ఊదు గాలది పీరి లెవ్వది** : ఏ పనీ కాదు అని చెప్పడం
**ఊదు వత్తి, ఊదు బత్తి** : అగరువత్తి
**ఊదురు గొట్టం** : పొయ్యి ఊదే గొట్టం
**ఊప** : కోడె
**ఊపిరి పట్టింది** : గుక్కపట్టింది(పిల్ల)
**ఊపుడు (తల)** : తల వంకించడం , తలఆడించడం (తల కంపించడం అయి వుంటుంది)
**ఊపురం** : మూపురం
**ఊబ పోతు** : చూపుల గుర్రం లాంటిది
**ఊబిద్దార్లు, ఊబుద్దార్లు** : విభూతిదారులు, శైవులు
**ఊబ్ది** : విబూది, విభూతి
**ఊబ్దుండలు** : విభూతి ఉండలు , కోడిగుడ్లు
**ఊర విశ్కె** · ఊరు పిచ్చుక
**ఊర విశ్కె గుడ్డల రోకలి గుచ్చినట్లు** : పిచ్చుక మీద బ్రహ్మాస్త్రం
**ఊర విశ్కె పానం** : అల్ప ప్రాణం, అక్కుపక్షి ప్రాణం

ఊరంత ఒక్కటి చేసుడు : అందరికీ తెలియచేయడం
ఊరడమ్మ : ఒక గ్రామదేవత
ఊరవంది : ఊరపంది, ఊరబంది
ఊరా?అడివా?(ఇది) : సరైన న్యాయం జరగనప్పుడు అనే మాట
ఊరి కోడి : నాటు కోడి
ఊరి మొకం జూల్లేదు : ఊరికి తిరిగి వెళ్ళలేదు
ఊరిచ్చుడు : ఊరించడం
ఊరియ : యూరియా (పదాది యకారలోపం) యుగాది ఉగాది అయినట్లు
ఊరు గాని పాంతెం గాని : ఊరూవాడా కాని
ఊరు దిర్గుడు : ఊరేగింపు, ఊరేగడం
ఊరు పట్టుకొని ఉండుడు : ఊళ్ళో స్థిర నివాసం చేయడం
ఊరు మీద ఊరు పడుడు : ఇక్కడి సూర్యుడు అక్కడ పొడవడం లాంటి వాక్యం (మిన్ను విరిగి మీద పడడం, వాడు ఊరు మీద పద్దా తాగుడు మానడు) (ఊరుమీద ఊరు వడుడు సహజత్వానికి దగ్గర)
ఊరు మీద పడుడు : యధేచ్ఛగా తిరగడం (ఆబోతులాగా)
ఊర్లకు శని జుట్టుకునుడు · ఊళ్ళకు ఊళ్ళు పాడయి పోవడం
ఊర్సుక తినుడు : గిన్నెలోంచి మొత్తం (ఊరిచి) ఊడ్చుకు తినడం
ఊల పెట్టుడు : పురికొల్పడం, ఆశ పెట్టడం, మొదలు పెట్టడం
ఊల్ దారం : ఉన్నిదారం
ఊస బియ్యం · పచ్చి పచ్చజొన్నలు ఉడకపెట్టడం, ఊచలనుంచి రాల్చిన పచ్చి జొన్నలు వేపుకున్నవి
ఊసి పోవుడు : ఊడిపోవడం(పళ్ళు మొదలైనవి)
ఊసిళ్ళు : ఉసిళ్ళు, ఇసుళ్ళు
ఊసులు : కళ్లకు కట్టిన ఊసులు, నేత్రమలం, పుసి

## ఋ

ఋ : అరు (ఋ అనే అక్షరాన్ని ఆంధ్రలో అరు అంటారు)

## ఎ

ఎంకట్రామడు : తుపాకిరాముడు, పిట్టలదొర, మగగురి
ఎంకయ్య : వెంకయ్య (వెనకయ్య, వినాయకయ్య)
ఎంకయ్య అడుగులు : వినాయక చవితినాడు ఇంట్లోకి గణపతి నడిచి రావడానికి సున్నం, జాజులతో వేసే గుండ్రని గుర్తులు
ఎంకయ్య పండుగు : వినాయక చవితి
ఎంకయ్య పూలు : ఒక రకం పూలు
ఎంకు లాడుడు, ఎనుకు లాడుడు : నెమకడం, వెతకడం
ఎంగిలి పూలు : మహాలయ అమావాస్యనాటి బతుకమ్మ పూలు, ఇవి బతుకమ్మ పండగ మొదటి రోజువి
ఎంగిలి మంగలం : అంతా ఎంగిలిమయం చేయడం
ఎంట పడుడు : వెంబడించడం, వెంట పడడం
ఎంటి రామరావు : NT రామారావు
ఎంటికంతల, ఎంటికె మందం : వెంట్రుకవాసిలో
ఎంటికె తెంపి పారేస్తే కొసా మొదలు తెల్వది : తలా తోకా తెలీని స్థితి (ఒక సామెత)
ఎంటికె తోటి సమానం : పెద్దగా లెక్కలోకి రానిది
ఎంటికె పోసలు : తలవెంట్రుకలు
ఎంటికెలు : జుత్తు, జుట్టు
ఎంటికెలు రాల గొట్టుడు (నెత్తి) : చాలా తిప్పలు పెట్టడం
ఎంటికెలు తీసుడు : కేశఖండనం
ఎంటికెలు తెల్ల వడుడు : వెంట్రుకలు నెరవడం
ఎంటికెలు నడుసుడు : వెంట్రుకలు నెరవడం
ఎంటికెలు నిక్క వొడ్సుడు : రోమాంచం, గగుర్పాటు, ఒళ్ళు గగుర్పొడవడడం, కంచుకి తగాత్రం
ఎంటికెలున్న కొప్పు ఎటు ముడిశినా అందమే : ఒక సామెత
ఎంటు · వెంటు(గడ్డితో తయారుచేసిన త్రాడు)
ఎంటోడు : NT రామారావు
ఎండ ఉమ్మిరి తగ్గుడు : ఎండల తీవ్రత తగ్గిపోవడం
ఎండ ఎటో గొట్టుడు : ఎండ తీవ్రతను చెప్పే వాక్యం

ఎండ ఎలుమోదు వాన తురుకోదు : ఒక సామెత
ఎండ కొర్రాయోలె కొట్టుదు : ఎండ చంద్ర నిప్పులు చెరగడం
ఎండ తాపం : ఎండ తీవ్రత
ఎండ దెబ్బ తాకుదు వడదెబ్బ తగలడం
ఎండ నిలవడి కొట్టుదు : ఎండలు మండి పోవడం
ఎండ పండు తినుకుంట వచ్చుదు : మంచి ఎండలో రావడం
ఎండ పూట · మధ్యాహ్నం
ఎండ పొడ : లే యెండ, నీరెండ, ఈరెండ
ఎండ పొడుపు : సూర్యోదయం, ఎండ
ఎండ పొడుపుకు కూసునుడు పొద్దుటి పూట ఎండకాగడం
ఎండ పొద్దు పగలు
ఎండ సుర్రు మనుడు : ఎండలు మండి కాళ్ళు చుర్రుమనడం
ఎండలు ముదురుడు : ఎండలు మండి పోవడం
ఎండి గోరు : గోరుగల్లు
ఎండుక పోవుడు : కృశించడం
ఎండుగు : ధాన్యం ఎండబెట్టిన ప్రాంతం
ఎండేసుడు : బట్టలు ఆరవేయడం, ఆరగట్టడం, ఎండగట్టడం
ఎండ్రి కాయ : పీత, ఎండ్రి
ఎండ్రిన్ ఒక రకం విషం
ఎండ్ల : ఎందులో, దేనిలో
ఎంత కష్ట పడ్డా ఏడే మాన్కలు అన్నట్లు : గొర్రె తోక బెత్తెడే అన్నట్లు
ఎంత గనం : ఎంతవరకు, ఎంతఘనం
ఎంత లేదన్నా కనీసం, అధమపక్షం
ఎంతల : ఎంతలో
ఎంబడి : వెంటనే
ఎంబేరు సామి : రామానుజుడు
ఎకలెకలు : వెకిలి వెకిలి
ఎకురం . ఎకరా
ఎక్క తక్క · ఎక్కువగా
ఎక్క, ఎక్కా : ఆసు (చీట్ల పేకలో) బుడ్డి దీపం, ఎక్కువ
ఎక్కడ కానోల్లను చేసుదు : ఎటూకాని కొరగాని వాళ్ళను చేయడం
ఎక్కడ పొందది : ఎక్కడా స్థిరంగా వుండదు
ఎక్కడికి పోయినా ఏడే మాన్కలన్నట్లున్న బతుకు · దేనికీ సరిపోని దరిద్రపు బ్రతుకు
ఎక్కి పోవుడు : గర్వాదులు పెరిగిపోవడం
ఎక్కిచ్చి చెప్పుదు : ఉన్నవీ లేనివీ కల్పించి పురి ఎక్కించి చెప్పడం
ఎక్కిరిచ్చుదు : వెక్కిరించడం
ఎక్కిల్లు పట్ట లేదు (వానికి) : అవసరం లేదు
ఎక్కుడు తీగ : మానేరు, జ్యోతిష్మతి, కటభి
ఎక్కువల ఎక్కువ : గరిష్ఠంగా
ఎక్కువలు తక్కువలు : హెచ్చుతగ్గులు
ఎక్కెక్కి ఏడ్చుదు : వెక్కి వెక్కి ఏడ్వడం
ఎక్కో : ఎక్కువ
ఎక్బాల్ డిగ్రీ : ఒప్పందపత్రం (భూమి తాలూకు) కోర్టు ద్వారా రాసుకునేది
ఎక్రార్ నామ . ఒప్పందపత్రం (భూమి తాలూకు)
ఎక్సర్ · ఎక్కువ?ఎక్సెస్
ఎగ జల్లుదు · డబ్బును మంచి నీళ్ళ ప్రాయంలా ఖర్చుచేయడం
ఎగ దన్నుకచ్చుదు(దుక్కం) : తన్నుకురావడం
ఎగ దోసుదు · ఉసిగొల్పడం
ఎగ బెట్టుదు · కుక్క మొదలైన వాటిని ఉసిగొల్పడం, అప్పు తీర్చకపోవడం
ఎగ వదుదు : కొట్లాడడం
ఎగ వోసుదు : రొప్పడం, ఎగశ్వాస తీసుకోవడం, తూర్పార బట్టడం, ఎగువకుపోవడం
ఎగిరి పడుదు : మిడిసిపడడం
ఎగిర్త పడుదు : వేగిరపడడం
ఎగిర్తం : వేగిరపాటు, వేగిరం
ఎగిలి వారంగ · తెల్లవారగా(ఎగిలివారంగ, ఎలుగువారంగ, వెలుగు వారంగ, వెలుగు పారంగ)
ఎగుడు : పేలడం (బాంబులు మొదలైనవి) మోగడం
ఎగుసం, ఎవుసం : వ్యవసాయం
ఎగేసుదు : చెడుపనులకు ప్రోత్సహించడం,



సుందరయ్య గ్రంథాలయ ... 12720 ... A.C. No.

ఉసిగొల్పడం
ఎగ్గిలి ఎగ్గిలి చేసుడు : వెడ్డిపనులు చేయడం
ఎగ్గిలి పోరి : వెడ్డి పిల్ల
ఎగ్గ లేదు సిగ్గ లేదు : ఎగ్గూ సిగ్గూ లేదు
ఎగ్గెలి తనం : వెకిలి తనం
ఎగ్గొట్టుడు : ఎగనామం బెట్టడం (బడికి, బాకీకి)
ఎచ్చు వెట్టుడు : నీళ్ళు మొదలైనవి వెచ్చబెట్టడం
ఎచ్చుమ్మ : యశోదమ్మ
ఎచ్చాలు : కూరలకు , ఔషధాలకు, ఊరగాయలకు కావల్సిన మసాలా దినుసులు
ఎచ్చి పచ్చి చేసుడు/అవుడు : అన్నం, ఎచ్చాలు మొదలైనవి ఉడికీ ఉడక్క వేగీ వేగక పోవడం (కాస్త ఉడికించిన, వేపిన కారణం చేత హెచ్చి మరికొంత ఉడకని, వేపని కారణంచేత పచ్చి అవడం)
ఎచ్చుడు : ఊరు, మంద మొదలైనవి హెచ్చడం, వృద్ధికావడం
ఎచ్చుతచ్చులు : హెచ్చుతగ్గులు
ఎచ్చురం మాటలు : అతిశయోక్తులు
ఎచ్చులు : పెగ్గెలు
ఎటమటం : కిందు మీదు కావడం, ఎడమదుగు
ఎటు : ఎక్కడికి
ఎటు గాని యాల్ల : వేళగాని వేళ
ఎటు గుడుక : ఎలాగూ
ఎటుపెట్టి, ఎటు దిరిగి : ఏది ఎట్లయినా
ఎట్టి : వెట్టి
ఎట్టోల్లు : వెట్టి పనివాళ్ళు (సుంకరులు)
ఎట్ల : ఎలా
ఎడ పిల్ల : పాలు త్రాగే పిల్లకన్నా పెద్దపిల్ల
ఎడాల్పు, ఎల్పు, ఎల్మ : వెడల్పు
ఎడ్డి కాలం : (తెలివిలేని) కాలం, అభివృద్ధి కాని కాలం, అమాయకంగా గడిపిన కాలం
ఎడ్డి జనం : తెలియని జనం
ఎడ్డి పోర గాండ్లు : కల్లాకపటం తెలియని వాళ్ళు, అమాయకులు
ఎడ్డి మొకం : తెలియనివాడు, వెడ్డి/దేబె/బేలమొగం
ఎడ్డిచ్చుడు · వెక్కిరించడం
ఎడ్డిర్కం : మొహమాటం, కల్లాకపటం,కళంకం
ఎడ్డిర్కం లేకుంట : నిర్మొహమాటంగా
ఎడ్డెం అంటే తెడ్డెమంటడు, తెడ్డెమంటే ఎడ్డెమంటడు : ఈదాడంటే కోదాడనడం, ఎతి అంటే మతి అనడం
ఎడ్డెక్కిరి తనం : వెడ్డిగాను, వెక్కిరింతగానూ వుండే అమాయకత్వం
ఎడ్డోడు : అమాయకుడు
ఎడ్లు : ఎద్దులు
ఎత : వెత, వ్యధ, మంచీ చెడులకు సంబంధించిన మాట
ఎత లేదు కత లేదు : ఏ విషయమూ అక్కరలేని స్థితి
ఎత్తి కోలు మొత్తి కోలు : దారిద్ర్యావస్థ
ఎత్తి పోవుడు : తప్పిపోవడం (బస్సు మొదలైనవి)
ఎత్తిచ్చుడు : పెళ్ళి వరుడింట్లో జరుగడం
ఎత్తు : సమానం
ఎత్తు కట్టుడు : దొంగిలించి తేవడం
ఎత్తు గట్టుడు : త్రాసు సమానంగా లేకపోతే బరువు వేసి లేదా తీసి సమానం చేయడం
ఎత్తు గడ్డ, ఎత్తు బోరు : ఎగుడు, మిట్ట, దిబ్బ?
ఎత్తు వంపులు, ఎత్తులు వంపులు, ఎత్తులు వంతలు : ఎత్తపల్లాలు, గతుకులు, ఎగుడు దిగుళ్ళు
ఎత్తు, ఎత్తుగడ : ఉపాయం
ఎత్తుక పోవుడు : శవాన్ని తీసుకెళ్ళడం, దొంగిలించడం
ఎత్తుకు దగ్గ చిత్తు : ఒడ్డూ పొడుగూ బావుండడం (ఎత్తుకు తగిన చిత్తు, చెత్త (శరీరం), చిత్ కావచ్చు)
ఎత్తుకునుడు దించుడు : పొగడ్డం తెగడ్డం
ఎత్తుకెత్తు : సరికి సరి, ఎత్తునకెత్తు
ఎత్తుడు : విషయాన్ని ప్రస్తావించడం, కదపడం
ఎత్తులు : ఎత్తుగడలు
ఎత్తేసు కచ్చుడు(దుక్కం) : తన్నుకొని రావడం
ఎత్తేసుడు : కుదపడం, పైకి ఎత్తి కింద పడేయడం
ఎత్నాదీర్గం : ఏత్వం
ఎత్మినాన్ గ (అ) : హాయిగా, నిదానంగా ,

ప్రశాంతంగా, విశ్రాంతిగా
ఎత్రాజు : అభ్యంతరం (ఇహ్‌త్రాజ్) (అ), వ్యతిరేకత
ఎద మీదుండుడు : పశువులు సంభోగేచ్ఛ కలిగి వుండడం
ఎదల : ఎదలో, ఛాతీలో
ఎదుగవుడు (అన్నం) : ఎక్కువ కావడం (పాతబియ్యం వండినప్పుడు)
ఎదుగుడు : పెరగడం
ఎదురవుడు : ఎదురుగా కనపడడం, భేటీ అవ్వడం, కలవడం
ఎదురిచ్చుడు · తిరుగుబాటు చేయడం
ఎదురిచ్చుడు : పెళ్ళి పిల్ల వాళ్ళకు కట్నాలు మొదలైనవి ఎదురు యిచ్చి పెళ్ళాడ్డం, దేవుని మొక్కును ఇంట్లోనే తీర్చడం
ఎదురు · తిరుగు (వానికి ఎదురు లేదు, ఎట్లపడితే అట్ల మాట్లాడుతున్నడు)
ఎదురు కచ్చుడు : ఏరుకుని రావడం, సేకరించడం
ఎదురు గడ్డ : ఎగుడు
ఎదురు గాల్ల పుట్టినోడు అడ్డుపుట్టిన వాడు, ప్రసవ సమయంలో కాళ్ళు ముందు బయటకి వచ్చినవాడు
ఎదురు చూసుడు : వేచివుండడం, ఎదురు చూడడం
ఎదురు జవాబ్ : ప్రత్యుత్తరం
ఎదురు బదురు : ఎదురెదురు
ఎదురు మాట్లాడుడు : ఎదురాడడం
ఎదురుంగ : ఎదురుగా
ఎదురెక్కుడు : ఎదురీదుడు
ఎదురొచ్చినోల్లు : కనబడ్డవాళ్లందరు , ప్రయాణంలో ఎదురు వచ్చిన వాళ్ళు
ఎదుర్కోలు · పెళ్ళిలో మగపెళ్లి వారిని ఎదురుకోవడాలు, స్వాగతించడం
ఎదులాపురం, ఏదులపురం : (హుజురాబాద్), అదిలాబాద్
ఎదువర్దాక : ఎంతవరకు
ఎద్దు కెద్దు వున్నడు : బాగా పెరిగి వున్నవాడు
ఎద్దు గొట్టుడు, ఎద్దు ఏసుడు (షేర్ గొట్టుడు) : కోడె వృషణాలను నల్లగొట్టడం
ఎద్దు ముద్ది పొడ్సెటోల్లు : (చదువుకోనివారు), వ్యవసాయదారులు
ఎద్దు మొద్దు : శుంఠ అని అర్థం
ఎద్దెం మద్దెం : కిందా మీదా
ఎనమండుగురు : ఎనిమిది మంది
ఎనలు : స్త్రీలు ధరించే గుండ్ల మధ్య రాళ్ళతో వున్నవి, బంగారంతో చేసినవి , మూలలు మూలలుగా వుండేవి
ఎనుగర్ర · ఇంటిపై కప్పుకి వెన్నులాగా అమరిన కర్ర
ఎనుగు : కంచె (వెలుగు, ఎలుగు, ఎనుగు)
ఎనుప కులం · గేదె, పోతు మొదలైనవి (ఎనుము మొదలైనవి)
ఎనుమందుం : 8 తూముల కొలత
ఎన్క తొక్కులు తొక్కుడు : వెనుకంజ వేయడం
ఎన్క పట్ల వుండుడు : వెన్నుదన్నుగా నిలబడడం
ఎన్క ముందు అవుడు : తటపటాయింపు
ఎన్క ముందులాడుడు : తటపటాయింపు ·
ఎన్క శిక్కి, ఎన్క శీరి : తర్వాత, ఆ వెనుక
ఎన్కకు : వెనక్కి
ఎన్కకు మర్రుడు : వెనుదిరగడం, తిరిగిరావడం
ఎన్కట, ఎన్కటికి · పూర్వం, వెనకట
ఎన్కటి రోజులు : గతకాలం
ఎన్కటి సంగతులు , ముచ్చట్లు : గతించిన విషయాలు
ఎన్కటోల్లు : పూర్వీకులు
ఎన్కయి ముందరేసుకుని తినుడు : ఏమీ లేక అశుద్ధాన్ని ముందర వేసుకుని తినే గడ్డు పరిస్థితి (తిట్టు పదం)
ఎన్ము లాడుడు : వెతుకులాడ్డం (నెముకులాడుట)
ఎన్కొంబడి ఎన్కొంబడి : వెనకాలే
ఎన్కేసుక వచ్చుడు : సమర్థించడం
ఎన్నక్కల్ల : ఎన్నిచోట్ల, అనేకమైన చోట్ల
ఎన్నడు : ఏనాడు, ఏ రోజు
ఎన్నాది : దూడలకు పెట్టే ఒక రకం ఆకు
ఎన్నీల : వెన్నెల
ఎన్నీల పుల్లలు : ఒక రకం దీపావళి టపాకాయలు

ఎన్ను బొక్క : వెన్నుముక, వెన్నుపాము
ఎన్నుల : వీపులో
ఎన్నులు : బుట్టలు, పొత్తులు
ఎవ్వటి శివ్వ ఎనుగుల్లనే : ఎప్పటిలెక్కనే, ఎప్పటిలానే, ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు
ఎమ గోస : యమ బాధ
ఎమ బాదలు : యమ బాధలు?
ఎమ శెర : యముని చెర
ఎముదాల, ఎములాడ : వేములవాడ, లేంబాలవాటిక
ఎముడు : యముడు
ఎమ్మటి : వెంబడే, వెంటనే
ఎమ్మో : ఏమో!
ఎయ్యి (అన్నం మొదలైనవి) : వేయి, వెయ్యి, పెట్టు
ఎయ్యి ఏండ్లున్నా ఏరు తప్పది నూరేండ్లున్నా సావు దప్పది : ఒక సామెత
ఎరం : చాకలి మొదలైనవారికి ధాన్యాదుల రూపంలో ఇచ్చే ప్రతిఫలం
ఎరికే : తెలుసు, ఎరుగుదును
ఎర్క పెట్టుడు : వెంటనే గుర్తించేందుకు వీలుగా గుడ్డలకు మరక పెట్టడం
ఎర్క లేక : ఎరక్క పోయి
ఎర్తం : వ్యర్థం
ఎర్ర : వానపాము, ఎర ?
ఎర్ర గడ్డ : ఉల్లిలో ఎర్రనిది
ఎర్ర గడ్డకు పోతడు : పిచ్చాసుపత్రి(HYD) కి వెళతాడు
ఎర్ర గొల్లోల్లు : గొల్లలలో ఒక రకం
ఎర్ర జొన్నలు : ఒక రకం జొన్న
ఎర్ర తేలు లెక్క ఉండుడు : ఎర్రగా అందంగా ఉండడం
ఎర్ర మన్ను : అల్లుపూతలకు వాడే మన్ను
ఎర్ర వడుడు (మైదాకుతో) : గోరింటాకు పండడం
ఎర్ర వార్గం · ఒక రకం చెట్టు
ఎర్ర సాలు వడుడు : ఆకాశంలో వర్షసూచనలు, తెల్లవారే సూచనలు

ఎర్రగ బుర్రగ : ఎర్రగా అందంగా
ఎర్రటి ఎండలు : మండుటెండలు
ఎర్రి కుక్క : పిచ్చికుక్క, వెర్రికుక్క
ఎలంబి(LMB) లాండ్ మార్టిగేజ్ బ్యాంక్?, లాండ్ మార్కెటింగ్?
ఎలాన్ (అ) : ప్రకటన, తెలపడం
ఎలిగారం : వెలిగారం
ఎలోల్లు : సుంకరులు
ఎల్క కాయలు : వెలక్కాయలు
ఎల్క పిల్లోలె పుట్టుడు : పుట్టిన శిశువు మరీ చిన్నగా వుండడం
ఎల్కలు పడుడు : ప్లేగు
ఎల్గ వెట్టుడు : వెలగ బెట్టడం
ఎల్గందుల : వెలిగందల (ఇది ఒకప్పటి కరీంనగర్ జిల్లా కేంద్రం)
ఎల్గడి వడుడు : గుట్టలు అంటుకోవడం
ఎల్గు ఎల్గుడు : వైభవంగా వెలగడం
ఎల్త కట్టెలు (లోన వెలితి గలవి) : వెదురు కర్రలు
ఎల్తి : వెలితి
ఎల్పర్ : కరెంటు హెల్పర్
ఎల్పు : వెడల్పు
ఎల్మ : వెడల్పు
ఎల్మోల్లు : వెలమలు, పద్మనాయకులు
ఎల్ల (సాల్) : (సంవత్సరం) పొడూగూతా, అంతా
ఎల్ల కాలం : ఎల్లప్పుడూ
ఎల్ల జాలడు : వెళ్ళలేకపోతాడు
ఎల్ల దీసుకునుడు(ఎత) : వెళ్ళబుచ్చడం (బాధ)
ఎల్ల దీసుడు : ఆగిన రోడ్డును అవతలి రోడ్డు దాకా కలపడం
ఎల్లం . ఎల్లయ్య
ఎల్లడి ఎల్లడి అవుడు : చాటు లేక మొత్తం బహిరంగం వెల్లడికావడం
ఎల్లమ్మ : రేణుకామాత (ఊరి ఎల్లమీద ఉండి కాపాడే దేవత)
ఎల్లమ్మ (తల్లి) గుడాలు : మొక్కజొన్నలు, అనుముల గుగ్గిళ్ళు (ఎల్లమ్మ దేవత పండుగనాడు చేసుకుంటారు వీటిని)

ఎల్లాపులు : ఒక కులం వాళ్ళు
ఎల్లి పాయ కారం : వెల్లుల్లిపాయలతో కలుపుకునే కారం
ఎల్లినోల్లు : ఉన్నోళ్ళు సాగుతున్నవాళ్ళు
ఎల్లుమాను : జరుగుబాటు
ఎల్లెం . వెంటనే, వేగంగా, వైళము
ఎల్లెల్కల : వెల్లకిలా
ఎల్లెల్కల వడుడు : దివాళా తీయడం
ఎల్సి పోవుడు : వెలసి పోవడం (రంగు)
ఎల్సుడు : దేవుడు వెలవడం, అవతరించడం
ఎవలంతల వాల్లు : స్వచ్ఛందంగా
ఎవలు : ఎవరు
ఎవలు పున్నెం గట్టుకున్నరో గని : ఎవరు పాపం మూటకట్టుకున్నారో గాని
ఎవుసం . వ్యవసాయం, ఎగుసం
ఎవుసాయ దార్లు : రైతులు
ఎవ్వారం : వ్యవహారం
ఎవ్వి : ఏవి, ఎయ్యి, ప్రతిదీ (నేను 'ఎవ్వి' పావుకిలో కూరగాయలుదెచ్చిన)
ఎవ్వీటిని : వేటిని (ఎవట్రై – తమిళం)
ఎసోంటి : ఎలాంటి, ఎటువంటి
ఎస్ ల : కుండ
ఎస్కషన్ : ఎక్స్ కర్షన్
ఎస్సరెస్ ఎక్స్ ప్రెస్

## ఏ

ఏ రాజు ఏ పట్నం ఏలుతడో నందోరాజ భవిష్యతి
ఏం బుట్టిందో : ఏం కొంపలంటుకు పోయాయో
ఏంచుడు : లెక్కపెట్టడం, వేయించడం, ఎన్నడం
ఏంచెల్లి : ఎక్కణ్ణించి
(ఏండ్ల) కొద్ది : (ఏళ్ళ) తరబడి, కొలది, నుండి
ఏండ్ల కొద్ది . ఏళ్ళకొలది, తరబడి
ఏండ్లకు చిన్నోడు బుద్దికి పెద్దోడు : జ్ఞాన వృద్ధుడు
ఏండ్లు : ఏళ్ళు, సంవత్సరాలు
ఏందాక : ఎక్కడిదాకా
ఏంది : ఏంటి, ఏమిటిది, ఏది
ఏందిరా? : ఏరా?
ఏందివయా ఏంటయ్యా (ఏంది+అయ్యా లేక ఏంది +భయ్యా)
ఏందో : ఏదో
ఏక మొత్తం : అంతా కలిపి
ఏకమవుడు : కల్సిపోవడం
ఏకాన : అణా (పైసలు)
ఏకార్త : తాంబుర
ఏకాశి, యాకాశి : ఏకాదశి
ఏకు మేకవుడు : అవకాశం రాగానే బలపడడం
ఏకుడు ప్యాలాలు : మరమరాలు
ఏకో నారాయన : ఒంటరివాడు
ఏక్ దమ్ముస : ఎకాయెకి
ఏక్ నిరంజన్ : ఏకోనారాయణ
ఏక్ ఫసల్ : ఏడాదికి ఒక పంట, ఏక వార్షికం
ఏగిచ్చుడు : వేగడం, బాధలతో వెళ్ళదీయడం
ఏగుడు (మూడు) : మూడు గంటలు కొట్టడం
ఏజి బోర్డు : వేజ్ బోర్డు
ఏజ్ బార్ అవుడు : ఉద్యోగాదులకు వయోపరిమితి దాటడం
ఏడ . ఎక్కడ
ఏడాకులు ఎక్కువ సదువు కునుడు : ఒకరికన్నా మరొకరు తెలివిలో మించి పోవడం
ఏడాద్దినం, యాడాద్దినం : సంవత్సరీకం
ఏడిండ్ల పిల్లి కూనోలె తిర్గుడు : అనేక కష్టాలు పడుతూ పిల్లలను సాకడం, దయనీయంగా తిరగడం
ఏడుపు ఏడో నేను ఏడుసుడు (నా) : (నా) బతుకేదో నేను బతకడం
ఏడుపు గొట్టోడు, ఏడుపు మొకపోడు : ఎప్పుడూ ఏడిచివాడు
ఏడెల్ల కాలం సదాసర్వదా, సంవత్సరమంతా, ఎల్లప్పుడూ
ఏడ్సి మొత్తు కున్నట్లు · దరిద్రం కొట్లాడినట్లు
ఏత : నాట్లు
ఏతులు : పెగ్గలు
ఏతువు : హేతువు
ఏదు . ఒక రకం ముళ్ళపంది?
ఏదుం : ఐదు తూములు

ఏదో ఒకటి దొల్చిచ్చుకుని పోవుడు : ఎలాగోలా నెట్టుకు రావడం
ఏనంగనో : ఎక్కడినుండో
ఏనిగ : ఏనుగు
ఏను కునుడు : నాటిన మొక్కలవేళ్ళూనుకోవడం
ఏనుగెల్లింది తోక జిక్కింది : ఒక సామెత
ఏన్గు తొండమంత దొడ్డుగ వాన వడుడు : కుంభవృష్టి
ఏన్గెక్కినంత సంబరం : అంబారీ మీద ఊరేగినంత సంతోషం
ఏపాటి (వున్నయి) (బాకీలు మొదలైనవి) : ఎంత మొత్తంలో (వున్నాయి)
ఏమది, ఏమదే? : ఏంటి?
ఏమిటోల్లు : ఏ కులం వాళ్ళు
ఏరి పారేసినట్లు ఉండుడు : విలక్షణంగా ఉండడం
ఏరు బిడుకలు : పశువులు పొలాల్లో పెట్టిన పేడ ఎండగా ఏర్పడినవి
ఏరు వడితెనే మేలు పొత్తుంటె పోరు మొగడా అన్నట్టు : ఒక సామెత
ఏరు వడుడు : వేరు పోవడం
ఏరుగ పోవుడు : దొడ్డికిపోవడం, వేరుగా పోవడం
ఏరుగుడు : మలం
ఏర్గి పూసుకున్నట్లు చేసుడు : అసహ్యంగా చేయడం
ఏర్పడుడు : తెలిసి రావడం
ఏర్పాటు : తెలుసు(నీకేం ఏర్పాటు?)
ఏర్పాటు చేసుడు : మనిషిని అనవాలు పట్టడం
ఏర్లు : వేళ్ళు (చెట్టు యొక్క)
ఏర్లు పాతుక పోవుడు : స్థిరనివాసముండి పాతబడిపోవడం
ఏలు : వ్రేలు, వేలు
ఏలు ఏస్తే అందే దాక తినుడు : పీకలదాకా తినడం, బాగా తినడం
ఏలు జూపితే కొండ వాకుతడు : చూసి రమ్మంటే కాల్చి రావడం
ఏలు పెట్టే సందిస్తే కాలు పెట్టుడు : కాస్త వీలుంటే అంతా ఆక్రమించుకోవడం
ఏలు వెట్టుడు : జోక్యం చేసుకోవడం
ఏలెచ్చ : గోర్వెచ్చని, కదుష్టం, కవోష్ణం
ఏల్లు : ధాన్యాదుల కొలతలో ఏడు అనకుండా బహువచనంలో అనడం
ఏష కాంత : వేషకాంత, వేశ్యకాంత
ఏషం : వేషం
ఏసంగి, యాసంగి : వేసవి
ఏసు తాసు గాకుంట : వ్యత్యాసం లేకుండా
ఏసు లేకుండుడు : వైభవం, కళ, వృద్ధి, కాంతి మొదలైనవి లేకపోవడం
ఏసుడు : కొట్టడం, వేయడం

## ఐ

ఐదేల్లు నోట్లెకు వచ్చుడు : కూటికి సరిపోవడం
ఐద్రబాదు : హైదరాబాద్
ఐబత్ దినుడు : కంగు తినడం
ఐరాన వడుడు : (నానా) హైరానా పడడం
ఐరిని బైరిని చేసుడు : తిమ్మిని బమ్మిని చేయడం
ఐశతెంత? బిశాదెంత : లెక్కెంత?
ఐశత్ (హైసియత్) (అ) : సంపద, అర్హత

## ఒ

ఒంటి కాల్, రెండో సిచ్చి, మూడో ముచ్చి, నాల్ నడ్డి, ఐదర పెద్ది, ఆరే గన్ను ఏడర పిల్ల : బిళ్ళం గోడులోని పదాలు
ఒంటి కోర్వనమ్మ రెంటి కేడ్సిందట : ఒక సామెత
ఒంటి గాడు : ఒంటరివాడు
ఒంటి రెక్క పానం : బలహీనుడు అని చెప్పడం
ఒంటేలు : మూత్రం
ఒంట్లు : అంకెలు, సంఖ్యలు (ఒకటి రెండులని అర్థం)
ఒంట్లె : వంట్లో
ఒకటి రెండు ముచ్చట్లల్ల : ముక్తసరిగా, టాకీగా
ఒక్క అడుగు పోయి వచ్చుడు : కాస్తవెళ్ళి రావడం (ఒక్క అడుగు రారాదు)
ఒక్క ఆకుల చదువు కునుడు : సమవుజ్జీలు
ఒక్క కట్టు మీదుండుడు : ఏకత్రాటి మీద నడవడం
ఒక్క కునుకు తీసుడు : కాస్త నిద్రపోవడం
ఒక్క చెయ్యి ఎయ్యరాదు : కాస్త సాయం చేయరాదా?

ఒక్క చెయ్యి మీద నడ్సుడు : ఎవరో ఒకరి పెత్తనంతో పనులు నడవడం
ఒక్క తీరుగ : అదే పనిగా, ఏకధాటిగా తదేకంగా (తత్ + ఏకంగా)
ఒక్క తుసురుకు సాలది : దేనికీ సరిపోదు
ఒక్క దమ్ము (తాగుడు) . కాస్త (తాగడం)
ఒక్క నర మానవుడు లేడు ఒక్కడూ లేడు
ఒక్క పారి : ఒక్కసారి
ఒక్క పొద్దు : ఉపవాసం, పస్తులు
ఒక్క మాట . మాట్లేదేప్పుడు ఉపయోగించేపదం (ఒక్కమాట – నీతోటి కొద్దిగ పనుంది)
ఒక్క మూటి · ఒకే మురా, ఒకే జట్టు, ఏకగ్రీవం
ఒక్క వరుస గొల్సు : ఒంటి పేట గొలుసు
ఒక్క శిత్తం · స్థిరచిత్తం, నిర్ణయం
ఒక్క సారె : అకస్మాత్తుగా
ఒక్కంతే, ఒక్కంతనే . సమానం
ఒక్కందుకు : ఒక విధంగా
ఒక్కటంటే రెండు పుట్టుడు : చిలువలు పలువలు కావడం
ఒక్కటి జేసుడు : శోభనం
ఒక్కటే నవ్వుడు : అదే పనిగా నవ్వడం
ఒక్కతి : ఒకర్తె, ఒకతె
ఒగ : ఒక
ఒగ నాడు : ఒకనాడు
ఒగటి : ఒకటి
ఒగడు : ఒకడు
ఒగలింటికి పోయెటోల్లు · ఒకరి ఇంటికి (అనగా అత్తవారింటికి)వెళ్ళేవాళ్ళు
ఒగల్ దాన్ తమ్మ పడిగం(తాంబూలం ఉమిసే పాత్ర)
ఒగాది : ఉగాది
ఒగాల్ల : ఒకవేళ
ఒగ్గ కత . చెవులొగ్గి వినదగిన యాదవుల కథ
ఒగ్గొగ్గు ముసలమ్మ : ముదివగ్గు
ఒచ్చోరకు పెట్టుడు . దాచి పెట్టడం
ఒట్టు : ప్రమాణం
ఒట్టు దినుడు : ప్రతిజ్ఞ చేయడం
ఒడిపిల్లు : బియ్యంలో వచ్చే ఒకరకమైన తృణధాన్యం, ఒడిపిలి బియ్యం
ఒడిశి పోవుడు : అయిపోవడం, నిండుకోవడం
ఒడిసెల : వడశెల (వడిగా వెళ్ళే శిల)
ఒడ్డు : గనిమ
ఒడ్డుకు : తీరంలో
ఒడ్డె : వడ్డెర
ఒడ్డెక్కిచ్చుడు : గట్టెక్కించడం
ఒత్తడి : ఒత్తిడి, నిర్బంధం
ఒత్తు : నొక్కు
ఒత్తు కచ్చుడు : ఒత్తిడితో అనివార్యం కావడం
ఒత్తు కుండ : పొయ్యికి రెండువైపుల రాళ్ళుండి మూడోవైపు నీళ్ళతో నింపిన కుండ సపోర్టుగా వుంచడం. తద్వారా వంటతో పాటు నీళ్ళు కూడా వేడవుతాయి
ఒత్తు కునుడు : సర్దుకోవడం
ఒత్తు పెట్టుడు : ఓటు పెట్టడం
ఒత్తుక పోవుడు : ఒంటికి గట్టిగా ఏదో తగలడం
ఒత్తుగా : గట్టిగా, బాగా, దట్టంగా, చిక్కగా
ఒత్తుడు(కాళ్ళు మొదలైనవి) : పట్టడం
ఒత్నా దీర్గం : ఓత్వం
ఒదలు : వదులు, లూజు
ఒదులకిచ్చుడు : ఉబ్బడం, సడలడం
ఒద్దులు : రోజులు, పొద్దులు (రోజు అన్నది పర్షియన్ పదం)
ఒనరించి చెప్పుడు : చక్కగా చెప్పడం (ఒనరన్ నన్నయ తిక్కనాదికవులీ యుర్విన్ – పోతన)
ఒమ్ముడు : కుదరడం, ఒంటికి సరిపోవడం, అమరడం
ఒరాలు : ఒద్దూఒరాలు
ఒరుగు బిల్లలు : ఒరగడానికి వీలుగా ఉన్న దిండ్లు
ఒరుగుడు : మేనువాల్చడం, వాలడం, దక్కడం, జారగిల బడడం
ఒర్రు వోతు : వదరుపోతు
ఒర్రుడు, ఒర్లుడు : అరవడం, వాగడం
ఒర్రె (ఒర్రునది) : చిన్నఏరు
ఒల్క పోసుడు : పారబోయడం

ఒల్లె : ఒలె, వలె

ఒల్లె కట్టిచ్చుడు : చీరకంటె చిన్నగుడ్డను ఆడపిల్లకు కొత్తగా కట్టించడం (వల్లెవాటు అన్నది 'ఒల్లె'లోంచి వచ్చిందా ?)

ఒల్లె పెట్టుకొని సాదుడు : చాలా పదిలంగా ఒడిలో పెట్టుకుని సాకడం

ఒల్లెక్కాలకు : ఉత్తుత్తిగానే, హుళక్కులకు

ఒల్‌శన్ని : చాలా (వలసినన్ని)

ఒళ్ళింత సేపు : చాలాసేపు, వలసినంతసేపు

ఒస్కేసుడు : వివాహాది శభకార్యాల్లో వధూవరుల పై నుండి తిప్పి బాజాబజంత్రీవాళ్ళకు యిచ్చే సంభావన లాంటిది

ఒస్గులు : చదివింపులు, కట్నాలు

ఓ

ఓ అంటె ఓ అనే జెంగల్ : కాకులు దూరని కారడవి

ఓ అయ్య చేతుల పెట్టుడు : ఆడపిల్లకు పెళ్ళి చేసి పంపడం

ఓ తీరుగ : ఒక రకంగా, ఒక మాదిరిగా

ఓంబత్తి : కొవ్వొత్తి

ఓకరచ్చుడు : అందరికి అయిష్టం కావడం, వాంతివచ్చినట్లుగా అనిపించడం

ఓకారం : ఓక్క్.... మనుకుంటూ వచ్చే వాంతి

ఓటర్ల/ఓటల్ : హోటల్

ఓటి : ఒక్కటి

ఓటు పాటు : తేడా

ఓట్లు : ఎన్నికలు

ఓడ గొట్టుడు : అయిపోగొట్టడం, ఓడించడం

ఓడి బియ్యం : ఒడిబియ్యం

ఓడు : ఎవడు

ఓణి : పైనవేసుకునే ఉత్తరీయం

ఓద : హోదా

ఓన గాయ : లేతచింతకాయ

ఓన గాయ తొక్కు : వినాయకచవితినాడు మాత్రమే చేసే లేత చింతకాయల, ఓమనకాయల పచ్చడి

ఓన గుంటలు : ఓమన గుంటలు

ఓనమాలు, ఓన్మాలు : వర్ణమాల, అక్షరాలు, ఓం నమశ్శివాయలు

ఓనామా జడ : వినాయకుని జడ(కోలాటంలో)

ఓపక పోవుడు : పనిచేయకపోవడం

ఓపికె దినుడు : సహించడం, ఓపిక వహించడం

ఓపికె మంతుడు : సహనశాలి

ఓపికె మంతురాలు : సహనశీలి

ఓపికె వట్టుడు : సహనం వహించడం

ఓపికెలు : సహనం (బహువచనాంతంలో ప్రయోగించబడిన పదం)

ఓమ : వాము

ఓరకు : వరకు

ఓరకు పెట్టుడు : దాచిపెట్టడం, పక్కకుపెట్టడం, వారగా పెట్టడం

ఓరి వారీ : ఒరేయ్ , ఓరీ

ఓర్వ మల్లె తనం : అసూయ

ఓర్వ లేని తనం : అసూయ

ఓర్సు కునుడు : సహించడం

ఓర్సుకు పోవుడు : ఒరసుకుని పోవడం(గోడ మొదలైనవి)

ఓలి : హోళి

ఓలిగె, ఓలె : వలె, లాగా

ఓల్డన్ : హోల్డాన్, బస్సాపు

ఓల్డర్ : హోల్డర్

ఓల్లు : ఎవరు

ఓషన : యోచన

ఓష్(హోశ్ ) : స్పృహ

ఓసర : ఆసరా, ఒంట్లో సత్తువ

ఔ

ఔ : ఔను

ఔగోలిచ్చుడు : బాధపడడం, (అఘోరించడం)

ఔజు : కుండీ, నీళ్ళ హౌజు

ఔటాఫ్ బోవుడు : విదేశాలకు వెళ్ళడం

ఔర్ : మరియు

ఔల గాడు : పిచ్చోడు?

క

కంక : కోడె

కంక బద్దలు : వెదురు బద్దలు

కంక బొండ : పుష్టిగావున్న ఎద్దు

కంకి : పొత్తు, బుట్ట, మగగురి
కంకుడు : నోటిలోని పండ్లతో కొరికి తినడం
కంకునం కంకణం
కంకెడు కంకెడు పిడికెడు, పిడికెడు
కంగాలి కంగాలి చేసుడు : పనిపాడు చేయడం
కంగిరి బింగిరి : పొంతన లేని
కంగు దినుడు : కంగారు పడడం, దిగ్భ్రమ చెందడం
కంచుక ఓ రకమైన తామర, హెర్పిస్
కంచుడు : మూకుడు
కంచుడు వల : ?
కంచె · పశువుల గడ్డి కోసం వదిలిన చోటు
కంజర్, కంజర : చిన్నడప్పు
కంజీషు : పిసినారి
కంజు కౌజు (కౌ – కం' అవుతున్నది)
కంజూష్ గాడు : పిసిని గొట్టు
కంటి నిండ నిద్ర పోవుడు : గాఢనిద్రపోవడం
కంటికి కడివెడు ఏడ్సుడు : కన్నీరు మున్నీరుగా విలపించడం
కంటికి నా కండ : ఒక తిట్టు
కంటు అవుడు : కంటగింపు కావడం
కంటె : కంఠాభరణం, కంటెసరి
కంటె బొక్కలు · కంఠానికి ఇరువైపుల వున్న ఎముకలు
కంట్రీ మాల్ : కల్లు
కంట్లం, కంట్లెం కంఠం
కంట్లె పువ్వు పడుడు : (నేత్రరోగం) కంటి నల్లగుడ్డు తెల్లగా మారిపోవడం
కండసారి చెక్కెర : కలకండ
కండ్ల కింది కెల్లి చూసుడు : మతలబుగా చూడడం, రహస్యంగా పరిశీలించడం
కండ్ల గానడు : ఖాతరు చేయడు
కండ్ల నీల్లు తీసు కునుడు · కళ్ళనీళ్ళ పర్యంతం కావడం
కండ్ల పొట్టలు : కంటిరెప్పల కింది భాగాలు
కండ్ల మంట(తనం) : అసూయ
కండ్ల ముందటి పోరడు : వయస్సులో చిన్నవాడై అబాల్యముగ తెల్సినవాడు
కండ్ల సలువ దీర్చుకునుడు : ?
కండ్లకు చీకట్లు వచ్చుడు : కళ్ళు బైర్లు కమ్మడం
కండ్లకు పొరలు వచ్చుడు : కండకావరం, కాటరాక్టు
కండ్లకు మస్కలు వచ్చుడు : దృష్టిమాంద్యం
కండ్లద్దాలు : సులోచనాలు, కళ్ళజోడు
కండ్లల్ల కనవడినట్టు అనిపిచ్చుడు : కళ్ళముందు తారాడినట్లు తోచడం
కండ్లల్ల కనవడుడు : కళ్ళకు బొమ్మకట్టినట్లుండడం, గుర్తుకు రావడం
కండ్లల్ల కెల్లి మిర్గులు దుంకుడు : కళ్ళు చింత నిప్పులు కావడం
కండ్లల్ల పదం గట్టుడు · కళ్ళకు బొమ్మ కట్టినట్లు ఉండడం
కండ్లల్ల పెట్టుకునుడు : దురుద్దేశంతో గమనించడం, జాగ్రత్తగా చూసుకోవడం
కండ్లల్ల మన్నుపోసు కునుడు : అసూయ పడడం
కండ్లల్ల మెదులుడు : మాటికీ గుర్తురావడం
కండ్లల్ల మెరుసుడు : మాటి మాటికీ గుర్తుకు రావడం
కండ్లు . కళ్ళు
కండ్లు కుచ్చు కునుడు : నిద్ర చాలక కళ్ళన్నీ గుచ్చుకున్నట్లు నిద్రముంచుకురావడం
కండ్లు గప్పుడు : కళ్ళల్లో కారం చల్లడం, గర్వంతో కళ్లు మూసుకుపోవడం
కండ్లు దిర్గుడు : అద్భుతాల్ని చూసినప్పుడు కలిగే అనుభవం
కండ్లు దెంగినయా : కనపడ్డం లేదా
కండ్లు దెరుసుడు : కనువిప్పు కావడం, జ్ఞానోదయం కలగడం
కండ్లు నెత్తి కెక్కుడు : గర్వం కల్గడం
కండ్లు పోవుడు · తప్పు చేసినపుడు కళ్ళు పోతాయని చెప్పడం
కండ్లు మూసి తెర్సినంతల : ఒక్క క్షణంలో
కండ్లు వచ్చుడు : కళ్ళకలక
కండ్లు సల్లవడుడు : పగవాడికి కీడు జరిగినపుడు తను సంతోషానుభూతి పొందడం
కంతలు : కణతలు
కంఠి : కణితి

కంత్రి కులం : వర్ణసాంకర్యం కలిగిన కులం, కత్తరి(కత్తరిలో 'క' తర్వాత 'ం' చేరి కంత్రి అయ్యింది-కత్తరి మంది=కేతన విజ్ఞానేశ్వరీయం) అందువల్లే కట్టర్ గాళ్ళు అని కూడా అంటారేమో!
కంత్రి గాడు : దుర్మార్గుడు, క్రూరుడు
కంద గడ్డలు : చిలగడ దుంపలు
కంద గాడు : దుష్టుడు, రౌడీలాంటివాడు
కంది కమ్ములు : కందివర్ణంలోకి మారిపోయిన కాయిదాలు
కంది పోవుడు : దెబ్బలకు నల్లబడిపోవడం
కందిలి (అ) కందీన (Candle నుంచి వచ్చిందా?) లాంతరు
కందుర్ : దేవునికి సమర్పించిన మాంసాదులను నిశ్శేషంగా తిని మొక్కు తీర్చడం
కందెన : బండి చక్రాలు సులువుగా తిరగడానికి ఇరుసుకు వేసే ల్యూబ్రికెంటు, పూసే మసి
కంపిని : కంపెనీ
కంబం : స్తంభం
కంబి : కమ్మి,కటకటాలు, ఊచలు
కంసల్య : కౌసల్య(కౌ-' కం' అవుతున్నది)
కక్క దాగుడు, కక్క వోసుడు : వశీకరణకై యితరులు పెట్టిన మందును శరీరం నుండి కక్కించడం
కక్కాల గుణింతం : కా' ' గుణింతం
కక్కుడు : వాంతులు,అడిగిన వెంటనే అప్పు తీర్చడం
కక్కుడు బైలు, కక్కు దేర్గుడు : వాంతులు, విరోచనాలు
కచీరి : కార్యాలయం
కచ్ ర : చెత్త
కచ్చ కాయలు : గచ్చకాయలు
కచ్చ రోడు : గతుకుల దారి
కచ్చడం : బండి
కచ్చరి గాయలు, కచ్చె గాయలు : కసుగాయలు, పచ్చికాయలు
కచ్చిక : కాల్చిన పిడక
కచ్చితం చేసుడు : నిర్బంధించడం, బలవంత పెట్టడం
కచ్చితం మనిషి : నిక్కచ్చిమనిషి
కచ్చు : కీటు
కచ్చురం : బండి
కచ్చె గట్టుడు : కక్ష కట్టడం
కచ్చె గాయలు : కసు గాయలు
కచ్చె పెక్క ఉడుకుడు : అన్నం ఉడికీ ఉడక్కపోవటం (కచ్చాపక్కా ఉడకడం)
కచ్‌ర గాడు : చెత్త మనిషి
కజాన : బొక్కసం
కజ్జుర పండు, కజ్జురం పండు : ఖర్జూరపండు
కట కట పెట్టుడు : కొట్లాట కల్పించడం
కటాకటి : ఖచ్చితంగా, ఖరాఖండిగా
కటార్లు : కత్తులు, కఠారములు, బాకులు
కటికం : శుష్కోపవాసం
కటికోల్లు : కసాయివాళ్లు
కటీనం : కఠినం
కటీఫ్ : స్నేహం తెగిపోవడం
కటుకు కటుకు అవుడు : అప్పాలు మొదలైనవి ఎక్కువగా కాలి గట్టి పడడం
కటోర, కటోరి : లోతు తక్కువైన కూర గిన్నె
కట్క : మీట, స్విచ్ బోర్డు
కట్కం : కట్టడం, నిర్మాణం
కట్కర్ : బందెల దొడ్డి
కట్కున మాట్లాడుడు : కటువుగా మాట్లాడడం
కట్ట మైసమ్మ : చెరువు కట్టుపై ఉండి ఆ కట్టను కాపాడే ఒక గ్రామ దేవత
కట్టం : కష్టం
కట్టడి జేసుడు : కట్టుబాట్లో ఉంచడం
కట్టలకు కట్టలు : (నోట్లు) కట్టలు కట్టలుగా
కట్టు : నియమం, కట్టుబాటు
కట్టు ఏసుడు : పాము మొదలైనవి రాకుండా ఇంటి చుట్టూ మంత్రంతో కట్టు వేయించడం
కట్టు చారు : పప్పును ఉడికించగా మిగిలిన నీళ్ళతో చేసిన చారు
కట్టు బట్టలు : శరీరం మీది గుడ్డలు
కట్టు వడుడు(బైలు) : విరేచనాలు ఆగడం
కట్టుడు : చెల్లించడం (అప్పు), పశువులు గర్భం ధరించడం

కట్టుడు చీరలు, కట్టు వాక చీరలు : ప్రతి నిత్యం కట్టుకోకలు
కట్టె : బెత్తం, కఱ్ఱ, కలప
కట్టె కోత మిషిని : సా మిల్లు
కట్టె జరుసుక పోవుడు · ఒళ్ళంతా చల్లబడి కఱ్ఱలా బిగుసుకు పోవడం, కొయ్యబారిపోవడం
కట్టె పండు : గింజలు తీయని చింతపండు
కట్టె పల్క : కఱ్ఱ పలక
కట్టె పుల్ల లెక్క అవుడు : చిక్కిశల్యమవడం, చీపురుపుల్లలా అవడం
కట్టె పుల్లలు : వంటచెరకు
కట్టె మర్లేసుడు : కొట్టడానికి కఱ్ఱ ఎత్తడం
కట్టెల పుల్ల ఇరికె, పుల్లల కట్టె ఇరికె : అనవసర విషయాల ప్రస్తావన, కాలయాపన, రంధ్రాన్వేషణ
కట్మల్ మామలు : పోలీసోళ్ళు
కఱ్ఱౌతు . ఇంటి నిర్మణానికి వాడే రాయి, చక్కగా చెక్కబడిన రాయి
కట్ల : ఫ్యామిలీ, భార్య
కట్ల పాము : కట్ల పురుగు
కట్లె కట్లె : ఛీపో (కుక్కను కొట్టడానికి వాడే పదం)
కట్లె పూలు : ఒకరకమైన నీలవర్ణంలో వున్న పూలు
కడ కడలు పోవుడు : మందిలో ఉండక పక్కలకు వెళ్ళడం
కడ గల్ల మొకం : కళ గల మొహం
కడ గొట్టు : చివరి
కడ హీనం : మరీ హీనం
కడకు, కడాకు : పక్కకు, కొసకు, చివరికి
కడక్ : స్టిఫ్ గా వుండడం
కడలు ఏసుడు : గొంగళ్ళ చివర్లకు అంటే కడలకు అంచులు వేయడం
కడాయి : చెరకు పెనం
కడి(పెండ) : ముద్ద
కడిగి అర బోసినట్లు : స్వచ్ఛమైన రీతి
కడిగి పోసుడు : కడిగేయడం(తిట్లతో)
కడిమి : తక్కువ, లోపం
కడుగులు : బియ్యం కడిగిన నీళ్లు
కడుప : గడప, గెడప
కడుప తొక్కుకొని వచ్చుడు : ఇంట్లోకి మనస్ఫూర్తిగా రావడం
కడుప లోపల ఉన్న సుకం కాశికి పోయినా దొర్కది : ఒక సామెత
కడుపలల్ల : గుమ్మంలో
కడుపలు : ఇండ్లు (మీ పూల్లె మొత్తం ఎన్ని కడుపలున్నయి?)
కడుపవుడు : గర్భవతి కావడం
కడుపా కయ్యా : కడుపా చెరువా, కడుపా కళ్లేపల్లి చెరువా, కడుపా చెరువా, కడుపా ఖండవల్లి మడుగా, కడుపా కొల్లేరా?
కడుపు : గుండె, మనస్సు, గర్భం, పొట్ట
కడుపు అవిశి పోవుడు : బాధతో గుండె చెరువు కావడం/ఈర్ష్యతో కుళ్ళిపోవడం
కడుపు ఊదు /ఊదరవట్టుడు : ఏడ్చి ఏడ్చి కడుపంతా ఉబ్బిపోవడం
కడుపు కడుగుడు : అబార్షన్
కడుపు గట్టుకుని : చాలా కష్టపడి, తిండి తినక
కడుపు చెరువవుడు : గుండె చెరువవడం
కడుపు చేతుల పట్టుకున్నోల్లు : పేదలు
కడుపు నంబలి వడ(నీ) : ప్రేమతో కూడిన ఒక దీవెన
కడుపు నింద : మనస్ఫూర్తిగా
కడుపు నొచ్చినోడు ఓమ బుక్కుతడు : ఒక సామెత
కడుపు నొప్పి : అవసరం
కడుపు పండుడు : పిల్లలు కావడం
కడుపు పగిలి పోవుడు · గుండె వ్రయ్యలవడం
కడుపు పగిలెటట్టు నవ్వుడు : పొట్ట చెక్కలయ్యేలా నవ్వడం
కడుపు పూజ : తిండి
కడుపు పెంచుకునుడు : తిండిపోతు కావడం
కడుపు మందం అవుడు : మలబద్ధకం
కడుపు మసులుడు : అసూయతో, పగ, కోపంతో మండిపోవడం
కడుపున చెడ పుట్టుడు : కడుపు చేటు పుట్టుక
కడుపుల గాలుడు, కడుపుల గోకుడు : ఆకలి

కావడం
కదుపుల చిన్నగా నములుదు : కదుపులో నొప్పి
కదుపుల చెయ్యి వెట్టి దేవినట్లు అపుదు : కదుపులో వేలు పెట్టి కెలికినట్లవడం
కదుపుల దయ పుట్టుదు : దయ కల్గడం
కదుపుల దయ్యం కూసుందుదు : విపరీతంగా ఆకలి వేయడం
కదుపుల దాసుకునుదు : తప్పు కాయడం
కదుపుల వుందు : అల్సర్
కదుపుల పెట్టుకునుదు : తప్పుకాయడం
కదుపుల పేగులు నోట్లెకచ్చుదు : తల ప్రాణం తోకకు రావడం, అతి ప్రయాస
కదుపుల యిసం లేకుంట : నిష్కల్మషంగా
కదుపుల సురసుర అనుదు : ఆకలి కావడం, కడుపు నకనకలాడడం (నిజానికి నకనక కాదు. కనకనలాడడం. అంటే కణ కణ మండడం అని)
కదుమయి : మిగిలినవి
కదుముంత : చిన్నముంత (మట్టిది)
కడెం : కడియం
కడే కడే కడే : మంచెమీంచి కాకుల్ని పారదోలడం
కద్దు : కరదు(వర్ణసమీకరణంతో కద్దు)
కద్దు గాదు : కఠినుడు, క్రూరుడు
కద్దు వెట్టుదు ; ఇల్లు కట్టునపుదు ఆడబిడ్డలతో గడపలు పెట్టించడం
కద్పులు పూదిచ్చుదు : గడపను కడిగి కుంకుమాదులతో అలంకరించడం
కద్పు గాల : తిట్టుపదం
కద్పు నిందది కాలు నిందది : ఎందుకూ చాలదు అని చెప్పడం
కద్పుల ఇసం పెట్టు కొనుదు : మనసులో కుళ్ళు పెట్టుకోవడం
కద్పుల పెట్టుకుని సాదుదు : అతి జాగ్రత్తగా సాకడం
కద్పుల పేగు ల్లేనోల్లు : నిరుపేదలు
కణాలు (బండివి) : బండి కాని , కాడి రంధ్రాల్లో వేసే కర్రలు
కత : కథ
కతం జేసుదు(ఖతమ్) (అ) : అయిపోగొట్టడం, చంపడం, అంతమొందించడం
కతర్ నాక్ మనిషి : ప్రమాదకారి
కతలు కార్కానాలు : కథాకమామీషులు
కతల్ కేసు, కతల్ (అ) : క్రిమినల్ కేసు
కత్తి కోత : విపరీతమైన బాధ, ఊతకోత
కత్తి గట్టుదు : కక్ష కట్టడం
కత్తెర : కృత్తిక
కత్తెర పూలు : ఒక రకం పూలు
కత్తెర వైనీలు : శ్రవణాభరణం
కత్ప : ఒడంబడిక, (కద్ప) (అ))
కదరు (అ) : గౌరవం, ఖదర్
కద్దర్ : ఖద్దర్
కన వదుదు : అగుపించడం
కనకాంబరం పువ్వులు : ఒక రకం పూలు
కనరు : వగరు
కనరు కనరు వాసన : గుడ్డలు, వెంట్రుకలు కాలుతున్న వాసన
కనరు పోరదు : ?
కనాలు : పూటీలు
కని : కాని, రాతి కనీలు-సరిహద్దు రాళ్ళు)
కనికరం : దయ
కనీనం : కడ హీనం
కను గల్గి వుందుదు : జాగ్రత్తగా గమనించడం, కనిపెట్టి వుండడం
కను విస్కి రోగం : గొర్రెలకొచ్చే ఓ వ్యాధి
కనుకు : కంకుల్ని కాల్చుదానికి కట్టె పుల్లలు చేర్చడం
కనుములు : రవిక గుడ్డలు
కన్క : కనుక
కన్కట్టు-విద్య : ఇంద్రజాల మహేంద్రజాలాదులు
కన్న కర్మానికి : కన్నపాపానికి
కన్న దానికి తెలుసు కానుపు గందం : ఒక సామెత
కన్నంటు కునుదు : నిద్రలోకి జారిపోవడం
కన్నవిటి చెవ్వవిటి : గుడ్డి, చెముదు
కన్నారం, కన్నాగురం, కన్నావురం : కరీంనగరం
కన్ను ఏసి వుంచడం : కను గలిగి వుండడం
కన్ను గొట్టుదు : కన్నుగీటడం, గిలకడం, కనుసైగ చేయడం

కన్ను చెదురుడు : అసూయతో కళ్ళు చెదరడం
కన్ను మల్గుడు · నిద్రరావడం
కన్ను వెట్టుడు జాగ్ర త్తగా గమనించడం, నిఘా వేసి వుంచడం
కన్నెర్ర తనం : అసూయ
కప్పతల్లి ఆట, కప్ప తొక్కుడు : వానలు పడాలని రోకలికి కప్పను కట్టి యిల్లిల్లు తిరిగి నీళ్ళు పోయించుకోవడం
కబ్జ చేసుకునుడు : అధీనంలోకి తీసుకోవడం, ఆక్రమించడం
కమస్కం (కమ్ సే కమ్ ) : తక్కువలో తక్కువ, కనీసం
కమాన, కామన : ప్రకారం, విధం, క్రమాన
కమానంగ : తరబడి, కొద్ది(ఏండ్ల కమానంగ)
కమాన్ : అర్చి, కమాను, విల్లు లాంటి నిర్మాణం
కమాయించుడు : సంపాదించడం
కమాల్ చేసుడు : అద్భుతం చేయడం
కమిరిచ్చుడు : బూరు, ఈకలు పీకబడిన కోడి లాంటి వాటిని మంటపై కాల్చడం
కమీజు (అ) : ఒకరకమైన చొక్కా నిండుచేతులుంటాయి
కమీన గాడు : అల్పుడు
కమేటీ గట్టుడు · అందరూ కలిసి మంతనాలు చేయడం
కమ్జోర్ మనిషి : బలహీనుడు
కమ్మ కాయడం, తాటి (కమ్మ) ఆకు
కమ్మ కత్తి : ఈత, తాటి మొదలైన కమ్మలను కోయు కత్తి, దోటి? కొమ్మల కత్తెర?
కమ్మంగ కాయి పాయి చేసుకుని తినుడు : అన్నం (ఖాద్యం) పానాదులను (పేయం) రుచికరంగా చేసి తీసుకోవడం
కమ్మగ : రుచికరంగా
కమ్మర్ (ప) : నడుము
కమ్మలు దుద్దులు
కమ్మి : తక్కువ, కొరత, చవక, కడమ
కమ్ము కచ్చుడు : మేఘాలు కమ్మి చీకటి అవడం
కమ్ముడు (కోడిని) : గంపకింద దాచడం, వుంచడం
కమ్ములు : బండి చక్రాల అరుగుదలను ఆపేందుకు ఇనుముతో చేసినవి
కమ్రు : గది
కయ్య : ప్రవాహ ఉధృతితో చీలిన నేల, వాగులో (వాకిట్లో) ఏర్పడిన లోతైన స్థలం, మడుగు లాంటిది
కయ్య కయ్య మొత్తు కునుడు : లబో దిబో మనడం
కయ్య గోసుడు : వాగొడ్డున వున్న పొలంలోకి నీళ్ళు వచ్చి కొంత కొట్టుకుని పోవడం
కయ్యం : గొడవ
కయ్యి మనుడు : కోపం, విసుగుతో అరవడం
కర : నిజం
కర కర గాలుడు : అప్పాలు సరిగా కాలడం
కరంటు వెట్టుడు : రక్షకభటులు వ్యక్తులకు షాకు ఇప్పించి శిక్షించడం
కరకంచు : కరక్కాయ నీటితో రాసినది
కరట్టు, కరష్టు : కరెక్టు
కరడాలు : మేలుబంతి?
కరాబు : చెడిపోవడం (ఖరాబ్) (అ)
కరార్ (అ) : నిర్ణయం, ఖరారు
కరి : బిగువుకావడం (దారం), చుట్టడం
కరి ఎక్కది : ధైర్యం రాదు
కరీదు (ప) : వెల, ఖరీదు
కరీదు జేసుడు : కొనడం
కరీద్దోడు : రైతు కానివాడు (ఖరీదుదార్) (కాపోనివా?కరీద్దోనివా)
కరువుల వాంతి : కరువులో అధిక మాసం
కరోడ్ పతి : కోటీశ్వరుడు
కర్చు : పళ్ళపొడిగా వాడే కాల్చిన పొగాకు
కర్చు బీడి : తాగిపారేయగా మిగిలిన బీడిముక్క
కర్కోటకుడు : దయలేనివాడు
కర్గ నాకుడు : అస్తిపాస్తులన్నీ ఖర్చు చేయడం (హారతి కర్పూరంలా)
కర్షు : వంటచెరకుతో వండిన కారణంగా వంటింటి కప్పుకి పొగయిన మసి
కర్బూజ · A musk-melon
కర్య : కజ్జికాయలు
కద్రు సందు నాగలి సందున యిరికినట్లు : తప్పించుకోలేని ధర్మసంకట పరిస్థితి

కర్రె పిట్ట : భరద్వాజ పక్షి
కర్రెగ : నల్లగా(కర్రోడు-నల్లనివాడు)
కల : అందం,కళ(ఆమె మొకమ్మీద కల వుంది)
కల కల : బాధ, ఉసురు
కల కల అనుకుంట : బాధ పడుతూ
కల కల తగులుడు : ఉసురు తగలడం
కల గల్ల మొకం : కళ గల మొహం
కల తేరుడు : బాధ పడడం
కల పెల కాగుడు : బాగా కాగడం
కల మంద : కలబంద
కల వోవుడు, కల్వ వోవుడు : కలుపుకై వెళ్ళడం
కలం మామిడి (పండ్లు) : ఒకరకమైన మామిడి పండ్లు
కలాకాన్ : మిఠాయిలో ఒక రకం
కలాయి : పాత్రలకు పూసే కళాయి,టిన్
కలాలి : గీతపని
కలాస్ అవుడు (ఖలాస్)(అ) : అయిపోవడం
కలి : కూరాడు కుండలోని పులిసిన గంజి, బియ్యం కడిగిన నీరు, తరవాణి?
కలి కలి అవుడు (కడుపు) : గుండె కరిగి నీరవడం లాంటి పలుకుబడి
కలి సల్లుడు : పుట్టిన బిడ్డ చల్లగా వర్ధిల్లాలని కూరాడు కుండ లోని నీళ్ళు చల్లడం
కలివిడిల : భేటీలో (కల్సుకున్నప్పుడు)
కలుపు గోలు తనం : చొరవ, అందరితో కలిసి వుండడం
కలుపుడు : కలియబెట్టడం (కూర మొదలైనవి)
కలె : ఉమ్మి
కలె గల్పుడు : కలగలపులు కావడం
కలె గల్పులు : కల్తీలు
కలె గూర : తోటకూర
కలె దిర్గుడు : కలియ దిర్గడం
కలె వడుడు : కొట్లాట, కలియ బడడం
కలె వెట్టుడు : కలియ బెట్టడం
కలేజ : గుండె, కాలేయం, ధైర్యం, సాహసం
కల్గం పుల్గం : కలగాపులగం
కల్గి నంతల : ఉన్నంతలో
కల్గింది (పెట్టాలె) : ఉన్నది (యివ్వాలి)
కల్తి కులం : సంకరకులం
కల్తులు : కల్తీతో ఏర్పడినవి
కల్దారు : ఒక రకం డబ్బులు
కల్ప : మంగలి పొది (పెట్టె), అడపము
కల్పి రాత : గొలుసు కట్టు
కల్పిచ్చి చెప్పుడు : కల్పించి చెప్పడం, పుట్టించి చెప్పడం
కల్పిచ్చి వచ్చుడు : పరిచయం చేసి రావడం
కల్యాణి బిర్యాని : గొడ్డు మాంసపు బిర్యాని
కల్యామాకు : కరివేపాకు
కల్యోగం : కలియుగం
కల్లం తొక్కిచ్చుడు : నూర్పిళ్ళు
కల్లమ్మీద పడ్డట్లు : స్వేచ్ఛగా తిన్నట్లు (అబోతులా), గుడ్డెద్దు చేలో పడ్డట్లు
కల్లు బింది వెట్టుడు : కల్లు తాగడానికి ముందు కొంత నేల మీద పోయడం(దేవతాదులకని), తర్పణం
కల్లె : ఉమ్మి
కల్వం : రోలు కన్న చిన్నది
కల్వం గుండు : కల్వంలో మందుల్ని , ఔషధములు దంచే , నూర్చే రాయి
కల్వరిచ్చుడు : పలవరించడం, ప్రలాపించడం
కవరు : కబురు
కవర్దార్ : ఖబర్దార్
కవాలి : అశువుగా సాగే ఉర్దూ హిందీ పాటల సమ్మేళనం
కశ్కె : కవుచిక, కైచిప్ప
కశ్పి . వృత్తి
కశ్పిశి : గడబిడ, గజిబిజి
కషాయం : చేదు, కషాయపురుచి, నాటువైద్యులచే తయారుచేసిన ద్రవరూప ఔషధం
కష్టం కొనుక్కునుడు : కష్టం కోరి తెచ్చుకోవడం
కష్టం వుంచు కొనక పోవుడు : కృతజ్ఞతగా వుండడం, తిరిగి ప్రతిఫలం ముట్ట చెప్పడం
కష్టాల గడ్డ, కాష్టాల గడ్డ : స్మశానవాటిక
కసం : ఒట్టు

కసరు : జీర్ణంకాని ఆహారం, పిసరు
కసరు కాయలు : కసుగాయలు
కసురు కునుడు : కోపగించుకోవడం, విసుగుచెందడం
కస్పు, కస్బ : ముఖ్యప్రాంతం, పెద్దగ్రామం
కస్స పిస్స నములుడు : కసపిసా నమలడం, కసకసమనడం
కా పెట్టు కొనుడు : రక్షించుకోవడం
కా బాస : పదాద్యక్షరాలను 'కా' ' తో పలకడం(బావగారూ బావున్నారా అంటే కావగారూ కావున్నారా)
కా బాస పదాద్యక్షరాలను అన్నింటినీ కా తో పలికే భాష
కాం : కారం (చిన్న పిల్లల భాష)
కాంగనే : అవగానే, కాగానే
కాంచి : కాడనుంచి, కాన్నించి
కాంచి/క్రైంచి తొక్కుడు : సైకిల్ తొక్కడానికి కాళ్ళు అందని చిన్నపిల్లలు ఎడమచేత హ్యాండిల్, కుడిచేత సీటు పట్టుకుని తొక్కడం
కాంచు గిలాస : గాజు గ్లాసు
కాంట : పిన్నీసు, ధాన్యాదులను తూచే పెద్ద తక్కెడ
కాంట వెట్టుడు . ధాన్యాదుల్ని తూచడం
కాంట్రకిచ్చి : కాంట్రించి
కాందాన్ : కుటుంబచరిత్ర (ఖాన్ దాన్ -(ప))
కాక : చిన్నాన్న, వేడిమి
కాక గడ్డ : సెగ గడ్డ
కాకి ఎంగిలి : చిలకకొట్టుడు
కాకి ఒర్రుడు : బంధువులొస్తున్న నమ్మకం
కాకి బంగారం : పసుపు పచ్చని అభ్రకం
కాకి బట్టలు : ఖాకీ దుస్తులు
కాకి బల్గం : గంపంత బలగం
కాకి లగ్గం : ఎండకొడుతూ వానపడడం, కుక్కానక్కా పెళ్ళి
కాకి సొచ్చిన యిల్లు : విడువదగిన ఇల్లు అని అర్థం
కాకి సోకం : అదే పనిగా ఏడ్వడం
కాకిని గద్దను చేసుడు : తిమ్మిని బమ్మిని చేయడం
కాకిరి బీకిరి మాటలు : అర్థం పర్థంలేని మాటలు (కక్కిరి బిక్కిరి)
కాకెత్తుక పోవుడు : కావాల్సినదాన్ని తన్నుకు పోవడం
కాగ వెట్టుడు : కాచడం, (నూనె, నీళ్ళు)
కాగు : బాన
కాజలు/కాజాలు · బొత్తాములు పెట్టుకోవడానికై ఏర్పరచిన చిల్లులు
కాజూ : జీడిపప్పు, Cashew nut
కాజేసుడు · దొంగిలించడం
కాట గల్సుడు : తప్పిపోవడం
కాటి పాపలోల్లు : కాటి కాపరులు
కాటికె : కాటుక
కాటు : గండం, పంటిగాటు, నరకడం (ఇక్కడికి కాటు పెట్టు-Cut)
కాటు పోవుడు : మాడిపోవడం (గట్క మొదలైనవి)
కాటెడు : చేతి వ్రేళ్ళ విభాగపు కొలత
కాడ : సందర్భంలో/బదులు (రెండు రూపాల కాడ నాల్గు దొబ్బుతున్నడు), స్థలం
కాడికి : వద్దకు, దగ్గరకు
కాడు : చితి, వల్లకాడు, స్మశానం
కాత · కాయలు కాయడం
కాత పుస్తకం : పద్దుల పుస్తకం
కాత వెట్టుడు : ఉద్దెర పెట్టడం
కాతా : ఎకౌంటు
కాది · ఖాదీ,ముతకబట్ట
కాదు : కదూ! (నిన్న నువ్వు మా యింటికి వచ్చినవ్ కాదు) ?, కద, కదా!
కాదు కక్కుసం : కాదు కచ్చితం, కాదు కర్కశం
కాదు పోదు అంటే : లేదూ అంటే
కాన : సొరుగు, అర
కాన : అన్నం, ఖానా (ప)
కాన లేదు : గౌరవించలేదు, గుర్తించలేదు, లక్ష్యపెట్టలేదు
కానచ్చుడు : కనిపించడం, కానపట్టుట
కానని మొకం : ఎన్నడూ దేనిని చూడని మొగం
కానని మొకానికి కప్పు అప్పు : ఒక సామెత
కానని మొకానికి కప్పు దయ్యం : ఏనాడూ

చూడనివాని స్థితి
కాని : కాడి
కాని తూట్ల కెల్లి కర్రె పిట్టను ఈగిచ్చుడు : ఘటనా ఘటన దురంధరుడు
కానూన్ : చట్టం
కాన్గిరి (కాన్గి) : ప్రైవేటు, సొంతం
కాన్పు : ప్రసవం, సంతానం
కాన్రాని రాజ్యం, దేశం, నోటు : సుదూర ప్రాంతం
కాపాయం : పొదుపు (కాపు+ఆయం) , ఆయాన్ని లేదా ఆదాయాన్ని కాపు చేసుకోవడం
కాపాయం గట్టి కడుపు లొట్టి అన్నట్లు : ఒక సామెత
కాపీలు : నోటు బుక్కులు
కాపు గాసుడు : మాటువేసి వుండడం
కాపు బలిస్తే రెడ్డి : ఒక సామెత (తొండ ముదిరి ఊసరవెల్లి అయినట్లు)
కాపుదం బెట్టుడు : కాపడం
కాపుదన పోల్లు : రైతులు
కాబిల్ (అ) : అర్హత (Able) (capable)
కామ : గొడ్డలి కామ మొదలైనవి
కామడ పాట : కామారెడ్డి
కామాటి : మే స్త్రీ, లేబర్
కామాటి పురం : లేబర్ ఉండే ప్రాంతం (ముంబైలో)
కాముడు : మన్మథుడు
కాముడు కాలుడు : కామ దహనం
కాముని పున్నం : హోళీ
కాముని బండ : కాముని దహనం చేసిన చోటు
కాముని బూతం : కామినీ భూతం
కామూష్ (ఖామోష్) (ప) : నిశ్శబ్దం
కామ్ యాబు(ప) : ఉత్తీర్ణత
కాయ కష్టం . శరీరకష్టం, రెక్కల చాకిరి
కాయ గసురు కాలం : కాయలు కాసే కాలం
కాయ గూర(లు) : కూరగాయలు
కాయ మవుడు : ఖాయం కావడం
కాయం : గసగసాలు, శొంఠి, కొబ్బరి, మిరియాలు మొదలైనవి ముద్ద చేసి పచ్చి బాలెంతల నడుం పటుత్వానికి యిచ్చేది
కాయి కూర : మాంసంకూర (కాయి=ఖాద్యం)
కాయి దోతులు : కావి ధోవతులు(బాగా మాసినవి)
కాయి శిప్ప(క్రెశిప్ప) : కవుచిక
కాయికం : ?
కాయిదం మీద కంది పప్పు : నీళ్ళ మీద రాత (Notional)
కాయిదం రాసు కునుడు : అగ్రిమెంటు చేసుకోవడం
కాయిదా : ఆచారం
కాయిదాలు కత్తులు : కాయితాలు కదపాలు
కాయిష్ (ఖ్వాహిశ్ ) (ప) : ఇష్టం, మోజు, కోరిక
కార : పూసా, బూంది మొదలైనవి
కారండ పడవి : కారడవి, కీకారణ్యం
కారటు : కార్డు
కారడ్డం మాటలు : ప్రతిదాన్నీ వ్యతిరేకించే వెటకారపు మాటలు (కారొడ్డం–కాలు అడ్డంగా పెట్టే మాటలా?)
కారీజ్ చేసుడు(పేరు మొదలైనవి) (ఖారిజ్ ) (అ) : కొట్టివేయడం, తీసివేయడం
కారీలు : బొంబాయి నుండి వచ్చే పొరలతో కూడిన గోధుమ తినుబండరాలు
కారుడు : ఓడుడు(నెత్తురుకారుడు–నెత్తురోడడం)
కారోబార్ (ప) : గ్రామపంచాయితీ గుమస్తా
కార్ఖాన : కంపెనీ, Workshop
కార్గు జారు, కార్గు జరి : పెత్తనం, కర్తవ్యం, నిర్వాకం, DUTY
కార్జెం : కాలేయం
కార్తి : కార్తె
కార్యం : పని, శోభనం, కాలేయం
కార్వాయి : సిఫారసు
కాల కర్మానికి : దురదృష్టవశాత్తూ, పైగా
కాల బెట్ట(నిన్ను) : ఒక తిట్టు
కాల వెట్టు : ఇవ్వు, పెట్టు, తగలెయ్యి(ఏదో ఒకటి కాలవెట్టు– నేను జెప్పన పోవాలె)– (కోపంతో అనడం)
కాలం అవుడు : వర్షాలు పడడం
కాలం జేసుడు : చనిపోవడం
కాలం బూనుడు : వర్షాలు మొదలవడం
కాలం బోవుడు : అనావృష్టి

కాలం ముంచుడు : అనావృష్టి
కాలకు పోవుడు : దొడ్డికి పోవడం (కాల్వకు)
కాలకు వెట్టుడు : విరేచనాలు ఆగడం
కాలనీ కూలనీ : ఏది ఏమైనా కానివ్వండి అని
కాలాంతకుడు : చావుని తెచ్చే శివుడు, అసాధ్యుడు
కాలాపుడు : కాస్త ఆగివెళ్ళడం
కాలి (ఖాలీ) (అ) · కేవలం, ఉత్తగా
కాలి నడుక : పాదచారం
కాలు ఆగది . కాలు నిల్వదు (ఒకచోట స్థిరంగా వుండని స్థితి)
కాలు గుంజే ష ష
కాలు చెయ్యి ఆడక పోవడం : స్థాణువైపోవడం., ఆపదలో తోచక పోవడం
కాలు మడి మూత్రం
కాలు మీద కాలేసుకుని కూసుండుడు . కడుపులో చల్ల కదలకుండా వుండడం
కాలు వెట్టుడు : అడుగు మోపడం
కాలే . కాలేదు, కాలా
కాలేరు : బొగ్గు కాలనీ, సింగరేణీ కాలనీ
కాలేసుడు : దహనసంస్కారం, హననం
కాల్చి కర్రె పిట్టను చేసుడు : ఎంతో పీడించడం
కాల్చుక రమ్మంటే మాడ్చుక వచ్చుడు : చూసి రమ్మంటే కాల్చి రావడం
కాల్జేతులు : కాళ్ళుచేతులూ
కాల్ల కట్టుకు : కాళ్ళ వైపున
కాల్ల గోర్లు తీసుడు · రజస్వల అయింతర్వాత కాళ్ళ గోర్లు తీసి చీర కట్టించి ఇంట్లోకి పంపించడం, శోభనం
కాల్లకు చెక్రాలుండుడు : తిరుగుబోతు అని అర్థం
కాల్లకు నీల్లిచ్చుడు : ఇంటికొచ్చిన అతిథి కాళ్ళు కడుక్కోవడానికి నీళ్ళివ్వడం, అర్ఘ్యపాద్యాదులివ్వడం
కాల్లకు మట్టి అంట కుండ పెంచుడు : అపురూపంగా, గారాబంగా పిల్లల్ని పెంచడం
కాల్లకు మొక్కుడు : పాదాభివందనం చేయడం
కాల్లల్ల కట్టెలు పెట్టుడు : అడ్డుకోవడం, Hurdles, అడ్డపుల్ల వేయడం
కాల్లల్ల చేతులల్ల మెదులుడు : అందుబాటులో వుండడం
కాల్లల్ల పిల్లోలె ఎన్కెన్కనే తిర్గుడు : వదలని వ్యామోహం
కాల్లు కడ్పులు పట్టు కునుడు : కాళ్ళా వేళ్ళా బతిమిలాడ్డం
కాల్లు గుంజుడు : కాళ్ళ తీపులు
కాల్లు జాపుకుని పండు కునుడు : నిశ్చింతంగా వుండడం
కాల్లు జేతులు కట్టేసినట్లు అవుడు : కదలనివ్వని పరిస్థితి
కాల్లు జేతులు సల్లగుండుడు : ఆరోగ్యంగా ఆయుష్మంతులై ఉండడం
కాల్లు జేతులు సల్లవడుడు . కాళ్ళు చల్లబడడం
కాల్లు తొక్కిచ్చుడు : అక్క మగనికి మరదల్ని కట్టబెట్టడం
కాల్లు రాలేదు : వెళ్ళబుద్ధి కాలేదు, (ఇంటికి పోవాల్నంటె కాల్లు రాలేదు)
కాల్లు రెక్కలు ఆడే దాక : బొందిలో ప్రాణం ఉన్నంత వరకు
కాల్లు రెక్కలు నమ్ముకున్నోల్లు . తమ కాయకష్టాన్ని నమ్ముకున్నవాళ్ళు
కాల్లు రెక్కలు సల్లవడుడు : నవనాడులు క్రుంగిపోవడం
కాల్లు సుర్రుమనుడు : ఎండకు కాళ్ళు చుర్రుమనడం
కాళ్ళు సురసుర కాలుడు : కాళ్ళు కాలడం
కావచ్చు : కాబోలు, కామోసు, అయివుంటుంది
కావట్టి · కాబట్టి
కావలి · కాపలా (తమిళ 'కావల్' కు 'కావలి' దగ్గర)
కావలి కాడు : కాపలాదారు
కావలిచ్చు కునుడు . కౌగలించుకోవడం
కావాల : కావాలి
కావాలె : కావాలి
కావాల్నా : కావాలా? (కావలెనా?) (కావలయునా?)
కావుడు బిద్ద . కావడి కొయ్య
కాపురం : కావరం, పొగరు

కాపురం వంగుడు : గర్వభంగం కావడం
కాశి దండ, కాశి దారం : తీర్థాలు, తిరనాళ్ళ నుండి తెచ్చిన నల్లని దారం, దీన్ని చేతికి కట్టుకుంటారు
కాశి పుల్ల : చుకుచుకు పుల్ల
కాష్టం : కాడు, చితి
కాస (ఖాస్– (అ)) : స్వయానా, సొంత
కాసు : కాచు
కాసె పోవుడు : గోచీ పెట్టడం
కాసె వాల్లు : రాతిపనివాళ్ళు
కాస్కర్ : ప్రత్యేకించి
కాస్తు (చేసుడు)(ప) : సాగుబడి (చేయడం)
కింటల్ : క్వింటల్
కింద ఏసుడు : చావు బతుకుల్లో ఉన్న మనిషిని కింద వేయడం
కింద మీద జేసుడు : చావు బతుకుల్లో కొట్టుకులాడ్డం
కింద మీద మాట్లాడుడు : అవకతవకలు మాట్లాడడం
కింద పడి మీద పడి : కిందా మీదా పడి
కింద వద్దా బంచోత్, మీద వద్దా బంచోత్ : కింద వద్దా మీసాలుకు మన్నంట లేదన్నట్టు
కింద పెడితే మీద పెట్టుడు మీద పెడితే కింద పెట్టుడు : ఆకుకు అందకుండా పోకకు పొందకుండా వుండే స్థితి
కింద, కిందట : క్రితం
కిందికి మీదికి : దాదాపు, సుమారుగా
కిందికి మీదికి చూసుడు : ఎగాదిగా చూడ్డం, నఖశిఖ పర్యంతం చూడ్డం
కిందు వాడ కట్టు : ఊరి మొదట్లో కాక దిగువన, చివరన వున్న వీధి, సాధారణంగా హరిజనులది
కిచ్ డీ : పప్పు, బియ్యం మొదలైనవి కలిపి వండినది
కిటుకు : క్లూ, ఆధారం, మర్మం, కూపీ, కీలకం
కిట్టయ్య : కృష్ణయ్య
కితాబ్ : పుస్తకం
కిత్తెలు : కృత్తిక కార్తె
కినాల్ · కెనాల్ , కాలువ
కిమ్మత్ (ఖీమత్) (అ) : వెల
కిరస్తాన్లు : క్రైస్తవులు
కిరానం దుకానం : కిరాణాకొట్టు
కిరాయి (అ) : ఛార్జీ (బస్ కిరాయి, రైలు కిరాయి), ఇంటి అద్దె
కిరి కిరి : గొడవ
కిరీటం పడి పోవుడు : అవమానం కల్గడం, అధికారం పోవడం, భేషజం పోవడం
కిరీటం బెట్టుడు : గౌరవించడం
కిర్కట్ల వెట్టుడు : ఇబ్బందులకు గురి చేయడం
కిర్మి : మూర్ఛ, ఫిట్స్, (క్రిమి వల్ల వస్తుందనుకుని దాన్ని కిర్మి అని పిలిచి వుండాలి)
కిల : కిలో
కిలా, కిల్లా : కోట
కిలాడి : రంకులాడి, బొంకులాడి, ఆటగత్తె
కిలాప్ (ఖిలాఫ్) (అ) : వ్యతిరేకం
కిలావర్ : చీట్ల పేకలో ఫ్లవర్
కిలాస్ : క్లాసు
కిల్నర్ : క్లీనర్ (లారీ మొదలైన వాటి)
కిల్ల కిల్ల నవ్వుడు : కిలకిలా నవ్వడం
కిష్ట కిష్ట : బల్లి పల్కగానే ఇలా అంటారు(కృష్ణ కృష్ణ)
కిస కిస నవ్వుడు : కిసుక్కుమనడం
కిస కిస లాడు కునుడు : కొట్లాట పెట్టుకోవడం
కిసర్ బైలు : చిన్నపిల్లలకు ఆకుపచ్చగా, పలుచగా వచ్చే మలం
కిస్తి : బల్లసొరుగు ?
కిస్తి (ప) : చిన్న మూత
కిస్తులు (అ) : వాయిదాలు, ఇన్‌స్టాల్ మెంటులు, ఖిస్తులు
కిస్మత్ (ఖిస్మత్)(అ) : అదృష్టం
కిస్మిస్‌లు (ప) : ఎండు ద్రాక్షలు
కీక పెట్టు : కూతవేటు
కీకలు : అరుపులు, కేకలు
కీకలు వెట్టుడు : కేకలు వేయడం
కీమ గొట్టుడు(అ) : ఖీమాగా నరకడం
కీర (ఖీరా) : పాయసం
కీల : చీలమండ
కీల కొండి మనుషులు : మెలికపెట్టే వాళ్ళు, కొర్రీలు

చేసేవాళ్ళు, మడత పేచీలు పెట్టేవాళ్ళు
**కీలి** : తాళం చెవి
**కీలు చెంబు** : మరచెంబు
**కీస, కీసా (ప)** : జేబు
**కీసు పిట్ట** : విజిల్ (కీచుమంటుంది), చీమిడి (కీసుపిట్ట నేలకేసి కొట్ట), కీచురాయి
**కీసు లాట** : గొడవ
**కు** : ప్రకారం (ఇది వాస్తు ' కు ' ఉన్నది)
**కుంకుం బంతులు** : కుంకుం రంగులో ఉండే ఒక రకం బంతి పూలు
**కుంకుదు గాయలు** : ?
**కుంకుమ (బొట్టు)** : కుంకుం (బొట్టు)
**కుంగుడు** : నేల లోపలికి పోవడం
**కుంచం** : ఎనిమిది తవ్వలు
**కుంచెరుకతోల్లు** : ఒకరకం ఎరుకలు
**కుంజి** : కీ
**కుంటి కూర** : గోంగూర
**కుంటు కుంట గెంటు కుంట** : కుంటుతూ , పడుతూ లేస్తూ
**కుంటు పడుడు** : పని ఆగిపోవడం
**కుంటెండ్లు** : శ్రవణాభరణాలు, మోట సొరెల క్రింద ఉండే చిన్న సొరెలు
**కుండ పోత** : కుంభవృష్టి
**కుండతో కుండెడు** : కుండెడు అని అర్థం
**కుండల గల్లది** : కుండలో కలది, ఉన్నది
**కుండలు కొట్లాడుడు** : దరిద్రం తాండవించడం
**కుండి** : చతుశ్శాలలో (చంకల యింటిలో) వాన నీళ్ళ పడుటకు మధ్యన వదలిన భాగం, లోపలి వాకిలి
**కుందెన** : కుంది ? (తమిళం కుందాణి)
**కుంపటి** : తంటా
**కుక్క గొడుగు** : ఎంత ప్రయత్నించినా వినని, మారనివాడు
**కుక్క తలుపులు** : ఇంట్లోకి కుక్కలు రాకుండా ప్రధాన ద్వారంలో అమర్చిన చిన్నగేటు
**కుక్క పీకులాట** : ఎంతకూ తెగని తంటా
**కుక్క పేగులోడు** : ప్రేమగలవాడు
**కుక్క బతుకు** : హీనమైన బ్రతుకు
**కుక్క మొకం మనిషి** : కోపిష్టి
**కుక్క సద్ది** : గొల్లలు తమ సద్దితో పాటు కుక్కకు తీసికెళ్ళే చద్ది
**కుక్క సావు** : దయనీయమైన చావు
**కుక్కకు సయ్యాట నేర్పినట్టు** : ఒక జాతీయం
**కుక్కను కొట్టినట్లు** : సాధు జంతువును హింసించినట్లు (ఆడవాళ్ళను కొట్టడం కుక్కను కొట్టినట్లు వుంటది-సాదుకోవాలెకని సంపుతరా)
**కుక్కను గొడితే రాలుడు** : రాలేటివి డబ్బులని అర్థం, డబ్బులు వుక్కలంగా ఉన్నట్లు వ్యంగ్యంగా చెప్పడం
**కుక్కల కొడుకా** : ఒక తిట్టు
**కుక్కి మంచం** : చిన్న మంచం
**కుక్కి మెదలు** : దగ్గరగా కుక్కినట్లుగా వున్న మెదలు
**కుక్కురు ష్టటుడు** : ?
**కుక్కెత్తుగ పోవుడు** : మన కిష్టమైన వాటిని తన్నుకుపోవడం (పిప్పర్ మెంటు నా దగ్గర ఎక్కడుంది ? కుక్కెత్తుకపోయింది)
**కుచ్చాలు** : నాలుగు పైసలు ఒక కుచ్చుము
**కుచ్చింది** : గుచ్చింది
**కుచ్చుడు** : కుక్కడం(నోట్లో కుచ్చుకుని తాగద్దు, జేబుల పైసలు కుచ్చుకో) తాలవ్యీకరణం
**కుచ్చులు** : డబ్బులు
**కుచ్చె** : రాశి (పిడుకల కుచ్చె మొదలైనవి)
**కుటింబం** : కుటుంబం
**కుటీలం** : కుటిలం, కపటం
**కుటు కుటు మోటర్** : సైకిల్ మోటర్
**కుట్కం** : కుట్టు, స్టిచ్చింగ్
**కుట్టు** : కుళ్ళుమోత్తనం, కుట్ర
**కుట్టు గూల్లు** : గుడ్డలు కుట్టడానికి దర్జీ కిచ్చిన డబ్బులు
**కుట్టు పట్టినట్లు(కడుపు)** : పొట్టంతా బిగుతుగా వుండడం, కుట్టు పెట్టినట్లు?
**కుట్ర బాజి మనిషి** : కుట్రలూ, కుహకాలూ చేసేవాడు

కుడి : నయం, మేలు, వాసి, మెరుగు
కుడిపె : తవ్వే సాధనం
కుడుక పేర్లు : పిల్లల మేలుకోసం ఉగాది సందర్భంలో మెడలో వేసుకునే కురిడీల దండలు
కుడుకలు : ఎండుకొబ్బరి, కురిడీ (కొబ్బరి)
కుడుపు : విందు
కుడ్తిల పద్ద ఎలుకోలె : పాలలో పడిన బల్లిలాగా
కుడ్సుడు : తినడం (నన్ను బాధపెట్టి వాడేం కుడుసుతడు)
కుతి : బలమైన కోరిక, యావ (కుతుకం, కుతూహలం లోంచి వచ్చి వుండాలి)
కుత్కెలు : కృత్తికలు
కుత్కెలు వచ్చుడు : గవదబిళ్ళలు
కుత్కెలు వడుడు : పొలమారడం
కుత్కెల్దాక తినుడు : పీకల్దాకా తినడం
కుత్తి(కుస్తీ?)మీసాలు : బుర్ర మీసాలు?
కుత్తెం : ఇరుకిరుకు, కుచితం
కుద : కుదవ (తమిళం – కుదవై)
కుదాపీస్ : టాటా, వీడ్కోలు, గుడ్ బై
కుదార్తెంగ : మనస్ఫూర్తిగా, కృతార్థంగా
కుదిచ్చుడు : అటూ యిటూ ఎత్తేయడం, కుదపడం
కుదిమట్టం(గ) : ఎత్తుకు తగిన లావు (గా)
కుదిలించుడు : కుదపడం
కుదురు కునుడు : పెరుగు తయారవడం
కుదురుడు : చేతి రాత అందంగా వుండడం, పెళ్ళి నిర్ణయం కావడం (సంబంధం), డ్రెస్ మొదలైనవి సరిపోవడం, చక్కగా కుట్టడం (ఈ డ్రెస్ మంచిగ కుదిరిరది)
కుదేసుడు : మనిషిని పట్టుకుని అటూ యిటూ ఎత్తేయడం
కుద్దు (ప) : స్వయానా, సొంత(ఖుద్ నుండి వచ్చింది)
కునపులోల్లు : పద్మశాలీలను యాచించు జాతి
కున్నె : మొక్కజొన్నలు ఒలిచాక మిగిలింది, పిడక
కుప్ప : అస్తి
కుప్ప అవుడు (పని) : పాడయిపోవడం
కుప్ప ఏసుడు : జనాన్ని పోగు చేయడం
కుప్పలకు కుప్పలు : కుప్పలు తెప్పలుగా
కుప్పలు : గొర్రె, మేకలను కోసాక వేసే మాంసం పొళ్ళు, రాశులు
కుప్పె : కొప్పులో ధరించే నగ
కుముటు, కూటు వాసన : మిరపకాయలు మొదలైనవి నిప్పులో పడినపుడు వచ్చే వాసన
కుమ్మగ ఉంది : కమ్మగా (బాగా) లేదని చెప్పడం
కుమ్ము : అసూయ, కుళ్ళుమోత్తనం
కుయ్‌క్కు మనకుంట : కిమ్మనకుండా
కుయ్యి : యోని, గుదం ?
కుయ్యి మనలేదు, కుటుక్కు మనలేదు : కిమ్మనలేదు, ఉలుకు పలుకు లేదు, కిక్కురుమనలేదు
కురుపె : కలుపు మొక్కల్ని తీసివేసే కొడవలి లాంటి పనిముట్టు
కురుసు రాళ్ళు : మొగురాల కింద ఉండే రాళ్ళు
కుర్తా : ఒక రకం చొక్కా
కుర్పులు, కూర్పులు,కూర్కులు : కునుకులు
కుర్సగ : కురచగా, పొట్టిగా, చిన్నగా
కుల కట్టు : కులంకట్టు, కుల నిబంధన
కుల వడు / కూల వడు : కూర్చో, చతికిలపడు
కులస్తులు : కులంవాళ్ళు
కులాయించుడు : ఓపెన్ చేయడం
కుల్ల కుల్ల, కుల్లంకుల్ల : హృదయం విప్పి వివరంగా
కుల్ల(ప) : కుళ్లాయి, టోపీ, కొల్లాయి
కుల్లుల్లు చేసుడు (నీల్లు) : నీళ్ళని కుళ్ళు కుళ్ళు మలినం చేయడం, కలకబారిపోవడం (రా.సీమ)
కువారం, కువార్కం : కుళ్ళుమోత్తనం
కువ్వ : ముద్ద
కుశాల వడుడు : సంతోష పడడం?
కుశి/కూశి అవుడు : బండి మొదలైనవి చెడిపోవడం, క్రుస్సి పోవడం
కుషమత్, కుషామత్ : మెప్పుకోలు, సంతృప్తి పరచడం
కుషి (ఖుష్) (ప) : సంతోషం
కుష్కి (ప) : మెట్ట (ఖుశ్ కి నుండి వచ్చింది) (శుష్కమైనది) – వర్ణ వ్యత్యయం

కుష్టు రోగం : కుష్ఠురోగం
కుస కుస అనుడు : అనారోగ్యం పాలవడం
కుసం, కూసం : కుబుసం
కుసులు : మంచం కుసులు, కఱ్ఱ రంధ్రంలో వేరొక కఱ్ఱ కొంత భాగం దూరగా అయినవి
కుస్తి : పోట్లాట
కూకుదు గాయలు : కుంకుడుగాయలు
కూకునుడు : కూచోవడం
కూకేటి పాము : కొండ చిలువ
కూజా (ప) : సన్నటి మెడగల మట్టి పాత్ర
కూడ వెట్టుడు : జమ చేయడం
కూడి వచ్చుడు : వ్యక్తులు కలిసిరావడం
కూడి వుండుడు : కలిసి వుండడం
కూదు ఉద్క పెట్టే దిక్కు : ఆడదిక్కు
కూదు కుమ్ము : కూడూ గీడూ
కూదు కొనుడు : సంభోగించడం, వ్యభిచరించడానికి అంగీకరించడం
కూద్చుడు . పూడ్చడం, బాకీలు తీర్చడం , ఆలుమగలు ఇద్దరిని కలపడం
కూని : హత్య
కూనీ కోరు : హంతకుడు
కూర . మాంసం
కూర అలిసింత : కూర అలచంద, కూర బొబ్బెర
కూర కాపులు : మోటు కాపులు
కూర కోత : ఊచకోత
కూర దోస కాయలు : కూరకు పనికొచ్చేవి
కూరాకు (ప) . తిండి మొదలైనవి (ఖు రాక్ నుండి వచ్చింది), విటమిన్లుగల బలవర్ధక ఆహారం
కూరాదు : కలి నీళ్ళున్న కుండ, తరవాణి
కూల వడి పోవుడు : చతికిలపడడం, కూల బడడం
కూల వడుడు, కూల పడుడు : ఉడకడం (కూర)
కూలి ఎల్లుతది : మూల్యం చెల్లించవలసి వస్తుంది
కూలికి యిసం దాగుడు : డబ్బులకు ప్రాణం తీసుకోవడం
కూసునుడు : కూచోవడం, తాగడానికి కూచోవడం
కృష్ణ కృష్ణ : బల్లి పల్కగానే ఇలా అంటారు
కెల్లి : వైపు (ఎటుకెల్లి పోతున్నవ్ ?) నుండి
కేంపు : క్యాంపు
కేటి : నవరస్ ? కల్తీ వెండి ('ఖేటం' నుండి వచ్చింది)
కేడి గాడు : దుర్మార్గుడు, రౌడీ
కేరుడు (కోడి) : గుడ్లు పెట్టు సమయంలో కోడి అరుపులు, జతకొరకు అరవడం
కై కుయ్ అనుడు : కసురు కోవడం
కై కై అనుడు . కదిపితే చాలు అరవడం, పోట్లాడడం
కై గట్టుడు : కవితలు రాయడం
కై నీడ : క్రీనీడ
కైకిలి : కూలి (తమిళ కైక్కూలి లోంచి వచ్చింది) అంటే చేతులతో పనిచేసి సంపాదించిన కూలి అని అర్థం
కైకిలి గంబలి చేసు కునుడు : కూలీ నాలీ చేసుకోవడం
కైత్కాలు : కవిత్వాలు మొదలైనవి
కైపు : నిషా
కైర్ : సరి, సరే, అయినా
కైలాట్కం . కొట్లాట
కైలాసం : పరమపదసోపానపటం, వైకుంఠపాళి
కైలి : బాగా బలిసిన గిత్త - తల నుండి మూపురం వరకు నల్లగా ఉంటుంది
కైలి వారుడు : దుమ్ము మొదలైన వాటితో మైల కావడం , బాగా బలిసిన గిత్త తల నుండి మూపురం వరకు ఉన్న నల్లని భాగం
కైవారం : వృత్తిలేఖిని
కొంక : (వంకర) కొంకరగా వున్న తవ్వసాధనం
కొంక నక్క : చిన్న నక్క
కొంకర్లు పోవుడు (వేళ్ళు) : వంకరలు పోవడం
కొంకశీలి పోవుడు : కొంకర్లు పోవడం
కొంకిడి కట్టె : వేపపుల్లలు మొదలైనవి తెంపడానికి వంకర కొంకరగా వున్న కట్టె
కొంకీస : తవ్వే సాధనం, బావిలోంచి మట్టి తీసే త్రాడు చివర ఉంటుంది దానికి తట్ట తగిలిస్తారు
కొంకీస లెక్క అవుడు : చిక్కి శల్యం కావడం

కొంకులు : మడమలు, పిక్కల మధ్య భాగం
కొంగ మెడలోడు : సన్నని , పొడుగు మెడవాడు
కొంగు : చెంగు, చెరగు, పైట
కొంగు వర్సుడు : స్త్రీ లొంగిపోవడం
కొంచవో, కొంటవో, కొండవో : తీసుకుని వెళ్ళడం (పద బంధ పారిజాతంలో యిది వైదికులలో వుందని రాసారు. తెలంగాణలో కింది కులాల్లో కూడా చాలా సాధారణంగా వాడుతారు. ఇది తమిళంలో "కొండుపో" కి దగ్గర), కొంపోవుట
కొంచెపు గునం : వెలితిపడే గుణం
కొంచెపోడు : అల్పుడు
కొంటె పోరడు : తుంటరి
కొండ దోమలు : లావుగా ఉన్న దోమలు
కొండకు ఎదురు చూసినట్లు చూసుడు : ఎంతో ఆత్రుతతో ఎదురు చూడ్డం
కొండి : కొక్కెం
కొండి వెట్టుడు : మెలిక పెట్టడం, మడత పేచీ పెట్టడం
కొండీలు : కొండెములు, కొండేలు
కొండె నాలుక : కొండ నాలుక
కొండెంగ : కొండముచ్చు
కొంద్రుగాడు : గొర్రెలు మొదలైన వాటి మీద పడే జంతువు, ఎముకలు తింటుంది
కొంతం : గౌండ్లవాళ్ళు తమ పనిముట్లను పెట్టుకునే సంచి?
కొంప కొల్లారం అవుడు : ఇల్లంతా నాశనమవుడం, ఇల్లు గుల్లవడం
కొంపల గుత్తోడు : కొంపలు కూల్చేవాడు
కొక్కీస లెక్క ఉండుడు : చీపురు పుల్లలా మారడం?
కొచ్చెగ : పదునుగా
కొజ్జ : నపుంసకుడు, కొజ్జా
కొజ్జె మనుషులు : కయ్యాలమార్లు, కజ్జాలమార్లు
కొటార్లు : క్వార్టర్సు?
కొటీర్ : కుటీరం లాంటి క్వార్టర్
కొట్ట కొట్ట వోవుడు : కొట్టడానికి ప్రయత్నించడం
కొట్టం : పశువుల పాక, దొడ్డి
కొట్టి కొట్టి అడుగుడు : గుచ్చిగుచ్చి అడగడం
కొట్టు వడుడు : చిక్కి పోవడం, పనిచేసి అలసి పోవడం
కొట్టుకొని కొట్టుకొని : సంఘర్షించి సంఘర్షించి
కొట్టుకోని తినుడు : ఇష్టపడి తినడం
కొట్టుడు : బాదడం, మోదడం
కొట్టుడు(ఆరు) : ఆరుగంటలు కావడం
కొట్టుడు(తలుపులు) : తట్టుడు(తలుపులు)
కొట్టె : గాబు
కొట్టేసుడు : భాగించడం
కొట్నాలు దంచుడు : ధాన్యం దంచడం
కొట్లాట : పోట్లాట
కొడలి, కొడాలి : కొడవలి
కొడలు (మంట) : జ్వాలలు (దీపం కొడ)
కొడార్ : పశువులకు చేలలో వేసే పాక?
కొడిశె కట్టెలు : ఒక రకం కలప
కొద్ద లేదు (వచ్చెటట్టు) : వచ్చేలా అనిపించడంలేదు
కొతిమీరు : కొత్తిమీరు
కొత్త : (తెలంగాణలో కొత్తపంట చేతికి రాగానే చేసుకునే పండుగ) కొత్తంత పండుగ లేదు అల్లునంత సుట్టం లేదు ....సామెత
కొత్తల : (ప్రారంభంలో (నేను కొత్తల మస్తు బయటపడెటోన్ని, ఇప్పుడు జెర్ర నయం)
కొత్తలు : డబ్బులు
కొత్వాలు : పోలీస్ కమీషనర్
కొదువలు : మిగిలిన విషయాలు
కొద్దిగ చెయి తిరుగాలె : కాస్త చేతిలో డబ్బులు సమ కూరాలి, వెసులుబాటు కావాలి
కొద్దిగంత : కొంత
కొద్దిగన్ని : కొన్ని
కొద్దిల, కొద్దిగంతల : కాసింతలో, వెంట్రుకవాసిలో
కొన కొమ్మ : శాఖాగ్రం
కొన గాడు : ఒక రకం తిట్టు
కొన మీద పెట్టు (నా) : ఒక తిట్టుపదం
కొన ముట్టని పని : సఫలం కానిది? సమాప్తం కానిది, సుఖాంతం కానిది
కొన ముట్టుడు : కడ ముట్టడం
కొన మొదలు తెల్వదు : ఆదీ అంతం తెలియదు

కొన వాకిలి : వాకిలి చివర
కొనాకరికి, కొసాకరికి : చివరాఖరకు
కొనూపిరి : అంతిమశ్వాస
కొనెల్ల · ఆసాంతం, ఆద్యంతం, జీవన పర్యంతం
కొన్మ పోగు : మగవాళ్ళు చెవి చివర పెట్టుకునే ఆభరణం
కొన్నెంగ · కొండముచ్చు
కొప్పెర : పట్టుకోవడానికి కడియాలుండే పెద్ద ఇత్తడిపాత్ర (నీటికోసం వాడుతారు)
కొప్పెర : గొంగడి మొదలైన వాటిని ఒక రకంగా మడిచి తలమీద వేసుకోవడం (గోపురం నుండి వచ్చి వుండాలి), కప్పెర
కొబ్బరి కాయ : టెంకాయ
కొమిరె : మోట బావి మీది గుంజ
కొమ్ములచ్చుడు : గర్వాదులు కల్గడం
కొయి గూర : ఒక రకమైన తోటకూర
కొయ్య గాల్లు : వరి మొదలైనవి కోయగా మిగిలినవి (పదబంధ పారిజాతంలో దీనికర్థం చెప్పి యిప్పుడు కొయ్యలు అనే పిలుస్తున్నారు అని పేర్కొన్నారు. కాని తెలంగాణలో ఇప్పటికీ కొయ్యగాల్లనే అంటారు)
కొర కొర : కొట్లాట
కొర కొర చూసుడు చురచుర చూడడం
కొరాడు : కొట్టంలో గడ్డి నిల్వచేయు స్థలము
కొరి పానం : అంతిమ శ్వాస, కొఱ ప్రాణం
కొరుకుడు : రక్కుడు
కొర్కాసు, కొర్రాయి : కొరివి, మండిన వంట చెరకు, పొయ్యిలకట్టె
కొర్త : కొరత
కొర్రమట్ట : కొర్రమీను
కొర్రలు ఒక ధాన్యం
కొర్రి చీమలు : కొర్వి చీమలు
కొర్రి వెట్టుడు : మెలిక పెట్టడం
కొర్లు . కొరివి చీరులు
కొలుచు కునుడు : నిలబడి అదేపనిగా కొట్లాడడం
కొలువు : ఉద్యోగం
కొల్త కుండ : కొలకుండ
కొల్లా పురం : లేని తలనొప్పి, లేని రామాయణం
కొల్లి : స్త్రీ అవయవము (యోని)
కొల్లు గుంట · బాలింతకు, శిశువుకు స్నానం చేయించే గుంట
కొసంత : కొద్దిగంత
కో ఆట : కోకో
కో ఇలి అనుడు : ?
కోంద్ర : కొంద్ర
కోక (పాన్) : కిళ్ళీబడ్డి
కోగులు, కోగిలెలు : కొర్వి చీమలు
కోట వెట్టినట్టున్న ముక్కు : కోటేరు లాంటి ముక్కు
కోటర్ : క్వార్టర్
కోటి లింగాల : శాతవాహనుల రాజధాని(కరీంనగర్ జిల్లా లోనిది)
కోటిలింగాలల్ల బోడిలింగం : ఒక సామెత
కోటీరు : గోదాము, గిడ్డంగి
కోటొక్క దేవుల్లు : కోటి దేవుళ్ళు
కోదాం / కోదం : కొట్టం
కోడి గుడ్డు అట్టు : ఆమ్లెట్
కోడి గుడ్డు అప్పు : ఆమ్లెట్
కోడి గుడ్డుకు ఈకలు వీకుడు : రాతికి నారదీసినట్లు(స్తనశల్యపరీక్ష)
కోడి జుట్టు కూర : కోడి జుట్టు ఆకారంలో ఆకులున్న తోటకూర
కోడి నిద్ర : కూచున్న చోటే కాసేపు విశ్రమించడం
కోడి పుంజుల కొట్లాట : కోడి పందాలు
కోడి మెదలు ఏసుడు : వాడిపోయి నిస్సత్తువతో వుండడం
కోడి మెదడు : తక్కువ మెదడు
కోత మిష్ని : సామిల్
కోతి మొకం : అనాకారి మొగం, తిమ్మరాజు
కోతికి పుండు పుట్టినట్లు : ఎంతకూ మాననిది అని అర్థం
కోతుకం : కోపం
కోదండం : బడిపిల్లలను వేలాడదీసి కింద కంప పెట్టి శిక్షించడం

కోనాయె అనెటోడు లేదు : పలుకరించేవాడు లేదు (కోన్ ఆయా అనేవాడు?)
కోన్ కిస్కా గాడు : అనామకుడు
కోప గొండి, కోప గొండోడు : కోపిష్టి
కోపం చేసుడు : కోపించడం
కోపం పొడుచు కచ్చుడు : కోపోద్రిక్తుడు కావడం
కోపన్ : రేషన్
కోపు : కప్పు, cup, కోలాటపాట
కోపులల్ల వుండుడు : అడవిలో వుండడం
కోపులు : రోడ్లు మొదలైన వాటికోసం మట్టిని తవ్వగా ఏర్పడిన గుంతలు
కోమటి దెబ్బ : అరచేయిని దొప్పలా పెట్టి వీపుపై తగులకుండా కొట్టే దెబ్బ
కోమలి పోరగాడు : పడుచు వయస్సుగాడు
కోయమ్మ కొండలల్ల : (సుదూరంగా కొండల్లో కోనల్లో అని అర్థం) (కో అంటే తమిళంలో దేవుడు కోయమ్మ అంటే దేవత... దేవతలు ఉండే సుదూరమైన కొండల్లో అని అర్థం) కోయంబత్తూరు యిలాంటిదేనేమో ! (కో + అంబత్తు +ఊర్ ) అంబ అంటే అమ్మ అనే కదా అర్థం
కోర : భూమిని చదునుగ చేయు సాధనము, బొక్కెన, చేద
కోరం : తగినంత మంది
కోరలు పోవుడు (పండ్లు) : అతి పుల్లని వస్తువుల్ని తినగా దంతాలపై పొర పోయి యితర పదార్థాలను తినలేకపోవడం
కోరు కట్టుడు : ఇళ్ళనిర్మాణంలో మెట్లు మొదలైన వాటికి అంచులు కట్టడం
కోరు కునుడు : క్రీడాకారుల్లోంచి నచ్చినవారిని ఎన్నుకోవడం
కోల మొకం : సన్నని పొడవాటి మొహం
కోల లేసుడు : ఆడవాళ్ళు కోలలు వేయడం
కోలాటం : తలమీద గొంగడి మొదలైనవి మడిచి వేసుకోవడం
కోలాటం : మగవాళ్ళు కోలలు వేయడం
కోల్లాగ : కోడెదూడ
కోవ, కోవా : మీగడ
కోశీష్ (ప) : ప్రయత్నం
కోసు : వంకర, రెండుమైళ్ళు, క్రోసు
కోసురం : కోసం, కొరకు
కౌలు : భూమిని ఒప్పందం మేరకు యివ్వడం
కౌసు : మాంసం
కౌసు వాసన : నీచు వాసన (చేపలు మొదలైన వాటి వల్ల కలిగే వాసన)
క్యాలి (అ) : స్పృహ(ఖయాల్ నుండి వచ్చింది) ధ్యాస
క్లాసుమెంటు : క్లాస్ మేట్ , సహపాఠి

## గ

గంగ : నీరు, గోదావరి
గంగ పర్వని : గోదావరి పుష్కరాలు
గంగ రాల్లు : బావిలో రింగుల కింద ఆధారంగా వేసే రాళ్ళు
గంగ రాల్లు తేలుడు : సంసారం గతిమాలిపోవడం, బావినీళ్ళు రింగుల కింది గంగరాళ్ళ వరకు వెళ్ళడం
గంగ రేని పండ్లు : పెద్దరేగు పళ్ళు
గంగ రొయ్యలు : గోదావరిలో దొరికే పెద్ద రొయ్యలు
గంగ వాయిలికూర : ఒక కూర
గంగల కల్పుడు : ఏట్లో కలవడం, నశించిపోవడం
గంగా జమున : 1.రవ్వ మరియు శనగపిండితో చేసిన లడ్డు 2.కలాకాన్ మరియు గులాబ్ జామున్
గంగాలం : నీళ్ళకోసం వాడే ఇత్తిడి పాత్ర, గంగాళాలు
గంగెద్దు : గంగిరెద్దు
గంజాయి : ఒక మాదకపు మొక్క
గంజి : మార్కెట్ యార్డు (ధాన్యాదుల)
గంజి కూటి : రజకులకు ఆశ్రిత కులం
గంజిల ఈగను తీసేసినట్లు చేసుడు : ఒక మనిషిని చులకన చేయడం
గంజు : గిన్నె
గంజు పిండి : గిన్నెలోపలి భాగంలో పిండిమెత్తి ఉడికించిన బాబతు

గంట " శ " : మెలికల ' శ"
గంట కొట్టినట్లు : ఘంటాపధంగా, కంఠోక్తిగా, ముక్త కంఠంతో
గంటీలు : చెవి ఆభరణాలు
గంటె జారుడు పప్పు : పలుచగా చేసిన పప్పు
గంటె పుస్తెలు : గంట ఆకారపు పుస్తెలు
గంట్ల మనుషులు : జగడాల మారులు
గంట్లు పెట్టుడు : కలహాలు పెట్టడం
గండ కరువు : పెద్ద కరువు
గండ దీపం, నంద దీపం వ్రతాదుల్లో నిర్ణీతసమయం వరకు వెలిగే పెద్ద దీపం
గండ పరుకలు : పెద్ద పరకలు
గండ మాల : చెరకుకు పట్టే తెగులు
గండం ప్రమాదం, అపాయం
గండాన పుట్టుడు . మరొకరికి గండంగా జన్మించడం
గండి : నిర్జనారణ్యం, పెద్ద అడవి, చెరువు గండి
గండి పేట చెరువు : హుమాయూన్ సాగర్
గండు : పెద్ద
గండు చీమ : గండ్రచీమ
గండు పిల్లి . భయంగొలిపే పెద్ద పిల్లి
గండు మొకం : కోపంతో పెద్దగా వుండే మొగం
గండుకు గండు : లావుగా
గండ్ర పేగు : అరికంట్లం
గంత : అంత
గంత గనం : అన్ని –ఎక్కువసార్లు
గంద పట్టె : తలుపులకు అడ్డంగా వేసే కర్ర
గందం : గంధం, చందనం
గందుకని : అందుకని
గందె వాట్లు తలుపు చెక్కలకు అడ్డంగా వేసే ఇనుప పట్టీలు
గంప గుత్త . మొత్తంగుత్త, మొత్తానికి మొత్తంగా
గగ్గెర : లంగా
గగ్గోదు : చేయికో, కాలికో దెబ్బ తగిలినప్పుడు గజ్జల్లో, చంకల్లో దిగిన ఉబ్బెత్తు భాగం (మనం గగ్గోలు పడదగింది కనుక గగ్గోదు)
గచ్చు : సిమెంటు నేల
గజం : 3 అడుగులు
గజ్జర్ : కయ్యాలమారి
గజ్జ గజ్జ వన్కుడు : గజగజావణకడం, చలికి వణకడం
గజ్జలు : కాలి , చేతి గజ్జలు
గజ్జి : తామర
గజ్జి కుక్క : గజ్జి పట్టిన కుక్క
గజ్జు మనుడు : ఉలిక్కి పడడం, భయ పడడం, గజగజలాడడం
గజ్జె కర్నం : వలయాకారంలో చిన్న కురుపులతో ఏర్పడిన ఒక తామర
గజ్జెల గుర్రం : వన్నెల విసన కర్ర
గజ్జెలు . మువ్వలు, అందెలు
గట గటాలు మింగుడు : గుడినీ, లింగాన్నీ మింగడం
గట్క : సంగటి
గట్ట గట్ట తాగుడు : గటగటా తాగడం
గట్టి చేసు కునుడు : పెళ్ళి మొదలైనవి ఖాయం చేసుకోవడం
గట్టి పిండం : ఘటికుడు, ఘనాపాటి
గట్టి పిండి : నలుగుపిండి, అటకలి ?
గట్టి పెట్టుడు : పలకలు, బోర్డులకు, బీరాకులు , బొగ్గులు దంచి పెట్టడం
గట్టిగ అవుడు : ఘనీభవించడం
గట్టు : అడవి?గుట్టలు ? (ఆంధ్రలో గట్టు అంటే ఒడ్డు)
గట్టుకు మొరిగిన కుక్క లెక్క : అరణ్యరోదన లాగా
గట్టోన్ని . ఆరోగ్యవంతుడిని(మీ అందరికన్న నేనే గట్టోన్ని)
గడంచె, (గడమంచె) : బెడ్ షీట్లు మొదలైనవి వేసుకునే చిన్న మంచం లాంటిది, గెడంచి
గడలు వడుడు (చెవులు) : చెవుల్లోకి నీళ్ళు పోయి ఒక రకంగా శబ్దం రావడం
గడి గడికి : గడియగడియకూ
గడి సేపు, గొడి సేపు : గడియసేపు, కాసేపు
గడి, గడీ : చిన్న కోట లాంటిది
గడికో పారి, గడికో సారి : గడియకోసారి,

మాటిమాటికి
గడియ : 24 ని.లు, వేళ
గడియ రికాం లేదు గవ్వ రాకడ లేదు : ఒక సామెత
గడియాల్ : గడియారం
గడు కుడుకలు : అలంకరించిన చిన్న కుండలు
గడుసు పోరడు : గడుసు పిల్లాడు
గడెక్కుడు డోల్ గొట్టుడు : ఒక్కడికి రెండు పనులు చేయాల్సిన దుస్థితి
గడ్ కొయ్యలు : గడకర్రలు ? (బండిమీద కూర్చునే పొడుగు కర్రల రంధ్రాల్లో పెట్టిన కర్రలు )
గడ్ బిడ్ : గడబిడ
గడ్డ : దుంప
గడ్డ పార : గునపం
గడ్డ పార ఈత : ఈతరాని పరిస్థితి (గడ్డపార కట్టుకుని ఈదితే చావే కదా గతి)
గడ్డ పెరుగు : చిక్కటి పెరుగు
గడ్డం : గెడ్డం
గడ్డకు దీసుడు : సాయపడడం(గట్టుకు చేర్చినట్లు)
గడ్డకు వడుడు : ఒక్కో బాధ్యత తీరి గట్టెక్కినట్లు కావడం (రామయ్యకు యిద్దరు పిల్లలు. పెద్దోనికి ఉద్యోగం దొరికింది. వాడు గడ్డకు పడ్డడు. ఇంకొకడు వడితే అయిపాయె)
గడ్డి గాదం : కసువు గట్రా
గడ్డి చిలుక : ఒక పురుగు
గడ్డి తొక్కిచ్చుడు : నూర్పిళ్ళ తర్వాత యింకా మిగిలిన ధాన్యం కోసం పశువులతో తొక్కించడం
గడ్డి పురుగు : ఒక పురుగు
గడ్డి పోసలు : గడ్డిపరకలు
గడ్డు రోజులు : కష్ట కాలం
గడ్డి : రద్దీ
గడ్లె ఏసుడు : ప్రాణం పోయే ముందు గడ్డిపైన పడుకో బెట్టడం (ఇది ఓ ఆచారం)
గతి మల్లె . గతిమాలిన
గత్కుడు : గతకడం, తినడం
గత్తర : కలరా
గత్తర రాను/గత్తర్రాను (నీకు ) : ఒక తిట్టు
గదరాయించడం, గద్దిరిచ్చుపెట్టుడు : గద్దించడం, భయపెట్టడం
గది : అది
గది గుర్రం గిది మైదానం : బాధ్యత లేనితనం
గదువ : గడ్డం, చుబుకం, గవద (గవదబిళ్ళలు ) (వర్ణవ్యత్యయం)
గద్ద : పిల్ల, అమ్మాయి
గద్ద గాడు : అబ్బాయి, పిల్లవాడు
గద్ద లెక్క తన్నుక పోవుడు : గెద్దలా తన్నుకు పోవడం
గద్దెలు : తిన్నెలు, అరుగులు, మోరీలు
గద్దోలె చేసుడు : పనులు చకచకా చక్కగా చేయడం
గద్మరిచ్చుడు : గదమాయించడం
గన కార్యం : ఘన కార్యం
గన కుడుక : గడియలు గణన చేసే గిన్నె
గనె : (చెరకు మొదలైన వాటి) కణుపు
గన్క, గాంక : కనుక
గన్న గిరాకి : అవసరం
గన్ను : పెద్ద సుత్తి(ఘనమైన సుత్తి)
గన్పతుల పండుగ : వినాయక చవితి
గప్ చుప్ : నిశ్శబ్దం
గప్పు గప్పు తినుడు : గబగబా తినడం
గప్పాల్ కొట్టుడు : పెగ్గెలకు పోవడం
గప్లత్ : పొరపాటు, తప్పు
గబ్బు : కంపువాసన
గబ్బు చీమలు : ఎర్ర చీమల కన్న చిన్నవి
గమ గమ వాసన : ఘుమఘుమ వాసన(గుబాళింపులు)
గమండ్, గమాండ్ : గర్వం
గమాల : ఇనుప తట్ట
గమ్మత్ : తమాషా, వేడుక
గమ్మున : కిమ్మనకుండా
గయాబ్ : మాయం, గాయబ్
గయింఢ్ల కెల్లి పోవుడు : గుమ్మం లోంచి వెళ్ళడం, వాకిట్లోంచి వెళ్ళడం
గయ్యిమని లేసుడు : కోపంతో గయ్యిన లేవడం
గరం : వేడిమి
గరం పెయ్యి : వేడి శరీరం

గరమవుడు : కోపానికి రావడం, మండి పడడం
గరిగె బుడ్డి : గురిగి ?, పెళ్ళిళ్ళలో వాడేది
గరిబోల్లు (అ) : పేదలు
గరిమి : వేడిమి, ఉక్కపోత వేసవి
గరిశె : వావిలి మొదలైన వాటితో గుమ్మిలాగా చేసినది
గరుక, గర్క : పచ్చిక, గరిక
గరుడ స్తంబం : ధ్వజ స్తంభం
గరుష్మంతుడు గరుత్మంతుడు
గర్ (పట్టి) ఇంటి(పన్ను?)
గర్జు : అవసరం
గర్జైలు కర్జైకాయలు
గర్ర, గర్రు : గర్వం, పొగరు
గర్లు : తాటి మట్టల చివరల రంపంలా ఉండే ఈనెలు
గలి బిలి . కిందమీద కావడం
గలీజు : అశుద్ధం, కంపు, చెడు
గల్తి (అ) : తప్పు (గలత్ నుండి వచ్చింది)
గల్మ : గుమ్మం, వరి మడి మొదలైన వాటికి నీళ్ళు వెళ్ళే దారి
గల్మలల్ల : గుమ్మంలో
గల్ల : వరకు( పదిగల్ల మొదలైనవి)
-గల్ల : -కల, -గల, -వున్న (తెల్వి గల్ల పిల్ల)
గల్ల ఉప్పు · దొడ్డు ఉప్పు
గల్ల, గల్లా : కాలర్ (గళం-గల్ల) పంటధాన్యం, క్యాష్ కౌంటర్
గల్లలు గల్లలు పట్టు కునుడు · కాలర్ పుచ్చుకుని బాహా బాహీ తలపడడం
గల్లి : వీధి
గవా (ప) : సాక్ష్యం
గవ్వల గురిగి · (ఖజానా) నిధి
గవ్వి : అవి, అయ్యి
గవ్వెత్తు పని : చిన్న పని
గసి : నూనెలాంటి పదార్థాల అవక్షేపం
గస్సాలు : గస గసాలు
గా : ఆ (గా ఊరు, గా పుస్తకం మొదలైనవి)
గా యింత · ఆ మొత్తం, చిన్న మొత్తం
గా వాల్లు : వాళ్ళు
గాంకురు గాంకురు అనుడు : ఓండ్ర పెట్టడం(గాడిద)
గాంచు నూనె : కిరోసిన్, కిరసనాయిలు, గ్యాస్ నూనె
గాండు : ముడ్డి
గాండు గాడు : చెడ్డవాడు అని అర్థం
గాండు చేష్టలు : తప్పుడు పనులు
గాండ్లోల్లు(గానుగులవాళ్ళు) : నూనె తీసేవాళు ళ్ళ
గాగెర : చిన్నదైన కోలబింది
గాచారం . గ్రహచారం
గాజర్ గడ్డ : క్యారెట్
గాజు : రింగు (బావికి వేసేది)
గాజు ల్లేని వంట : మగవాళ్ళు చేసిన వంట
గాటు : ఘాటు,కారం, గాఢంగా ఉండడం (కల్లు మొదలైనవి)
గాడి : రైలుబండి, ఎడ్లబండి మొదలైనవి
గాడి పొయ్యి · పెద్ద మొత్తంలో వంటలు వండడానికి ముందర గాడితో సిద్ధం చేసిన పొయ్యి
గాడిది గుడ్డు : ఏమీ లేదని అర్థం God is the good
గాడిది చాకిరి : అరవ చాకిరి
గాడియ(ల్) : గడియారం
గాడు · వాడు, అతడు
గాడ్పు : దయ్యం, గాలి
గాత వారం : ఘాత వారం
గాత్తు / గాస్తు : గృహస్థు, గేస్తు
గానుగుల దే గంటెడు : ఫ్రీగా వస్తే ఫినాయిల్ తాగినట్లు
గాబు : కాగు?
గాయి : యాగీ, అల్లరి
గాయి గత్తర : తికమకపడడం? గాయి=అల్లరి + గత్తర =కలరా; ఈ రెండూ కల్సిన స్థితి
గాయి గాయి చేసుడు : అల్లరల్లరి చేయడం, తొందర చేయడం (మరాఠీలో 'గాయి' అంటే తొందర అని అర్థం)
గాయిదోడు : హరిజనులను భిక్షం అడిగేవాడు, అమాయకుడు?

గాయిరి గాయిరవుడు : గాభరా పడడం
గారడోల్లు : (సాము)గరిడీలు చేసే వాళ్ళు
గారెలు : చెక్కలు
గార్వం, గావురం, గార్బం : గారాబం, గారం
గాల : గాడి
గాలి దిగిపోయినట్లు అవుడు : నిరుత్సాహ పడడం
గాలి దుమారం : దుమ్ముతో కూడిన గాలి
గాలి మాటలు : పొల్లు మాటలు
గాలి(మిరవ)కాయులు : బాగా కారంవచ్చే మిరపకాయలు
గాలికి దిరుగుడు : వాహ్యాళి ! అవారా లాగా తిరగడం
గాలికి పోయే కంపను కాలికి తగిలిచ్చు కున్నట్లు : ఒక సామెత
గాలిచ్చుడు : బియ్యంలో నీళ్ళు పోసి ఇసుక లేకుండా వెతకడం, పప్పులు మొదలైన ధాన్యాలను గాలించడం
గావర గావర అవుడు : ఆకలితో గాభరా కావడం, తల తిరగడం
గావు పట్టుడు : మేక మొదలైన వాటి మెడల్ని కొరికి చావు పట్టడం, చంపడం
గావురం : గారాబం, గారవం, గారం
గాసం : తిండి గింజలు, గ్రాసం
గింద్రి / గిర్ని : వడ్లు, పిండి మర (ఆడించడం)
గింత : ఇంత
గింత గింత పిల్లలు : చిన్న పిల్లలు
గిచ్చుడు : గిల్లడం
గిజ గిజ : వర్షాకాలంలో నేల బురదగా మారడం
గిట్ట : ఒకవేళ, గాని (కాని), వగైరా, గట్రా (తానం గిట్ట అయిందా?)
గిట్టు వాటు · గిట్టు బాటు, లాభం, గిట్టుబడి
గిడ్డ గాడు : పొట్టివాడు
గిత్త : కోడెకన్న చిన్నది
గిద గిద ఉర్కుడు : వేగంగా పరుగుపెట్టడం
గిది : ఇది
గిద్దెడు . పదహారు కుంచాలు
గిన · ఒకవేళ
గిన్నె పిండి : సర్వపిండి
గిప్క గిప్క గుద్దుడు : పెడేల్ పెడేల్ మని గుద్దడం
గిరఫ్తార్ : చుట్టు ముట్టడం
గిరి గిరి : లాభానికి, వడ్డీలకు డబ్బులు తిప్పడం
గిరి గీసు కునుడు : కూపస్థమండూకంలా బతకడం
గిరిరాజ్ కోడి : కోళ్ళలో ఒక రకం
గిర్క : చెరుకు గానుగ, గిలక (బావి), తాటాకులతో + ఆకారంలో చేసి చొప్ప బెండుకు గుచ్చితే గాలికి గిరుక్కున తిరిగేది
గిర్దవరు (ప) : రెవెన్యూ ఇన్స్పెక్టర్
గిర్నీసు . గ్రీజు
గిర్మిట్ : గొడ్రాళ్ళకు చేసే శస్త్రచికిత్స, కర్రలను తొలిచే సాధనం, DC
గిర్వి(ప) : కుదువ
గిల కొట్టుడు : చేతివేళ్ళతో చల్ల చిలకడం
గిల గిల : సందడి
గిల గిల కొట్టు కొనుడు : విలవిల్లాడడం, (విలవిల-గిలగిల అయింది), గిలగిల్లాడడం
గిలాబు : ప్లాస్టరింగ్?
గిలాస : గ్లాసు
గిల్లి అవుడు : పరారవడం
గిల్లి దండ : చిర్రగోనె
గివ్వి : ఇవి, ఇయ్యి
గీ : ఈ (గీ పుస్తకం, గీ పిల్లవాడు మొదలైనవి)
గీ మాలుడు : బతిమిలాడ్డం, (అరచి) గీపెట్టడం, బామాలడం
గీ యింత : ఈ మాత్రం
గీ వీల్లు : (ఈ)వీళ్ళు
గీటు : గీత
గీడు : వీడు, ఇతడు
గీరె : చక్రం
గీసరిల్లుడు : గీమాలడం, దయనీయంగా అడగడం
గుంగురెంటికలు : ఉంగరాల జుత్తు, గిరజాల జుత్తు, జుంజురు వెంట్రుకలు (ఆంధ్రులు సైతం 'గింగిర్లు కొట్టడం' అంటున్నారు కదా!)
గుంజాయిష్ : వెసులు బాటు, లాభం
గుంజిగాడు : వెధవ

గుంజీలు . గుంజిళ్ళు
గుంజు కచ్చుడు బాగా చిక్కిపోవడం, లాక్కొని రావడం
గుంజు కునుడు : వెనక్కితగ్గడం, లాక్కుని రావడం
గుంజు లాడుడు : ఆడవాళ్ళను బలాత్కరించడం
గుంజుడు : నొప్పిపెట్టడం,(కాళ్ళు) లాగడం, పీకడం
గుంజెలు · గురిజెలు
గుంట : 121 చదరపు గజాల నేల, చిన్న లొంత, లొంద, గుంత, కుంట (రా.సీమలో)
గుంట : గుండా, ద్వారా, వెంట
గుంట గల్జేరు : భృంగరాజం(ఔషధం మొక్క)
గుంట చిక్కులు : తంటాలు, చిక్కులు, లోతు పాతులు
గుంటుకు : కలుపు తీసే , విత్తనాలు నాటడానికి వాడే సాధనం
గుండ గాడు : గూండా, రౌడీ (షీటర్)
గుండం : నిప్పులగుండం, పుష్కరిణి , గుడిదగ్గరి కొలను
గుండిగె : గొంతు
గుండీ : ఒకరకం గిన్నె, గుండిగ
గుండీలు : బొత్తాములు
గుండు : పెద్దరాయి, వెంట్రుకలు మొత్తంగా గొరిగిన తల
గుండు గుత్త : మొత్తం గుత్త, మొత్తానికి మొత్తంగా
గుండు పిన్ను . గుండు సూది
గుండు సున్న : శూన్యం, గుండ్రని సున్న, నిండు సున్న
గుండుకు జూసుడు : ఇల్లు కట్టేటప్పుడు సుతారి గోడ సరిగా వుందో లేదో అని గుండు దారం పెట్టి చూడడం
గుండె ధైర్యం : ధైర్యం
గుండె ధైర్యం చెడుదు : అధైర్యపడడం
గుండె రాయి చేసుకునుడు : గుండె దిటవు చేసుకోవడం
గుండె పల్గుడు : గుండెపగిలి భోరున ఏడ్వడం
గుండెల కల్కుమనుడు : మనస్సు చివుక్కుమనిపించడం
గుండెల గుండు పడ్డట్టు అవుడు : హఠాద్భయం
గుండెలు కూలి పోవుడు కార్జాలు కాలి పోవుడు : గుండెలు జారిపోవడం
గుండ్రాటిగా : గుండ్రంగా
గుండ్లు పెరిగి పోవుడు / పెరుగుడు : ముత్తైదువల మెడలో గుండ్లు తెగిపోవడం
గుజ్జు : పండ్లలోని మాంసలభాగము
గుజ్జులు : ?
గుట గుట : భయం, సందేహం
గుటికిల్లు మింగుడు : గుక్కిళ్ళుమింగడం, నీళ్ళు నములడం
గుటుక్కు మనుడు : చనిపోవడం
గుట్ట గుట్ట తాగుడు : గుటగుటా తాగడం
గుట్ట పక్కకు నక్క వంగినట్టు . మాటువేసి ఉండడం (గుంటనక్కలాగ)
గుట్ట బోర్లు : గుట్టలు, పర్వత శ్రేణులు
గుట్టకు కుక్క మొరిగినట్లు : అరణ్యరోదనం
గుట్టకు రాల్లు మోసినట్లు : వ్యర్థమైనపని
గుడ గుడ అనుడు (మొగులు) : చిన్నగా ఉరమడం
గుడాటి కాపులు : ఒక రకం కాపులు
గుడాలు : గుగ్గిళ్ళు
గుడి గుండం గాను : ఒక తిట్టు
గుడిశె మీద దెబ్బ వెడితె ఒడిశె : పిచ్చుక మీద బ్రహ్మాస్త్రం
గుడు గుడ్కలు : పెళ్ళిలో వధువు ఆచరించే గౌరిపూజ
గుడుంబ : సారాయి, నాటు సారాయి
గుడ్ గుప్పు మన్నట్లుండుడు : బోసి పోయినట్లుండడం
గుడ్క : కూడ
గుడ్డం : చేను
గుడ్డి కాయ పడుడు : గుడ్డలు బాగా మాసిపోవడం
గుడ్డి కాలం : అవగాహన లేని వెడ్డికాలం
గుడ్డి కొంగలోలె బతుకుడు . దయనీయంగా బతకడం
గుడ్డి గుడ్డి అవుడు : కళావిహీనమై పోవడం
గుడ్డి ముసురు : ఒకేతీరుగా వున్న ముసురు

గుడ్డిగ పోవుడు : అంధపరం పరన్యాయం
గుడ్డ గూసుడు : చనిపోవడం, విఫలమవడం
గుడ్డు వెట్టుడు : ఫెయిల్ అవడం
గుడ్లకు కుంచెడు నీళ్ళు వద్దుడు : కన్నీరు మున్నీరుగా ఏడ్వడం
గుడ్డేలుగు : ఎలుగుబంటి, ఎల్లుగ్గొడ్డు
గుడ్డోడు : కబోది
గుడ్ల నీల్లు గుడ్లల్లనే కుక్కు కునుడు : బయటకు కన్పించకుండా ఏడ్వడం
గుడ్లు పచ్చ వడుడు : కళ్ళు తేల వేయడం
గుడ్లు వెట్టుడు : పురుషులు బయటకు రాకుండా ఇంట్లోనే వుండి పోయినపుడు వ్యంగ్యంగా అనే మాట
గుత్తి : పప్పుగుత్తి, పూలగుత్తి, తాళాలగుత్తి, గుది, బంచ్
గుత్తులకు గుత్తులు : గుత్తులు గుత్తులుగా
గుత్తె దారు : గుత్తదారు, కాంట్రాక్టరు
గుత్పలు : బడితెలు, గుదియలు, దుడ్డుకర్రలు
గుది గుచ్చినట్లు : కిక్కిరిసినట్లు(దగ్గర దగ్గర)
గుద్ద : గుదం
గుద్ద కడుగ రానోడు : ఏమీ తెలీనివాడు
గుద్ద కైకిలోడు : ఎందుకూ పనికిరానివాడు
గుద్ద నోరు రెండు మూసుక పోవుడు : మాట్లాడకుండా వుండి పోవడం
గుద్ద బట్ట మీద సోయి లేనోడు : స్వీయ స్పృహలేనివాడు
గుద్ద బద్రచలం పోవుడు : అశుద్ధమైనది పుణ్యస్థలానికి వెళ్ళడం
గుద్ద బల్సినోడు : కండకావరం కలవాడు, డబ్బులు బాగా ఉన్న వ్యక్తి
గుద్ద రేగిన సవాల్ : ?
గుద్ద వలుగ · బాగా, పుష్కలంగా
గుద్దకు పండ్లచ్చుడు : కండాకావరం, పోతరించడం
గుద్దల మాడుడు : కడుపులో మాడడం
గుద్దలకు : మొదలంటూ, బొత్తిగా
గుద్దాకిట్ల : అత్యంత సమీపంలో, తలవాకిట్లో
గుద్దేటోడు : చెరువునీళ్ళను వదులువాడు
గున మిచ్చుడు : గుణం చూపడం ( ఆ మందు గునమిచ్చింది)
గునకారం : హెచ్చువేత
గున్క, గున్గు : గునుగు, గునుకు
గున్గుడు, గుల్గుడు : గొణగడం
గున్న తల్లి : గున్నగా బొద్దుగా ముద్దుగా వున్న చిన్నపిల్ల
గున్న మెదలు : దగ్గరగా వున్న మెద, అంటుమెద
గున్నాలు : బుట్టాలు
గుప్పు కునుడు : చల్లుకోవడం (నీళ్ళు మొదలైనవి)
గుబురు : పొద
గుబ్బ కాయలు : పులిచింతకాయలు, సీమ చింతకాయలు
గుమాన్ : అనుమానం
గుమాయించడం : రుచికరంగా వండడం
గుమ్మి : గుమ్మ?కుమ్మి?
గుయ్యారం : చిన్నపిల్లలు అదే పనిగా ఏడ్వడం, చీకటి గుయ్యారం, గహ్వరం, (గుహ్యాగారం)
గుర గుర (గొంతుల) : గొంతులో ఏదో అసౌకర్యం
గురత్తం, గురత్వం : కృతజ్ఞత, గౌరవం
గురస్తుడు : విశ్వసనీయుడు
గురి : నమ్మకం, విశ్వాసం, లక్ష్యం
గురిగి : పిడత, మట్టితో చేసిన చిన్నకుండలాంటిది
గురిజె : గురివింద
గురుజు : బురుజు
గురూప్లు : గ్రూపులు
గుర్కాయించుడు : కోపించడం
గుర్తు : జ్ఞాపకం
గుర్తు వట్టుడు : ఆనవాలు పట్టడం
గుర్రపు బగ్గి : గుర్రపు బండి
గుర్రపు బేయిమాన్ తనం : కృతఘ్నత
గుర్రపు మూతులు : మడమలకు వచ్చే రోగం
గుర్రమెక్కినట్లు అవుడు : ఎంతో సంతోషం కలగడం
గుర్రు : గురక , కోపం, గర్వం
గుల గుల : గుల, దురద, డబ్బులు ఖర్చుచేయాలన్న యావ
గులాపోదు (అ) : బానిస (గులాం నుండి వచ్చింది)

గులాల్ : హోలీ మొదలైన సందర్భాల్లో చల్లుకునే పొడి

గులేర్ (ప) : వడిసెల, ఉండేల్ (గులేల్ నుండి వచ్చింది)

గుల్కందు : తాంబూలంలో వాడే తియ్యని జిగట లాంటి పదార్థం

గుల్కోజు : గ్లూకోజు, సెలైన్

గుల్పారం : క్లోరల్ హైడ్రేటు

గుల్బులు : బల్బులు విద్యుద్దీపాలు

గుల్బంద్ : మఫ్లర్ (దుల్బంద్ నుండి వచ్చిందా?), గళబంధం

గుల్ల : గంప

గుల్లు : ఫికర్, భయం, (గుబులు-గుల్లు)

గువ్వం : గుజ్జు (పండ్లలోనిది), మాంసం

గుసాయించుడు · ప్రవేశించడం

గుస్స : కోపం

గూండ్ల : బోయ

గూజు : ఈత మొదలైన వాటి గుజ్జు, జీబు(మొవ్వలో ఉంటుంది)

గూడ ఏసుడు · ఏటి పక్క చేనుకి గూడ ద్వార నీళ్ళు పారించడం

గూడ బండి : కచ్చడం

గూడలు : చెప్పుల గూడలు

గూద్క : కూడ

గూత : దమ్ము, ఊపిరి, మాటకూత

గూద దిగుడు : ఆసనం దిగడం

గూద పూకోడు : దర్ పోక్ ?, చేతగానివాడు

గూన : పెంకు

గూన పెంకులు : పెంకులు

గూన పెంకులు అమ్ము కునుడు : ఇల్లూ కొంపా అమ్ముకోవడం

గూబ గుయ్యి మనుడు : చెంపమీద కొడితే గూబలు నొప్పి పుట్టడం

గూబం : గువ్వం, గుజ్జు

గూసు లాడుడు : కొట్లాడ్డం

గూసుడు : చచ్చిపోవడం, కూయడం

గెంటము : రెండవసారి గీస్తున్న ఈతచెట్టు

గెంటిచ్చుక రావాలె : నెట్టుకు రావాలి

గెంటీలు : గంటీలు, ఒక రకపు చెవుల ఆభరణాలు

గెంటు కుంట : గెంతుతూ

గెటాపిండియ : గేట్ వే ఆఫ్ ఇండియా

గెట్టు : గట్టు, హద్దు

గెట్టు రాయి : గట్టురాయి, హద్దురాయి

గెదరు గెదరు వాసన : మేకలు మొదలైన వాటి మల మూత్రాల వాసన

గెదుముడు : తరమడం (గదమడం)

గెనెం : (కాలుప)గట్టు

గెనెల కట్టె : కణుపుల కర్ర

గెరాయించుడు(చుట్టు) : ఘోరావ్ చేయడం

గెరువు : తెరిపి, వర్షం వెలవడం

గెలికి కయ్యం పెట్టు కునుడు : గిల్లికజ్జాలు పెట్టుకోవడం

గెలుకుడు : కదిలించడం, కెలకడం

గెల్ల కిచ్చుడు : కెళ్ళగించడం

గేంగులు, గేగులు : తేగలు

గేరచ్చి పడుడు : శోషలొచ్చి పడిపోవడం

గై కట్టె : కొంకి, పొడవాటికర్ర, దోటి?

గైండ్ల : గవినిలో, గుమ్మంలో

గైను : గమ్మం

గైరాజరు : అనుపస్థితి

గైరి కట్టె : టేకు కానిది

గొంగడి : కంబళి (గొంగలి పురుగనే అంటాం)

గొంగడి కప్పుడు : అబ్బాయిలకు గొంగడి కప్పే ఒక ఆచారం

గొంత : కొంత

గొంతు కూసునుడు : గొంతు పట్టడం

గొందు : గొంది

గొగ్గాల్లు : మోకాళ్ళపై కూచోవడం

గొగ్గి పండ్లు : కొక్కెర పళ్ళు

గొగ్గిలి గొగ్గిలి ఉండుడు : నేల చదునుగా లేక పోవడం

గొటాల్ కొట్టుడు : దరిద్రం కొట్లాడ్డం

గొట్టం : పొయ్యి ఊదే గొట్టం



గ్రంథాలయ 12720

గొట్టం గోలి : క్యాప్సూల్
గొట్టు : కఠినం
గొడ గొడ ఏడ్చుడు : బాగా ఏడవడం, గోడుగోడున విలపించడం, వలవలా ఏడ్వడం
గొడిశింత సేపు : కాసేపు, గడియంత సేపు
గొడ్డలి శిప్ప : చిన్నగొడ్డలి, చిప్పగొడ్డలి
గొడ్డు కారం : విపరీతమైన కారం
గొడ్డు వోలేదు (ఊరు) : ఊరులో మంది వుండి న్యాయం జరుగుతుందని, ఆధారం దొరుకుతుందని చెప్పడం
గొడ్లు : పశువులు
గొతికె : గొర్రె పెంటిక
గొద్దె : పెంటిక, పిడకలాగా గట్టిపడిన మలం
గొద్దెలు : మలం(మేక మొదలైన వాటి)
గొబ్బరి కాయ : కొబ్బరికాయ, టెంకాయ
గొబ్బెమ్మలు : గొబ్బిళ్ళు
గొర గొర గుంజుక పోవుడు : బరబరా లాక్కెళ్ళడం
గొర్ర గొర్ర గుంజుక పోవుడు : గొరగొరా లాక్కుపోవడం
గొర్రె దాటుడు మంది : అంధపరంపర న్యాయం
గొర్రె బొక్కలు : గొర్రెలు
గొర్రె మంకురు గాదు : మొండివాడు, మూర్ఖుడు
గొర్రెను కొట్టినట్లు . అమాయక జీవిని కొట్టినట్లు
గొల (అరటి) : గెల
గొలుకలు, గొలుసులు (వరి) : గెలలు
గొల్కలు : చీమిడిధారలు
గొల్ల తిక్క · విపరీతమైన హరం, వెర్రి
గొల్ల బామ : ఒక కీటకం
గొల్ల లెక్క : స్థూలంగా నోటికి చేసే చిన్న లెక్క
గొల్లెం : గడియ (తలుపు)
గొల్లెం బెట్టుడు : మెలిక, పేచీ పెట్టడం, కొర్రి వేయడం
గొల్లెక్కిరి : గొల్లల తిక్క, వెక్కిరింతలు
గొల్లెన : గుడారం, డేరా
గోంచేపు . కాసేపు
గోండ్లు . గిరిజన జాతి
గోంత : కొద్దిగంత
గోందు : జిగురు, బంక, గోదు
గోక : బాతు
గోకర్ణం : చారు పోయడానికి వాడే ఆవు చెవిలాంటి ఆకారం గల పాత్ర
గోకు : పాలగోకుడు
గోకుడు : తామర, గజ్జి (గోకుడుకు గీకుడే మందు- ఒక సామెత)
గోకులాష్టమి : కృష్ణ జన్మాష్టమి
గోక్కునెతందుకు తీరది : ఊపిరి సలపదు
గోగు పూలు : మోదుగపూలు
గోచార పోల్లు : గ్రహచారం చెప్పేవాళ్ళు
గోజ అసోంటి మనిషి : సాధువు
గోజలచ్చేయాల్ల : గోధూళివేళ(గోద-గోజ)
గోజలు : పశువులు, గోదలు
గోటీలు : గోలీలు, గోలికాయలు
గోటు : చేతిగాజులకు ముందూ వెనుక వేసే ప్రత్యేకమైన ఖరీదైన , అందమైన, మందమైన గాజు
గోడ కుర్చి ఏసుడు : గోడకు నిటారుగా నించోబెట్టి శిక్షించడం
గోడి పోరడు : అనాధ
గోత్రం మోసుడు : భర్త తాలూకు గోత్రం మోయడం, అత్తవారింటికి అమ్మాయి రావడం
గోదాం : గిడ్డంగి (Godown)
గోపాలం పాడుడు(ఎండుగుజూసి) . బిచ్చమెత్తడం
గోబి : క్యాబేజి
గోమార్ (గోమారి) : పశువులకు పట్టే ఒకరకమైన పురుగులు, గో (వుల) మారి
గోరం : ఘోరం, దారుణం
గోరంత దగ్గు : కోరింత దగ్గు
గోరి : సమాధి
గోరింట పువ్వులు : ఒక రకం పూలు
గోరు కొయ్యలు : ఆకాశంలో గొర్రుకొయ్యల్లాంటి మూడు చుక్కలు, గొల్లక్రావడి చుక్కలు, గొర్తుకోళ్ళు?
గోరెచ్చని నీల్లు : గోర్వెచ్చనీళ్ళు
గోర్గాలు : గోరుగల్లు, గోరుగాలు (మంగలి దీంతో గోర్లు తీస్తాడు)

గోర్ఘం : ఎర్రగా వుండడం (మాంసాదులు), గోరోజనం
గోర్నామ గోరుచుట్ట (గోళ్లసందులో) యిరికిన మట్టివల్ల వచ్చే వ్యాధి
గోర్లు . గోళ్ళు
గోలి : మాత్ర
గోలిచ్చుడు నూనెలో వేపడం
గోలు కొనుడు కోలుకోవడం, కుదుట పడడం
గోలుడు : నూనెలో చక్కగా కాల్చడం
గోలె(కోలె) : నుండి(ఎన్ని దినాల గోలె .. )
గోలెం · గోళాకారంలో వుండే నీటి పాత్ర
గోల్ గ : గుండ్రంగా, గోళాకృతిలో
గోల్ మాల్ : కిందామీదా, మోసం, గందరగోళం(గండాగోల్ -హిందీ?)
గోశి పోసుడు : గోచీ బిగించడం, సవాల్ చేయడం
గోషా : బురఖా
గోస : బాధ, ఉసురు
గోస గోసోలె చాలా దీనంగా , కడు దయనీయంగా
గోస పుచ్చుకునుడు . బాధ పెట్టడం
గోస పోసుకునుడు : బాధ పెట్టడం
గోసంగి : మాదిగ, మోచీ ?
గోసరిల్లుడు : బాధపడడం
గోసాదు : ఆడవాళ్ళు గోచీ పెట్టడం
గోసాయి గోస్వామి
గౌండ్ల గసి పిర్రకు మసి : సామెత
గౌడ శెట్టి : గౌడులకు ఆశ్రితకులం
గౌడ సాని : గమండ్ల వ్యక్తి భార్య
గౌడు బర్రె : బాగా పాలిచ్చే గౌడ జాతి గేదె
గౌడులు : గమండ్లవాళ్ళు
గౌను ఫ్రాకు
గౌర : గరాటు గరగడ
గౌరత : గౌరవం
గౌరమ్మ : గౌరీదేవి, గుమ్మడి పూల లోపలి అండాశయం
గౌరమ్మను చేసుడు బతుకమ్మ పండుగ మొదలైన శుభకార్యాల్లో పసుపుతో చిన్నగా గౌరమ్మలాంటి ఆకారం చేయడం
గౌరాంతం : గర్వం
గౌర్ మెంటు : గవర్నమెంటు
గౌషన్, గౌషెన : మెత్తలు, పరుపుల కవర్, గమిసెన
గౌసుడు : బొబ్బలు చితకడం
గ్నాన, గాన : కావున(గ్నాన దండాలు)
గ్యానం : జ్ఞానం
గ్యాపకం, గ్యాప్తం : జ్ఞాపకం, గమనం
గ్యాప్తి : జ్ఞప్తి
గ్యార కల్పుడు : మోసగించడం
గ్యార నంబర్ బస్సు : కాలినడక
గ్యారాన 11 అణాలు
గ్యాస్ నూనె : కిరోసిన్ , కిరసనాయిలు
గ్రహ సోకుడు : దుష్ట గ్రహాలు సోకడం

## చ

చండమార్కుడు : దుర్మార్గుడు, రాక్షసుడు
చంద కాడ : సందె వేళ
చందా : విరాళం
చంద్ర వంకలు : వడ్లపేర్లు
చకినాలు · చక్కిలాలు
చక్కిల్ గుల · చక్కిలింతలు, గిలిగింతలు
చక్కెర కుడుకలు పోసుడు : ఆడపడుచులు తమ సోదరులకు కురిడీల నిండా చక్కెర నింపి నోట్లో పోసే ఆచారం
చక్కెర పుడిగె : వర పూజ
చక్రం దిప్పుడు · రిమోటుకంట్రోలు
చచ్చా : ఛీఛీ
చచ్చి పోవుడు . పోవడం, చనిపోవడం
చచ్చి బతికినట్లు అవుడు · పునర్జన్మ పొందినట్లు కావడం (ప్రమాదాదులు తప్పించుకుని)
చచ్చినట్లు : తప్పనిసరిగా
చచ్చినా ఎట్టిపరిస్థితుల్లోనూ , ఎట్ ఎనీ కాస్ట్
చచ్చుకుంట వచ్చిండు చచ్చీచెడి వచ్చాడు
చచ్చోకం : చతురస్రం, చదరం
చదావ్ : ఎగుడు
చత్వారు · చత్వారం
చదివిందే చదువుడు . ఒకటే చదవడం
చదువిచ్చుడు కట్నాలు, చదివింపులు

చదువుకుంట : చదువుతూ
చదువుడు : అన్నదే అనడం
చద్ది : చలిది
చపాతి : రొట్టె(చర్పటీ–సంస్కృతం)
చపాయించుడు : అచ్చువేయడం
చప్కాయించుడు, చిప్కాయించుడు : అంటించడం (జిగురుతో)
చప్పన్న దేశాలు : అంగ వంగాది యాభైయారు దేశాలు
చప్పరిచ్చుడు : కొట్టడం
చప్పుడు గాకుంట : నిశ్శబ్దంగా
చప్పుడు జెయ్యక : నిశ్శబ్దంగా
చప్పుడోల్లు : బాజా బజంత్రీవాళ్ళు
చబ్బీస్ జనవరి : ఇరవయ్యారవ జనవరి
చమన్ : బడిలో పెంచిన క్రోటన్లలాంటివి, తోట
చమిలి : బతుకమ్మ సందర్భంలో బియ్యం, పల్లీలు పప్పు దినుసులు మొదలైనవి వేయించి చేసిన తీపి పదార్థం
చమ్కాయించుడు : మెరిసిపోవడం
చర్కా (ప) : రాట్నం
చర్రు మనుడు : కోపంరావడం
చలి జెరం : మలేరియా
చలి నీల్లు : చన్నీళ్ళు
చలి పిడుగు : పెద్దగా నష్టం చేయని పిడుగు
చలువ శరీరం : ఎప్పుడూ చల్లగా ఉండే శరీర ప్రకృతి
చల్ : నడుపు, పద, వెళ్ళు
చల్నేదో బాల్ కిషన్ : నడుస్తున్నట్లుగానే నడవనీ
చల్ల ఉన్నదా? : మజ్జిగ ఉన్నాయా?
చల్ల పడుడు : తినడం (కడుపు చల్లపడడం లేదా తినడంతో మంట తగ్గి చల్లపడడం), ఎండ చల్ల బడడం
చల్వ చేసుడు : చల్లబడడం( వేడిగా వున్న శరీరానికి చలువచేయడం)
చష్మాలు : కళ్ళజోడు
చా : ఛీ(చా కుక్కలార.... పాల్కురికి)
చా, చాయ్, చావ, చాయ (ప) : టీ
చాంతాడు : చేదత్రాడు
చాందా : చంద్రపూర్(మహారాష్ట్రలోనిది)
చాకు (ట) : కత్తి
చాక్పీసు : సుద్ద ముక్క
చాక్మారు : Sharpher
చాట : చేట
చాటు : మరుగు
చాటుకు : పరోక్షంగా
చాటుకు నేటుకు : పరోక్షంగా ప్రత్యక్షంగా
చాత : సేవ
చాత గాక పోవుడు : చేతనవక పోవడం, వల్లగాక పోవడం
చాత గానోల్లు : బలహీనులు
చాతి : రొమ్ము, ఉరము
చాప చింపు : చిరిగిన చాప
చాప మొరం : మెత్తటి మొరము
చాపత్త : తేయాకు, టీపొడి
చాపలు : చేపలు
చామంతి : చేమంతి
చాయ్ పాని : టీలూ గట్రాలూ
చారాన : పావలా, నాలుగణాలు
చారు : పప్పు చింతపులుసుతో చేసినట్టి సాంబారు,రసం
చార్ పత్తా (చార్ పలి) : నాలుగు బిల్లలాట
చార్ మీనార్ : గోలకొండ నవాబులు హైద్రాబాదులో కట్టించిన నాలుగు స్తంభాల చారిత్రక కట్టడం
చాలాకి, చాల్బాజి తనం : చలాకీతనం, హుషారుతనం
చాలియాలు : పోకలు, భాగాలు
చాల్ అవుడు (పని) : ప్రారంభం కావడం
చాల్ పోరడు : తెలివిగల అబ్బాయి
చాష్టలు : చేష్టలు, పనులు
చాహరూం : నాల్గవ తరగతి
చింగులు : కుచ్చిళ్ళు, చుంగులు
చింత పండు పలిగినట్లు అయ్యింది పెయ్యి : ఒళ్ళు పచ్చడి పచ్చడి అయ్యింది

చింత పూకార్తె : ఆశ్వినికార్తె
చిందు బాగోతం . తెలంగాణలో ఒక జానపద కళారూపం
చిందులు తొక్కుడు : ఎగిరెగిరిపడడం
చిందొర్సాని · చిన్నదొరసాని
చింపుడు : చించుడు
చిక్కు : బోళ్ళచిక్కు, దువ్వగా ఊడివచ్చిన వెంట్రుకల చిక్కు
చిక్కు బొక్కు : కలగాపులగం
చిక్కు రాత : గొలుసురాత
చిక్కుల దువ్వెన : చిక్కంటి
చిక్కులు : లోతులు, మర్మాలు, సమస్యలు
చిక్యం : ఉట్టి?
చిచోర : సిల్లీ
చిచ్చ, చిచ్చా : పినతండ్రి
చిచ్చు పెట్టుడు : నశింపచేయడం (నిప్పు మొదలైన వాటితో)
చిచ్చు బుడ్డి : మతాబు? (Flower pot)
చిచ్చురుకుడు : సతీ సహగమనం
చిట చిట : కోపం, విసుగు, అయిష్టం, (మనుషులంటే అసలే పడకపోవడం), దురద, చిడ్‌చిడా (హిందీ)
చిటారు కొమ్మ : చిట్ట చివరికొమ్మ
చిటికిచ్చుడు : కోలకు కోలను తాకించడం(కోలాటంలో)
చిటికె(పుల్ల) : దప్పు కొట్టే పుల్ల
చిటికెల : క్షణంలో
చిటుకు రోగం : గొర్రెలకు వచ్చే ఒక రోగం(ఇది రాగానే చిటుక్కున చస్తాయి కనుక ఈ పేరు వచ్చి ఉంటుంది)
చిట్కురం పొట్కురం : చిటపట, గొడవ, సయోధ్యలేమి
చిట్ట చిట్ట చేసుడు, నడుసుడు : చకచకా చేయడం, నడవడం
చిట్టీ : ఛిట్, చీటీ
చిట్టీ గొట్టుడు · కాపీ కొట్టడం
చిట్టీ ! : చిట్టీ, చిన్నా అని పిలవడం
చిట్టు : ఉన్క
చిడాయించుడు : వెక్కిరించడం
చిత్తడి : పొదలు, తుప్పలు, బురదలతో అంతా మరుగు అయిన చోటు
చిత్తు కాపి : రఫ్ నోట్ బుక్కు
చిత్తు బొత్తు · బొమ్మాబొరుసు
చిత్తుడు : చిమ్మడం (బురదలాంటివి)
చిత్రం : విడ్డూరం
చిత్రపు ఎండలు : చిత్రానక్షత్రపు ఎండలు
చిత్రపోవుడు : ఆశ్చర్యపడడం
చిత్రాంగి : చిత్రాంగి లాంటి చెడు స్త్రీ
చిదుమ చిదుమ పొద్సుడు : చచ్చేలా కుళ్ళ బొడవడం, చిదుముతూ పొడవడం, చితక బాదడం
చిద్రం : రంధ్రం
చినాలి : లంజ
చినుకు వద్దంక : వర్షాలు వచ్చాక
చిన్గుడు : చిరగడం
చిన్న కొత్త : చిల్లిగవ్వ
చిన్న చూపు . చులకన
చిన్న పాటి : చిన్నదైన
చిన్న బోవుడు(ఇల్లు) : బోసిపోవడం
చిన్నంత్రం పెద్దంత్రం లేకుంట : చిన్నాపెద్దా లేకుండా
చిన్నగ : టూకీగా
చిన్నతనం : అవమానం, బాల్యం
చిన్నపుష్యాల : పునర్వసు
చిన్నమెత్తు : కాసింత కూడా, నాల్గు గురిజల ఎత్తు
చిన్నాయిన · బాబాయి
చిన్ని, చిన్నాయి : పిన్ని
చిన్నెలు : విలాసాలు
చిప్పలు చేతికచ్చుడు : బిచ్చమెత్తుకోవడం
చిప్పిరెంటికలు : చింపిరి జుత్తు
చిమ్మట : శ్రావణం
చిమ్మన్ జీకటి : చిమ్మచీకటి, గాఢాంధకారం
చిమ్మిలి : నువ్వులు, బెల్లంతో చేసిన ఉండలు
చియ్య కూర : మాంసపుకూర
చిరాగ్ : దీపం

చిరు తిండ్లు : పళ్ళూ, ఫలాహారాలు మొదలైనవి
చిర్ర గోనె : బిల్లంగోడు, కర్రాబిళ్ళ, గిల్లిదండా
చిర్రు కచ్చుడు : కోపానికి రావడం, చిర్రుబుర్రు లాడడం, చిర్రెత్తడం
చిలకరిచ్చుడు (నీళ్ళు) : చల్లడం
చిలుం : తుప్పు, కిలుం
చిలుకోలె వుండుడు(పిల్ల) : అందంగా వుండడం
చిల్క నవ్వు నవ్వుడు : అందంగా చిలకలా నవ్వడం
చిల్క పచ్చ రంగు : రామచిలుక పచ్చరంగు
చిల్క లేని నవ్వు : అరుదైన నవ్వు
చిల్కకు చెప్పినట్లు చెప్పుడు : బాగా అర్థం చేయించడం
చిల్లం కలం : చిందర వందర
చిల్లర కులం : చిన్నకులం, అలగా జనం
చిల్లర గత్తరం : చెల్లాచెదురు
చిల్లర జిత్తులు : చిల్లంజిత్తులు : చెల్లా చెదురు
చిల్లర బొల్లర : చిల్లరమల్లర
చిల్లర మంది : అలగాజనం
చిల్లి పైస : చిల్లిగవ్వ
చీకుడం పట్టుడు : చీకిపోవడం
చీదరిచ్చు కునుడు : అసహ్యించుకోవడం
చుట్టు గోల : వినాయకుని జడ
చూచాయగ : సూచనప్రాయంగా
చూడ జాల : చూడలేను
చూడ బోవుడు : చూడ్డానికి వెళ్ళడం
చూడక చానొద్దులైంది(నిన్ను) : చూసి చాన్నాళ్ళయ్యింది (నిన్ను)
చూర్ల చెక్కుడు : అటకమీదికి ఎక్కించడం, Cold storage లో ఉంచడం
చూసుడు : చూడడం
చూసె వరకల్ల : చూసేసరికల్లా
చూసేవు రావు : చూద్దువురా
చెంగడ బింగడ దుంకుడు : ఇష్టం వచ్చినట్లు దూకడం
చెంగలిచ్చుడు : ఉప్పొంగిపోవడం
చెంగో బిల్ల అనుడు : ఎక్కడివాళ్ళక్కడ వెళ్ళడం, పలాయనం చిత్తగించడం
చెంచ (ప) : చంచా
చెండి, చెండు : బంతి
చెండ చేసుడు : అందేలా చేయడం
చెందిరం : సింధూరం, చందనం
చెంద్రం : చంద్రయ్య
చెంద్రన్న : చంద్రన్న
చెంప చెట్టిల్లు మనుడు : చెంప చెళ్ళుమనడం
చెంప లొచ్చుడు : గవద బిళ్లల వ్యాధి
చెంపలు : బుగ్గలు, లెంపలు, చెక్కిళ్ళు
చెంబట్క పోవుడు : దొడ్డికి పోవడం(చెంబు పట్టుకుని పోవుడం)
చెకిన్ : చెకింగ్
చెకుడ : దూకుడు మనిషి
చెక్క : ఆరు (పేకలో) , నపుంసకుడు, పాయింట్ ఫైవ్
చెక్క గొట్టుడు : స్లాబ్ వేయడానికి ముందు చెక్కలు కొట్టి వుంచడం
చెక్క పార : చెక్కడానికి వాడే పార (ఇనుముతో తయారై ఉంటుంది)(చెలక పార కూడానా?), చెక్కుడుపార
చెక్క పొట్టు : కలపను కోయగా రాలినది
చెక్కర పుడిగె : వరపూజ
చెక్కరచ్చుడు : తల(చక్రంలా)తిరగడం, నీరసించడం
చెక్కరి బీమారి : షుగర్ రోగం
చెక్కర్ల పడుడు : సుడిగుండంలో చిక్కడం
చెక్కర్లు : గింగిర్లు
చెక్కి : పిండిమర, విసుర్రాయి? చక్రం?
చెక్కు తొక్కు : అవకాయటువంటి మామిడికాయ పచ్చడి
చెక్కు దీసుడు : కూరగాయలు మొదలైన వాటిపై పొట్టు తీయడం
చెక్కుడాలు : నగిషీలు(కర్రలమీదివి)
చెక్కుడు : పెన్సిల్ మొదలైన వాటిని బ్లేడుతో చెక్కడం
చెక్కుడు సంచి : బొడ్లో దోపుకునే డబ్బుల సంచీ
చెక్కేసుడు : చెప్పాపెట్టకుండా వెళ్ళిపోవడం
చెక్రీన్ : సాక్రిన్, ఓ రకమైన చక్కెర
చెటాకు : 50 గ్రాములు

చెటాన చెంప దెబ్బ ఏసుదు : కొట్టడం
చెట్టిర్క పాము చెట్లమీది నాగులహంస పాము
చెట్టీల . వీరగోల?
చెట్టు రోగం : తెగులు, చీడ
చెట్నీ : తొక్కు
చెట్ల క్రియలు : వనమూలికలతో చేసే మాయలు
చెట్ల గుడ్డలు : కూరగాయల మొక్కలు
చెట్ల మందులు ఓషధులు ఆయుర్వేదం
చెట్ల మీద ఇత్తార్లు కుట్టుదు : సామెత
చెట్లకు కాసుదు : డబ్బులు కాయల్లాగా చెట్లకు కాయడం
చెట్లట్లకు పోవుదు : వనభోజనాలు
చెట్లు గుట్టలు పట్టుకోని శంకరగిరి మాన్యాలు పట్టి
చెడ గొట్టు వానలు : పంటను పాడుచేసే అకాల వర్షాలు
చెడి బెత్తం
చెడి అమ్ముకున్నా : నష్టానికి అమ్ముకున్నప్పటికీ
చెడి బతుకుదు జీవితంలో ముందు కష్టపడి పిదప సుఖపడడం
చెడుగు : కట్లపాము, దుడుకు పిల్లవాడు
చెడుదు : నీళ్ళు తగిలి కాలివ్రేళ్ళ మధ్య పుళ్ళుకావడం
చెడ్డి : నిక్కరు
చెత్త : శరీరం
చెత్త చెదారం : కసవుగ(ట్రా
చెత్తు : స్లాబ్, కప్పు
చెత్రి : గొడుగు, ఛత్రము
చెదలు : చెదపురుగులు
చెద్దర్ (ప) . బెడ్ షీట్
చెన్నంగి చెట్టు : చిన్నంగి
చెప్తాన చెపుతున్నాను
చెప్ప వశం గానంత . చెప్ప నలవికాని
చెప్పక చెయ్యక (పోయిందు) · చెప్పా పెట్టకుండా (వెళ్ళాడు)
చెప్పకు : చెప్పమాకు
చెప్పకుంట చెయ్యకుంట : చెప్పాపెట్టకుండా
చెప్పాలె : చెప్పాలి
చెప్పాల్నంటే : చెప్పాలంటే (చెప్పవలెనంటే చెప్పాల్నంటే. చెప్పాల్నంటేలో ' ల ' కు నావత్తు వుంది . ఈ నకారం నాదాన్నిస్తున్నది)
చెప్పుదు మాటలు : వాళ్ళు వీళ్ళు చెప్పిన బాబతువి
చెప్పులల్ల కాల్లు వెట్టుకుని ఉండుదు : చలనానికి సిద్ధమై వుండడం
చెప్పులు (హవాయి) : స్లిప్పర్స్
చెప్రాసి · అటెండర్
చెమట పుట్టక పోవుదు : హృదయం కరగక పోవడం
చెమన్ : తోట
చెమ్డ : తోలు, చర్మం
చెమ్మ : పదన, తేమ
చెమ్మ కాయలు : చమ్మ కాయలు
చెమ్మడి దిడ్డి, చెమ్మడి గిడ్డిది : కబడ్డీ, హడావుడి
చెమ్మాసు : షవల్
చెయి చెంచె : అరచేయి ఆకృతిలో వున్న అన్నం కలియ బెట్టే చంచా
చెయి దిరిగినంక : డబ్బుల విషయంలో వెసులుబాటు అయ్యాక
చెయి సంచి : చేసంచి, చేతిసంచీ
చెయిన వట్టుదు : తోచడం
చెయ్య లేదు సేప లేదు : చెయ్యలేదు చెప్పలేదు
చెయ్య వట్టి, చెయ్య పటికె : వలన(వాడు చెయ్యవట్టి నాకు ఈ తిప్పలు)
చెయ్యంగ : వలన, మూలాన, కారణంగా(నువ్వు చెయ్యంగ ఇట్లయింది)
చెయ్యాన . ఆరణాలు
చెయ్యి : ప్రమేయం (ఇండ్ల మాత్రం నా చెయ్యి లేదు)
చెయ్యి కడ్గుదు . తినుదు
చెయ్యి గునం : హస్తవాసి
చెయ్యి తంగవుదు · డబ్బుకు యిబ్బంది పడడం, టైటు కావడం
చెయ్యి పెద్దది (వాని) : ఉదారుడని అర్థం
చెయ్యి మలె వడుదు . చెయ్యి మరలబడి

మెలికతిరగడం
చెయ్యిచ్చుడు : మోసగించడం
చెయ్యిర్గినట్లు అవుడు : భుజం విరిగినట్లు కావడం
చెర వొయ్యి అయినా : చెరలోపడి అయినప్పటికీ
చెరి : తలా
చెరి సగం : సరిగా సగం సగం
చెరి సగం రాత్రి : అర్ధరాత్రి, నడిరేయి
చెరుకు పాలు : చెరకు రసం
చెరుకట్టె : చెరుగ్గడ
చెర్రి గొట్టుడు : బండిని రివర్స్ తీసుకోవడం
చెలక, చెల్క : చెక్క చేను
చెలాకిగ : చురుకుగా
చెలుగుడు : కోయడం
చెల్క బూములు : ఎర్ర నేలలు
చెల్తి పాట : హుషారుపాట, Fast song
చెల్తి మీదుండుడు(పని : పని నడవడం, హుషారుగా వుండడం
చెల్నం : స్పందన, చలనం
చెల్లె, చెల్లెలు : చెల్లి, చెల్లాయి
చెవి మీద పేను వారినట్లు ఉండక పోవుడు : ఏ మాత్రం పట్టింపు లేక పోవడం, చీమ కుట్టినట్లయినా లేకపోవడం
చెవిటి : చెముడు
చెవు గోసుకునుడు : తనమాటే నిజమనీ, అది కాని పక్షంలో చెవి కోసుకుంటాననీ గట్టిగా చెప్పడం
చెవుటులి : గీతకార్మికుల పనిముట్లు
చెవుల ఊదుడు : చెవులు కొరకడం
చెవుల ఏసుడు (ముచ్చట) : విషయం చెప్పడం
చెవుల గోపెం . చెవిలో గోప్యం/రహస్యం చెప్పడం
చెవుల జోరీగ అవుడు : చెవినిల్లు కట్టుకొని పోరడం
చెవుల పిల్లి : కుందేలు
చెవులు ఊపుడు : చెప్పింది వినడం
చెవులు గిల్లుమనుడు : చెవుల్లో గింగురుమనడం, చెవులు చిల్లులు పడడం?
చెవులు దెంగుడు : చెముడు
చెవులు మందమవుడు : చెముడు
చే జేతుల : స్వయంకృతంగా
చే దగ్గు : క్షయ వల్ల కల్గిన దగ్గు
చే బియ్యం : దంచగా తయారైన బియ్యం-ఇంకా పొట్టు ఉంటుంది. చేరుడు బియ్యం?
చే రోగం : క్షయ రోగం
చేత పట్టు(కును)డు : ఒకరి బాగోగులు మొత్తంగా నెత్తిన పెట్టు కోవడం, చేపట్టడం, చేరదీయడం
చేతి కర్సులకు యిచ్చుడు : పై ఖర్చులకు డబ్బులివ్వడం
చేతి మైల పోవుడు : చేతిచమురు వదలడం
చేతిల గల్ల పని : కరతలామలకం, తనవల్ల సులువుగా అయ్యే పని
చేతిల పని (ఇది నా) : సులభంగా అయ్యేపని (కరతలామలకం)
చేతుల చెయ్యి గల్పుడు : విరోధాన్ని మరచి పోవడం
చేతుల బనీను : హాండ్స్ బనియన్
చేతుల మీద చేతుల మీద తీసుకు పోవుడు : అఘమేఘాలమీద తరలించడం
చేతుల మీద తిప్పుడు : డబ్బుని వడ్డీకి తిప్పడం
చేతుల మీది కెల్లి దానం చేసుడు : దానం చేయడం
చేతుల లేక పోవుడు : ఏదీ తన అధీనంలో లేకపోవడం, అదుపులో లేకపోవడం
చేతులార చేసుకునుడు : చేజేతులా చేసుకోవడం
చేతులు జోడించుడు : మొక్కడం
చేతులు రాలేదు (పనిచేయాలంటే) : చేతులు రాలా
చేద బాయి : నీళ్ళు చేదుకునే బావి
చేదవుడు : అందరికీ అయిష్టుడు కావడం
చేదు : పిత్తకోశం, చేదుకట్టు
చేదుడు : తోడడం
చేను దోస కాయలు : చేనులో పండినవి
చేపాలు : పంటలో ఆరవ భాగానికి వ్యవసాయం చేయడం
చేపుడు లేదు (చేసుడు లేదు) : చేయడం లేదు
(చేయ) గల్గుతడు : (చేయ) గలడు
(చేయ) జాలుతడు : (చేయ)గలడు
చేయంగ : వలన, కారణంగా, మూలాన
చేరె : చెరువు
చేర్లు : తాళ్ళు (ఉట్టి)

చేసి చేసి బొక్కలు రెక్కలు తెల్ల వదుడు : రెక్కలు ముక్కలవడం
చేసినంక : చేసాక, చేసిం తర్వాత (చేసిన వెనుక)
చేసుకున్నప్పుడు చెరి సగం : ఆలుమగలయ్యాక కష్టసుఖాలు సమానంగా పంచుకోవడం
చొక్కం : స్వచ్ఛమైన (వెండి బంగారాలు, కల్లు మొదలైనవి)
చోట మోట నాయకులు : చిన్న పెద్దా నాయకులు
చౌకి దారు : కాపలాదారు ?
చౌకు : కూడలి, ట్యూబ్ లైటుకు ఆధారంగా వుండే ఇనుప పరికరం
చౌకోట్లు : తలుపులు మొదలైన వాటి చట్రాలు, ఫ్రేములు
చౌచౌ : ఉపరితలం
చౌదరి రెడ్లు : ఒక రకం రెడ్డి కులస్తులు
చౌదాన : 14 అణాలు
చౌరస్త . కూడలి

## జ

జంగ విల్లి : (జెంగల్ ) అడవిపిల్లి
జంగలు : అంగలు
జంగిడి : గేదెల మంద, జంగిలి
జంజాట్కం : జంఝాటం
జంజిరాల పున్నం · రాఖీ పౌర్ణమి
జంజెం : జందెం
జంత్రి : చిన్న క్యాలెండర్ ? ( పాకెట్లో పెట్ట గల్గింది)
జంపుకాన : బెడ్ షీట్ ?జముకాణము, తివాచీ, కార్పెట్
జంబి . జమ్మి
జంబి కింది రాతలు : నీటి రాతలు
జంబుడుకం గట్టుడు : ?
జక ముక రాయి : చెకుముకిరాయి
జగ మొండి · విపరీతమైన మొండితనం కలవాడు
జగడ్ : జగడం
జగిలి : అరుగు, జగలి, జగిలె
జట్పట్ : చటుక్కున, వెంటనే
జడ కుప్పె : సిగలో ధరించే నగ
జడ కొప్పులు . జానపదుల క్రీడ
జడల దయ్యం : ఒక రకం దయ్యం
జడ్డిగం : మూడు రంధ్రాలతో వున్న విత్తే సాధనం
జడ్డు : సోమరి
జడ్తి : బలికి ముందు జంతువులు తమ యిష్టాన్ని ప్రదర్శిన్నట్టు తల వూపడం, ఝడితి, జలదరింపు
జద్పు : బరువు, భయం, జడుపు
జనాన (ప) : భార్యపిల్లలు , మంది, పరివారం
జన్గాం . ఆసిఫాబాదు
జన్నీదు : ఎత్తయిన ఈతచెట్టు-కల్లు గీయక జన్నమునకు వదిలినట్లు వదిలినది
జన్నె కిడిసినట్లు : స్వేచ్ఛగా వదలడం, అచ్చోసిన ఆబోతులా (జన్నము=యజ్ఞము)
జన్నె పీనుగులు : ఏ పనీ చేతకాని వాళ్ళు
జన్మ నామం : పుట్టిన వేళనూ, నక్షత్రాన్న బట్టి వచ్చే పేరు
జన్మ పత్రిక : జాతకం
జన్మ రంది : ఆజన్మాంత విచారం
జప్తు చేసుకునుడు : అధీనంలోకి తీసుకోవడం
జప్పున (పోయి) : తొందరగా (వెళ్ళి)
జబర్ (అ) : గట్టిగా వుండడం
జబర్దస్తు : నిర్బంధం
జబాబు, జవాబు : సమాధానం, జబావు
జబ్బ : భుజం (వర్ణవ్యత్యయం)
జబ్బల బనీన్ : భుజాలు లేని బనియన్
జబ్బలు జారేసుడు : ముఖం వేలాడేసుకోవడం, నిరుత్సాహపడడం , నీరుగారిపోవడం
జమ · ఆదాయం, కూడిక
జమ గట్టుడు : చేర్చుకోవడం, లెక్కలోకి తీసుకోవడం
జమ చేసుడు : కూడ బెట్టడం
జమవుడు : పోగు అవడం (జనం) గుమికూడడం
జమా కర్చు · ఆదాయ వ్యయాలు
జమా బంది · భూమి హద్దుల నమోదు, Land survey settlement
జమాన (అ) : కాలం

జమాన నాటి ముచ్చట : అలనాటి విషయం
జమానత్ : జామీను
జమాయించుడు : సర్దడం, కుదరడం
జమిడిక : బవనీల చర్మ వాద్యం
జమీన్ (అ) : భూమి, ఆస్తి, వల
జమీన్ అస్మాన్ పరక్ : హస్తిమశకాంతరం, నేలకూ నింగికీ వున్నంత తేడా, నక్కకూ నాగలోకానికి ఉన్నంత తేడా
జయ మయితది : విజయప్రాప్తి తప్పదు, శుభం భూయాత్, All the best జయం మనదే
జయితాల : జగిత్యాల
జరి, జరీ : రూకలు, బంగారం(అష్రఫీ-అజ్రబీ-జరిబీ-జరి)
జరిగి పోవుడు(వాడు) : చనిపోవడం
జరుగు వాటు : జరుగుబాటు
జరుగుడు : తప్పుకోవడం (దారి)
జరూర్ (అ) : తప్పక, వెంటనే
జర్దా (ప) : నమిలే పొగాకు
జర్పుడు : వాయిదా వేస్తూ పోవడం (బాకీల్లాంటివి?)
జల : నీరు, ఊట, తడి, ఆర్ద్రత
జల గడిగినట్లు అయింది : ప్రక్షాళన జరిగి అంతా పోవడం ? (ఇల్లు జలగడిగినట్లు అయింది )
జలంత్రం : జలయంత్రం (ఇల్లు జలంత్రమైంది)
జలుమలు : జన్మలు
జల్లురు జల్లురు : జిగురు, జిగటగా జారిపోవడం
జల్లి గంటె : చిల్లుల గరిట
జల్లిచ్చుడు : ఉరవడం, కారడం,
జల్సా : జలసా, వినోదం, విందు లాంటిది
జవాన్ : సైనికుడు, భటుడు
జవ్డం : జగడం
జాంగ : కట్ డ్రాయర్
జాంటు : ఆతు, శష్పం
జాంబు రంగు : వంకాయరంగు, జంబూ వర్ణం, నేరేడు రంగు
జాకిటి : జాకెట్టు
జాక్కునుడు : దాక్కోవడం
జాగ (ప) : స్థలం, ఇంటిస్థలం
జాగంట : జేగంట
జాగారం : జాగరణ
జాగీర్ : అధికారం? పరిపాలన?
జాగుడు మూతలు : దాగుడు మూతలు
జాజి కాయలు : జాతిఫలం
జాజిరాట : కాముని పున్నమి సందర్భంలో ఆడే ఆట
జాజిరి పాటలు : హోళీ పాటలు
జాజు : ఎర్రమట్టి?జేగురుమట్టి?
జాడ : ఆనవాలు
జాడ దీసుడు : ఆరా తీయడం
జాడల పోవుడు (వాని) : (వాని) గురించి వెళ్ళడం, వెతకబోవడం
జాడు కట్ట : ఈత చీపురు
జాడ్యం : ఆలస్యం, మజ్జుతనం, జడత్వం
జాతి (అ) : కులం (తమిళంలో కూడా)
జాత్కం : జాతకం
జాత్ర : తిరునాళ్ళు, జాతర, తిరునాల
జాన్ : ప్రాణం
జాన్ దోస్త్ : ప్రాణ స్నేహితుడు
జాన్‌తా నై : తెలీదు
జాపత్రి : జాజిపత్రి
జాబు : పాలిథీన్ లాంటి పెద్ద వరక్ కాగితం, కాయితం
జాము : ఆలస్యం, గ్లాసు
జాము మనిషి : సోమరి, గర్విష్టి, బద్ధకస్తుడు
జాయిదాద్ (ప) : ఆస్థి
జార గొట్టుడు(ఎరుపు, ఇటుక మొదలైన) : ట్రిప్పులు కొట్టడం
జారిడ్సుడు : వదిలేయడం (బాధ్యతల్ని జారవిడవడం
జారు కునుడు : చెప్పకుండా వెళ్ళిపోవడం, తప్పుకోవడం
జాలాట్ల : బావి దగ్గరి మురిక్కాలువలో
జాలి : టీ వడబోయు సాధనం, కరుణ
జాలి గుండె : దయా హృదయం

**జాలి జాలి** : నేత మొదలైనవి పలుచగా రంధ్రాలు రంధ్రాలుగా వుండడం
**జాలీలు** : గ్రిల్సు, కటకటాలు
**జాలు** : ఊట
**జాలూక దండ** : తంగేడు, మందారాల దండ
**జావ** : జ్వరం వచ్చిన వాళ్ళకు సగ్గు బియ్యం మొదలైన వాటితో పలుచగా తయారు చేసినది
**జావ్** : ఎళ్ళు, ఎళ్ళెళ్ళు
**జింగనాలు** : బంగారు పురుగులు
**జిందగీ** : జీవితం
**జిందా తిలిస్మాత్** : ఫారుఖీ వాళ్ళ మందు (తెలంగాణాలో ఒకప్పుడు యింటింటా వుండిన సర్వరోగ నివారిణి లాంటి ఔషధం)
**జిందా బాద్** : వర్ధిల్లాలి
**జికర్ (అ)** . ప్రస్తావన, జోక్యం
**జిక్కిరి (వాళ్ళు గిట్ల రాజిక్కిరి)** : కొంపదీసి వాళ్ళు వస్తారేమో!
**జిగ్రి దోస్తు** : ప్రాణ స్నేహితుడు
**జిట్ట పులి** . చిరుతపులి (చిరుత=చిత్త=చిట్ట=జిట్ట)
**జిట్టి** : దృష్టి
**జిట్టి పూసలు, దిష్టి పూసలు** : పిల్లలపై యితరుల దృష్టి పడకుండా చేతులకు కట్టే నల్లని పూసలు
**జిట్టి రేని పండ్లు** : చిన్న రేగుపండ్లు
**జిట్టి సుక్క** · చాదు చుక్క
**జిట్టీత పండ్లు** · చిట్టి చిన్న ఈత పండ్లు
**జిడ్డు గాడు** : వదలని మనిషి
**జిత్తుల మారి** : మోసగాడు
**జిద్దు (అ), జిజ్జు** పట్టుదల, మొండితనం
**జిద్దు, జిద్దీ మనుషులు** : మొండివాళ్ళు, పట్టుదల గలవాళ్ళు
**జినుక** : జింక
**జిబ్బు** : పొదలు, తుప్పలు, జీబు (దట్టంగా ఉన్నది, చొర వీలులేనిది)
**జిమ్మ** : నాలుక, చేప
**జిమ్మెదారు(అ)** బాధ్యత, పూచీ (కత్తు)
**జియ్య** · అశుద్ధం, మలం
**జిరాయితి** వ్యవసాయం
**జిర్రలు, జిర్ర పురుగులు, జిల్లలు, జిల్ల పురుగులు** : బొద్దింకలు (కన్నడంలో జిరళె)
**జిల జిల** : రోత
**జిల్కర** : జీలకర్ర
**జిల్కరిచ్చుడు** : చల్లడం, చిలకరించడం (నీళ్ళు)
**జిల్ల** : జిల్లా
**జిల్లీ** : సైక్లోస్టయిల్
**జివ్ క** : చివుక పిట్ట, జతుక, గబ్బిలం జాతి పక్షి
**జివ్వు మనుడు** : నీళ్ళు చాలా చల్లగా వుండడం
**జీ** : గారు
**జీ గర్ర పుల్ల** : సంజీవని, జీవగఱ్ఱ
**జీ(వ)గంజి** : చావుగంజి
**జీడి** : మామిడికాయ తొడిమె తుంచగానే కారే రసం
**జీడిత్తు** : నల్లగా వున్నాడనడం
**జీతం** : వేతనం, ఉద్యోగం
**జీతాలు నాతాలు** : కూలీనాలీ (నాతం-భత్యం)
**జీబు** : జీపు
**జీవంతం** : ప్రాణం
**జీవనం, జీవ్తం** : జీవితం
**జీవాలు** : గొర్రెలు, మేకలు మొదలైనవి
**జీవి** : ప్రాణం, ఆత్మ
**జీవిలి** : గుబిలి, గులిమి
**జీవ్నాలు** : ప్రాణాలు
**జుంపాలు** : జులపాలు
**జుట్టు**, · పిలక, మొగోడు (36 జుట్లు కలుసుంటయి గాని 3 సికెలు కలిసుండయి)
**జుట్టు**, : జుత్తు
**జుట్టుకు** : తలా
**జుట్ల కెల్లి ఎల్లుడు/పుట్టుడు** . ఒకరి లక్షణాలన్నీ మరొకరు పుణికి పుచ్చుకోవడం (వీడు వాని జుట్లకెల్లి ఎల్లిండు)
**జుట్లు ముడేసుడు** : కలహాలు పెట్టడం
**జున్ను పాలు** : ఆవు మొదలైనవి ఈనిన తొలినాళ్ళలో వచ్చేవి
**జుమ్మ** : శుక్రవారం

జుమ్మకు జుమ్మ : శుక్రవారం మాత్రమే ముస్లిములు స్నానం చేయడం
జుమ్ల (అ) : మొత్తం , టోటల్
జుర్మానా : జరిమానా
జులాబ్ తీసుకునుడు : విరేచనాలు కావడానికి ఆముదం మొదలైనవి తాగడం
జులూస్ (అ) : ఊరేగింపు
జుల్మ్ (అ) : బలవంతం, దౌర్జన్యం
జూ : కుక్కను పిలవడం
జూట : తప్పు, మోసం, అబద్ధం
జూల : ఉయ్యాల
జూలు : తలవెంట్రుకలు, జులపాలు
జెంగలాతోల్లు : అటవీశాఖవారు
జెంగలి : ఆటవికమైన, మోటు
జెంగల్ : అడవి
జెంగల్ పట్టి(కి) : అరణ్య ప్రాంతానికి (కి)
జెంగిలి మనుషులు : అనాగరికులు, ఆటవికుల్లాంటివారు
జెంగు (ప) : చిలుం, తుప్పు, (జంగ్ నుండి వచ్చింది)
జెండ కెక్కిచ్చుడు : ముగ్గులో దింపడం, ధ్వజమెత్తడం
జెండలు పాతుడు : నక్సలైట్లు భూస్వాముల భూములలో అధీనములోకి వచ్చినట్లుగా జండాలు పాతడం
జెండా వందనం : పతాకావిష్కరణ
జెగ జెగ మెరుసుడు : ధగధగా మెరవడం
జెగినీలు : కమ్మసేర్లు
జెగ్గు : జగ్
జెగ్గు మనుడు · కళ్ళు మిరుమిట్లు గొల్పడం
జెజ్జాయి : నాటు ఫిరంగి
జెట్క : అక్షరానికి ఒత్తు
జెట్ట జెట్ట : త్వరత్వరగా
జెట్ట ముండ కొడుకు : దరిద్రపు ముండాకొడుకు
జెట్ట రోగం : జ్యేష్ట(దరిద్రపు) రోగం
జెట్టక్క కూసుండుడు : దరిద్రం తాండవించడం, ఇనుప గజ్జెల తల్లి తిష్టవేయడం
జెట్టన : చటుక్కున, చట్టన
జెనిగె : జలగ, తెలివి, పట్టుదల గలవాడు, కత్తిలాంటివాడు
జెన్కుడు : వణకడం, భయపడడం, జంకడం
జెన్మ : జన్మ
జెప్ప జెప్ప : త్వరత్వరగా, వడివడిగా
జెప్పన : చప్పున, వెంటనే
జెరం (వచ్చుడు) : జ్వరం (తగులుకోవడం), జొరం రావడం
జెర్ర సేపు (జర్ర) (అ) : కాసేపు
జెర్రంత : కొద్దిగంత
జెర్రంతల : కాస్తలో, త్రుటిలో
జెర్రికి చీమలు తలిగినట్లు : ఒక జాతీయం
జెల్ది (ప) : వెంటనే
జెల్లలు : చేపల్లో ఒక రకం
జేజ : దేవుడు
జేబుల ఏసుక పోవుదు : చులకన చేయడం
జేరిపోతు : జెర్రిపోతు
జేలు, జేల్కాన : జైలు
జేష్ట పాలు : పెద్ద కూమారుని సేవకు ప్రతిఫలంగా కొంత అదనంగా యిచ్చే భాగం
జొబ్బు మనుడు (ఈగలు) : ముసరడం, జొబ్బిల్లుట
జొర్రీగ : జోరీగ
జోకం : మోసం
జోకుడు : తూకం వేయడం
జోట పట్టుకునుడు : ఒకరినొకరు విడువకుండా చేతివేళ్ళు పట్టుకుని తప్పి పోకుండా జోడుగా వెళ్ళడం
జోడ, జోడా : జత, జోడు(దోతుల జోడ)
జోడి : జంట, జత, couple
జోతిషం, జోస్యం : జ్యోతిష్యం
జోపుడు : కొట్టడం, తోలడం (ఈగల్ని)
జోర తట్టు : గోనెపట్టా
జోరు (ప) : ఊపు, ఎక్కువ, శక్తి
జోర్దారు : ఊపు
జోర్దారుగ : ఆడంబరంగా, బ్రహ్మాండంగా
జోలి : ప్రస్తావన
జోలికి పోవుదు : జోక్యం చేసుకోవడం

జోశ్ (ప) : ఉత్సాహం, హుషారు
జ్యోతులోలె వుండుడు (కండ్లు) : కళ్ళు ప్రకాశవంతంగా మిలమిలా మెరవడం

## ట

టంక శాల : నాణెముల ముద్రణాలయం
టంకమెత్తు : 175గ్రాములు
టంకర గొట్టుడు : మామిడికాయల్ని తొక్కదీసి చిన్నగా తరిగి ఎండవేయడం
టంబం : స్తంభం
టక టక చేసుడు : చకచకా చేయడం (పనులు)
టక్కర్ : ఢీ కొనడం (వాహనాలు)
టక్కు జేసుకునుడు : ఇన్ షర్టు వేసుకోవడం
టపాకులు : టపా కాయలు
టప్పు : పోస్టు, తపాల, టపా
టప్పు కాన : పోస్టాఫీసు, తపాలా కార్యాలయం
టాం అనుడు చనిపోవడం
టాం టాం అవుడు · అందరికీ తెలిసిపోవడం , టమటమా వేయడం, టముకు వేసినట్లు కావడం
టాంకి, టాకీ : ట్యాంక్ (నీళ్ళది)
టాంగ : జట్కా
టాంగూసు : కుర్చీలు, మంచాలు అల్లే వైరు
టాకా : పెద్దకుట్టు
టాక్టర్ : ట్రాక్టర్
టాన : పోలీస్ స్టేషన్ , రక్షక భట నిలయం
టాపు, టాబు : నాలుగు అర రావులు
టింగు రంగ అనుకుంట : రంగ రంగ అనుకుంటూ
టికాన : నివాసం, చిరునామా, ఇల్లు, stay
టికెట్ : స్టాంపు(పోస్టల్)
టిక్కి : చిన్న కుటీరం లాంటిది
టివ్షన్ : ట్యూషన్
టీక్ టాక్ గా : రీవిగా, దర్జాగా
టుంగుటుయ్యాల : తూగుటూయల (బహుశ తూంగు (తమిళంలో నిద్రించడం) ఊయల కావచ్చును)
టుంబుకు టుంబు : చాలా లావుగా వుండడం
టుక్ టుక్ మోటర్ : సైకిల్ మోటారు
టుపాకి : తుపాకి
టుపుక్కు మనిపించుడు : కాలపెట్టడం
టూరింగ్ : జీపు
టెంపర్ : గర్వం
టెంపర్వరి : టెంపరరీ
టెక్క : కోకో
టెరి కాట్ : టెరికాటన్
టేం : టైం
టేకు టాకు : టేకు ఆకు
టేక్ దార్ : బీడీ కంపెనీల కమీషన్ ఏజంటు
టేజి : స్టేజీ
టేప్ రికాటు : టేప్ రికార్డర్
టేల, టేలా(పాన్ ) : కిళ్ళీ బడ్డి
టేషన్ : స్టేషన్
టైం పాబంది : సమయపాలన
టొంగ : మొట్టికాయ
టొంబై : తొంబై
టొక్క : కోకో
టోకర్ : తన్నడం
టోక్రా : మోసం, టోకరా
టోపన్ : మూత
టోపి కుల్ల : కుళ్ళాయి, కొల్లాయి
టోషన్ : సువ్వ

## డ

డంగ్ సున్నం : బాగా డంగు (దంగిన) సున్నం, గార?
డక్కన్ : మూత (గిన్నెలమీది)
డక్కి : చిన్న డప్పు
డక్కు బట్ట . మెరిసిపోతూ తెల్లని, ఖాకీ రంగుల్లో వున్న శ్రేష్ఠమైన నిక్కర్ల, ప్యాంట్ల గుడ్డ
డక్లాయించు కొచ్చుడు : నెట్టుకు రావడం
డగ్ డగ్ అవుడు : భయం కావడం, దడ
డప్పు : దప్పు
డబల్ క మీట : బన్నుతో చేసే తీపి వంటకం
డబల్ కారటు : రిప్లై కార్డు
డబల్ బస్సు : డబుల్ డెక్కర్
డబల్ రొట్టె : బన్ను
డబల్ సవారి : సైకిల్ మీద ఇద్దరేసి వెళ్ళడం
డబ్బ గిన్నె . ఒక రకం టిఫిన్ బాక్సు

దబ్బ గొట్టుడు : అతిశయోక్తులు, సుత్తి గొట్టడం
దబ్బ దుకాణం : కిళ్ళీబడ్డీ లాంటిది
దబ్బ పాలు : పోత పాలు
దబ్బా : కాస్తపెద్ద దబ్బా, రైలు కంపార్టుమెంటు
దబ్బాల్ దబ్బాల లుంగి : గళ్ళ లుంగీ
దబ్బి : చిన్నడబ్బా
దబ్బి : పాకెట్ (సిగరెట్టు)
దల్లు : జల్లు
ధాం దూం చేసుడు : దాంబికత్వం
దాంబర్ గోళీలు : కలరా ఉండలు
దాంబర్ రోడ్ : తార్రోడ్డు
దాకుటారి, దాకుతారి : డాక్టర్
దాక్ బంగ్ల : ఇన్ స్పెక్షన్ బంగ్లా
దాగ్ (ప) : మరక(దాగ్ నుండి వచ్చింది)
దాగ్ బిటాయించుడు : అవతలివాడు దంగైపోవునట్లు చేయడం, 'రంగు పడుద్ది' అన్నట్లు చేయడం
దాబ, దాబా : స్లాబ్, ఇంటిపై కప్పు, పంజాబీ వాళ్ళ హోటల్
దాలన బోలన చేసుడు : తిమ్మిని బమ్మిని చేసినట్లు మోసగించడం
దాలు : కత్తి
డింకీలు గొట్టుడు : మల్ల విద్యావిశేషం
డిక్కి : స్కూటర్ మొదలైన వాహనాల్లో సామాన్లకై ఏర్పరచిన చిన్న దబ్బా
డిగ్రి (కాయిదం) : ఒప్పంద పత్రం
డిగ్రి ఏసుడు : పాల చిక్కదనాన్ని లాక్టోమీటర్ తో పరీక్షించడం
డిచ్ గొట్టుడు : నొసలు నొసలు తగిలించడం, ఢీకొట్టడం
డిప్ప : తాబేలు డిప్ప
డిల్లి అస్మాన్ పరక్ : నక్క ఎక్కడ నాగలోకం ఎక్కడ?
డిల్లెకి : తమాషా మాట(దిల్లగీ దిల్ లగీ )
డీల పడుడు : ఢీలా పడిపోవడం
దుంబుకు దుంబు : చాలా లావుగా వుండడం
దుమ్కీలు కొట్టుడు : అనుత్తీర్ణుడు అవడం, ఢింకీలు కొట్టడం
డెక్కు : ఒక రకం టేప్ రికార్డర్
డెల్లి : ఢిల్లీ(దేహళి)
దేకీస : వంటపాత్ర, గుండిగ?
దేబర్ సాబ్ : డ్రైవర్ బాబు, డ్రైవోరు, డ్రైవరు
దేర : గుడారం
డై కొట్టుడు : ఈతలో విన్యాసాలు చూపించడం
డైన్మ : డైనమో
దొంగ : మంచి రేగుపండు
దొక్క : కడుపు
దొక్కు : పాడయిన బండి, పాత బండి, ముదిసినది, చచ్చినది
దొక్కు, దోకు : ఇక కల్లు రాని ఈత చెట్టు
దొల్కలు దొల్లుడు : దొర్లి పడడం
దొల్పచ్చుక పోవాలె : నెట్టుకు రావాలి
దొల్ల : దొప్ప
దొల్లుడు : దొర్లడం (బ్రహ్మాండముల్ దొల్ల - పాల్కురికి సోమన - బసవ పురాణం)
దోక : ధోకా
దోకిల్ కె బచ్చే : ఒక తిట్టు
దోకు వచ్చుడు : వాంతులు కావడం
దోబి : గుంత, లొంత
దోరీలు : బూట్ల దారాలు మొదలైనవి
దోలు గొట్టుడు : భేరి వాయించడం
డ్రంబు : డ్రమ్ము

## త

తంగవుడు : అలసిపోవడం, దబ్బులకు ఇబ్బంది కావడం
తంట : చిక్కు, సమస్య
తండ్రి గాడు : ప్రేమాతిశయంతో చెప్పే మాట
తండ్రి తండ్రి : పితామహుడు, తాత
తండ్లాడుడు : కష్టపడడం, ప్రయత్నించడం, పెనుగులాడడం
తంతు : తంత్రం
తంతు లేదు, తర్వాయి లేదు : ఓ పద్ధతి లేదనడం
తంతె తంతెకు : తరతరానికి
తంతె పర్వుల వడ్డట్టు : రొట్టె విరిగి నేతిలో, పాలలో పడినట్లు, తంతే గారెల బుట్టలో పడినట్లు

**తంతె లెవ్వనోడు గోకితె లేస్తడా** : సామెత
**తంతెలు** : తరాలు, మెట్లు
**తందుర్ రొట్టె** : మైదాతో మందంగా కాల్చిన రొట్టె
**తంపి** : పిడుకలు, బొగ్గులు మొదలైన వాటితో నిప్పు రాజే.యడం
**తంబం** : స్తంభం
**తంబాకు** : పొగాకు, టొబాకో
**తంబిరేలు బుర్ర** : తాబేలు బుర్ర?
**తంబుడం తంబుడవోలె** : చాలా చిక్కని ద్రవపదార్థంలా
**తంబేసుడు** : తిష్ట వేయడం
**తక బిక అవుడు** : కిందమీద అవడం, ఇట్టట్టు చలించడం, తికమక కావడం, తకమిక కావడం
**తకరు పుచ్చుకునుడు** : భరతం పట్టడం
**తకాయించి తకాయించి అడుగుడు, తకురాయించి అడ్గుడు** : నిలదీయడం, గుచ్చి అడగడం
**తక్క** : తక్కువ
**తక్కి, తకియా (ప)** : మెత్త
**తక్కిచ్చి తక్కిచ్చి అడుగుడు** : తర్కించి తర్కించి అడగడం, గుచ్చిగుచ్చి అడగడం
**తక్కువల తక్కువ** : కనిష్ఠంగా
**తక్కెడ** : 1400గ్రాములు
**తక్కెడి** : త్రాసు
**తక్త** : గద్దె
**తక్రారు (అ)** : గొడవ
**తక్లీపు(అ)** : కష్టం
**తగని, తగరాని (బాద, బీమారి, రోగం)** : సమంజసం కాని, భరింప దగని (బాధాదులు)
**తగాద** : గొడవ
**తగులుడు** : కావాల్సిన వాటికన్నా ఎక్కువ అవసరం కావడం
**తగ్గెడ** : పుష్టి
**తట్ట తట్ట కొట్టుడు** : (కాళ్ళు నేలకేసి) తటతటా కొట్టడం
**తట్ట బుట్ట సదురుకొనుడు** : పెట్టేబేడా సర్దుకోవడం
**తట్టి** : పళ్ళెం, కంచం(తట్టియ)
**తట్టు** : అమ్మవారు, త్రట్టు, దద్దుర్లు
**తట్టు (గోనె)** : గోనెపట్టా
**తట్టు కునుడు** : చిక్కుపడడం
**తట్టు కుర్సీ** : వాలుకుర్చీ
**తట్టు రాగి** : ?
**తట్టు వడుడు** : తక్కువ కావడం, ఆగిపోవడం
**తట్టు వెట్టుడు** : తక్కువ చేయడం?చెల్లంచక అపడం
**తడ కప్ప** : తలకప్ప, తోకకప్ప,Tadpole
**తడతడ మనుడు** : చీము పట్టిన పుండు సలుపడం
**తడలు** : అలలు, తళ్ళు, Tides
**తడలు గొట్టుడు** : కదల్కొనడం, ఉప్పొంగడం
**తడాక** : ప్రతాపం
**తడి బట్ట కులం** : బ్రాహ్మణాది ఆచారకులం
**తడిపి బర్రె** : పాడి గేదె, చాలాకాలం నుండి పాలిచ్చే గేదె
**తడుక, తడ్క** : తడక
**తడులు** : పొలానికి తడులు పెట్టడం
**తడ్క సైకిలు** : పాత సైకిలు
**తద్పుడు** : లంచం యివ్వడం
**తతిమ్మయి (అ)** : మిగిలినవి
**తదుపరి** : తదనంతరం
**తనబ్బి** : Cup-board
**తను** : అతను
**తనుగు, తలుగు, తవులు** : పలుపు
**తన్కా** : జీతం
**తన్కీ** : విచారణ
**తన్ను కునుడు** : గింజు కోవడం
**తన్ను తంతె పాత నొప్పులన్ని బైట పడ్డట్టు** సామెత
**తన్ను తన్ను మనుడు** : (బాగా) తళతళ మెరవడం
**తపంచె(ట)** : తుపాకి లాంటిది
**తపాల** : చిన్నపాత్ర
**తపాల చెక్క** : గిన్నెలోపలి భాగాల్లో పిండి పట్టించి ఉడుక బెట్టినది
**తపుకు** : తబుకు, చిన్నమూత, దక్కన్ , చిన్న తాంబాలం(తపుకు మానిక్యాలుతే)
**తప్పు కుంట** : తప్పకుండా, తప్పక

తప్పది : తప్పదు
తప్పి దారి, తప్పి పోయి : పొరబాటున
తప్పితె తుప్పాల్ : తప్పితె క్యాన్సల్
తప్పుల పడుదు : నిందలు పడడం, తప్పులు చేయడం
తప్పు, తప్పు : నిర్ణయం, తీర్పు
తప్సీస్ గ : వివరంగా
తఫ్రీ (అ) : వాహ్యాళి
తబాదల : స్థానచలనం, బదిలీ
తమంచె (ట) : తుపాకి
తమరు : మీరు
తమాం (అ) : ఏమాత్రం, పూర్తి, బొత్తిగా
తమాష : వేళాకోళం, వేడుక
తమ్మడ సొన్నాయి : తంబళ సన్నాయి
తమ్మల బాజాలు : తంబళ్ళవారి సొన్నాయి
తమ్మీ! : తమ్ముడూ అని పిలవడం
తయారవుదు (అ) : తెమలడం, అలంకరించుకొనడం
తరక్కి : ఎదుగుదల?పదోన్నతి
తరాజు : త్రాసు
తరి : మాగాణి(తడిగల భూమి)
తరీక (అ) : వలె, పద్ధతి, మాదిరి, తరహా
తరుగు వోవుదు : తరుగుదల
తర్జుమ : అనువాదం
తర్పున : తరుపున
తర్బూజ (ప) : పుచ్చకాయ, Water me on
తర్పేతి : తర్ఫీదు
తర్ర : తాలు
తర్ర గొట్టుకునుదు : భయపడడం, హడలిపోవడం
తర్రుకు వెట్టుదు : విరేచనాలవడం
తర్వాతల : తర్వాత
తర్వాయి లేదు తంతు లేదు : పద్ధతీ పాడూ లేదు
తల గమిట్ల : తలవాకిట్లో
తల గోల్లు కొట్టుకునుదు : తలంటు స్నానం చేసిన స్త్రీలు వెంట్రుకలు ఆరాలనీ, చిక్కులు పోవాలనీ చేతి గోళ్ళతో కొట్టుకోవడం
తల తిక్క : తల బిరుసు
తల పండు పలుగ : ఒక తిట్టు
తల పుండు కద్దుదు : సేవలు చేయడం
తల బిరుసు తనం : తల పొగరు?
తలం : స్థలం
తలం జేసుదు : సెటిలవడం, స్టే అవడం, స్థిరపడడం, వుండిపోవడం
తలకు పోసుకునుదు : తలంటుస్నానం
తలసుంచు : మొక్కజొన్న పొత్తులమీది పీచు
తలాపు : తలవైపుకు, తలయంపికి
తలాయించుదు : ఫ్రై చేయడం
తలుపు గొట్టుదు : తలుపులు తట్టడం
తలె : పళ్ళెం, తళియ
తలె ముంత, (సెంబు)లమ్ముకొని బాకి గట్టుదు : తళియ, ముంతల్లాంటి ఇంటి సామగ్రి అమ్ముకుని బాకీ కట్టడం
తల్కట్టు : తలకట్టు
తల్కాయ . తల, బుర్ర
తల్కాయ కిందికి కాల్లు మీదికి పెట్టుదు : శీర్షాసనం, తల్ల క్రిందుల తపస్సు చేయడం
తల్కాయ నొప్పి : గొడవ
తల్కాయ పాడు జేసుకునుదు : బుర్ర బద్దలు కొట్టుకోవడం
తల్గ వెట్టుదు : తగుల బెట్టడం, అంటబెట్టడం(ఇల్లు మొదలైనవి)
తల్గిచ్చుదు : కొట్టడం
తల్గుదు : తగలడం, తాకడం
తల్లడం మల్లడం : తల్లడిల్లడం(తరలడం మరలడం?)
తల్లవ్వ/తల్లెవ్వ : అమ్మవారు, మశూచి
తల్లి కద్పుల పొద్దు వడుదు : సూర్యాస్తమయం, పొద్దు గూట్లో పడడం
తల్లి గారిల్లు : పుట్టినిల్లు
తల్లి దండ్రి · తల్లిదండ్రులు
తల్లి దండ్రి : మాతామహుడు, తాత
తల్లి పీరి : పెద్దపీరు
తల్లి యిల్లు : పెద్దిల్లు
తల్వార్ : పెద్దకత్తి

**తల్వాల బియ్యం** : తలంబ్రాలకని తీసిన బియ్యం
**తల్వాలు** : తలంబ్రాలు
**తవుడు తాల్తె వాయె ఉనుక ఊద్తె వాయె** : సామెత
**తవ్వ** : రెండు సోలలు
**తవ్వేడిచ్చిన కాడ తంగెల్లు వీకాలె** : సామెత
**తస బిస** : తటపటాయింపు
**తస్స** : చెడ్డమాంసం
**తస్సు** : అగు
**తాం** : స్నానం (చిన్న పిల్లల భాష)
**తాంబాలం** : ఇత్తడిపాత్ర-వెడల్పు గలది
**తాంబుర్ర** : తంబురా(తాన్ పురా?)
**తాంబేలు** : తాబేలు
**తాకట్టు వెట్టుడు** : ఇబ్బందులు, కష్టాల పాలు చేయడం
**తాకట్ల తనం** : పోట్లాడేగుణం
**తాకట్లు** : కొట్లాటలు
**తాకత్ (అ)** : బలం, సత్తువ, తాహతు
**తాకు** : దెబ్బ, స్వానుభవం (ఉదాహరణకు తాకు తగిల్తె బోసత్తది)
**తాకుదు(దెబ్బలు)** · తగలడం
**తాకులాటలు** కొట్లాటలు
**తాకులు తినుడు** : ధక్కామొక్కీలు తినడం
**తాగం, తేగం గింజలు (ఎరం?)** : వృత్తి కులాలకు ప్రతిఫలంగా ఇచ్చే ధాన్యం
**తాగినోల్లు తడ్పినోల్లు** : కల్లు తాగిన వాళ్ళు, త్రాగించినవాళ్ళు
**తాజ(ప)** : ఫ్రెష్ , నవనవంగా వుండడం
**తాట, తాడ, తాన** : వద్ద, దగ్గర
**తాటాకుల పుస్తకం** : తాళపత్ర గ్రంధం
**తాటి** : తాడి
**తాటి పత్రి** : లారీల్లాంటి వాహనాలపై వానకు తడువకుండా కప్పే మందమైన గుడ్డ
**తాటి మట్టకు ఎదురు దేకుడు** : ఎదురీదడం?
**తాడు** · తాటిచెట్టు
**తాడు దెంపుతడు** : విడాకుల్లాంటి నష్టం కల్గిస్తాడు
**తాడు దొంగ** : తప్పించుకునే దొంగ, తాటిదొంగ?
**తాత కొడుకా!** : ఒక తిట్టుపదం
**తాతిపరెం** : నిదానం, తాత్పర్యం(తాత్పర్యం చెప్పడంలో నిదానం చాలా అవసరం కదా!)
**తాతీల్ (అ)** : సెలవు
**తాదగ** : నిదానంగా
**తానం** : స్నానం
**తానం చేసినట్లయింది** : పని పూర్తయింతర్వాత ఎంతో హాయిగా వుందని చెప్పడం, బరువు దిగినట్లు కావడం
**తానాలఱ్ఱ** : స్నానాలగది
**తాను** : బట్టల తాను
**తాప తాపకు** : మాటిమాటికి
**తాపం** : ఉక్కపోత, జ్వరం, వేడిమి, బాధ
**తాపకింత తాపకింత** : దశలవారీగా, అంచెలు అంచెలుగా
**తాపి** : మేస్త్రీ యొక్క పనిముట్టు
**తాపు** : తాగించు
**తాపెదారి** : తాబేదార్ , దళారి?
**తామసం** : కోపం
**తాయి** : తల్లి చెల్లెలు, పిన్ని
**తాయి పెంక** : పెనం (మట్టి) తాయి = చిన్న బాణలి (హిందీ పదం)
**తాయి మాయి జేసుడు** : ఉక్కిరి బిక్కిరవడం(ఎండ మొదలైన వాటితో)
**తాయితు** : తాయెత్తు, రక్షరేకు, తావీజు
**తారీకు** : తేది
**తారీప్** : చరిత్ర?
**తారీఫ్ చేసుడు(అ)** : పొగడ్డం, స్తుతించడం
**తార్ గొట్టుడు** : తంతి ఇవ్వడం
**తాలం గొట్టుడు** : సమర్థించడం, వంతపాడడం
**తాలం చెవులు** : తాళాలు
**తాలి** : పళ్ళెం, చప్పట్లు, మంగళసూత్రం
**తాలిం కాన** : వ్యాయామశాల
**తాలీం** : విద్య
**తాలు పీట/తాల్పిట్టు** : సర్వపిండి
**తాలుపు** : తాలింపు
**తాల్బుడు** : అదేపనిగా వదరడం, నలపడం, నాన్పడం (పని)

తాల్లు తంగెల్లు పట్టుడు : శంకరగిరి మాన్యాలు పట్టడం
తావు : స్థలం, జాగా
తావు చేసుకునుడు : ఇల్లుకట్టుకుని స్థిరంగా వుండడం
తావురం : స్థావరం, స్థలం
తాశిలి మొకం : దరిద్రపు మొగం
తాశిలోడు : దరిద్రుడు, నక్షత్రకుడు
తాశిల్లల్గి నాశనమవుడు : పన్నులు మొదలైన వాటితో నశించిపోవడం
తింటడు తిరుగుతడు : అచ్చోసిన ఆబోతు, పనిచేయక తిరిగేవాడు
తిండి తిప్పలు : అన్నపానాదులు
తిండికి చంపుడు : అన్నం పెట్టక చంపడం
తింపుడు : త్రిప్పడం(ఒళ్ళు మొదలైనవి)
తిక్క : మొండితనం
తిక్క తిరుగుడు : దిమ్మ తిరగడం
తిక్క మనిషి : తిక్క శంకరయ్య
తిక్కలోడు : తిక్క శంకరయ్య
తిట్టుడు : చీవాట్లు పెట్టడం
తిట్లు : ఛీవాట్లు(ఛీ మాటలు)
తిత్తి దీసుడు : ఏటల తోలు తీయడం
తిన బాపండ్లు పిత్త దాసర్లు : సామెత
తిన వద్దది, తిన బద్దది : తినాల్సి వస్తుంది
తిను, తిన : ఇతను, తను
తినుకుడు : ముక్కడం
తినుడు : భోంచేయడం
తినుస్కారం : తిరస్కారం
తినే కంచాన్ని నాలెకు గొట్టుడు : సామెత
తినే సోడా : వంటసోడా (సోడియం బైకార్బనేటు)
తిన్న యిల్లు (రేవు) తల్సుడు : కృతజ్ఞతగా వుండడం
తిన్నావుర బసువన్న అంటే తిన్న పన్నావుర బసువన్న అంటే పన్న : దూడూ బసవన్నలా
తిప్ప తీగె : మర్లు తీగ
తిప్పలు : బాధలు
తిప్పి తిప్పి గొడ్తె : అన్నీ కలిపితే, తిప్పితిప్పి కూడితే?
తిప్పులాడి : బాగా తిరిగే స్త్రీ
తిమ తిమ : వంకాయలాంటి కూరలు నాలుక మీద కల్గించే ఒక రకం దురద
తిమితం లేక : స్థిమితం లేక
తిమ్మి : కోతి
తిమ్మి కూర : ఒక రకం ఆకుకూర
తియ్య గూర : పులుసులేని కూర
తియ్యి : లెద్దూ, లెమ్ము, లే, లెండి (నేను వస్త తియ్యి)
తిరమవుడు : స్థిరంకావడం, సెటిలవడం
తిర్గుడు రోగం : బాగా తిరిగే వాడని అర్థం
తిర్గోలె : చుట్టూతా, చుట్టూరా
తిర్పతి జెండ : తిరుపతి వెళ్ళి వచ్చిన అయ్యగారి చేతిలో వున్న పెద్ద జెండ
తిర్మన్దార్లు : తిరుమణ్ ధారులు, వైష్ణవులు
తిర్ర మర్ర : తారుమారు
తిర్రితిర్రి మాటలు : తిక్క, పిచ్చి మాటలు
తిల్కం : బొట్టు, తుమ్మకాయలతో తయారుచేసిన కాటుకలాంటి బొట్టు
తీకునం తీసుడు : లోపాలు ఎంచడం
తీక్షనం : కోపం
తీగ : వంశావళి, వంశవృక్షం
తీట : గుల
తీట పట్ట లేదు (నాకు) : అవసరం కల్గలేదు
తీట వాపుడు : తాట ఒలవడం
తీడు గోల : గీత కార్మికులు దీనిపై చెవుటులి మొదలైన తమ పనిముట్లు నూరుతారు
తీడుడు(తీరుడు) : బెణికిన శరీరభాగాల్ని చేతులతో గట్టిగా పై నుండి కిందికి రాయడం
తీనాన : మూడణాలు
తీపెండి : రాతి వెండి
తీర : తీరుగా, వలే, మల్లే
తీరం : స్థిరం, పదిలం, భద్రం
తీరంగ : తీరుగా, వలె
తీరన్నం : మూడోసారి అన్నం
తీరి పారి ఉండుడు : తీరుబడిగా వుండడం
తీరు తీరు, తీరొక్క : రకరకాల
తీరుడు : తీరిక దొరకడం, రుద్దడం, తిప్పడం, (మీసాలు)

తీర్థం : తిరునాళ్ళు, జాతర, దేవుని తీర్థం, క్షేత్రం
తీర్థం సాగుడు : జనం బారులు తీరడం
తీర్పాటం : తీరుబాటు, తీరిక
తీవ్రం : కోపం, ఎక్కువ
తీసి పోవుడు · తక్కువ తినడం (మీ కన్నమేం తీసిపోలేదు)
తీసేసుడు : అవమానపరచడం
తీస్ మార్ఖాన్ : పెద్ద పోటుగాడు(ముప్పది పోట్లు పొడిచేవాడు)
తీ్రీ : 3వ తరగతి
తుంటకు తుంట ఉండుడు : లావుగా వుండడం
తుంటలు : పెద్ద దుంగలు
తుంపిల్లు : తుంపుర్లు
తుక పెక ఉడుకుడు · కళపెళ ఉడకడం, కుతకుత ఉడకడం
తుకం బోసుడు : (వడ్లు గంపల్లో పోసి నీళ్ళు చల్లి మొలకెత్తింపచేయడం), మొలకపోయడం
తుక్కు : చెత్త, చూర చూర అయిన బాబతు
తుక్డలు తుక్డలు : ముక్కలు ముక్కలు
తుట్టి : నష్టం, తుట్టు, తరుగుదల
తుట్టెలు గట్టుడు బియ్యం, పిండి మొదలైనవి పురుగు పట్టడం
తుడుం · సైన్యం?
తుత్తురు గాడు : పిరికిపంద, పిచ్చోడు
తునికాకులు : బీడీ ఆకులు (తుమికి ?)
తున్కలు : ముక్కలు (అప్పాల ముక్కలు) (మచ్చు తునకలో తునకవుంది కదా!)
తున్కి పండ్లు : తుమికిపండ్లు
తుపాకి రాముడు : పిట్టలదొర
తుపాకేద్దామంటె నందు లేక పోవుడు : నేల ఈనిందన్నట్లు వుండడం, ఇసుక పోస్తే రాలనంత జనం వుండడం
తుప్ప : మాయం, కనిపించకపోవడం
తుప్ప తుప్ప ఊంచుడు · తుపుక్కుమని వుమ్మడం
తుప్పర, తుప్పూరు : తుంపర, ముసురు
తుప్పలు : పొదలు
తుప్పాల్ : రద్దుకావడం

తురుంకాన్ : మొనగాడు
తుర్క కాశోల్లు : రోళ్ళు, విసుర్రాళ్ళు చేసేవాళు ౖ?
తుర్క బంతులు : ఒక రకం బంతిపూలు
తుర్కం : ఉర్దూ
తుర్కోల్లు : సాయేబులు, తురుష్కులు, టర్కీ నుంచి వచ్చినవాళ్ళు తురకలు
తుర్తి : తృప్తి
తులం : కాసు, 11 అణాల ఎత్తు బంగారం కన్న ఎక్కువ(96 గురిజలు)
తులమో మాసమో : ఎంతో కొంత
తులిసి గద్దె : తులసి కోట
తువ్వాల : తుండు
తుసురు : లవలేశం?
తుస్సు మనుడు : పని విఫలం కావడం
తూటి తీగ చుట్టుకున్నట్లు అవుడు : తిప్ప తీగ మర్లు తీగ తొక్కినట్లు అవడం
తూటు : రంధ్రం
తూటు పైస : చిల్లిగవ్వ (6 తూటుపైసలు ఒక అణా)
తూటు పోకుంట చేసుడు : నష్టం గాకుండా చేయడం
తూతూ మంత్రంగా : ఉత్తుత్తి మంత్రంగా, నామమాత్రంగా
తూపురం, తూపురాని : రంధ్రం (ఇండ్లు కడిగిన నీరు ఈ తూవురంలోంచే బయటకు పోతుంది)
తూము : ఎనిమిది కుంచాలు
తూర్పుకు తిరిగి దండం బెట్టుడు : పని అయిపోయినట్లు హాయిగా ఉండడం
తూలుడు : శివమెత్తడం
తెంపి ముడేత్తె చాల్తదా : పునర్వివాహాల గురించి నకారాత్మక భావన
తెంపుడు : తెంచడం, తుంచడం
తెకాలు వడుడు : చిక్కిపోవడం
తెగనియ్యడు బల్వనియ్యడు : తాడోపేడో తేల్చు కోక పోవడం

తెగలు : నగలు
తెగాయించి : తెగించి
తెగారం : తెగింపు, తెగువ
తెగిద్పుడు : తెగించడం
తెగిన బొక్కెన(నూతిలదాక) : భయాదులు వదిలిన మనిషి
తెగుడు : తీరడం(అప్పు)
తెగుడు (ఏదో ఒకటి) : నిర్ణయం కావడం
తెచ్చి పెట్టుకున్నట్టు : కృత్రిమంగా
తెట్టన తెల్లారుడు : భళ్ళున తెల్లవారడం
తెట్టె : పెర (తేనె)
తెనుగు దెంకరోల్లు : ముదిరాజ్ మొదలైన కులస్థులు
తెప్ప : మేఘం
తెప్ప : కళ్ళ, తెమడ
తెర వెట్టు(తలుపులు) : తెరువు(తల్పులు), తెరచిపెట్టు
తెరిపి : వానవెలవడం
తెరువు : జోలి, మార్గం (తమిళంలో 'తెరు')
తెర్లు అవుడు : పాడవడం, నష్ట పోవడం
తెర్పుకం : తెరవడం
తెలంగాణ : తెలుంగు అణెం, తెలుగు స్థానం
తెలంగీ : తెలుగు
తెలంగ్ ఖెడంగ్ : తెలుగు అందమైనది అని చెప్పడం
తెలగాలు : మున్నూరు కాపులు
తెలగోలు, తెల్లగోలు : తేల్చుకోవడం, స్పష్టం చేయడం
తెలదు : తెలియదు
తెలివవుడు : మెలకువ రావడం
తెలివి కచ్చుడు : చైతన్యవంతులు కావడం
తెలివి గల్లోడు : వివేకవంతుడు
తెలివి తప్పుడు : స్పృహ తప్పడం
తెలివి మంతుడు : వివేకవంతుడు
తెలుగోల్లు : హిందువులు
తెలువన్తనం : అజ్ఞానం
తెల్క పిండి : నూనె పోగా మిగిలిన పిప్పి
తెల్గం : తెలుగు భాష
తెల్పిచ్చు కునుడు : కనిపెట్టడం, కనుక్కోవడం
తెల్ల కల్లు : ఈత కల్లు, తాటి కల్లు
తెల్ల గడ్డ : తెల్లొల్లి
తెల్ల జొన్నలు : ఒక రకం జొన్నలు
తెల్ల తెల్లందాక : తెల్లవార్లూ
తెల్ల బట్టలోల్లు : సభ్యత, చదువు ఉన్నోళ్ళు
తెల్ల మొకం ఏసుదు : తెల్లబోవడం
తెల్ల వారిజం : ఒక రకం చెట్టు
తెల్లందాక : తెల్లవార్లూ/రాత్రంతా
తెల్లందాక పొద్దుందాక : రేయింబవళ్ళూ
తెల్లగుండుడు : కాస్త కలిగివుండడం(ధనం, విద్య మొదలైనవి)
తెల్లారు జాము : వేగుజాము(వేకువపూట)
తెల్లారే సుక్క : వేగుచుక్క(శుక్రుడు)
తెల్వక : తెలియక
తెల్వది మొత్తుకోదు : అసలే తెలీదు
తెల్సిన తనం : జ్ఞానం, అవగాహన
తే : తీసుకురా, అయితే, ఒత్తుగా
తేంటుగ : తేటగా, స్పష్టంగా, ఒత్తుగా
తేజాబు : సల్ఫ్యూరికామ్లం?
తేజి పాజి గావట్టె పాజి తేజి గావట్టె : బండ్లు ఓడలవచ్చు ఓడలు, బండ్లవచ్చు
తేజ్ గ(వ) : చురుగ్గా, ప్రకాశవంతంగా, హుషారుగా, తెలివిగా
తేమిడి : మేళం
తేలి : గాండ్ల
తైతక్కలు (ఆడుడు) : యథేచ్ఛగా వ్యవహరించడం, ఎంజాయి చేయడం
తైదలు : రాగులు, తమిదలు, తవిదలు
తైలి : సంచి
తైసీలు గట్టుడు : పన్నులు చెల్లించడం
తొంట : ఎడమ
తొంటి బొక్క : తొడల సంబంధితాస్థి
తొండం : మోటబొక్కెనకు తొడిగినది
తొండల్ జొర గొట్టుడు : పోలీసుల చిత్రవధలో ఒక రకం
తొండి : (ఆటలో)అబద్ధం, వంక, మిష, రంధ్రాన్వేషణ

తొందర పడితె బొందల పడుడు : ఆతురగానికి బుద్ధిమట్టు

తొందురు తొందురు పోవుడు (మాట) : తడబడడం, తొందర తొందరగా మాట్లాడితే వచ్చే తడబాటు

తొంపు : సాకు, టొంపు, నింద, మిష, నెపం

తొంబుడం తొంబుడం : చాలా చిక్కగా వుండడం, ఉదాహరణకు దప్పుడం లాంటిది, దప్పళం లాంటిది

తొక్కు : పచ్చడి

తొక్కు వక్కల్ పెట్టుడు : పచ్చళ్ళూ గట్రా తయారు చేసుకోవడం

తొక్కుడు తిండి : బయటి తిండ్లు

తొక్కుడు దల్గుడు : దయ్యం పట్టడం

తొక్కుడు బండ : గుమ్మంలో వేసిన బండ

తొక్కుడు బిల్ల : ఆడపిల్లల ఆట

తొక్కుడుకు పెట్టుడు : దయ్యానికి పెట్టడం

తొక్కులాట : తండ్లాట, వెంపర్లాట, దేవులాట, పెనుగులాట

తొగరు పప్పు · కందిపప్పు(తమిళ 'తువరై' లోంచి వచ్చింది)

తొగి : పచ్చడి

తొట్లె : ఉయ్యాల, పురుడు (తమిళ 'తొట్టిల్' లోంచి వచ్చింది)

తొడ పాశం : పిల్లల తొడల్ని దొరికించుకుని పై చర్మాన్ని మెలితిప్పడం

తొడ సోపతి : స్త్రీల పొందు

తొడిమె : కాడ

తొడుగుడు : ధరించడం

తొత్తురు పోవుడు · మాట తత్తరపడడం, తొట్రుపడడం, తత్తరబాటు

తొయ్య లేదు : తోచలేదు

తొర్ర : మొర్రి

తొల్కుడు : తొణకడం

తొల్త పలం : సీజనులో మొదటగా తినే ఫలం

తొల్సూరు కాన్పు : మొదటికాన్పు, తొలిచూలు

తొవ్వ : తోవ, దోవ

తొవ్వ దీసుడు : మార్గదర్శకత్వం

తొవ్వ దొర్కుడు : తీరికచేసుకుని ఇంటికి రావడం

తొవ్వకు రాలేదు : (వాడింకా) బాగుపడలేదు

తొవ్వుడు : తవ్వడం

తో యుక్తంగ : (పిల్లల) తో సహా

తోక తెల్వది తొండెం తెల్వది : తలాతోకా తెలీక పోవడం

తోక పురుగులు : నిలువనీళ్ళలో కొన్నాళ్ళకు పెరిగేవి

తోక మట్ట : గాడిదగుడ్డు, సింగినాదం జీలకర్ర (పశువుల తోక మొదటిభాగం)

తోక లేదు తొండెం లేదు : మొదల్లేదు మోక్షంలేదు

తోకెంబడి నారాయనా అన్నట్లు : తల్లి వెంట పిల్లలా, ఆవు వెంట లేగలా Enclousure లాగా, అనుయాయిలా, అనుచరుడిలా

తోట : చెరుకుతోట, మిరపతోట మొదలైనవి, తోపు

తోట సంబురం : మగపెళ్ళివారికి చల్లనంబలు పంపే ఆచారం

తోటలు పట్టుడు : తోటలను గుత్తకు తీసుకోవడం

తోటి, తోని : తో

తోటోడు తొడగోస్కుంటె మనం మెడ గోసు కొనుడు : పులిని జూసి నక్క వాత పెట్టుకున్నట్లు

తోటోల్లు : సహచరులు, సమవయస్కులు

తోడ (క్రైకిలి) : ఏ రోజుకు ఆ రోజు యిచ్చే కూలి

తోడ పుట్టినోడు : తోబుట్టువు

తోడు : ఒట్టు(నీ)

తోడు దొంగలు : కలిసి దొంగిలించే వాళ్ళు

తోడు పోవుడు : వధూవరులతో పాటు వెళ్ళే ఆడపడుచులు మొదలగు వాళ్ళు

తోడుడు : త్రవ్వడం

తోడెం : కొంత (తోడెంబు తోడనె సరిపుచ్చుకునెద – మిత్ర భేదంలోని ఓ వాక్యం)

తోడెంగ : ఒక రకం గడ్డి, కలుపు మొక్క

తోద్మ : బెరడు, తోలు, చర్మం

తోడ్కల్ దీసుడు : తాట ఒలవడం, తోలు దీయడం
తోపు : తూటా, గుండు
తోపు తోపు అవుడు : మాసిపోవడం, అలసి పోవడం, తడిసి పోవడం
తోపు పోకలు : చికిని పోకలు, చాయవక్కలు, ఎర్రని పోకలు
తోపు రైకె : ఎర్ర రవిక
తోముడు : కొట్టడం (లోపలేసి)
తోలు (అరటి) : తొక్క(అరటి), త్వక్కు -x తొక్క
తోలు గుడ్డు పెట్టుడు : విఫలుడవడం
తోలు దీసుడు : తాట ఒలవడం
తోలు మందమవుడు : పోతరించడం
తోలుక పోవుడు : తీసుకుని పోవడం
తోలుడు : నడపడం(బండి మొదలైనవి)
తోషన్ : సువ్వ
తోసంత : కాసింత
తోసు పోకుంట : పొల్లు పోకుండా
తోసుడు : తోచడం, తట్టడం
తోసులు : ఛిట్ పాడింతర్వాత మిగిలిన చిన్న ఛిట్లు
తౌటం బెట్టుడు : తవ్వడం
త్రిజోరి : అల్మైరా

## ద

దంక, దనుక, దన్క : వరకు, దాకా, బాగా(వాన దన్క దంచుతున్నది)
దంగుడు : లొంగడం, భూమిలోతుగా తెగడం, నూరినప్పుడు మెత్తగా కావడం
దంచుడు(వర్షం) : బాగా కురియడం
దండ చేతులు : మోచేతికీ, భుజానికీ మధ్య భాగాలు
దండం : దణ్ణం, నమస్కారం
దండకం సదువుడు : చెప్పిందే చెప్పడం
దండి : గొప్ప
దండిగ : చాలా
దండుగు : జరిమానా, వ్యర్థం
దండె గొట్టుడు : తప్పుడు తూకం వేయడం
దండెం : బట్టలు ఆరవేసే కర్ర, త్రాడు
దండోడు : చాలా గొప్పోడు
దంతె(న) : చెత్తకుప్పను చదునుపరిచే సాధనం, పంట రెండు వరుసల మధ్య దున్నే సాధనం
దంద : పని, ఉద్యోగం, వ్యాపారం, వ్యాసంగం
దందెడ : మోటతాడు?
దంసి పోవుడు : చనిపోవడం
దకల్ చేసుకునుడు : జోక్యం చేసుకోవడం
దక్కలోల్లు : మాదిగల యాచక జాతి
దగ, దగడు : వేడి, ఎండతాపం
దగుల్బాజి మనిషి : మోసగాడు
దగ్గట్టుగ (వుంది) : తగ్గట్టుగ, సరిపోయినట్టు(వుంది)
దగ్గరి కచ్చుడు : బాగా చిక్కిపోవడం
దగ్గరికి దీసుడు : ఆశ్రయమివ్వడం
దగ్గర్ దగ్గర : సుమారు, రమారమి
దగ్గు దమ్ము రోగం : ఉబ్బసం, ఆస్మా
దగ్గెర : దగ్గర
దగ్గెర దగ్గెర : సుమారు, రమారమి
దగ్గెరి దోస్తు : సన్నిహిత మిత్రుడు, close friend
దగ్గెరికి జేసుడు : కూర ఫ్రైచేయడం
దగ్గెరోల్లు : సన్నిహితులు
దచ్చన్న దేశాలు పట్టుక తిర్గుడు : చప్పన్న దేశాలు లేదా దక్షిణ దేశాల మీద పోవడం?
దటాయించుడు : హదల గొట్టడం
దట్టి కట్టుడు : పీర్లకు దట్టి (బట్ట) కట్టడం
దడ దడ మనుడు : గుండె వేగంగా కొట్టుకోవడం
దడి : తడుకలు మొదలగు వాటితో అవరణ ఏర్పరచడం
దడీలు మనుడు : గుభిల్లుమనుడు
దదుగ్గు మనుడు : గుభేలుమనడం
దదువాయి : దళవాయి, దళారి, కమీషన్, ఏజంటు, ధాన్యం తూకం వేయించువాడు
దద్లమారి : మగకోతి
దద్వత్ : ధరావత్తు, Deposit
దద్సు కొనుడు : జడుసుకోవడం
దత్తత : దత్తు
దద్దద్దరిల్లుడు · దద్దరిల్లుడం, పెద్దగా ఏడ్వడం
దద్దన్న, దద్దమ్మ : వాజమ్మ
దద్దు : చిన్నమ్మవారు, మీజిల్స్, దద్దుర్లు
దద్దోజనం, దధ్యోజనం : పెరుగన్నం, దధియోజనం, దధిభోజనం

దబ్రం పుచ్చుకునుడు · భయం కావడం
దనం : ధనం
దనాదన్ గుద్దుడు : బాగా గుద్దడం
దనాదన్ వచ్చుడు . గబగబా రావడం
దన్ మని : అకస్మాత్తుగా
దన్న దన్న వచ్చుడు : గబగబా రావడం
దన్యాలు : కొత్తిమీర్లు, ధనియాలు
దఫేదార్ : హెడ్ ప్యూన్
దఫ్తరం (ప), దస్తరం : ఆఫీస్ , ఫైలు, దస్త్రం
దప్పుడం : దప్పళం, పులుసు (చిక్కని),
దప్పులు గొట్టాలె : భయంతో వణికిపోవాలి
దబ్బ దబ్బ : గబగబా, ఎడాపెడా కొట్టడం
దబ్బన : ఒకవేళ, వెంటనే
దబ్బున : వెంటనే
దబ్బునం, దబ్బుడం : దబ్బనం
దమాక్ (అ) : మెదడు (దిమాగ్ నుండి వచ్చింది)
దమాక్ సంటర్ల లేదు : మెదడు ఆరోగ్య కరంగా లేదు
దమ్కీ యిచ్చుడు : భయపెట్టడం
దమ్ము (ప) . ఊపిరి, శ్వాస, ధైర్యం
దమ్ము ఎగవోసుకుంట : వగరుస్తూ, రోజుతూ, రొప్పుతూ
దమ్ము కచ్చుడు : చాలు చాలు కావడం
దమ్ము దీసుడు : నిట్టూర్చడం
దమ్ములు : గుండెలు
దయిత, దైత : రాక్షసి
దయ్యం : దెయ్యం
దర : ధర
దర జేసుడు · కొనడం
దర మంచిగ పల్కుడు : మంచి రేటు రావడం
దర వడుదు : గిట్టుబాటవుడు, మద్దతు ధర రావడం
దరి · బావి అంచు, ఏటిగట్టు, జలాశయాల అడుగు భాగం
దరి లేదు దాపు లేదు : దిక్కూ మొక్కూ లేదు
దరిద్రమో శనేశిరమో : దరిద్రమో ఏమిటో
దరియ్యది : ధైర్యం రాదు(నాకు)
దర్యాస్తు(ప) : దరఖాస్తు, అర్జీ, అప్లికేషన్
దర్గ(ప) : ముస్లిమ్‌ల పుణ్యస్థలం, సమాధి
దర్బార్ : సభ
దర్మ కాంట : ఉచితంగా ధాన్యాన్ని తూకం వేసే పెద్ద త్రాసు
దర్మ కాలం : సత్య కాలం
దర్మ బాయి : ఊరబావి
దర్మ రాజు : ధర్మరాజు లాంటి ధర్మాత్ముడు అని
దర్మ శాల : ఉచిత వసతి గృహం, సత్రం
దర్మం చాట : దాన ధర్మాలు చేయడానికి చేట నిండా ధాన్యం ప్రక్కకు పోయడం
దర్మంగ : సత్యంగా
దర్వాజలు(ప) : గుమ్మం, తలుపులు
దలం : అన్నల దండు, దళం
దలాల్ గాడు : దళారి
దవ(కద్పుల) : దావానలం?, చలివల్ల కల్గిన వణుకు
దవాకాన, దావకాన : ఆసుపత్రి
దవాయించుడు, దమాయించుడు : దబాయించడం(పశువులను దవాయించడం, అదిలించడం)
దవ్వ దవ్వ : గబగబా/దబదబా
దసర్ల పట్టు : ఒకపట్టు, దసిలీ
దస్కం : పది
దస్కత్, దస్తకత్ : సంతకం
దస్కు మనుడు : గతుక్కుమనడం!
దస్త, దస్తా(ప) : 48 అర రావులు
దస్తి, దస్తీ (ప) : జేబు రుమాలు
దస్తూరి : చేతి రాత
దస్ర గొట్టుడు : కత్తివేటుతో ఏట లేదా సొరకాయల్ని తెగనరకడం
దా : రా
దాంక, దాక : దనుక, దాకా, వరకు
దాంట్ల : దానిలో
దాంగ్డకు దాంగ్డ . భారీ కాయంతో
దాకల్(అ) · దాఖలా
దాటి పోవుడు : చని పోవడం
దాటిచ్చుడు : చాటించి చెప్పడం, ఆడిపిల్లకు

పెండ్లి చేసి పంపడం, దండోరా వేయడం

**దాటుడు పుండ్లు అవుడు** : రెండు కాళ్ళమీంచి దాటి వెళితే పుండ్లు అవుతాయని చెప్పడం, పొరపాటున కాళ్ళు తగిలి పడితే గాయాలవుతాయి మరి!

**దాట్లు దాట్లు ఉండుడు** : ఇంటి గోడలకు వెల్ల వేసినప్పుడు ఒక చోట పలుచగా, మరోచోట చిక్కగా వడి మరకలు మరకలుగా ఏర్పడడం(కప్పదాట్లలాగా దాటుతూ వెళ్ళినట్లు వెల్ల వేయడం)

**దాడి** : గడ్డం

**దాడి తెచ్చుడు(ఇల్లు మొదలైన వాటికి)** : ఇల్లు మొదలైనవి అమ్మవలసి రావడం

**దాతి** : వడ్రంగులు పనిచేసే స్థలం

**దాతు కల్పుడు** : బంగారంలో రాగి కలపడం

**దాతు చూసుడు** : నాడి చూడ్డం

**దాతు లేదు పిర్యాదు లేదు** : ఆరోపణ లేకపోవడం., అప్పీల్ లేదు

**దాతు సల్ల వడుడు** : ఒళ్ళు చల్లపడడం

**దాద, దాదా** : రౌడి, గూండా, అన్నయ్య, తండ్రి

**దానం** : దహనాదులు

**దానా** : పశువుల తిండి, ధాన్యం

**దాపట** : ఎడమ వైపు

**దాపు** : దగ్గర

**దాపుగ** : చక్కగా, మంచిగా

**దాపురిచ్చుడు** : బలవంతంగా ముడిపడడం

**దాప్కం** : దాపరికం

**దాబ** : మట్టితో లేదా సిమెంటుతో వేసిన యింటి పై కప్పు, Slab పంజాబీ దాబా

**దామ** · దప్పి, తేమ? దాహం, పూల కాడ

**దామర, దామెర** : తామర పువ్వు

**దామార నానుడు** : భూమి మొదలైనవి దాహం ఆరేలా నానడం

**దాయి తమ్ముడు** : మంత్రగాడు

**దాయి, దాది (ప)** : దాది, దాసి, పిల్లలను లాలనగా రమ్మని పిలవడం, దాలి, కుండ, డబ్బులకు పాలిచ్చే తల్లి

**దార వట్టుడు** : (జనం) బారులు తీరి రావడం, తండోపతండాలుగా రావడం

**దార వోసుడు** : కన్యాదానం చేసి కాళ్ళు కడిగి ఆడపిల్లకు పెళ్ళి చేయడం

**దారి కచ్చుడు** : బాగు పడడం

**దారి కర్సు(లు)** : ప్రయాణఖర్చు(లు)

**దారు** : సారాయి

**దారు వట్టుడు** : సాన పట్టడం

**దార్నం** : వేడి

**దాలం చేసుడు** : ఇంటి పెండెపై మట్టి కప్పి పెంక పరిచేందుకు సిద్ధం చేయడం

**దాలి** : పిడకలతో పాలు కాచే పొయ్యి

**దాల్** : పప్పు

**దాల్ దడి దశన్న పాడి** : ఆడపిల్లలు ఆడుతూ అనే మాట

**దావ జేసుడు(అ)** : కేసు పెట్టడం

**దావంతం** : బాధ

**దావత్ (అ)** : విందు

**దాశన** : కాల్చిన పొగాకుతో తయారైన పళ్ళ పొడి

**దాశెన్న పువ్వు** : మందారపుష్పం, దాసాని పూవు

**దించుడు** : ఉన్నది ఉన్నట్లుగా రాయడం, దయ్యానికి దిగదుడుపు, ఫోటోలు తీయడం, బొమ్మలు గీయడం

**దిక్కు** : వైపు, ఆధారము

**దిక్కు దీము** : దిక్కూ ధీమా

**దిక్కు మల్లె** : దిక్కు మాలిన

**దిక్కు సక్కి లేనోడు** : దిక్కూ మొక్కూ లేని వాడు, దిక్కూ దివాణం లేని వాడు

**దిగ** : తెగ, విపరీతం(దిగ పూసింది, నగలు దిగేసుకొంది)

**దిగ దాగుడు** : గర్భస్రావానికి ఏదో మందు తాగడం

**దిగ పార చెమటలు** : ఒళ్ళంతా చెమటలు

**దిగ వడుడు** : కూరుకుపోవడం(బురదతో)

**దిగుడు** : పల్లం

**దిగ్వాట్ల పొలం** : పల్లంలో వున్న పొలం

**దిట్టం** · ధృఢం

**దిట్టి పూసలు** : పిల్లల చేతులకు దృష్టి నివారణకై

కట్టే నల్లపూసల దండలు
దిట్టి, దిష్టి : దృష్టి
దిడ్డి దర్వాజ/తలుపులు : దిడ్డి దారి, వీధి తలుపు
దిద్దు కునుడు, దిద్దు లాడుడు : ముస్తాబు కావడం, తీర్చిదిద్దుకోవడం
దిన వారాలు : అంత్యక్రియలు
దినం తప్పిచ్చి దినం : రెండ్రోజులకోమారు, ఆల్టర్ నేట్ డే
దినాం : ప్రతి దినమూ
దినాలు అవుడు : ద్వాదశ కర్మ కావడం
దినాలు గాను (నీ) : ఒక తిట్టు
దినాలు దగ్గర వడుడు : రోజులు దగ్గరపడడం. కాటికి కాళ్ళు చాచడం
దిన్సులు : వస్తువులు, సరుకులు, ధాన్యాదులు?
దిబ్బెడ : ముక్కు దిబ్బడ
దిమ్మ దిరుగుడు : రోగం కుదరడం
దిమ్మ, దిమ్మె : చెవుల కమ్మలలో అడుగు భాగం
దిమ్మనుడు : తల దిమ్మెక్కడం
దిమ్మలు : తమ్మెలు(చెవికి సంబంధించిన)
దిమ్మిస : నేలను చదును చేసే సాధనం
దిల్దార్ (మనిషి)(ప) : మనస్సున్న మనిషి
దిల్లగి : తమాషా, వేళాకోళం (దిల్ లగీ?)
దిల్లి : ఢిల్లీ(దేహళి)
దివాన గాడు(ప) : పిచ్చోడు
దివాల్ దీసుడు : చిక్కిపోవడం. వ్యాపారంలో నష్టపోవడం, దివాళా తీయడం
దివిలె, దీలె : దీపావళి
దివ్సాలు, దెవ్సాలు : దిన వారాలు, రోజులు
దీ గూడు : దీపం గూడు
దీంట్ల : దీనిలో
దీక్ష వట్టుడు : వ్రతం పట్టడం
దీటి : దివిటి, తీవట్టి(తమిళం) తీ=నిప్పు, కాగడా
దీపం పెద్దది జేసుడు : దీపం ఆర్పడం, కొండెక్కడం
దీపం ముడ్డి కింద చీకటి : గురివింద తన నలుపెరగదు
దీపాంత : ప్రమిద, దీపపు ప్రమిద, తూనీగ?
దీము : ధీమా, దిక్కు
దీర గుండుడు : ధైర్యంగా ఉండడం
దీర్గం దీసుడు : సాగదీసి చెప్పడం
దీలె వడుడు : ఢీలా పడడం
దీవెనార్తి : దీవెనలు
దుంకుడు : దూకడం, మిడిసిపడడం
దుందు : అల్లరి
దుకానం(ప) : కొట్టు
దుక్కం : దుఃఖం
దుక్కిల దున్న పోతు లెక్క బల్సుడు : బాగా బలవడం
దుదుకు : పెడసరం
దుడ్డె : దూడ, గేదెకు పుట్టినట్టిది
దుడ్డె కొక్కు : ?
దుత్త : కుండ, క్యాచ్ పట్టు కోవడం
దునియ చూసిన : చాలా చూశాను
దునియ చెప్పుడు : ఎన్నయినా చెప్పడం
దునియ(అ) : లోకం
దునుకుడు : దూకడం (దుముకుట లోంచి వచ్చిందిది)
దున్న పోతు మీద వాన వడ్డట్టు : తామరాకు మీద నీటిబొట్టు
దున్నుకం : దున్నడం
దుబాయి కారటు : ఏరోగ్రామ్
దుబార : ఎక్కువ ఖర్చు, దుబారా
దుబ్బ : దుమ్ము, మెట్టప్రాంతం, దిబ్బ, దువ్వ
దుబ్బ కొట్లాడుడు : దరిద్రం కొట్టాడ్డం
దుబ్బురు దుబ్బురు వెంట్రుకలు : చింపిరితల, జిబ్బిరి జుత్తు
దుబ్బులోడు : ?
దుమ్ముడి(దుముడి), దుసుముడి : దూముడి
దురస్తు, దురుస్తు (ప) : మర్మత్తు, బాగు పర్చడం
దుర్దెట్ట ముండ కొడుకు : దురదృష్టపు దరిద్రపు వెధవ
దుర్దెశ : దురదృష్టం
దుర్భిని : భూతద్దం
దుల్దుమ్మ చెట్టు : దురదగొండి(ఈ చెట్టు ఆకులు దురద కల్గిస్తాయి), దూలగొండి

దుల్పరిచ్చుకునుడు :
దులుపుకోవడం,విదిలించుకోవడం
దుల్లు దుల్లు అవుడు (మన్ను) : వదులు వదులు కావడం
దువ్వ : పప్పు గుత్తి
దువ్వ : చీట్లపేకలో 2 అంకె ఉన్న ముక్క
దువ్వం : 2వ తరగతి
దుశ్మన్(ప) : శత్రువు
దూ గోడ : చిత్రిక, కర్రను నునుపు చేయడం
దూం దాం : ఆడంబరం,వైభవం
దూం(దూం)చేసుడు : అల్లరి చేయడం
దూగ : రెండు
దూప : దప్పి
దూవకు దీనుకునుడు : కల్లు తాగడం, ద్రవపదార్థాలు అల్పాహారంగా తీసికోవడం
దూరపోల్లు, తూరబ్బందువులు : దూర బంధువులు
దూల శీల : నొగలను కల్పుతూ కానిని (కాడిని) తాటితో బంధించేది
దూసు కచ్చుడు(పైసలు) : సేకరించడం
దూసుడు : దువ్వడం, చెట్ల ఆకులను ఒక పద్ధతిలో దువ్వినట్లు తెంపడం
దెంక పోవుడు : చెప్పా పెట్టకుండా పారిపోవడం
దెంగెయ్ : ఎళ్ళిపో
దెప్పుడు : వెక్కిరించడం
దెబ్బ దినుడు : నష్టపోవడం, వృద్ధిలోకి రాకపోవడం
దెబ్బ మీద దెబ్బ వడుడు : గోరుచుట్ట మీద రోకటి పోటు
దెబ్బకు : వెంటనే, హఠాత్తుగా
దెబ్బకు దయ్యం వదులుడు : దెబ్బకు దేవేంద్ర లోకం కనబడడం
దెబ్బల సుడి : దెబ్బలు గాయాలు తినే ప్రాప్తం
దెబ్బలు : గాయాలు
దెయిలి, దేలీ : ఢిల్లీ(దేహళి)
దెశమంతుడు : అదృష్టవంతుడు(దెశ –దిశ– మంచి దశలోంచి వచ్చింది)
దెహే : ఒక తిట్టు
దేంట్ల : దేనిలో
దేకుడు : (గౌరవంగా) చూడడం, ఆదరించడం
దేడ్ గంట : ఒకటిన్నర గంట
దేడ్ దిమాక్ గాడు : మెదడు సరిగా లేని వాడు
దేవాన్న దేవతలు : దేవాదిదేవతలు
దేవు లాడుడు : వెతకడం, తాపత్రయ పడడం
దేవుడచ్చుడు : దేవుడు పూనడం
దేవుడా అనుకుంట : అనివార్యంగా
దేవుడు : మూకుట్లోంచి అప్పాలు కాలాక బయటకు తీయడం, కడుపులో దేవడం
దేవుడు లేని జాతర : ముఖ్యుడు లేని సంబరం, నాథుడు లేని రాజ్యం (నానా రకాలు)
దేవునర్ర : పూజా మందిరం
దేవుని కొంటె తనం : దేవుని పరీక్ష, దేవుడు చేసిన చెడు, దైవలీల
దేవున్గుడి : దేవాలయం
దేశం గొడ్డు పోలే(దు) : బతకడానికి దేశంలో చాలా స్థలాలున్నాయనడం
దేశం బోవుడు : మరో రాష్ట్రానికి వెళ్ళడం
దేశాల మీద పోవుడు : దేశాంతరం వెళ్ళడం
దేస్ముల్ : దేశికులు, దేశికాచార్యులు
దై వడ : దధివడ, దహివడ, అమవడ, పెరుగువడ
దైర్నం : ధైర్యం
దొంగ తనం : చోరీ
దొంగ దొంగ తనంగ : రహస్యంగా, చాటుగా
దొంగ రాత్రి : దొంగరేయి
దొంగ సీకటి ఒక్కటయినట్లు : జాతీయం (పులిమీద పుట్రలా)
దొంగకు తాళాలు యిచ్చినట్లు : ఒక జాతీయం
దొంగలు దోసినట్లుండుడు (ఇల్లు) : మొత్తం కొల్లగొట్టబడడం
దొంగలు పొడువ (నిన్ను) : ఒక తిట్టు
దొంతులర్ర : స్టోర్ రూమ్
దొంతులు : (కుండల) దొంతరలు
దొంతెలు : మెట్లు
దొందు : రెండు
దొక్కల : డొక్కలో, కడుపులో
దొడ్డి : పశువుల పాక

దొడ్డికి పెట్టుడు : విరేచనాలు కావడం
దొడ్డు : స్థూలారం, దళసరి, లావు, మందం
దొడ్డు నీల్లు : కరినజలం
దొడ్డు బట్ట : ముడి, ముతకబట్ట
దొడ్డు బట్ట దొల్లెదంబలి : అంగడి బియ్యం, తంగిడి కట్టెలు
దొడ్డు మాట : మోటుమాట
దొడ్డు ముచ్చట : స్థూలార్థం
దొడ్డుప్పు : సన్నటి ఉప్పుకానిది
దొన్నె : రెండు కొండల మధ్య నీరు నిలవ ఉండే ప్రాంతం
దొప్ప చెవులు, దోని కడుపు : ఒక సామెత
దొబ్బ : మాంసఖండం? ఊపిరితిత్తులు
దొబ్బుడు : ఆటలో గెల్చుకోవడం, నెట్టడం, తోయడం
దొబ్బులు : చీవాట్లు
దొమ్మరి గడ్డలు : పిల్లి మొగ్గలు
దొమ్మరోల్లు : దిమ్మరులు, (దేశద్రిమ్మరులు), వేశ్యావృత్తి జీవనంగా కలవారు
దొయ్య : కయ్య, మడిచెక్క, పొలంలో చిన్నమడి
దొర : దొరబాబు, బాబు, బాబుగారు
దొర వారు : దొరగారు, బాబుగారు
దొరసాని, దొర్సాని : దొరగారి భార్య, దొరస్వామిని
దొరసి పోవుడు : గోడలు ఉప్పు ఊరి పెచ్చులు ఊడిపోవడం, అమరడం, కుదరడం
దొర్క వట్టుడు : దొరకబుచ్చుకోవడం
దొర్కకుంట : దొరక్కుండా
దొర్కినప్పుడే బర్కుడు : ఒక సామెత
దొల్ల : దొప్ప
దొల్లుడు : దొరలడం
దొవ్వాన : రెండణాలు
దో పసల్ : ఏడాదికి రెండు పంటలు, ద్వైవార్షికం?
దోక : మోసం
దోక బాజి మనిషి : మోసగాడు
దోదు దోదు : పాదు పాదు
దోద్తు : ఒక తిట్టు
దోతి : ధోవతి
దోతుల జోడ · పంచెల జత
దోని : ద్రోణి, దోని, కాలవ
దోనె : చెలమ?, రెండు కొండల మధ్య నీరు నిలవ ఉండే ప్రాంతం
దోప్కం : దోపిడి
దోబి : చాకలి
దోరది : తక్కువ ఎరుపు కలది
దోరెము : జంటహారం
దోరోల్లు : చర్మకారులు
దోర్నాలు : తోరణాలు
దోర్ని : ధోరణి, పోకడ, వాలకం, మూడ్ , భావస్థితి
దోసకారి(మనిషి) : దోషి, పాపి
దోస్తాన్ , దోస్తి : స్నేహం
దోస్తు(ప) : స్నేహితుడు, నేస్తం
దౌడలు దగ్గెర వడ : ఒక తిట్టు
దౌతి : సిరాబుడ్డి
దౌర(అ) : పర్యటన, క్యాంపు

## న

న గరీకా న గాటీకా : రెంటికీ (ఇంటికీ, గుట్టకీ) చెడిన గాడిద
న(ల) క్కి దువ్వ ఆట : చీట్ల పేకలో ఒక రకం
నంక : తర్వాత (వచ్చినంక)
నంజు : దగ్గు, దమ్ము, ఆస్త్మా మొదలైన వాటి వల్ల ఊపిరితిత్తుల్లో పేరుకు పోయిన శ్లేష్మాదులు
నందం : ఆనంద్ , ఆనందం అనే పేరు గల వాళ్ళని యిలా పిలుస్తారు
నంబర్ అందాదోల్లు : సర్కారు చెట్లుకు నంబర్లు వేసే వాళ్ళు
నంబర్ ఏక్ (బియ్యం) : శ్రేష్టమైన మొదటి రకం (బియ్యం)
నంబర్ మీద తీసుకునుడు : ఎడాపెడా చెడామడా తిట్టడం, విమర్శించడం
నక మొకలు లేదు : సౌష్టవం లేనిదని చెప్పడం (నఖాలు మొఖాలు లేనిది)
నకలు : దుష్టికేటు
నకలు గొట్టుడు : కాపీ కొట్టడం, Mal

practice చేయడం
నకాశి : నగిషీచేసే కులం, సోమక్షత్రియులు, నక్షాలు వేసే కులం
నకిరీలు : జరీ గలది
నకురాలు(ప) : లంగతనం, మోసాలు, జోకులు, నటనలు మొదలైనవి
నక్కి : మోటు జరీ
నక్కిల్లు పడడం : దగ్గుత్తిక కల్గడం
నక్కిల్లు మింగుడు : గుక్కిళ్ళు మింగడం
నక్ష(అ) : డిజైన్ , నగిషీ
నగతు : నగదు
నగలు : గొర్రెల్లాంటి జీవాలు
నగలు గిగలు : నగా నట్రా
నగలు దిగేసుడు · నగలు బాగా ధరించడం
నగు : నవ్వు
నగు వాట్ల బతుకు : నగుబాటు బ్రతుకు
నగుహోతు : పటికబెల్లం, కలకండ
నచ్చెత్రకుడు : నక్షత్రకుడు
నజర్ (అ) : దృష్టి
నజ్రాన : బహుమతి
నట్టలు : నులిపురుగులు, ఏలికపాములు ?
నట్టు : లోపం, నసుగు (పనిలో నసుగు లేదు)
నడి కారు మనుషులు : మధ్య వయస్కులు
నడి గండిల బొండిగ విస్కుడు : నట్టడవిలో పరీక్షించడం, అరణ్యప్రాంతంలో, కష్టకాలంలో పరీక్షించడం
నడి గడ్డ : నడిబొడ్డు, Heart of the city, town
నడి జాము, నడి జామురాత్రి, నడి రాత్రి : అర్ధరాత్రి
నడి తర్ర మనుషులు : మధ్య (తరహా) తరగతి జనం
నడి తొవ్వ : మార్గమధ్యం
నడి బజార్ల : నడివీధిలో
నడిపోదు : పెద్దకొడుకు తర్వాతివాడు
నడిమింట్ల/నడీయింట్ల : నట్టింటిలో
నడీ యిల్లు : నట్టిల్లు
నడీడు మనిషి : మధ్య వయస్కుడు
నడుం కల్కుమనుడు : నడుం కలుక్కుమనడం
నడుం టింగుమనుడు : చాకిరి చేసి అలసి పోవడం
నడుంగుల : నడుమలో
నడుమంత్రపోదు : చివరిదాకా బతకని మనిషి
నడువ్ : పద, నడు
నడ్క : ప్రవర్తన
నడ్డి : నడుం
నడ్డి ముక్కు : చప్పిడి ముక్కు
నడ్పుడు : నిర్వహించడం
నడ్సుకునుడు : ప్రవర్తించడం
నడ్సుడు : నెరవడం(తలవెంట్రుకలు)
నతీజ : ఫలితం, రిజల్టు
నత్కుడు : దాక్కోవడం, నక్కడం
నదల్ : కాస్త ఎత్తు తక్కువ
నద్ది : నది
నన్నూరు : నాలుగు వందలు
నపరింత : తలాయింత (నపర్ (అ))
నప్పు తట్లోదు : బలహీనుడు
నప్పులిగ : చదీచప్పుడు గాకుండా
నమష్కార్ : నమస్కారం
నమస్తే : నమస్కారం
నమాజ్ : ముస్లిం సోదరులు అల్లాకై చేసే ప్రార్థన
నమోన(ప) : తీరుగ, మోడల్
నమ్మక్ అరాం : నమ్మక ద్రోహి (తిన్నయింటి వాసాలు లెక్కపెట్టేవాడు)
నమ్మిక : నమ్మకం
నయం : మెరుగు, హాయి, మేలు, మంచిది
నయా కొత్త . నయాపైస
నయా పైస : చిన్నపైస (కొత్తపైస)
నయాబ్ తయిసిల్దార్ : డిప్యూటీ తహసిల్దార్
నయుండది పిరాదుండది : ఫిర్యాదు లేకపోవడం
నర : సగం, అర, 1/2
నరం : సిర
నరం లేని నాలుక : యథేచ్ఛగా మాట్లాడడం
నరాలు తేలుడు : చిక్కి పోవడం
నర్కుడు : కోతలు కోయడం
నలి ఏరుడు : కోసిన పంట మొదళ్ళు ఏరడం

నలిమెలు : పశువులను కరిచే చిన్న పురుగులు, గోమార్లు ?
నల్గురితో పాటు నారాయణ : మందిలో గోవిందా
నల్ల : మేక మొదలైన వాటి రక్తాన్ని ఉడికించగా ఏర్పడింది
నల్ల కట్టె పడుడు : ముఖం నల్లగా మారిపోవడం
నల్ల కల్లు : సారాయి
నల్ల గుండుడు : దారిద్ర్యంలో వుండడం (మేం నల్లగుండె పటికెనే గద మీరు మా యింటికి వస్తలేరు)
నల్ల గుడ్డు : కంటి పాప
నల్ల డబ్బ : వంటింటి నీళ్ళ డబ్బాల్లో ఒకటి, దీనికి కింద టాప్ ఉంటుంది
నల్ల పూసలు కుచ్చుడు . శోభనం
నల్ల పోకలు మామూలు పోకలు గాక నల్లగా ఉండే చిన్న పోకలు
నల్ల పోశవ్వ తల్లి : ఒక గ్రామదేవత
నల్ల మందు : చిన్నపిల్లల నిద్రకై పోసే మత్తుమందు
నల్ల మొకం : చెల్లని ముఖం
నల్ల సరపు బండ : గ్రానైటు, నల్లసేనపు బండ
నల్లా : పంపు, కుళాయి, నాళం
నల్లాలం : గడ్డి చేమంతి
నల్లి కుట్ల తనం : బయటపడనితనం, నంగనాచితనం
నల్లి బొక్కలు : మూలుగు బొక్కలు
నల్లు : ఈత మొదలైన వాటి మట్టల నారతో తాడుల్లా పేనినవి
నల్లెలు : తలుపుల్ని చేరేళ్ళతో కలిపే కీళ్ళు
నవాబ్ : రాజు
నవిసి పోవడం : చిక్కిపోవడం
నవ్వాన : 9 అణాలు
నవ్వు మొకం ఎప్పుడూ నవ్వుతూ వుండే అందమైన ముఖం
నవ్వులాట : నవ్వుటాల
నశీవ : అదృష్టం, నసీబ్
నశీవ నారాయణ : అదృష్టం
నశ్యం · పొడుం, పొడి
నస నస నసగడం, నస పెట్టడం

నా అండ్ల నేను : నాలో నేను
(నా) అందున : (నా) లోపల
నా ఇమానంగ : సత్తె పెమానకంగా
(నా) ఎరుకల : (నాకు) తెల్సినంత వరకు
(నా) పుట్కల : నేను పుట్టినప్పట్లో
నా బోడ మీద పెట్టు : ఒక తిట్టు
నా రామయ్య రాలే నా లచ్చుమ్మ రాలే : ఎవరూ రాలేదు (Neither రామయ్య Nor లచ్చుమ్మ అన్నట్లు)
నాం నరుక (వీని) : ఒక తిట్టు
నాం రోగం : జొన్నచేను కోసాక వచ్చే మొలకలను తినగా వచ్చే రోగం
నాంటెల్ : నాన్ డిటెయిల్డు, ఉపవాచకం
నాగ బండ్లు : పెద్ద బళ్ళు
నాగ, నాగా : పని మానడం, leave
నాగలి : మేడి?, హలం
నాగుంబాము : నాగుబాము
నాగుల పంచమి : నాగ పంచమి
నాజర్ సాబ్ (అ) : డిప్యూటి ఇన్స్ పెక్టర్, ఇప్పటి M.E.O. లాంటి అధికారి
నాజీలు : హిట్లర్ పార్టీ సభ్యులు
నాటు వైద్యం : చెట్లమందు, దేశీయ వైద్యం
నాట్కం : నాటకం
నాడలు (నాడాలు) : అండర్ వేర్, లంగాలు మొదలైనవి నడుము చుట్టూ కట్టుకోవడానికి వుండేవి
నాడు : అలనాడు
నాత్రి, నాత్తిరి : రాత్రి
నాదిచ్చుడు(భూమి) : కదలడం
నాన బియ్యం : నానిన బియ్యం
నాబి : బొడ్డు
నాబి కాడ సల్లవడుడు : ఆకలి తీరడం
నాబి కాన్నుంచి వచ్చుడు . మాటహృదయం లోంచి రావడం
నాబి పోవుడు బరువులు ఎత్తినపుడు స్త్రీకి నాభి తప్పడం
నాము . లేత మొక్క

నామ్ కే వాస్తే : నామ మాత్రంగా
నాయం : కల్లు ఊరే చోటు
నాయక పోల్లు : మాలలు?
నాయక్ : లంబాడా వ్యక్తి
నాయి : నా యొక్క
నాయి బామండ్లు : మంగలులు, నాపిత్యకులు
నాయిన, నాయిన్న : నాన్న
నార దుడ్డె : నారదుడు(వ్యంగ్యంగా అనడం)
నారాజ్ : నిరాశ
నారేప : ఒక కలప
నాల బొయ్యారం : గని, సొరంగం
నాల ముచ్చు : కుత్సితుడు
నాలికె సందున ముల్లు ఇర్గినట్టు : ధర్మ సంకట పరిస్థితి
నాలు గక్కల్ల : నాలుగు చోట్ల
నాలుగాకులు ఎక్కువ సదువుడు : ఒకడికన్న మరొకడు ఎక్కువ తెలివితో ఉండడం
నాలుగేల్లు చూపిచ్చుడు : దప్పి అవుతుందని చెప్పడం
నాల్గు మంచం కోల్లు మూడు పొయ్యి రాల్లు : సప్తర్షి మండలం
నాశి : దిగదిడుపు
నాశిన గాలం : పోగాలం, నాశనకాలం
నాశినం : నాశనం
నాశినం పదారు వచ్చెలు అవుడు : సర్వనాశనం కావడం(పదహారణాల సర్వనాశనం)
నింగవ్వ : లింగవ్వ
నిండు మనిషి : గర్భిణి
నిందె : నింద
నిక్కి నిక్కి చూసుడు : మునిగాళ్ళ మీద నించుని ఆసక్తిగా చూడ్డం
నిగ నిగ అవుడు : కాస్త లావెక్కి ప్రకాశించడం, నైగనిగ్యం
నిగ్రాని (ప) : పర్యవేక్షణ
నిచ్చం : నిజం, నిత్య సత్యం
నిజ మాసం : అధికమాసానికి ముందొచ్చేది
నిజాం రాష్ట్రం : ఇప్పటి తెలంగాణా, కర్ణాటకలోని రాయచూర్, బీదర్, గుల్బర్గాలు, మహారాష్ట్రలోని ఔరంగాబాద్, ఉస్మానాబాద్, పర్భని, నాందేడ్, బీడ్ జిల్లాలు
నిజానం : స్వచ్ఛం(ఈ కల్లు నిజానంగ వుంది), ఉన్నదున్నట్లు
నిట్టాడు : గుడిసెలోని మధ్య మొగురము
నిట్టుపొసం : నిష్టతో కూడిన ఉపవాసం
నిత్తె : (ప్రతి) నిత్యం
నిత్తె మల్లె : ఒక రకం మల్లె
నిది : నిధి
నిద్దె కల్లు : స్వచ్ఛమైన కల్లు (నిద్దె-నివ్వద్దె-నిబద్ధపు)
నిద్ర జేసుడు : తల్లిదండ్రి చచ్చాక గుళ్ళోనో దగ్గరి వాళ్ళ దగ్గరో నిద్రించి రావడం
నిద్ర తేలి పోవుడు : నిద్ర పోయి మెలకువ రావడం
నిద్ర పొద్దు : అర్ధరాత్రి?
నిద్ర మబ్బు : మగత నిద్ర, నిద్ర మంపు, నిద్ర మత్తు
నిద్ర మొకం : ఎప్పుడూ నిద్ర పోతున్నట్లుండే ముఖం
నిద్రకు తీసుకు పోవుడు : చచ్చిపోయిన వారి సంతతిని బంధువులు నిద్రలకు తీసుకెళ్ళడం
నిన్ను దొంగలు పొడువ : చీవాట్లలో ఒకటి
నిన్ను బొందల వెట్ట (తిట్టు) : చీవాట్లలో ఒకటి
నిన్నెత్తుకపోను : తిట్టు
నిప్క : నిప్పుకణిక
నిప్పుల మీద బొర్లిచ్చుడు : అగ్ని పరీక్షకు గురిచేయడం
నిమా నిమలు : బొటాబొటిగా, సరిగా తూకం వేయడం
నిమ్మ చిల్క : పిప్పర్ మెంటు
నిమ్మల : నిర్మల్ అనే పేరుగల ఊరు
నిమ్మలం అవుడు : శాంతమవుడు
నిమ్ము : తేమ (ఫర్షియన్ నామ్ నుండి వచ్చింది)
నిమ్ము రోగం : న్యూమోనియా
నిమ్రుడు : తడమడం
నియ్యత్ : నిజాయితీ, నీతి, నియతి, నియమం
నియ్యత్ ఎంతో బర్కత్ అంత : సామెత
నియ్యద్దార్ : నిజాయితీపరుడు

నియ్యి : నీవి
నిరుడు : పోయినేడు
నిర్ద : నిద్ర
నిర్నయం : నిర్ణయం
నిద్ర దొక్కుడు : ముని కాళ్ళమీద బలంగా నించుని వుండడం
నిద్ర నీల్గుడు : ఎదురు చూసి ఎదురు చూసీ అలసి సొలసిపోవడం
నిద్రంది : నిర్విచారం, నిశ్చింత
నిల వడుడు : నిల బడడం
నిలారం : నిరాహారం
నిలువు : నిలువెత్తు
నిలువు గుడ్లు ఏసుడు : కనుగుడ్లు నిలబడి అచేతనుడు కావడం
నిలువు నిత్తారం : నిలువెల్లా
నిలువు పోకిల్లోడు : నిలువెల్లా పెగ్గెల మనిషి
నిలువూత చూసుడు : నిలువెల్లా అపాద మస్తకం చూడడం
నిలేసుడు : నిగ్గదీయటం, నిలదీయడం
నిల్కడ లేని మనిషి : స్థిర చిత్తుడు కానివాడు
నిల్చునుడు : నించోవడం, నుంచోవడం
నిల్వ : Balance, మిగులు
నిల్వ పెట్టుడు : డబ్బులు దాచిపెట్టడం
నివాలి పెట్టుడు మంగళహారతి పట్టడం
నిశాని (ప) : గుర్తు
నిష(అ) . మైకం, మత్తు, కైపు, (నషా నుండి వచ్చింది)
నిష్కర్కం : నిష్కారం
నిష్పి నిష్పి : సరిసమానంగా, సగంసగం, నిష్పత్తి వలె
నీ ఇల్లు మునుగ : ఒక తిట్టు
నీ కంటికి నా కండలు : ఒక తిట్టు
నీ కంటికి నా సొడు : ఒక తిట్టు
(నీ) కడుపుల అంబలి పొయ్య : దీవించడం
నీ కాడు గాల : ఒక తిట్టు
(నీ) కై : (నీ) కొరకు
నీ తలపందు పలుగ . ఒక తిట్టు
నీ నెత్తెంటికలు కొరిగిత్త : నీ సిగ తఱగ
నీ నోటి వాక్యాన అట్లనే కానీ : ఎదుటి వాళ్ళు మన హితం కోసం మాట్లాడినప్పుడు అది అలాగే జరగనీ అని అనడం
నీ నోట్ల మన్నువడ : తిట్టు
నీ బొంద నీ బొక్క : ఒక తిట్టు
నీ మొదలు ఆర : తిట్టు
నీ యక్క : గొల్ల కురుముల ఊతపదం
నీ యవ్వ : నీ తల్లి(తిట్టులో కూడ తెలంగాణాలో తల్లికి బదులు అవ్వ అనడం గమనార్హం)
నీ యింట్ల పీనుగెల్ల : ఒక తిట్టు
నీ యింట్ల మన్నువడ . ఒక తిట్టు
నీ లంగ పీసునె గొడుదు : ఒక తిట్టు
నీ వంశం నిర్వంశం గాను : ఒక తిట్టు
నీట్కం : శుచీ, శుభ్రత, రుచి, అందం, నీటుదనం
నీడ : గూడు, ఇల్లు(ఇంత నీడ చేసుకోవాలె)
నీడ చేసుడు : ఆశ్రయం కల్పించడం
నీను : నేను
నీర : (కల్లుకు పూర్వరూపం)పులియని కల్లు
నీరటి కాడు, నీరటోడు : పొలాలకు నీరు పారించేవాడు, నీరుగట్టువాడు (రా.సీమ)
నీర్గట్టె : బురదపాము, నీటిపాము
నీలి : నీలిమందు
నీల్గుడు : పొగరుతో వుండడం, ఎదురుచూపులు చూడ్డం
నీల్లల్ల ఉచ్చ పోసినట్లు : ఒక జాతీయం
నీల్లాట : ప్రసవం
నీల్లు తోడుడు : నీళ్ళు స్నానానికి తయారుగా వుంచడం
నీల్లు పోయినంక రాల్లేసుడు : చేతులు కాలాక ఆకులు పట్టుకోవడం, గత జల సేతు బంధనం
నీల్లు లేవు నిప్పుల్లేవు : ఏవీ లేవు
నీల్లు వద్చుడు : కన్నీరు కార్చడం
నీసు : మాంసం
నీసు ముచ్చోడు : మాంసాహారి
నుంచి : వలన(ఇది నా నుంచి కాదు)
నుంచెల్లి . నుంచి

నుక్సాన్ (అ) : నష్టం
నుచ్చు గొట్టుడు : ఆవు మొదలైన వాటిని గంగడోలు నిమిరి మచ్చిక చేసుకోవడం ?
నుడుగులు : పంక్తులు, చరణాలు, అక్షరాలు, నుడులు
నున్న గుంతలు : కుమ్మరులు కుండలను నునుపు చేయడం
నున్నగ : నునుపుగా
నుమాయిష్ (ప) : ప్రదర్శన, ఎగ్జిబిషన్
నుర్సులు, నురులు : నురుగులు
నులుముడు(కళ్ళు) : పులమడం
నువ్వద్దె : నిజం (నిబద్ధం లోంచి వచ్చింది. అబద్ధం కానిది)
నూకితె నూరు జాగల్ల పడుడు : బలహీనంగా ఉండడం
నూకుడు : నెట్టడం, ఇల్లు ఊడ్వడం
నూతి : బావి
నూరు : వంద
నూరు చెప్పు : నువ్వు ఎన్నయినా చెప్పు
నెక్కర్ : నిక్కర్
నెగుల నిచ్చుడు : బ్రతుక నివ్వడం
నెగుల పుట్టని పిల్ల : కలకాలం చక్కగా బతకని, మెలగని పిల్ల
నెగులుడు : మసలుకోవడం, సర్దకు పోవడం, నిభాయించుకోవడం, బతకడం
నెత్తి : తల
నెత్తి ఎంటికెలన్నితాకులు · బోలెడు అనుభవాలు, లెక్కలేనన్ని ధక్కా మొక్కీలు
నెత్తి కెక్కుడు : తలకెక్కడం
నెత్తి కొట్టుకునుడు . తల బాదుకోవడం
నెత్తి గుండు అవుడు · బట్ట తల కావడం
నెత్తి గుద్దుకునుడు : తల బాదుకోవడం
నెత్తి దిమ్మనుడు : తల తిరగడం, గిడ్డీనెస్
నెత్తి నొప్పి · తలనొప్పి, చికాకు, గొడవ
నెత్తి మీద కండ్లుండుడు : గర్వము కలిగి వుండడం
నెత్తి మీద జెట్టక్క కూసునుడు : ఇంట్లో ఇనుప గజ్జెల తల్లి తిష్ఠ వేయడం
నెత్తి మీద నిత్తారం : మగడు(ఒక జాతీయం)
నెత్తి మీద శనేశిరం : శిరస్సు మీదనే శని తాండవం
నెత్తి మీది కెల్లి చంపుడు : తలపై బాదడం
నెత్తి మీదికి వచ్చుడు : పీకల మీదికి రావడం
నెత్తికి : తలా ఒకరికి
నెత్తికి పోసుకునుడు : తలంటుస్నానం చేయడం
నెత్తిల పిడుగు వడ్డట్టు : అశనిపాతం
నెత్తిల పురుగు మెసులుడు : తలలో పురుగు తొలవడం
నెత్తిల పెండ వుండుడు : తలలో మెదడు లేకపోవడం
నెత్తురు : రక్తం
నెత్తురు ఉడుకుడు : కోపంతో రక్తం సలసలా మరగడం
నెత్తురు కలి కలి అవుడు : గుండె చెరువు కావడం
నెత్తురు కొట్టుకునుడు : రక్తసంబంధం దృఢమైందని చెప్పడం
నెత్తురు గడ్డలు : సెగ గడ్డలు
నెత్తురు బంక బైలు : రక్తవిరేచనాలు
నెత్తురు మీదున్నోల్లు : యువకులు(రక్తం మండిన, శక్తులు నిండిన లాంటి వ్యక్తులు)
నెత్తురు వట్టి ఉండుడు : కండ పట్టి ఉండడం, చియ్యపట్టి ఉండడం, కండ పుష్టి
నెనరు : ప్రేమ
నెయ్యి : నేయి
నెరి వడుడు : చిక్కిపోవడం, నిరీక్షణలో అలసి పోవడం
నెరీ · మరీ (నిండుగా)
నెరువు : పొడవు, వెడల్పు, నిడివి
నెరుసు : గీత కార్మికులు పనిముట్లను నూరడానికి వాడే పలుగురాతి పొడి, ముక్కలు
నెల అవుడు : బహిష్టు కావడం
నెల గాసం : నెలకు సరిపడా సరుకులు, గ్రాసం
నెల పొడుపు : చంద్రోదయం, చంద్రుడు
నెల మాసికం : మాసికం
నెల్లాల్లు : నెలరోజులు(నెలనాళ్ళు-నెల్లాల్లు)
నెవులు : నాణెం

నేటుకు : బహిరంగంగా, చాటుకు కాకుండా, ప్రత్యక్షంగా అందరిలో
నే(డ్రే)పు : ఇవాళారేపూ, ఈ కాలంలో
నేతకాని : హరిజనులలో ఒక రకం
నేముకుంట నడ్సుదు కాళ్లతో ఎడంగా నడవడం
నేర(రి)వండ్లు . రేగుపండ్లు
నేరు షర్టు . నెహ్రూ షర్టు
నేర్పుదు : ధాన్యాన్ని ఆరబోసి చక్కగా కాళ్ళతో నేర్పడం, నెఱపడం
నైజాం రాజులు : పాత హైదరాబాద్ స్టేటును పాలించిన ఏడుగురు రాజులు – వీళ్ళు ముస్లిములు
నైలాన్ సాబుదానాల్ : పెద్దగా ఉండే సగ్గుబియ్యం
నొక్కు పోవుదు : మొక్కపోవడం, సొట్టబోవడం
నొగలు : నొగ(బండికి సంబంధించినవి)
నొట్ట, నొష్ట నొసట
నొప్పి : నెప్పి, తీపులు, బాధ
నొసలు ఎగిరేసుదు · కనుబొమలు ఎగరేయడం
నోటి కచ్చుదు · కంఠతాపాఠం కావడం
నోటి కాడి బుక్క సెడ గొట్టుదు(నోటి దగ్గెర బుక్కెత్త గొట్టుదు) : తినేవేళ తిననియ్యక పోవడం
నోటి ముత్యాలు రాల్తయా : ముభావంగా వున్నవాళ్లను చూసి మాట్లాడితే ఏమవుతుందని అడగడం
నోటి లెక్కలు · రాసి చేయన వసరం లేని సులువైన లెక్కలు
నోట్లె కెల్లి ఊశి (దుసి)పడ్డట్లుండుదు : పిల్లలు తల్లదండ్రుల పోలికలన్నీ కలిగివుండడం
నోట్లె తడి (నాలుక) లేనోదు : మాట్లాడలేని, ఏదీ కావాలని అడగనివాడు
నోట్లె నోట్లె : తనలో తాను
నోట్లె పండు . తలలో నాలుక
నోట్లె పాన్ ఇంట్ల బోన్ : తమలం వేయని నోరు, కమలం లేని కోనేరు
నోట్లె పుర్గులు వడుదు : అవసానదశలో నోట పురుగులతో చావడం
నోట్లె బెల్లం గడ్డ పెట్టుకున్నట్లు : బెల్లం కొట్టిన రాయిలా
నోట్లె మంచి నీల్లు పొయ్యక : పచ్చిగంగ ముట్టక
నోట్లె మన్ను వడుదు : ఆపద కల్గడం, నష్టపోవడం, ఉపాధిపోవడం
నోట్లె మాట బయట వడకుంట ఉండుదు : తన మానాన తనుండడం
నోట్లె రాయి వడ : ఒక తిట్టు
నోరా మోరా? : నాలుకా, తాటిమట్టా?
నోరు అంత పొంగ ఒర్రుదు : గొంతు చించుకొని అరవడం(వాయ్ కిళియ పేశువుదు-తమిళం)
నోరు అప్పలిచ్చుదు : నోరు తెరవడం
నోరు కట్టుదు : మితభోజనం, పథ్యం చేయడం
నోరు గొట్టుదు : మోసగించడం
నోరు తిర్గత లేదు : వదాలు ఉచ్చరించరావడంలేదు
నోరు తెర్సుదు, నోరంత తెర వెట్టుదు : నోరు వెళ్ళబెట్టడం, ఆశ్చర్యపోవడం
నోరు దగ్గెర పెట్టు కొనుదు : ఒళ్ళు దగ్గర పెట్టుకోవడం
నోరు దెర్సి సచ్చుదు(ఎండలకు) : నాలుక పిడచ గట్టి చావడం
నోరు దెర్సి సచ్చే కాలమచ్చుదు(ఉత్తగ) : దయనీయస్థితి
నోరు పెద్దగ చేసుదు : గట్టిగా మాట్లాడ్డం
నోరు లేని గోజ : మూగ జీవి
నోరు వాయి లేని పశురాలు : నోరు లేని జంతువులు, మూగజీవులు
నోసుక పుట్టుదు : అదృష్టంతో, నోముతో పుట్టడం, నోచుకొని జన్మించడం
నౌ నంబర్లు : వరిలో ఒక రకం
నౌకర్ : సేవకుడు
నౌకిరి : ఉద్యోగం
నౌబత్ : చర్మవాద్య విశేషం
న్యాక్ · తెలివి, ఉపాయం, లౌక్యం, అతి తెలివి
న్యాల : నేల
న్యాల బొయ్యారం : గుహ, సొరంగం

# ప

పంక : ఫ్యాను
పంగ టిచ్చుదు : కాళ్లను ఎడం చేయడం

పంగ నామాలు పెట్టుడు : మోసగించడం
పంచ కమిటీ : పంచాయతీ ఆఫీస్
పంచ గజ్జ పలారం : సంపాదనను అందరికీ పంచడం
పంచతం, పంచితం · (పశువుల) గోమూత్రం
పంచన : ఆశ్రయంలో
పంచనామ : పోస్టుమార్టం
పంచపాల : గడపలమీద ముగ్గుపిండి మొదలైనవి పోసి వుంచుకునే పాత్ర
పంచాయితి, పంచాది : తగాదా
పంచుం : 5వ తరగతి
పంచె : కండువా, గావంచా
పంచోట్కం : పంపకాలు, పంచడం
పంజ గొట్టుడు : ధాన్యం రాల్చడం
పంజలు(గడ్డి) : చిన్నమోపులు
పంజులు : పంచాయతీ మెంబర్లు
పంటి : వెంట(దారి , పంటి)
పండు కునుడు : పడుకోవడం, పరుండివుండడం
పండు దాడు : పరుపుదాడు గెలలతో ఉండడం
పండు పండుడు రాలిపోవుడు : చాలా ఏళ్ళు బతికి చనిపోవడం, పండుముదుసలి రాలిపోవడం
పండు పండోలె వుండుడు : పండు ముదుసలి
పండును పారేసినట్లు పారేసుడు : కడదాకా తల్లిదండ్రులకు సేవలు చేసి చక్కగా అంత్యక్రియలు చేయడం
పండో పలమో : తృణమో, పణమో
పండ్రి, పాండ్రి : పదండి
పండ్ల పుల్ల : పండ్లుతోము పుల్ల
పండ్లరుగ దినుడు : మొత్తం తినేయడం
పండ్లు : పళ్ళు, ఫలాలు, దంతాలు
పండ్లో అని అమ్ముకచ్చుడు : బజారులో పళ్ళను పెట్టి అమ్మినట్లు ఒక వ్యక్తి ప్రవర్తనను బహిరంగపరచడం
పంతలకు కొట్టుడు(ఎడ్లను) · కంచె లోకి కొట్టడం
పంతలు : పణతలు, పడతలు, హనువులు, కణతలు
పంతులు : టీచర్, పురోహితుడు, కరణం
పంతులు గిరి : ఉపాధ్యాయవృత్తి, మాస్టరీ
పంతె : ప్రమిద
పందుం : పది తూముల కొలత
పందుం పుల్ల : పండ్లుతోము పుల్ల
పంద్రాగస్టు : పదిహేనవ ఆగస్టు
పంద్రాన : 15 అణాలు
పంపకం, పంప్కం : సూదిని చేతబట్టి గుడ్డలపై దూర దూరంగా కుట్టడం, అస్తి పంపకాలు
పంపు చార్ : పంక్చర్
పంపులు : కుప్పలు, పంపకాలు
పంబాలోల్లు : బవనీలు
పకరు(అరబిక్ పదం) : పొగరు
పకాడి : కల్లు మొదలైన వాటిని నిలువ చేసే తోలుతో చేసిన పెద్ద పంచిలాంటిది
పకాత్ : అదే పనిగా, ప్రత్యేకంగా
పకారం, పర్కారం : ప్రకారం
పక్క : వైపు, పార్శ్వం
పక్క చేసుకునుడు : ఖాయం చేసుకోవడం, పక్కా చేసుకోవడం
పక్క పుల్లలు : సైడు పిన్నులు
పక్క పొంటి : పక్కకు
పక్క బట్టలు : పడక బట్టలు
పక్క బొక్కలు తేలుడు · చిక్కి శల్యం కావడం
పక్క బొర్రియ్యలేదు : పక్క కదపలేదు
పక్కడ పక్కడ నవ్వుడు : పకపకా నవ్వడం, పక్కున నవ్వడం
పక్కా : గ్యారంటీ, ఖచ్చితంగా
పక్కా రోడు : మంచి, చక్కని రోడ్డు
పక్కీరోల్లు : పకీర్లు
పక్కులు కట్టుడు : పుండ్లు అరి అట్టలు కట్టడం
పక్కు(అరబిక్ పదం) : అదేపనిగా
పగటిల్లి, పగటీలి : పగటి వేళ
పగలు : పగ
పగార్ వడుడు : జీతం రావడం
పగుడమంత : ఇసుమంత, రవ్వంత, పిసరంత, అవంత (పగడమంత అని చెప్పడం)
పగోడు : శత్రువు, పగ వాడు
పచ్చ గూర : తోట కూర

పచ్చ జొన్నలు ‧ ఒక రకం జొన్న
పచ్చ పూస : సత్యవంతుడు(నిందార్థం)
పచ్చ ముగ్గు, పచ్చ పిండి బియ్యపుపిండి+పసుపు
పచ్చ వొట్టు . పచ్చబొట్టు
పచ్చటి పాకురు : నాచు
పచ్చడం : దుప్పటి రేకు
పచ్చి : పక్షి
పచ్చి గడ్డి : పచ్చగడ్డి
పచ్చి చేసుడు(పెయ్యి) అనారోగ్యం, ఒంట్లోనలత
పచ్చి పులుసు : చింతపండు పిసికి చేసిన పులుసు
పచ్చి పులుసు తీరుగ : చులకనగా, పలచనగా
పచ్చి పెయ్యి : బాలింతరాలి శరీరం
పచ్చి బాలింత : ప్రసవపు నొప్పులు తగ్గి యింకా ఆరోగ్యవంతురాలు కాని బాలెంతరాలు
పచ్చి మంచి నీల్లు : పచ్చి గంగ
పచ్చి మోసం : విపరీత మోసం
పచ్చీసు : పాచికల్లాంటి క్రీడ
పచ్చెలు : వక్కలు, ముక్కలు
పజీత జేసుడు : పరువు తీయడం
పజీత్తు : బజీతు, అవమానం
పట పట వద్దుడు : కన్నీళ్ళు జలజలా రాల్చడం
పటం ఆరుడు : పటిమ తగ్గిపోవడం, తలప్రాణం తోకకు రావడం
పటం ఏసుడు : చాట భారతం బెట్టడం
పటతోపం : పటాటోపం, అట్టహాసం
పటమోల్లు : చాకలుల ఆశ్రిత కులం
పటాకలు : టపాకాయలు, మందుగుండు సామాగ్రి
పటాకు : నెఱజాణ, వన్నెలాడి, వగలాడి, పిట్ట
పటాలం : సైన్యం
పటాలం దిగుడు బంధువులంతా కట్టకట్టుకు రావడం
పటు ‧ పట్టు(ము) , తీసుకో, ఇంద
పటేల్ : పెద్ద, (దొర), బాబుగారు, అయ్యా
పటేల్ గిరి : పెత్తందార్ల తనం (మాలీపటేల్, పోలీస్ పటేల్ మొదలైనవారి)
పటేల్ తనం . మగతనం
పట్ గొట్టుడు : తప్పించుకోవడం?
పట్కరోల్లు : పట్టుపనిచేసేవాళ్ళు?
పట్కి, పటికె : వలన, పట్టి(పంచమీ విభక్తి), కాబట్టి
పట్ట కాయిదం : పట్టా కాగితం
పట్ట గొలుసులు : కాళ్ళ పట్టీలు
పట్ట చేసుడు : రిజిస్ట్రేషన్ చేయడం
పట్ట పగలు : మిట్టమధ్యాహ్నం
పట్ట వగలే ఇల్లు చీకటవుడు : అమ్మలు చచ్చిపోయాక ఏడుస్తూ అనేమాట
పట్ట వశం గాదు : పట్టడం కష్టం
పట్టన పల్గుడు : Burst into tears, ఏడ్వడం, భోరున ఏడ్వడం, బద్దలవడం, గుండె పగిలినట్లు ఏడ్వడం
పట్టయి : వద్దు(నాకు నీ పైసలు వట్టయి)
పట్టి : పట్టింపు, శ్రద్ధ, Concern
పట్టి గట్టుడు : బాండేజ్ వేయడం, కట్టు కట్టడం,
పట్టి పట్టి చూసుడు : గుచ్చి గుచ్చి చూడ్డం, పరిశీలనగా చూడ్డం
పట్టిందు : (చెప్పు) సాగాడు, ఆరంభించాడు,
పట్టిచ్చుడు : గుడ్డలు కుట్టించడం, కాజేయడం
పట్టినోడు పర్క అంటె చూసినోడు జెల్ల అంటడు ‧ అదుగో తోక అంటే ఇదుగో పులి అన్నట్లు
పట్టీ : లిస్టు, బిల్లు
పట్టు : పట్టుదల
పట్టు కుచ్చులు : ఒక రకం పూలు
పట్టు దడియాలు : సన్నని వస్త్రము, తెల్లని గుడ్డ
పట్టు దొరుకుడు : కిటుకు, మర్మం, ఆయువుపట్టు దొరకడం(వానికి సదువుల పట్టు దొర్కింది, మంచిగ సదివిండు. నౌకరి కూడ దొరికింది)
పట్టు పాలు : చిక్కని నీళ్ళు కలవని పాలు, గుమ్మపాలు?
పట్టు వడుడు : దొరికిపోవడం
పట్టుక పోవుడు : అరెస్టు చేయడం
పట్టుక రా . పట్రా
పట్టుకు : వద్ద (ఇంటి పట్టుకు, నీడపట్టుకు)
పట్టె : ప్రాంతం, వైపు, పాయపట్టు (రా.సీమ)
పట్టె దారు : పట్టాదారుడు

పట్టె నామాలు : పట్టె వర్ధనము
పట్టెలు : మంచానికున్న అడ్డం పొడువు కర్రలు
పట్టేంత/పట్టేన్ని : చాలినంత, చాలినన్ని, చాలా, పట్టినంత
పట్నం : హైదరాబాద్ నగరం
పట్నం తుమ్మ : సర్కారు తుమ్మ
పట్నం బంతులు : ఒక రకం బంతులు
పట్నాలు ఏసుడు : ఒగ్గువాళ్ళు వచ్చి పసుపు, కుంకుమ, రకరకాల రంగులపిండితో ముగ్గులు వేయడం(ఇదొక ఆచారం)
పత్రీ : స్కేలు, కొలబద్ద, గీట్లబద్ద
పట్వ : కుండ
పట్వారి : తెలంగాణలో భూమి కొలతలు మొదలైనవి చూసే వ్యక్తి
పడ గొట్టుడు : దిగబెట్టడం(ఇంట్లో), దిగవిడవడం
పడక పోవుడు : అలర్జీ
పడారి గోడ, పరారి గోడ : ప్రహరిగోడ
పడావు : బీడు., పడిగాపు(లు పడడం)
పడి పోయినట్లు : కొంపలంటుకున్నట్లు
పడి పోలే(దు) : కొంపలంటుకపోలేదు, మించిపోలేదు, కొంపలు మునగలేదు
పడి రాకపోవుడు : ఒకరంటే మరొకరికి గిట్టకపోవడం, అసయోధ్య
పడి రానోడు : శత్రువు
పడిగె : పడగ
పడిగెలు : పడగల రూపంలో చెవి నగలు
పడిశెం : జలుబు
పడీత్ : బీడు
పడుకుంట లేసుకుంట : పడ్తూలేస్తూ
పడుగు వెట్టుడు : వరి కట్టల్ని పేర్చడం
పడుడు పడుడే : పడడంతోటే
పడుసు పెడుసు : పడుచుతనం, పెళుసుగానూ, తలబిరుసుగానూ వుంటుందని చెప్పడం
పడుసు పోరగాండ్లు : యవ్వనంలో ఉన్నవారు
పడెంత్యం : పర్యంతం
పడ్డది : పడింది(కింద పడ్డది)
పడ్డి : పంతం
పడ్తల్ : లాభం, గిట్టుబాటు, పడుదల(సావుదల, చొరుదలల్లాగా)
పద్నాలుగు : పదునాల్గు
పద్వాటు(నీల్లు) : వాననీరు ఇంటిపై పడి బయటకు పోయే వీలు
పతంగి : గాలిపటం
పతకం/పత్కం : పధకం ప్లాన్ (ఈ యిల్లు ఎన్మిది గజాల పతకం తోని కట్టిండు)
పతాకం . ఒకే తీరుగా, ప్రత్యేకం
పతాన వుంగురం, పతానపు టుంగరం : ప్రధానపు వుంగరం(పెళ్ళిలో)
పతార : పరపతి
పతిది : ప్రతిదీ
పతుకు లాడుడు : వెతకడం, తచ్చాడడం
పత్త : చిరునామా, ఆచూకీ
పత్తకు లేకుంట పోవుడు : అద్రత్ గల్లంతు అవడం
పత్తాలు : చీట్లపేక, పేకముక్కలు
పత్తి : పాళీ, నిబ్
పత్తి పెన్ : ఫౌంటేన్ పెన్ను
పత్తిత్తు : పతివ్రత, సత్యవంతురాలు(నిందార్థం)
పత్తెం : పథ్యం
పత్రలు : ఇంటిపై రేకులు, బీడీ ఆకులు, సైజుకు కత్తిరించే పత్రలు
పత్రి : బిల్వం
పత్రిక పెట్టుకునుడు : నిశ్చితార్థం, పెళ్ళి పత్రిక రాసుకోవడం
పత్లా : పలుచని, సన్నని
పదం : పాట
పదన : తేమ
పదారు పండుగు : పెళ్ళయ్యాక 16 రోజులకు నల్లపూసలు గుచ్చి శోభనం జరపడం
పది మందిల పని : పదుగురిలో పని
పది మందిల పెట్టుడు : బహిరంగం చేయడం
పదిగేడు : పదిహేడు
పదిగేను : పదిహేను
పదుర్కునుడు, బదులుకొనుడు : ముందే కూడబలుక్కోవడం

పదేను . పదిహేను
పదైదు : పదో పరకో
పద్దులు : ఐటమ్స్, ఎంట్రీలు
పన : ఎద్దు గొమ్ము మొదటి భాగం
పనాయి, పనకాయి, పన్కాయి · తాయం, తాయిలం
పని చేసి పని చేసి కొట్టువడుడు : చిక్కిపోవడం
పని దీరుడు : పని అయిపోవడం
పని పట్టుడు అంతం చూడ్డం, పగతీర్చుకోవడం
పని పాటలోల్లు : కూలీనాలీ జనం
పని పాతర వెట్టుడు పని పక్కన పెట్టడం
పని మంతుడు : మంచి పనివాడు
పని వడి వచ్చుడు : పని అవసరం పడి రావడం
పని వరుస : పనిచేసే పద్ధతి
పనికి మల్లె . పనికి మాలిన
పనుగడ, పన్గడ . పని(నిందార్థం) , పన్నుగడ
పనుల ముమ్మిరి పనుల ఒత్తిడి
పనులల్ల వడుడు . పని మీద పడడం, పనిలో లీనమవడం
పనోడు : పని మంతుడు
పనోల్లు : పని చేయువాళ్ళు
పన్గడి, పనగర్ర : కర్రలతే చేసిన చిన్నగేటు లాంటిది, పలుగాడి
పన్న, పన్నా : గుడ్డకు వెడల్పు కొలత(కొన్ని గుడ్డలకు పన్నా చిన్నగానూ, మరి కొన్నింటికి పెద్దగానూ వుంటుంది)
పన్నవా? : పడుకున్నవా?
పపంచమీద్దికి వచ్చినపుడు : ఈ లోకంలోకి వచ్చినప్పుడు
పప్పన్నం బెట్టుడు : పెళ్ళి చేసుకుని పిలవడం
పప్పులు : చిన్న పిల్లలకు పెట్టే పప్పులు మొదలైనవి
పప్పు పుట్నాలకు చేసుడు : చిరుతిండ్లకే సంపాదన ఖర్చు చేయడం
పప్పు పులుసు : చారు
పబోజనం : ప్రభోజనం
పబ్బం గడ్పుకునుడు · వెళ్ళదీసుకోవడం, తెలివితో ఖర్చు లేకుండా పండుగను వెళ్ళదీసుకోవడం
పబ్బతి వట్టుడు : చేతులు జోడించడం(ప్రపత్తి పట్టడం)
పబ్బులు : Tree guard లాగా లేత మొక్కల చుట్టూ పాతిన పుల్లలు, తీగలు పాకడానికి పెట్టేవి (ప్రబ్బు=వ్యాపించు)
పమానం : ఒట్టు, ప్రమాణం
పమ్ముడు : సూదిని చేతబట్టి దూర దూరంగా కుట్టడం
పయ్య : చక్రం
పయ్యది : ముదురు ఎరుపురంగు పశువు
పర పక్షం : విపక్ష, వలపక్షం
పర వూరు : పొరుగూరు
పరం పరం అవుడు : నుగ్గూనూకా కావడం
పరం వోగు : పోరంబోకు
పరంచు దోతులు · పరమ్ సుఖ్ కంపెనీ ధోవతులు
పరంతురం : మొదటనుంచీ
పరకద పుల్ల : పందుంపుల్ల(పరగడుపున నోట వేసుకునే పుల్ల?) పండ్లపుల్ల
పరకు వడది : తేడా రాదు
పరకు(అ) : తేడా, ఫరక్, పృథక్
పరా వూరు : పొరుగూరు
పరాకత్ గ(అరబిక్ పదం) : హాయిగా, నిక్షేపంగా, లీజర్ గా
పరాట : గోధుమపిండి మొదలైన వాటితో పొరలు పొరలుగా చేసే రొట్టె
పరాత్పరం, పరాస్పరం : వేరుగా
పరాయోల్లు : ఇతరులు
పరారవుడు : పరారీలో ఉండడం, పలాయనం చిత్తగించడం
పరారి గోడ : ప్రహరీ గోడ
పరార్లున్నడు : పారిపోయాడు
పరాశికాలు : హాస్యాలు, పరిహాసాలు
పరిక్కంప : గయ్యాళి గంప
పరీచ్చ పట్టి చూసుడు : పరిశీలించి చూడడం, గుర్తించడం, తదేకంగా చూడ్డం
పరుపు దాదు : ఆడ తాటి చెట్టు. దీనికల్లు పుల్లన, పైగా హాని చేస్తుంది
పరుపు బండ : విశాలంగా పరుచుకుని వున్న రాయి

పరుమాత్మ : పరమాత్మ(శంకరా! పరుమాత్మా, ఎట్ల కాపాడుతవో నన్ను)
పరుమాన్నం : పాలు, చెక్కరలతో వండినది
పరేశాన్(పర్షియన్ పదం) : చికాకు, కంగారు, బెంగ
పర్క : పరక చేప, ద్రవ్యమానము-ఐదు
పర్కారం : ప్రకారం
పర్ద(పర్షియన్ పదం) : తెర, పరదా, కర్టెన్
పర్దక్షణ : ప్రదక్షణ
పర్దేశి : వేరే ఊరి వ్యక్తి
పర్మాన్ చేసుడు : పురమాయించడం
పర్మాయిష్ : అత్యంత యిష్టమైనది
పర్ర పర్ర చింపుడు : పరపరా చించడం
పర్ర పాపెర : పాము లాంటి పెద్ద చేప
పర్రె : పగులు,నెర్రె
పర్వ (పర్షియన్ పదం) : ఫరవా
పర్వ దక్కువ : గౌరవం లేకపోవడం
పల పల ఎండుడు : ధాన్యం చక్కగా ఎండడం
పల పల కాలుడు : చక్కిలాలు మొదలైనవి చక్కగా కాలడం
పలంగ్ : మంచం
పలస్తర్ : ప్లాస్టరింగ్-పళాస్త్రి
పలాని : ఫలానా
పలారం : ఫలాహారం, అల్పాహారం, టిఫిన్
పలావ్ : బిర్యానీ లాంటిది(పులావ్)
పలుచ దనం : చులకన, పలుచన
పల్క రిచ్చుడు : పరామర్శించడం
పల్కు వట్టుడు : గింజ పట్టడం
పల్కులు : గింజల లోపలి భాగాలు, పప్పు బద్దలు, దళాలు
పల్చ తక్క దనం : చులకన, పలుచన
పల్టి గొట్టుడు : బోర్లపడడం, పల్లటీలు గొట్టడం, గిరికీలు కొట్టడం
పల్ల : ధాన్యం కొలమానం, 20 కుంచాలు
పల్ల పల్ల ఏడుసుడు : విలవిలా ఏడ్వడం
పల్లి : చిన్న పల్లె
పల్లి కాయ : వేరుశనగ
పల్లి నూనె : వేరుశనగ నూనె
పల్లి పటికె : వేరుశనగ, బెల్లంతో చేసిన తీపి
పల్లి పలుకులు : వేరుశనగ పప్పు
పల్లి పిండి : పశువుల(కు) దాణా
పల్లి పిండి : పశువులకు దాణా
పల్లు : పన్ను, దంతం
పల్లెం : పల్లవి
పల్లేరు కాయల్ల బొర్లిచ్చినట్టు : ఒక జాతీయం, అంపశయ్యపై ఉంచినట్టు
పవర్ : ప్రభావం
పశనత్ : గుర్తుపట్టడం
పశ్న : ప్రశ్న
పశ్న జూసుడు : చిలకప్రశ్న(జోస్యం) చూడ్డం
పస : సారం
పసంద్ (పర్షియన్ పదం) : ఇష్టం, నచ్చడం, అందం
పసరం, పసురం : పశువు
పసరు : పైత్య రసం
పసరు గాయ : పెసలు మొదలైన వాటి లేత కసుగాయ
పసల్(అరబిక్ పదం) : పంట
పసాదం, పశాదం : మలం(తొక్కితె వసాదం ఎల్లుతది), ప్రసాదం (తిన్నతిండి)
పసాయించుడు : యిరుక్కు పోవడం
పసి కడ్గులు : బియ్యం కడిగిన నీళ్ళు
పసి గుడ్డు,పసి బిడ్డ : పసికందు
పసి పోరడు : పసి పిల్లవాడు
పసిద్ధి : ప్రసూతి
పసిరిక : పచ్చిక, పచ్చగడ్డి
పసిరిక పాము : ఆకుపచ్చపాము?
పసిరికలు : పచ్చ కామెర్లు
పసీన్ : చెమట
పసుపు కుంకుమలు : పేరంటాలు
పసుపు తాడు : పెళ్ళయిన పేద స్త్రీలు మెడలో కట్టుకునే సూత్రం
వసుపు బియ్యం ముట్టుడం : ఆరోపణ ఎదుర్కుంటున్న వ్యక్తి తన నిర్దోషిత్వానికి చేసేపని
పసుల పండుగు : ఏరువాక?

పసూతి : ప్రసూతి
పస్క : పచ్చిక
పస్కలు : పచ్చ కామెర్లు
పస్కీలు : గుంజిల్లు
పహానీ, పానీ : భూములు ఇళ్ళు మొదలైన వాటి భూమి యజమాని, కాస్తుదారు వివరాలు తెలిపే పత్రం
పహిల్వాను : వస్తాదులు
పా : పద
పాం : పాము
పాం గుట్టుడు · పాము కాటువేయడం
పాం జెవులు : కాలి గొలుసులు
పాం పడిగె చెట్టు నాగజెముడు
పాంచాన : ఐదు అణాలు
పాండు రోగం · తెల్లగా పాలిపోవునట్లు చేయగల్గిన వ్యాధి
పాంతెం : ప్రాంతం
పాందాన్ : తాంబూల పేటిక
పాక . ఓరపాక
పాకు లాడుడు : తాపత్రయపడడం
పాకురు : నాచు, పాకుడు
పాగల్గాడు : పిచ్చోడు
పాట గొట్టుడు టిక్కు గొట్టడం
పాట పాడుడు : వేలంపాట పాడడం
పాటం : పారం
పాటం జదువుడు పాడిందే పాడడం
పాటకులు, పాటాకులు : గేటు
పాటి : ప్రమాణం., రూఢి(వాని మాటంటే మాటే, ఎంతో పాటి)
పాటిచ్చి చూసుడు . పరీక్షగా నిశితంగా చూడడం
పాడు రాత . దుర్విధి
పాత వడుడు · వెళ్ళినచోట కొత్తవాడిలా కాక పాతబడిపోవడం, (వాడు ఆ వూళ్ళె పాత వద్దడు. ఎప్పుడో చేరుకున్నాడని కూడా అర్థం)
పాత, పాత రేకు . పాతగుడ్డ, పాతచీర
పాతర పెట్టుకోలే : దాచిపెట్టుకోలేదు (డబ్బుల్ని)
పాతాళ గరిగె : గేలం, పాతాల భేది
పాతు లాడుడు : తాపత్రయపడడం, కష్టపడడం, ప్రయత్నించడం, వెతకడం, పాకులాడడం
పాత్కం : పాపం, పాతకం
పాదం : కార్తెలో ఒక భాగం, నక్షత్రంలో పాదం
పాన బయం : ప్రాణ భయం
పానం : ప్రాణం, ఒళ్ళు, ఆరోగ్యం
పానం అల్కగవుడు : ఆరోగ్యం కుదుటపడడం
పానం అవిసిపోవుడు అవసాన దశ
పానం ఎదురు వెట్టుడు : ఆయుష్షుపోయడం
పానం కూని కూని అవుడు : ఒళ్ళంతా హూనం కావడం
పానం కూల వడుడు : జబ్బు చేయడం
పానం కొలికిలకు వచ్చుడు : తల ప్రాణం తోకకు రావడం
పానం గువ్వల కచ్చుడు : ప్రాణం చెవుల గూబల లోనికి రావడం
పానం తాయికి వచ్చుడు : కాస్త స్తిమితపడడం(స్థాయికి రావడం)
పానం తొక్కులాడుడు · మనసు కొట్టుకోవడం
పానం దస్కుమనుడు : భయపడడం
పానం దీసుకునుడు : ఆత్మహత్య చేసుకోవడం
పానం పయిలం . ఆరోగ్యం జాగ్రత్త!
పానం బెట్టిండు : కాస్త ఆరోగ్యవంతుడయ్యాడని చెప్పడం
పానం మంచిగ లేదు : అనారోగ్యం
పానం మెత్త మెత్తగ ఉండుడు : ఒంట్లో నలతగా ఉండడం
పానం సొల్లుడు : ఒళ్ళు తూలడం
పానమసోంటి సుట్టం ఆత్మబంధువు
పానా పాన సోపతి : ప్రాణ స్నేహం
పానా పానం : ఆరోప్రాణం, బహిఃప్రాణం, పంచప్రాణాలు
పానాదులు : సంది
పానాల గుత్తోడు : హంతకుడు
పానాలు :,బండిపానాలు (spanners)
పాన్ : తమలపాకు
పాన్ దబ్బా : కిళ్ళీబడ్డి, కిళ్ళీకొట్టు

పాన్కం : పానకం, పాకానికి రావడం
పాప : పాపాయి
పాపం దాకుడు : పాపం చుట్టుకోవడం
పాపకారి(మనిషి) : పాపాత్ముడు
పాపట బిల్ల : పాపిట ధరించే నగ
పాపాత్ముడు : పాపాత్ముడు
పాపుడు(అలుమగల్ని) : పాపడం, (కుటుంబాల్ని) విడదీయడం
పాపెర : పాము లాంటి చేప
పాపెర కాయ గొట్టాలు : వెదురుగొట్టంలో పాపెరకాయలు పెట్టి ఒక చిన్న పుల్లతో నెట్టి కొట్టే ఆట
పాపోసుల పూజ : చెప్పులతో శిక్షించడం
పాపోసులు, పాపూసులు : చెప్పులు (పాద పోషకాలు), బూట్లు
పాప్డ : అప్పడం
పాబంది, పావంది(పర్షియన్ పదం) : నిర్ణయం, కట్టుబాటు
పాము చాపలు : పాపెర్లు
పాము చెవులు : చాలా కీన్ గా, శ్రద్ధగా విన గల్గిన చెవులు
పాయి కాన(ప) : కక్కోసు, మరుగుదొడ్డి
పాయిదా(అరబిక్ పదం) : లాభం, ప్రయోజనం
పాయిరం : పావురం, ప్రేమ, గారాబం,అభిమానం
పాయె : పోయె(ను), వెళ్ళాడు
పారం : ఫారమ్ -Form
పారం కోడి : బ్రాయిలర్ కోడి
పారటాకులు : వనవాసులు బట్టలకు బదులుగా కట్టుకునేవి
పారి : సారి, తడవ, పర్యాయం, తూరి
పారిన్ బోవుడు : విదేశాలకు వెళ్ళడం
పారుడు : గ్రహణి, విరేచనాలు
పారుడు(పెన్ను) : రాయడం
పారేత్తు : పారేద్దును, పారవేద్దును
పారేసుడు : బాధ్యతగా కడదాకా తల్లిదండ్రులకు సేవలు చేయడం
పార్ అవుడు : ఆటలో గోలీలు మొదలైనవి గీత దాటి దూరం పోవడం
పార్కం(నీటి) : ప్రవాహం, ఆయకట్ట
పార్వతులోల్లు : శివుని పేరు మీద పెళ్ళి లేకుండా వుండే స్త్రీలు
పార్శపు నొప్పి : తలకు ఒక పక్కన వచ్చే నొప్పి
పార్శోల్లు : ఇరాన్ దేశీయులు, పారశీకులు
పాల (పిట్ట) : పాలగుమ్మ
పాల గోకు : పాల గోకుడు
పాల పండ్లు : వృద్ధులకు పండ్లూడి మళ్ళీ వచ్చిన పండ్లు
పాల విందె : నల్లికళ్లపాము, నకిరీ
పాలమూరు . మహబూబ్ నగర్ (పాలు, మోరు (చల్ల) ఒకప్పుడు సమృద్ధిగా ఉన్న ఊరు)
పాలా పడియం : పాలు, పిండి, చక్కెరతో చేసిన పాయసం
పాలాకులు : ఒక రకం వరి
పాలాగ్రం : మొక్క జొన్న అట్ల మీదికి వేసుకునే పాయసం లాంటిది
పాలాయిన : పాలబ్బాయి
పాలి యాల్ల, పాలిచ్చేయాల్ల · పాలిచ్చేవేళ
పాలిది గాదు పంగది గాదు : దాయాదులు కాని వాళ్ళు
పాలిశి మనిషి : మతలబీ మనిషి, డిప్లమేటు ?
పాలీకు : పల్లకి
పాలు : భాగం(మాంసం పళ్ళు మొదలైనవాటిలో)
పాలు పలుగుడు · పాలు విరగడం
పాలు పొంగిచ్చుడు . గృహప్రవేశ వేళ చేసే పని
పాలు మర్సుడు · పిల్లలు తల్లిపాలు తాగడం మరిచి ఘనాహారం తీసుకునే వయస్సుకు రావడం
పాలె : నాగేటి భాగం
పాలోనివా?పంగోనివా? . దాయాదివా?(పంగు- తమిళంలో పాలు, భాగం అని అర్థం)
పాలోల్లు : దాయాదులు
పావు : నూనె మొదలైన వాటి చిన్న పాత్ర
పావురం : పావురాయి
పావుల : పావలా
పాశి కల్లు : నిన్నటి కల్లు

పాశి నోరు : మొకం కడగని నోరు
పాశి పని : ఇల్లు ఊడ్వడం వంటగిన్నెలు కడగడం లాంటిపని, కిందటి రోజు మిగిలిన పని, ప్రాచి పని (ప్రాచి=తూర్పు) తెల్లవారగనే చేసే పని
పాశి పోవడు అన్నం లాంటివి చెడిపోవడం, ఎడబాసిపోవడం
పాశెం · పాయసం
పాసంగం : పడికట్టు, ప్రాసంగం, త్రాసులో పళ్ళేలు సమానంగా చేయడం
పాసు : పాచి
పాసుట్టు : పాదట్టు, పాదొట్టు, సాలె ,గూటి బూజు, పాదొట్రు
పాస్‌కు పోవుడు : మూత్ర విసర్జనకు వెళ్ళడం
పించన్, పించిని పెన్షన్, ఫించను
పింజం పింజం అవుడు : బితుకు బితుకు మనడం
పిండం : గర్భస్థ శిశువు
పిండి కూర పిండి బొద్ది కూర
పిండుదు(పాలు) : పితకడం
పిండుదు(బట్టలు) . ఉతకడం
పిండెం : గట్టిపిండం, ఘనాపాటి
పిక పిక లాడుదు : జనం కిటకిటలాడడం
పికరు(అరబిక్ పదం) : విచారం, బాధ, చింత
పికిలి పోవుదు : పిగలడం, పిట్లడం
పిక్క(కాలి) : చీలమండలకు పైన మోకాలి వెనుక భాగానికి కింద ఉన్న కాలికండ
పిక్క(మామిడి) : టెంక
పిక్కు : చిన్నబలపపు ముక్క, రిఫిల్
పిక్కు అవుదు : ఓడిపోవడం
పిక్కుటం బిగుతుగా వుండడం
పిచ్చ కుంట్లోల్లు : పిచ్చుక కుంట్లు
పిచ్చ(కాయ)లు : వృషణాలు
పిచ్చలకు పిడుదు పట్టినట్లు : కబంధ హస్తాల్లో ఇరుక్కున్నట్లు
పిచ్చలు కొట్టుదు : కోడెకు వృషణాలు చిదగ్గొట్టి ఎద్దును చేయడం
పిచ్చలు మాయం చేసెటోడు(వంగితే) : పశ్యతోహరుడు, మోసగాడు
పిచ్చల్ దప్పులు గొట్టుదు : విపరీతమైన భయం కావడం
పిచ్చి : పిచ్చ
పిచ్చి కొట్టుదు : పిచ్చకొట్టడం, విపరీతంగా కొట్టడం
పిచ్చి కోపం : విపరీతమైన కోపం, పిచ్చ కోపం
పిచ్చి చెట్లు : పనికిరాని రకరకాల మొక్కలు
పిచ్చి తనం : ఉన్మాదం
పిచ్చి ప్రేమ : విపరీతమైన ప్రేమ, వల్లమాలిన ప్రేమ
పిచ్చి లేసుదు : పిచ్చి పట్టడం
పిటాన పిరం : ధరలు మండి పోవడం
పిట్ట · పిచ్చుక, పక్షి
పిట్ట కతలు : ఉపాఖ్యానాలు
పిట్ట కూదు తినుదు : పిట్ట తిన్నంత తక్కువ కూడు తినడం
పిట్ట పియ్యి : (పక్షి) రెట్ట, పసికాష్టం
పిట్ట పిల్ల లెక్క నోరు దెర్సి సచ్చుదు : దయనీయమైన చావు
పిట్ట మ్యాత : పిట్ట తిన్నంత తక్కువైన తిండి
పిట్టకు పిట్ట సోపతోలె : చిలకా గోరింకల్లా
పిట్టకు పెట్టుదు : చనిపోయిన వారి కర్మ కాండలో ఒక తంతు
పిత్రోలు · పెట్రోలు
పిట్ల : శనగపిండి మొదలైన వాటితో చేసిన కూర
పిదాత : ఒక్కసారిగా, ఉన్నఫళంగా (పిడుగువాత)
పిడి : తరం, Generation
పిడి (కొడవలి) : పిడి
పిడికిట్ల వట్టుదు . అదుపులో పెట్టుకోవడం
పిడికెదు పిడికెదు : గుప్పెదు, పట్టెదు
పిదీల్ పిదీల్ : తరతరాలుగా
పిడుగు వద్దట్లు చేసుదు . అశనిపాతంలా
పిద్కల కుచ్చె . పిడకల రాశి
పిద్కలు ఏరుదు · ఏఱు పిడక, ఏఱు నుగ్గులు
పిద్దులు : కొణుజులు, పిడుజులు
పిద్స : ముద్ద
పిద్సలు : చిమ్మలి

పిత్కులు పిత్కులు : చిన్న ముక్కలు (పిల్లా పితకాలో పితక ఉంది కదా !)
పిత్తు పిత్తుకు : మాటి మాటికి, మాట మాటకు
పిత్తెమంత పిత్తెమంత : కొద్ది కొద్ది
పిన్నీసు : గుండు సూది
పిన్మడు : వరుడు (పెణ్ మగడు, పెణ్ అంటే స్త్రీ)
పిప్పల్లు, పుప్పిపల్లు : పుచ్చిన దంతాలు
పియ్యి లిత్తులు, నువ్వులు ఏరుక తినుడు : మహా పిసినారిగా ఉండటం
పిరం : ప్రియం, అధిక ధర
పిరాదు : ఆరోపణ, ఫిర్యాదు
పిరికి పిత్తులోడు : పిరికి పంద
పిరికి పోతు : పిరికి పంద
పిరికెడు పిరికెడు : పిడికెడు పిడికెడు
పిరీగ : ఫ్రీగా
పిర్యాదు(ప) : ఆరోపణ
పిర్రలు : పిరుదులు
పిర్రలు చూసి పీటలు ఏసుడు : ఏ ఎండకు ఆ గొడుగు పట్టడం
పిర్పిట్టెడు : గుప్పెడు, ఒక కొలత
పిలగ్ : ప్లేగు
పిలాస్టిక్ : ప్లాస్టిక్
పిలేటు : ప్లాటు
పిలేట్ : ప్లేట్
పిల్క జుట్టు : పిలక
పిల్ల : అమ్మాయి
పిల్ల గాదు : అబ్బాయి, వరుడు, పిల్లాడు, పిల్లోడు
పిల్ల జెల్ల : పిల్లాపాప, పిల్లా పితకా, పిల్లా పీచూ
పిల్ల తొవ్వ : పిల్లబాట కాలిబాట
పిల్ల పిన్మడు : వధూవరులు
పిల్ల పిలగాదు : వధూవరులు
పిల్ల పిల్ల తరం దాక : తర్వాతి తరాల వరకు
పిల్లంగొయ్య, పుల్లంగొయ్య : పిల్లన గ్రోవి
పిల్లను జూసుడు : పెండ్లిచూపులు
పిల్లల కోడి తీర్గ : తల్లికోడి తన పిల్లలతో వున్నట్లు (ఎప్పుడూ నలుగుర్ని వెంట బెట్టుకొని తిరగడం)
పిల్లల పురుగు : శిశ్నం
పిల్లలు : సంతానం
పిల్లలు గాకుంట ఆపరేషన్ : కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స
పిల్లాండ్లు : కాలి నాల్గవ వేలి నగ
పిల్లి ఏడిండ్లు దిప్పినట్లు : ఒక జాతీయం, చాలా కష్టపడి పిల్లల్ని సాకడం
పిల్లి గడ్డం : ఉల్లిగడ్డం, పిల్లగడ్డం, నాలుగైదు వెంట్రుకలున్న గడ్డం
పిల్లి పిల్లోలె తిరుగుడు : దయనీయంగా వెంట తిరగడం
పిల్లి పెసర : పిల్లపెసర, కాకిపెసర
పిల్లి వట్టిన కోడి తీరుగ : బిక్కు బిక్కుమనుకుంటూ, దయనీయంగా
పిల్లికి రొయ్యల మొల్తాదు : సామెత
పిల్లోలె వచ్చుడు : నిశ్శబ్దంగా రావడం, నంగ నాచిలా రావడం
పిష్పి : సంచి
పిస : పిచ్చి
పిస పిస చేసుడు : పిచ్చిపట్టినట్లు చేయడం
పిస బిత్తిరి : పిచ్చి+బిత్తర
పిసరు : బంగారం లాంటి వాటి మచ్చు
పిసి నాసి : పిసినారి(పిసినాసిలో శబ్దసామ్యం 'సి'-'సి')
పిసికి పోవుడు : జారిపోవడం
పిస్క వట్టుడు : పిసినారితనం ప్రదర్శన
పిస్కిళ్ళు : లేత జొన్నల ఆహారం, ఊచ బియ్యం
పిస్కుడు : గొంతు నులమడం
పీకు లాట : గొడవ
పీకుడు : వెళ్ళిపోవడం, చనిపోవడం, పెరకడం
పీకె : తాటి ఆకుతో చేసిన సన్నాయి లాంటిది
పీజు : ఫ్యూజు
పీట : పీరం
పీటీ సారు : పి.ఇ.టి. వ్యాయామ ఉపాధ్యాయుడు
పీడ దినాలు : సంక్రాంతికి ముందు నెలరోజుల నుండి మొదలైన చెడు రోజులు(పుష్యమాసం)
పీడిచ్చుడు : పీడించడం
పీతాంబ్రం : పట్టుచీర

పీతి గొడ్డెలు ఎండిన మలం
పీతిరి : పియ్యికి సంబంధించింది
పీతిరి కట్నం : ఆడపిల్లకు పెండ్లి చేసి పంపే టప్పుడు చాకలి వాళ్ళు అడుక్కునే కట్నం మొదలైనవి
పీతిరి గద్దలు : రాబందులు (నల్లని తెల్లని ఈకలు గలవి)
పీతిరి దొడ్డి · కక్కోసు
పీతిల ఇత్తు ఏరుక తినుడు : మరీ పిసినారి తనం
పీనాసి : పిసినారి
పీనాస్కం : పిసినారి తనం
పీన్గు : శవం
పీప(పోర్చుగీసు పదం) : బారెల్, పీపా
పీరీల గుద్దల కట్టె లెక్క వుండుడు : సన్నగా రివటలా వుండడం
పీరీల పండుగు · మొహర్రం, పీర్ల పండగ
పీర్తి : ప్రేమ, ప్రీతి, అభిమానం, మరులు
పీసిడి : పిసినారి, పిసిడి గొట్టు, పిసిని గొట్టు
పీసు : (మామిడి) పీచు
పీసు పీసు : పిసినారితనం
పీసు పీసు మనుకుంట : భయపడ్తూ
పీసుడు . చీట్ల పేకలు, ముక్కలు కలపడం, షఫిలింగ్?
పుంగి : నాగస్వరం, జీనుగ్రోవి
పుంజీతం : పులిజూదం, ఒక రకమైన ఆట
పుంటి కూర : గోంగూర, పుల్లటి కూర
పుకార్లు : వదంతులు
పుక్కడ్ కు పుక్యానికి : ఉచితంగా, ఫ్రీగా, ఉత్తపుణ్యానికి
పుచ్చు పట్టుడు : పుచ్చి పోవడం(తమిళంలో పూచ్చి అంటే పురుగు)
పుచ్చెలు(సీతాఫలం) : సీతాఫలంపై తొక్కలు
పుజూల్ గ(అ) : ఉత్తగా, అనవసరంగా, నిరర్థకంగా
పుటం బెట్టుడు : కొబ్బరికాయ రంధ్రాల ద్వారా లోపల పంచదార నింపి తంపిలో కాల్చడం
పుట్క : పుట్టుక
పుట్ట పురుగు లేదు : నివాసమూ, నివాసితులు లేని నిర్జనస్థితి
పుట్ట బంగారం : పుట్ట మన్ను
పుట్టలు ఏసుడు : అట్టలు వేయడం(పుస్తకాలకు)
పుట్టి : ఎనిమిది పల్లాలు?
పుట్టిందో నాడు సచ్చిందో నాడు : పిరికి పంద క్షణ క్షణం చస్తే, సాహసి ఒకేసారి చస్తాడు
పుట్టిక : చిన్నగంప(కన్నడంలో పుట్ట అంటే చిన్న అని అర్థం)
పుట్టిచ్చి : కల్పించి
పుట్టిల్లు : పుట్టినిల్లు
పుట్టు గుడ్డి : జన్మతో కబోది
పుట్టు పూర్వం మేనమామ ఎరుక అన్నట్లు : సామెత
పుట్టు రే బండ : పుట్టినిల్లు
పుట్టు వడి : పుట్టుక, పుట్టుబడి
పుట్టులు పురుల్లు : ప్రసవాలు మొదలైనవి
పుట్టె దప్పులు : బోలెడు అప్పులు
పుట్టెడు బల్గం : గంపంత బలగం
పుట్నాలు : వేపుడు పప్పు, వేపుడు శనగలు
పుడ : పాకెట్ (బిస్కట్), పొట్లం
పుడీల రాయుడు : మాటకారి?
పుత్కం : పుస్తకం
పుత్తె మట్టెలు : పుస్తె(తాళి) మెట్టెలూ
పునాస పంట : పునర్వసులో వేసినది
పునాస, యాసంగి : ఖరీఫ్ , రబీ
పున్కుడు : తడమడం, వెతకడం
పున్కులు, పూర్ణాలు : పుడుకులు, పుణుకులు
పున్యం : దయ, పుణ్యం
పుబ్బ : పూర్వ ఫల్గుని
పురస్తు : విశ్రాంతి, హాయి, నిశ్చింత
పురాంగ, పురాగ, పురాత : పూర్తిగా
పురానం బెట్టుడు (మల్లేదో) : సుదీర్ఘ ఉపన్యాసం లాంటిది మొదలు పెట్టడం
పురిసెడు : అరచేతిలో పట్ట దగినంత, పిడికెడు
పురుగు : మనిషి, కీటకం
పురుగు బూసి : పురుగూ పుట్రా
పురుడు : బారసాల
పురెక్కిచ్చుడు : రెచ్చగొట్టడం
పుర్ర : ఎడమ
పుర్రె : బుర్ర, పుచ్చె

పుర్సత్ (అ) : విశ్రాంతి
పుర్సాల్లు, పురుసాలు : వృషణాలు (పురీషద్వారానికి దగ్గరగా వున్నందువల్ల పుర్సాల్లు అన్నారా? లేక పురుషులకు వుండడంతో అన్నారా?) .
పుల గంద : కంద
పులి కాపు : చింతపండుతో దేవతామూర్తుల్ని శుభ్రం చేయడం
పులి పచ్చి : ఉలిపచ్చి, నులిపచ్చి
పులి శింత కాయ : ఒక రకం చింతకాయ. కేవలం తినడానికి మాత్రమే వాడుతారు, సీమ చింతకాయ
పులుసులకు బొక్క లేకుంట దంచుదు : విపరీతంగా దండించడం
పులె గండు మనిషి : తిండి పోతు
పులోటు : ఫ్లూటు
పుల్క లచ్చుదు : పులకరం రావడం
పుల్కలు : నూనె వాడకుండా సన్నగా చేసిన గోధుమ రొట్టెలు
పుల్కాసులోలె చూసుదు : దయనీయ దృక్కులు
పుల్కు పుల్కున ఏడ్సుదు : దయనీయంగా ఏడ్వడం
పుల్గం : ముద్దాన్నం
పుల్గం బోసుదు : ప్రారంభించడం
పుల్ల గూర : పులుపు గల కూర
పుల్లరి : పశువుల మేత మీద వేసిన పన్ను
పుల్లల శీపిరి : ఈత కమ్మలతో చేసింది కాక పుల్లలు గలది
పుల్లలు : చితుకులు, చిదుగులు
పుల్లలు ఏసుదు : బొడ్డు పైన వాతలు వేయడం (పిల్లలకు)
పుల్లలు పుల్లలు అవుదు(అన్నం) : విడివిడిగా కావడం
పుల్లలు వెట్టుడు జోక్యం చేసుకోవడం, అడ్డగించడం
పుల్లల్ డబ్బి : అగ్గి పెట్టె
పుల్లావు : తెల్ల ఆవు (కపిలధేనువు?)
పుల్లెందులు . కష్టాలు, అగచాట్లు, తిప్పలు, ఇబ్బందులు, భగీరథ ప్రయత్నాలు, విశ్వప్రయత్నాలు
పుల్సరం ఏసినట్లు : పుల్లటి త్రేన్పులు వచ్చినట్లు
పుల్సు . చారు
పుల్సులకు ఎముక లేకుంట దంచుదు : విపరీత దండన, మక్కెలిరగదన్నడం
పువ్వులల్ల బెట్టుకుని చూసుదు : అపురూపంగా ప్రేమగా సాకడం(ముఖ్యంగా తల్లిదండ్రుల్ని)
పుస పుస పోవుదు, పుస్స పుస్స పోవుదు : విసవిసా వెళ్ళడం
పుస్కి పోవుదు : చేతుల్లోంచి జారిపోవడం
పుస్కున : అకస్మాత్తుగా, ఒకవేళ
పుస్తెలు : తాళి
పూ బెల్లం : స్వచ్ఛమైన బెల్లం
పూజకు పూజ : సున్నకు సున్న
పూట పండోలె నానుదు : వర్షాలకు భూమి బాగా తడవడం
పూటికె : కూడిక, పూడిక
పూట్కం : ప్రారంభించడం,పూనిక
పూత : నోరు పెచ్చడం
పూన కులోల్లు : పద్మశాలీల ఆశ్రిత కులం (కూనపులివాళ్ళు)
పూన పైంటు : పైకి క్రిందికి ఒకే కొలతలతో వున్న తెల్లని ఫ్యాంటు
పూనింది? (ఏం) : ఆవహించింది?
పూర : పూర్తిగా
పూర్నం . పోలె మధ్య నిండుగా పెట్టేది
పూర్నీలు : టపంచె, పిస్తోలుకు పెట్టి కొట్టే దీపావళి పూర్నీలు
పూలు పండ్లు : కన్యాపూజ, లక్ష్మీ పూజ
పూలు, పూల్గు : వంతెన
పూల్గు బొక్క : ఎముక మూలుగు
పూస గుచ్చినట్టు : వివరంగా
పూస గుచ్చే పొద్దు(ఉండది) : అల్పసమయం (పుష్యంల పూసగుచ్చే పొద్దుండది)
పూస బొక్కలు : వెన్నుపూస ఎముకలు
పూస వేర్లోల్లు : పూసలు, పేరులు(దండలు) అమ్మేవాళ్ళు

**పెంక** : మట్టి పెనం
**పెంకలోలె నల్లగ అవుదు** : నగలు నల్లబడడం
**పెంకాసులు** : పెంకులు
**పెంచు** : పెంక, మంగలం
**పెంట** : ఎరువు, తలనొప్పి
**పెంట మీద పెంట వడుదు** : ఉన్నోడు ఉన్నోడికే పెట్టడం, లేనోడు ఉన్నోడికే పెట్టడం
**పెంటర** : క్షవరం, కటింగ్ , క్రాఫ్
**పెండ** : పేడ
**పెండ కజ్జురం** : పిండఖర్జూరం?
**పెండ కడి** : పేడముద్ద, మందబుద్ధి (మృత్పిండం లాంటివాడు)
**పెండ గౌరమ్మలు** . గొబ్బిళ్ళు
**పెండ వెట్టుదు** . విఫలుడవడం
**పెండె** : ఎనుగర్ర, వాసాల మధ్య కొట్టిన కట్టె
**పెండ్లవుదు** : శిక్ష పడడం
**పెండ్లాము నాలిని తిట్టుదు** : పెళ్ళాం మొదలైన వాళ్ళను తిట్టి పోయడం
**పెండ్లి** : పెళ్ళి
**పెండ్లి కొడుకు** : వరుడు
**పెండ్లి నడక** : మెల్లగా నడవడం
**పెండ్లి పందిరి** : కల్యాణ మంటపం
**పెండ్లి పిలగాడు** వరుడు
**పెండ్లి పిల్ల** : వధువు
**పెండ్లి పీటలు** వధూవరులు పెళ్ళిలోకూచునే పీటలు
**పెండ్లి పెండ్లాం** చేసుకున్న భార్య(మారు మనువుతో వచ్చింది కాదు)
**పెండ్లి పెట్టు కునుదు** . లగ్నపత్రిక రాసుకోవడం, నిశ్చితార్థం
**పెంపు అవుదు** . అభివృద్ధి కావడం
**పెంపు చేసుకోవాలె** : అభివృద్ధిలోకి రావాలి
**పెంపుకానికి వచ్చుదు** : దత్తతకు పావడం
**పెగ్గెలు** : ప్రజ్ఞలు, ప్రగల్భాలు
**పెచ్చుదు** : నోరు, కాలి వేళ్ళ సందుల్లో పుళ్ళుకావడం
**పెచ్చులు** : హెచ్చులు , సున్నం మొదలైన వాటి పెచ్చులు
**పెచ్చెరువు** : పెద్ద చెరువు
**పెట్టు** : దెబ్బ, సమానం(వాడు ఇద్దరి పెట్టు)
**పెట్టు వోతలు** : లాంఛనాలు
**పెట్ల** : ఒక్క పెట్టున, దెబ్బకు, అకస్మాత్తుగా, పెట్టుల, పెటిల్లున
**పెడ దిర్గుదు** : ఒక్కటనుకుంటే మరొకటి కావడం, చెడిపోవడం
**పెత్రమాస, పెద్దలమాస** : మహాలయామావాస్య
**పెదువులు** : పెదిమలు
**పెద్ద అవుదు** : రజస్వల కావడం
**పెద్ద ఆపరేషన్** : మేజర్ ఆపరేషన్, శస్త్ర చికిత్స, సిజేరియన్స్
**పెద్ద ఆపీసర్లు** . ఉన్నతాధికారులు
**పెద్ద ఏగి** : ఒక రకం వేగి
**పెద్ద కర్మ** : ద్వాదశ దినకర్మ
**పెద్ద కూర** . ఎద్దు మాంసం
**పెద్ద గటం** : ఘటికుడు
**పెద్ద గునం** : ఉదారత్వం
**పెద్ద చప్పుడోల్లు** : బ్యాండ్ మేళం
**పెద్ద చీర** . పెళ్ళిలో వధువుకి తీసుకున్న అతి ఖరీదైన చీర
**పెద్ద చెయ్యి** : ఎముకలేని చెయ్యి
**పెద్ద తనం** : వృద్ధాప్యం, ముసలితనం
**పెద్ద తల్కాయలు** : ప్రముఖులు
**పెద్ద దర్వాజ** : సింహద్వారం, వీధి తలుపు
**పెద్ద దవాకాన** : ప్రభుత్వాసుపత్రి
**పెద్ద నేలు** : కాలి బొటన వ్రేలు
**పెద్ద పిట్ట** : గుడ్లగూబ
**పెద్ద పీట** : అగ్రాసనం, అగ్రతాంబూలం, ఇప్పటి డెకోలమ్ కాట్ లాంటి మంచం సైజులో ఉన్న బల్లపీట
**పెద్ద పులి** : బెబ్బులి, శార్దూలం
**పెద్ద పులి చూపు** : వెనక్కిగాని, పక్కలకు గానీ చూడకుండా ఒకే వైపు చూడడం
**పెద్ద పుష్యాల** : పుష్యమి
**పెద్ద పూసాల** : పునర్వసు
**పెద్ద పెద్ద చెట్లు** : భారీ వృక్షాలు, వృక్షాలు
**పెద్ద పెయ్యి(మనిషి)** : భారీకాయం

పెద్ద బజారు : రాచవీధి
పెద్ద బడి : ఉన్నత పాఠశాల
పెద్ద బతుకమ్మ : బతుకమ్మ పండుగ రోజు పేర్చే రెండింటిలో పెద్దది
పెద్ద బాపు : పెద్దనాన్న
పెద్ద బాలశిక్ష: మంచి ప్రణాళికతో ప్రామాణికంగా తయారైన వాచకం
పెద్ద మనిషి అవుదు : రజస్వల కావడం
పెద్ద మనిషి అవుదు(కొబ్బరికాయ) : టెంకాయ మురిగిపోయినపుడు అంటారిలా
పెద్ద మనిషి తనం : పెత్తనం, నాయకత్వం
పెద్ద మన్సు చేసుకునుదు : ఔదార్యాన్ని చూపడం
పెద్ద మాంసం : గోమాంసం, ఎద్దు, గేదె మొదలగు వాటి మాంసం
పెద్ద మాదిగోదు : కట్టుబానిస అనే అర్థంలో వాడుతారు
పెద్ద రాత్తిరి లేసుదు : మధ్యరాత్రి లెగడం
పెద్ద రోగం : కుష్టువ్యాధి
పెద్ద లోకులు : నాగరికులు, విద్యావంతులు, మోతుబరులు
పెద్ద వాగు : నది
పెద్ద వాన : భారీ వర్షం
పెద్ద సదువులు : ఉన్నత విద్యలు
పెద్ద సారు : Headmaster, ప్రధానోపాధ్యాయుడు
పెద్దంత్రం చిన్నంత్రం లేకుంట : చిన్నా పెద్దా తేడా లేకుండా
పెద్దగ చూసుదు : గౌరవించడం
పెద్దమ్మ : జ్యేష్ఠాదేవి, ముదిరాజ్ ల కులదేవత, పెత్తల్లి
పెద్దమ్మలోల్లు : పెద్దమ్మ దగ్గర పూజ చేసే వాళ్ళు
పెద్దల కిచ్చుదు · పితృతర్పణం
పెద్దలల్ల కల్సుదు : చనిపోవడం
పెద్దలు కనవడుదు : తాతలు గుర్తుకు రావడం
పెద్దలు జచ్చినంత దుక్కం : విపరీత బాధ
పెద్దల్ల కల్సుదు : చనిపోవడం
పెద్దాయి : పెత్తల్లి
పెద్దిర్కం : పెద్దరికం
పెద్దులి : గీత కార్మికుల పనిముట్టు
పెద్దోదు : పెద్దాడు, పెద్ద వాడు
పెద్దోల్లు : హరిజనులు
పెనుక : మట్టి పెనం
పెన్నుద్ది : పెద్ద ఆటగాడు(కోలాటం మొదలైన వాటిల్లో)
పెన్మిటి : మగడు
పెబ్బె : నాయకుడు(తరగతి మొదలైన వాటికి)
పెయి కదుక్కునుదు : స్నానం చేయడం
పెయి కాక : జ్వరం
పెయి గరం : జ్వరం
పెయి పొంట ముండ్లచ్చుదు : శరీరమ్మీద తేళ్ళూ , జెర్రులు పాకినట్లుండడం, జలదరింపు
పెయి సబ్బు : టాయ్‌లెట్ సోప్ (ఒంటి సబ్బు), మెయిసబ్బు
పెయిన వట్టుదు : ఒంట పట్టడం, వంట పట్టడం
పెయినింద బట్టలు, సొమ్ములు పెట్టుదు : వస్త్రాదులను కానుకలుగా పెట్టడం
పెయిల బుగులు లేదు : నిర్భయత్వం
పెయ్య : ఆడదూడ
పెయ్యన్ని కండ్లుండాలె : చిన్నపిల్లలు మొదలగు వారిపట్ల జాగ్రత్త వహించాలి అని చెప్పడం
పెయ్యి : శరీరం, మెయ్యి, ఒళ్ళు (ఒళ్ళూ పై తెలియకుండా)
పెయ్యి బరువవుదు : బద్ధకస్తుదు కావడం, జ్వరం రావడం
పెయ్యి అంత పుందు పుందు అవుదు : ఒళ్ళు హూనం కావడం
పెయ్యి చేసుదు : లావు అవడం
పెయ్యి తిర్గుదు : ఒళ్ళు తూలడం
పెయ్యి నింద కండ్లు పెట్టుకునుదు : ఒళ్ళంతా కళ్ళ చేసు కోవడం
పెయ్యి పచ్చిపుందు అవుదు : ఒళ్ళు గుల్ల కావడం లేదా హూనం అవడం
పెయ్యి పులిసినట్లు అవుదు : బాగా అలసిపోవడం
పెయ్యి మందమవుదు : లావు అవడం

పెయ్యి మీద రోమాలు లేశి నిలవడుడు : రోమాంచం, గగుర్పాటు, జలదరింపు
పెయ్యిన వట్టుడు : ఒంట బట్టడం
పెరడు : ఇంటివెనుక చోటు, దొడ్డి, భూమి
పెరుక : ఒక కులం
పెరుగు వాటు : పెరుగుదల
పెరుమాల్లు . కల్లుకుండ (శ్రీ వైష్ణవులలో సంకేత భాష)
పెల్ల : మట్టిగడ్డ, పెళ్ళ
పెసర్లు : పెసలు
పేండ్లు : పేలు
పేగు : చిన్నగుడ్డ
పేగులు ఒర్రుడు : కడుపులో ఎలుకలు పరుగెత్తడం
పేగులు తెగేటి విషం : కాలకూట విషం
పేటలు : వరుసలు (నగలకు సంబంధించిన)
పేటి వక్కలు : నల్లటిపోకలు
పేడ, పేడా : స్వీటులో రకం, పాలకోవా
పేడి మూతి : మీసాల్లేని ముఖం
పేడు : కొయ్య, చెక్కపేడు
పేడెత్తుడు : నొసట పెట్టుకున్న బొట్టు మొదలైనవి సరిగా అంటుకుని ఎండి పగిలి పోవడం
పేనం : పెనం
పేనీలు : పేణీలు
పేరీదు : పెద్ద ఈత చెట్టు
పేరీస్తు : జాబితా
పేరు : దండ
పేరు ఎల్లుడు : ప్రఖ్యాతి వహించడం, పెట్టింది పేరు అవడం
పేరు పెట్టుడు : నామకరణం
పేరు మాసి పోవుడు : ఒక వంశం మొత్తంగా తెరమరుగు కావడం, చనిపోవడం
పేరు వోవుడు : పేరు గాంచడం
పేరుకు అచ్చుడు : పేరు ప్రఖ్యాతులతో అభివృద్ధిని సాధించడం
పేరుడు : నీళ్ళు మొదలైనవి తేరుకోవడం
పేర్చుడు : తీర్చిదిద్దడం(బతుకమ్మ మొదలైనవాటిని)
పేర్నాల వెట్టుడు : వెక్కిరించడం(పేరు, నామాలను పెట్టి వెక్కిరించడం)
పేర్పు : కుండ(ఈ సల్ల పేర్పు యాడ కొన్నరు?)
పేలు : ఫెయిల్ , తప్పడం, విఫలం, వైఫల్యం
పేల్క : చిన్నగుడ్డ, పీలిక, పేలిక
పేషి : శాఖ
పేష్కారు : సూపరింటెండెంట్
పై కర్చులు : మీది ఖర్చులు
పై గొట్టుడు : పోటాపోటీగా బండ్లను వురికించడం, పైకొల్పడం, ఒక బండిపై మరొకటి దాటి వెళ్ళడం, పయ్య గొట్టడం
పై యోడు : పైవాడు, దేవుడు
పైంటు : పంట్లాము, ప్యాంటు
పైకం : డబ్బు
పైకి : లో(వల)- (ఇవ్వీటి పైకి ఏది మంచిగున్నది- వీటిల్లో ఏది బాగుంది)
పైకి రావాలె : వృద్ధిలోకి రావాలి
పైజామా : ప్యాంటు లాంటిదే కానీ పైనుండి కిందికి సమానంగా వదులుగా ఉండేది, పూనపైంటు, పాజామా
పైడి కంటె : (పయిడి, పసిడి), పగిడికంటె, గుడ్లగూబ
పైడి ముడుపు : నిశ్చితార్థం(కొంగున బంగారం ముడివేసే పెళ్ళి ఆచారం)
పైడీలు : ఫెడల్
పైతాపులు : సాక్స్
పైత్యం : పిచ్చి
పైదల్ : పాదసంచారం, కాలినడక
పైనం : ప్రయాణం
పైనం బోవుడు : పయనం కట్టడం
పైర : కాపలా? పహారా, మామిళ్ళు పూయడానికి ముందే వీచే గాలి
పైర కిద్చుడు : జన్నెకు వదలడం, గాలికి విడవడం
పైరవి, పైరవీ (ప) : సిఫారసు
పైరింగ్ : (తుపాకీ) కాల్పులు
పైలం : పదిలం, జాగ్రత్త, భద్రం
పైలి : మొదటి తారీకు

పైల్వానోల్లు(ప) : పహిల్వాన్లు, మల్లయోధులు
పైస గల్లోల్లు : ధనవంతులు
పైస గుద్దల బాగోతం : దబ్బులకు లేని వాడు దుబ్బుకు కొరగాడు
పైస పలానికి : దబ్బులూ గ్రట్రాలకు
పైస పోతె పానం బోతది : దబ్బులంటే పడిచావడం
పైస మీద ఐమ : దబ్బుల మీది యావ
పైనకు పియ్యి దినుడు : నానా గడ్డీ కరవడం(డబ్బులకొరకు)
పైసల చెట్టు : నిధి, నిక్షేపం(నువ్వు నన్ను దబ్బులడుగుతున్నవ్. మా ఇంట్ల పైసల చెట్టు వుందా?)
పైసల మనుషులు : డబ్బు మనుషులు
పైసలు : డబ్బులు, శాతం
పైసలు ఎన్నేసుడు : డబ్బులు కూడ బెట్టడం
పైసలు పారేసి బెద్దలు ముల్లె గట్టినట్లు : ఒక సామెత
పైసలు పిల్లల్ని చేసుడు : దాచిన డబ్బులు దినదిన/ ధనధన ప్రవర్ధమానం కావడం
పైసలు పుచ్చి పోవుడు : ధన సమృద్ధి
పైస్లా : నిర్ణయం, తీర్మానం
పొంకండ్లు గొట్టుడు : పోకడలు పోవడం
పొంకనాలు : పెగ్గెలు
పొంగుడాలు : ఒక రకం వంటకం
పొంచులు ఇనుడు : పొంచి ఉండి రహస్యంగా ఇతరుల మాటల్ని వినడం
పొంట, పొంటి : పేరున (కొడుకు పొంట రెండెకరాలు వున్నయి), ప్రక్కన, పొంత, వెంట(దారంట), చెంత, మడివాలు మాచయ్య యదుగుల పొంత-పాల్కురికి
పొంటె : పూట, షిష్ప, పురట, పొరట, పుంట
పొందిచ్చుడు : అమర్చడం, నిర్మించడం(ఊరు, పొయ్యి మొదలైనవి)
పొక్క : బొక్క, పొట్ట
పొక్కలు . బాకీలు
పొక్కిలి : నేల గుంతలై పొక్కిలి పొక్కిలి కావడం(తమిళంలోని పొక్కిల్ అంటే నాభి నుండి వచ్చింది. నాభి గుంతలా ఉంటుంది కదా)
పొక్కు : బొబ్బ
పొక్త : పక్వత, పరిణతి, చాలా బాగా, Perfect గా, Matured state అన్నమాట
పొగేసుకునె తందుకు పనికి రాదు : ఎందుకూ చాలదు
పొగేసుడు : ఉసి గొల్పడం
పొచ్చు : మామిడి పచ్చడిలో ఒక రకం
పొటాషు , పొటాసు : గంధకం
పొట్కు : (రోకటి)పోటు
పొట్ట తిప్పలకు : ఉదరనిమిత్తం,కూటికోసం
పొట్ట తిప్పలకు జేరి పోతులు ఆడిచ్చుడు : కూటికోసం కోటివిద్యలు, ఉదరనిమిత్తం బహుకృత వేషం
పొట్ట తోని ఉండుడు : గర్భవతిగా వుండడం
పొట్ట పూజ : తిండి
పొట్టి ముల్కలు : వరిలో ఒక రకం
పొట్టు పొట్టు తిట్టుడు కొట్టుడు : చెడామడా ఎడాపెడా తిట్టడం కొట్టడం
పొట్టె : తాటి మట్టపై ఉన్న లేతాకు పచ్చని పొర
పొట్టె గాండ్లు : పిల్లలు
పొట్ల కాయ పచ్చడి : పెరుగూ, పొట్లకాయతో చేసే పచ్చడి
పొడ : ఛాయ, నీడ, ప్రసక్తి ఊసు, ఎండపొడ(వడ్లు ఇంకొక్క పొడ ఎండాలె) .
పొడి కారం : కారప్పొడి
పొడి దగ్గు : కఫంలేని దగ్గు
పొడి మిరం : మిరప్పొడి
పొడి మెతుకులు : వ్యంజనం లేని అన్నపుమెతుకులు
పొడుగవుడు : వృద్ధిలోకి రావడం
పొడువులకు పోవుడు : పెగ్గెలకు వెళ్ళడం
పొడ్సు కచ్చుడు (రేషం) : తన్నుకురావడం(రోషం)
పొతం చేసుడు(గింజలు) తాలు లేకుండా చూడ్డం
పొత్తి జుట్టుడు : నాలుగు మూలల్లో చెంబులుంచి దారాలు చుట్టడం, బూడిదతో ధాన్యపు రాశికి గుర్తులు వేయడం, మనిషి పాడు దృష్టి వల్ల కూరగాయలకు తెగుళ్ళు సోకాయని వాటిని వీధిలోని బూడిద వలయాల్లో పెట్టడం
పొత్తు లేదు(దానికి దీనికి) : పొంతనలేదు

పొత్తుల : ఉమ్మడిగా
పొత్తుల బ్యారం ఉమ్మడి వ్యాపారం
పొత్తెంగ తినుడు దట్టంగా తినడం
పొత్రం · నూరెడి గుండ్రాయి
పొద్దటీలి : ఉదయం
పొద్దీకి, పొద్మీకి : రాత్రిల్లు, సాయంత్రం
పొద్దు : సూర్యుడు, ఎండ, సమయం, పర్యంతం(వాడు రెండేడ్ల పొద్దు పని చేసిందు)
పొద్దు గడ్పుడు . కాలక్షేపం
పొద్దు గూకుడు : అస్తమించడం, సూర్యుడు పశ్చిమాద్రి చేరడం
పొద్దు పుచ్చుకునుడు : కాలక్షేపం చేయడం
పొద్దు మాపు రాత్రింబవళ్ళు, పొద్దస్తమానం
పొద్దు మునుగుడు : పొద్దుగుంకడం, సూర్యాస్తమయం
పొద్దు వంగుడు : పగలు పన్నెండు గంటల తర్వాత సూర్యుని స్థితి
పొద్దు వంగుదల : సూర్యాస్తమయం
పొద్దు వోయి వచ్చుడు ఆలస్యంగా రావడం
పొద్దుం జాముల . సాయంకాలం
పొద్దుం దాక : పగలంతా, పొద్దస్తమానం
పొద్దుందాక గొల్సినా ఏలెడు లేదు : సమవుజ్జీ కానివాడు
పొద్దుగాల్ల, పొద్దున, పొద్దునట్టు ఉదయం
పొద్దుగూకు జాం : సాయంత్రం
పొద్దున : ఉదయం
పొద్దునట్టు : పొద్దుట, ఉదయం
పొద్దులు(పడుడు) : గర్భవతికి 9 నెలలు నిండిన తర్వాతి రోజులు
పొద్దెక్కినంక : ఆలస్యంగా
పొన్క : పనక ? బండిలో ధాన్యాదులు పోయడానికి ఈత కాడలతో చేసినది
పొన్న : పొడుగునా(దారి పొన్న చూసుకుంట పోవాలె)
పొన్ను : రోకలికి చివరవుండే ఇనుప కడియం
పొప్పెడి : బొప్పాయి
పొయిన మట్టి : పోయింది కావచ్చు
పొయిల ఉప్పు ఏసినట్లు : ఒకరంటే మరొకరికి పడనట్లు – పచ్చగడ్డి వేస్తే భగ్గుమన్నట్లు
పొయిల కట్టెలు : వంటచెరకు
పొర్క : ఎండిపోయిన చెట్టుకొమ్మలు, రెమ్మలు
పొర్లాడుడు : చాలా కష్టపడడం, దొర్లడం
పొర్లుడు(మంచమ్మీద) : దొర్లడం, నేలబడిపొర్లి– పొల్కురుకి(పొంగి పొరలడం అంటాం, దొర్లడం అనం)పొర్లు దండాలే గాని దొర్లు దండాలుండవు
పొలగాడు, పొల్లగాడు : పిల్లవాడు
పొలాల అమాస : పశువుల పండుగ
పొలి : పంట, బలి
పొలేసుడు : అన్నంలో రక్తం కలిపి మెతుకుల్ని గొర్రెలు మొదలైన మందలపై వెదజల్లడం
పొల్ల : పిల్ల
పొల్లు పొల్లు కొట్టుడు : విపరీత దండన
పొల్లు వోకుండ చేసుడు : కచ్చితంగా చేయడం
పో : వెళ్ళు
పో యింటి : వెళ్ళాను(పోయి వుంటిని)
పోంగ బోడోడు రాంగ జుట్టోడు : పొడుపుకథ
పోంగ, పోంగ : పోగా పోగా
పోంచి : గడియారం లాంటి వెండి ఆభరణం
పోంటిన్ : ఫౌంటేన్ పెన్ను
పోంత్రిన్ : ఫౌంటేన్ పెన్ను
పోంద్రి : పొంది
పోక బంతులు : ఒక రకం బంతులు
పోక వక్కలు : వక్కపొడి, పోక చెక్కలు
పోకడ : గర్వం, పోక, పోవడం
పోగాలం : చేటుగాలం, పొయ్యేకాలం
పోగిట్ట, పోగిల్ల, పోగల్ల, పోగాల, పోజిక్క : వెళతాదేమో!
పోగు వోసుడు : వృద్ధిలోకి రావడం
పోగులు : మేక మొదలైనవి కోసి వేసే మాంసం పాళ్ళు
పోచమ్మ : ప్రజలను ప్రోచే, కాపాడే గ్రామదేవత
పోటు : చరుపు
పోటు గాడు : వీరుడు
పోటు పెట్టుడు : రోకలితో పోటు పెట్టడం
పోటువ : ఫోటో

పోట్రవుతు : కాలికి పోట్లు, దెబ్బలు కల్గించే దారి లోని రాయి
పోద గొట్టుకునుడు : పోగొట్టుకోవడం, కోల్పోవడం
పోద, పోదా : అబ్బాయీ !
పోడర్ : పౌడర్
పోడేల్ : పోతు, పొట్టేలు(గొర్రె , మేక మొదలైన వాటి)
పోత : కుట్టు, అల్లికలు, ఎంబ్రాయిడరీ
పోత పాలు : తల్లిపాలుగాక పట్టిన, పోసిన పాలు
పోత పోత : వెళ్తూవెళ్తూ
పోత రాజు : పోతురాజు, గణాచారి?
పోతానవు, పోతున్నవు : వెళుతున్నావు
పోతిని(రాక) : పోయితిని(రాక), (రాలేక)పోయాను
పోతు దుడ్డె : గేదెకు పుట్టిన మగ దూడ
పోదన చేసుడు : చక్కగా పోషణ చేయడం
పోదాడి : వెళదాం
పోద్దాడు : మగ తాటి చెట్టు, దీని కల్లు మంచిది
పోనన్నం(పోపన్నం) : రాత్రి మిగిలిన అన్నానికి పొద్దుట కారం, ఉప్పు కలిపి తాలింపు వేసినది
పోని గిలాస : గరాటు ఆకారంలోని స్పీకర్
పోని బియ్యం : (మసాలాలేని బిర్యానీ లాంటిది) బియ్యం తాలింపు వేసి ఉడికించిన అన్నం
పోనికి ఏసుడు : పోపు- తాలింపు వేయడం
పోనిత్తులు, పోని గింజలు : తాలింపు గింజలు
పోనియ్యి : పోనీ
పోను : వెళ్ళడానికి, (రాను పోను ఎంతయింది?)
పోన్ గంట, పోని గంట : ముప్పావు గంట
పోపిత్తుల డబ్బ : తాలింపుకై వాడే మిరప గింజలు, ఆవాలు మొదలైనవి వుంచుకునే పాత్ర
పోపు · నయం, మేలు
పోయిండా అంటె పోయిండు వచ్చిండా అంటె వచ్చిండు . సింగన్న వేమవరం వెళ్ళనూ వెళ్ళాడు... రానూ వచ్చాడన్నట్లు
పోయిండు : వెళ్ళాడు
పోయిన సారి : క్రితం సారి
పోయినేడు : గత సంవత్సరం
పోరగాండ్లు : పిల్లలు, అబ్బాయిలు
పోరగాండ్లు పొట్టిగాండ్లు : పిల్లా పీచూ
పోరడు : అబ్బాయి, పిల్లగాడు
పోరలు : పిల్లలు
పోరి : పోరి, డింభకం, పిల్ల, అమ్మాయి
పోరు : అరడి
పోరు వెట్టుడు : కొట్లాడ్డం
పోలు : పెళ్ళిలో నాలుగు మూలల్లో ఉన్న చెంబులకు చుట్టిన పోగులు, పోసిన బియ్యం
పోలుల పిత్తినట్లు : పెళ్ళి పోలులో అపాన వాయువు వదలినట్లు
పోలె : భక్ష్యం, బొబ్బట్లు
పోవడ : పోలిక
పోవుకుంట : పోతూ
పోవుడు : వెళ్ళడం
పోశమ్మ గుల్లె కల్లు పోసుడు : దాదాపు నిత్యం చేసే పని (ఒకప్పుడు)
పోశమ్మను ఎత్తుకచ్చుడు : దేనికైనా తెగించడం
పోశవ్వ (గుడి) : ప్రోచు అవ్వ, కాపాడు తల్లి, బ్రోచు తల్లిగుడి
పోశవ్వ తల్లి : మశూచికం
పోశవ్వ(గుడి) : ప్రోచు, అవ్వ, బ్రోచు తల్లి , కాపాడు తల్లి(గుడి)
పోశాకు (సి) : వేషధారణ
పోసుడు(గోచి) · బిగించడం(గోచీ)
పౌజు : సైన్యం
పౌడాలు : పగడాలు
ప్యాక : పేక ముక్కలు
ప్యాట : పేట, పెద్ద ఊరు
ప్యాక్టరి : ఫ్యాక్టరీ
ప్యాదోల్లు : పేదలు
ప్యాలాలు : మరమరాలు, పాప్ కార్న్, పేలాలు(పేలేగింజలు)
ప్రతాని : ప్రధాని
ప్లాస్టిక్ సంచి : పాలిథీన్ కవర్

## బ

బంక : జిగురు, గమ్
బంక తుత్తురు · లెక్కలోకి రాదని

బంక పీసు, బంక బల్లి . పిసినారి, పిసినిగొట్టు, బంకముచ్చు
బంక బెల్లమోలె : జీడిపాకం లాగా
బంక మన్నోలె(పట్టుకునుడు) : జిడ్డుగాడిలా తగులు కోవడం
బంక వట్టుకున్నట్టు : జీడిపాకం లాగా వదలక పోవడం
బంకులల్ల : బంగ్లా కింద
బంగం : భంగం
బంగారం : దసరా నాడు తెంపిన జమ్మాకు
బంగారం ఎగిరేసుకుంట వచ్చుడు నిర్భయంగా దొంగల భయం లేక రావడం
బంగారమా బాగ్గెమా : అపురూపం కానిది, లెక్కలోకి రానిది
బంగారు కొండ చిన్న పిల్లల్ని ముద్దు చేస్తూ అనే మాట
బంగారు పురుగు : అల్లనేరేడు మరియు బంగారు రంగుల్లో ఉన్న అందమైన ఒక పురుగు
బంగు : గంజాయి ఆకులు బాగా నూరి చేసిన మత్తు పదార్థం, బంగి
బంగుబాయి, బంగోయి తూగుటూయల
బంగుల, బంగ్ల : బంగళా, మేడ
బంచ రాయి భూములు, పంచరామి : పంచరాయి, బంజరు రాళ్ళ భూములు(ప్రభుత్వానివి)
బంచోత్ : బహున్ కా చూత్- అనే తిట్టు
బంజర్ దొడ్డి : బందెల దొడ్డి
బండ : చెమట పట్టని పాషాణ హృదయం
బండ కట్టం : మోటు కష్టం
బండ కింద చెయ్యిరుకుడు : ఇరుక్కుపోవడం, ధర్మసంకటస్థితి, ప్రమాదస్థితి
బండ గట్టుకుని బాయిల వడుడు · ఏమీ తోచనప్పుడు ఇలా అంటారు, ఫలితం చావే కదా!
బండ గుర్తు : కొండ గుర్తు
బండ పువ్వు : తాలింపులో వేసే సుగంధ ద్రవ్యం , రాతిపువ్వు
బండ మనిషి : పాషండుడు
బండ మీద నీల్లు/నూకలు పుట్టిచ్చుకొనుడు : ప్రతికూల పరిస్థితుల్లోనూ బ్రతకగల్గడం -
బండ మీద పావు సేరు పుట్టిచ్చుకొని బతుకుడు : స్వావలంబనతో మనిషి బతకడం (ప్రతికూల పరిస్థితుల్లోనూ)
బండ సాకిరి : అరవ చాకిరీ
బండకు కొడుత, బండ కుతుకుత : తల్లి పిల్లలను బెదిరించే పదం
బండకు బండ పైసలు వెట్టుడు : డబ్బులు నగదుగా, రొక్కంగా యివ్వడం - Solidగా యివ్వడం
బండకు బండ వుండడం : దిట్టంగా రాయిలా వుండడం(సాలీడ్ గా)
బండను తంతె పదారు వచ్చెలయ్యే పైసు : పైలా పచ్చీసు వయస్సు
బండారం : రహస్యం
బండారు : పసుపు
బండి : నాణెం
బండి బర్తి : బండికి సరిపడిన బరువు(లోడ్)
బండి రవుతి : శకటరేఫం
బందు కట్టం : మోటు కష్టం
బందు కదుగుడు : బండ బూతులు తిట్టడం, బూతు పంచాంగం విప్పడం
బండ్ల బాట : బళ్ళు వెళ్ళేదారి
బంతి : పంక్తి
బంతి గట్టుడు : వడ్లు రాలేందుకు కట్టల్ని ఎద్దులతో తొక్కించడం
బంతి పువ్వు లెక్క ఉండుడు(పిల్ల) : అందంగా బొద్దుగా వుండడం
బంతిల పర పక్షం, వల పక్షం : వివక్ష
బంతులు : బంతి పూలు
బందవస్తుగ(ప) : బందోబస్తుగా, పకడ్బందీగా
బందానం, బందానం చేసుడు : పాములు, దొంగలు మొదలైన వారి నుండి రక్షణ కొరకు మంత్ర పూర్వకంగా చేసే పని
బంది కాన : కారాగారం
బందీస్ · డ్యాం, ఆనకట్ట, (ట్యాంక్) బండ్
బందు వెట్టుడు : పని ఆపేయడం



92720

బందుకు : పక్కకు
బందూక్ : తుపాకి
బంద్ చేసుడు : కట్టేయడం, (ఫ్యాన్ మొదలైనవి), బంధం వేయడం
బకాయ : మిగులుబాకీ, ఏరియర్స్
బకాసురుడు : తిండిపోతు
బకీటు : బకెట్టు
బక్క పానం : బక్క పలుచని శరీరం
బక్కగ : పీలగా, సన్నగా, బక్కపలుచగా
బక్కలు : బక్క పలుచని ఎడ్లు మొదలైనవి
బక్కీదు : చాలా సార్లు గీయబడిన ఈతచెట్టు
బక్కోడు : బలహీనుడు
బక్ర గాడు : అమాయకుడు, వెర్రి వెంగళప్ప, మేకలాంటి అమాయకుడు
బక్షాలు : బొబ్బట్లు
బక్షీసు : కానుక
బగర్ : లేకుండా(నాకు ఒక్కనికి బగర్ శెక్కర చాయ యివ్వు)
బగల్ : జబ్బ, భుజం, వీపుపై భాగం
బగవంతా నారాయణా శంకరా : ఆపద లోనూ విసుగులోనూ దేవుని తలచుకోవడం
బగవంతుడు : భగవంతుడు
బగాయించుడు(ప) : పారిపోవడం, ఉరికించడం
బగారన్నం : మసాలతో తాలింపు వేసిన అన్నం, ఫ్రైడ్ రైస్
బగ్గ : బాగుగా, చాలా
బగ్గడు : మొరటు
బగ్గి : జట్కా
బగ్గు బగ్గుమనడం : పుండు పోటెత్తడం
బగ్గు మనుడు : కోపానికి రావడం, మండిపడడం
బచవత్ అవుడు : ఆపద తప్పడం
బచాయించుడు : బతకడం, ఆపద నుండి తప్పించుకోవడం
బచ్చ గాడు : పిల్లవాడు(ఏమీ తెలియని)
బచ్చలి కూర · బచ్చలాకు కూర
బజా(యే) . తప్ప, బదులు
బజారు . వీధి
బజే(చార్) : (నాలుగు)గంటల సమయం
బజ్జీల సోడ · వంట సోడా
బటాని ఉస్కె : భవన నిర్మాణంలో సన్నపు పనికై ఇసుకను జల్లెడ పట్టగా మిగిలినది
బటాయి : కౌలు సేద్యం
బటువు : ఉంగరం
బట్ట గాల్చి మీదేసుడు : మన మానాన మనం వున్నా నిందించడం, నీలాపనిందలు వేయడం
బట్ట దడ్పు వాన : శరీరంపై గుడ్డలు మాత్రమే తడువ గలిగేలా పడిన వాన
బట్ట పేగు : గుడ్డ పేగు
బట్ట పేగు, బట్ట పేల్క : గుడ్డపేగు
బట్ట సదురుడు : ఒంటిమీద తొలిగిపోయిన పైట మొదలైనవి సర్దుకోవడం
బట్టకు పొట్టకు : కూటికీ గుడ్డకూ
బట్టల సబ్బు : డిటర్జెంటు బిళ్ళ
బట్టల సోడ : చాకలిసోడా, కాస్టిక్ సోడా
బట్టలల్ల మూత్రం బోసుడు : పక్క తడపడం
బట్టలు : గుడ్డలు
బట్టలు తోల్లు అవుడు : గుడ్డలు బాగా మాసిపోవడం
బట్టలు బాతలు : గుడ్డలు వగైరా (బట్టలు, పాతలు)
బట్టలు సదురు కునుడు : పెట్టే బేడా సర్దుకోవడం
బట్టీ పెట్టుడు . భట్టీయం పెట్టడం
బట్టీ(ఇటుక) : ఆవము
బట్టు ముండ కొడుకు : భ్రష్టుడు
బట్టె బాజు : మోసగాడు
బట్టోల్లు : భట్రాజులు
బట్వాడా : పంపకం
బడ బడ మాట్లాడుడు : కల్లా కపటం లేకుండా మాట్లాడ్డం, ఉన్నదున్నట్లుగా మాట్లాడ్డం
బడాయి : ఆడంబరం, పెగ్గెలు
బడి : పాఠశాల
బడి పిల్లలు : పాఠశాల విద్యార్థులు
బడి పోరగాండ్లు : విద్యార్థులు
బడితె పూజ · బెత్తంతో శిక్షించడం
బడీ బాసన్లు : గిన్నెలూ గట్రా
బదుక్కు బదుగు : లావుగా

బడుగు బడుగు చేసుడు . పని మొరటుగా చేయడం
బడె గండు : చెట్టంత మనిషి
బడె చేసుడు  ఓవర్ చేయడం(చిన్న విషయాన్ని), అతి చేయడం
బడె తిప్పలు : చాలా కష్టాలు
బడే : పెద్ద
బడ్డిక : కబడ్డి
బడ్డు : లింగం, మగగురి
బడ్డెలు బడ్డెలు అవుడు (అన్నం) : గట్టిగా అవడం
బడ్తలు : బడితె కట్టెలు, దుడ్డుకర్రలు
బడ్తి . పెరుగుదల(జీతంలో)
బతి (మి)లాడుడు : బతిమాలడం
బతికి చెడుడు : జీవితంలో చాలా సుఖపడి తర్వాత కష్టాలు పడడం
బతికి బట్టకట్టుడు  పెంపు, వృద్ధిలోకి రావడం
బతుక పుట్టినోల్లు : ఇంకా చాలా ఏళ్ళు బతకాల్సిన ముందు తరాలు
బతుకమ్మ · తెలంగాణాలో స్త్రీలకు మాత్రమే పరిమితమైన పండగ, రకరకాల పూలతో బతుకమ్మలను పేర్చి దుర్గాష్టమి నాడు నీళ్ళలో గౌరమ్మలను వదులుతారు(ఇది శక్తి పూజకు సంకేతం)
బతుకు దెరువు : జీవనోపాధి, ఉపాధి
బత్క వోవుడు · వలసవెళ్ళడం
బత్త, బత్తా : బస్తా, బత్తెం, భత్యం
బత్తి  వత్తి, విద్యుద్దీపం
బత్తీల స్టౌ : వత్తులూ, కిరసనాయిలుతో నడిచే స్టౌ
బత్తీస పేర్లు : ముప్పైరెండు తియ్యని తినుబండారాలు కల్గిన దండ(తిరునాళ్ళలో అమ్ముతారు)
బత్తెం : భత్యం  కూలి
బదలాయించుడు  మార్చడం
బదల్ (అ) : చే బదులు
బదులు . ప్రత్యామ్నాయం, అప్పు, చే బదులు
బదులు చెప్పుడు : ప్రత్యుత్తరమివ్వడం
బదులుకొని వచ్చుడు : కూడ బలుక్కొని రావడం
బద్ది పోచమ్మ : వేములవాడలో వెలసిన దేవత(బద్దెగుని పేర)
బద్ది బద్నాం చేసుడు : నిందల పాలు చేయడం
బద్దిచేసుడు : నిందించడం
బద్దిచ్చుడు : నిలదీయడం, బద్దుల్నిచేయడం
బద్నాం : అపనింద
బద్మాష్ : దుర్మార్గుడు
బద్మాష్ గిరి : దుర్మార్గం
బద్రం : భద్రం
బనాయించుడు : వెక్కిరించడం
బనావు : సమంజసం
బనియా : కోమటి, పిసినారి
బనీను : బనియన్
బనుకులు, బదుకలు : ఇంటి ముందు భాగపు అరుగులు
బన్నసరం : రకరకాల మణుల హారం
బఫూన్ : విదూషకుడు, జోకర్
బప్ప : తండ్రి
బబ్బ : పాప్ కార్న్ లాంటి తిను బండారం
బబ్బులింగం : బబుల్ గమ్
బబ్బెర : బొబ్బర
బమ్సుడు : ఇష్టపడడం (భ్రమించడం), వలచడం, ప్రేమించడం, మోహించడం, మోజుపడ్డం
బయం బెట్టుడు : భయ పెట్టడం
బయం లేని బాతు, కోడి బజార్ల గుడ్డు వెట్టిందట : సామెత
బయాన : అడ్వాన్స్, బజానా (కయ్యం-కజ్జం; యమున-జమున; కార్యం(కాలేయం)-కార్జం)
బయ్యం : భయం
బరంతి : బేస్ మెంట్ వరకు గట్టి మట్టిని నింపడం
బరప్(బరఫ్-(ప)) : మంచు
బరబర్సు : గరుకు
బరాండి : బ్రాండి, బ్రాంది
బరాబర్ (ప) : తప్పకుండా, సరిసమానం
బరి గాళ్ళు : వట్టి కాళ్ళు
బరి బద్ద బొక్కలు : పక్క టెముకలు
బరి వాతల : నగ్నంగా

బరిగె : బెత్తంకన్న సన్నటిది, బరిక
బరుక్కు మనుడు : బరబరా గోక్కోవడం
బరుడా : గుమ్మడి, దోస, సొరలాంటి ముక్కలపై శనగపిండి చల్లి పొడిగా చేసే కూర
బరువు పసులు : ఎక్కువ భారాన్ని మోసే పసులు
బరువు మనిషి : గర్భిణి
బరోస : నమ్మకం, ఆశ, భరోసా
బర్కత్ : నిండుదనం, ధాన్యము కొలత ప్రారంభంలో 'ఒక్కటి' అనుటకు బదులు వాడుతారు. (లాభం)
బర్బాసు అవుడు : దివాళా తీయడం
బర్బాస్తు అవుడు : పూర్తవడం
బర్కుడు : కోయడం, తెంచడం
బర్జిమ్మ : బాధ్యతా రాహిత్యం
బర్త కంట్రోలు : బర్త్ కంట్రోల్, కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స
బర్తం బట్టుడు : భరతం పట్టడం
బర్తి : నిండినది, One load
బర్పూర్తి : నిండుదనం, సమగ్రం, పరిపూర్ణత్వం
బర్బాత్ అవుడు : సర్వ నాశనం కావడం
బర్మాలు(ప) : డ్రిల్ చేసి రాళ్ళను బాంబులతో పగలగొట్టడం
బర్ర : మచ్చ
బర్ర బర్ర గోకుడు : బరబరా గోకడం
బర్రె : గేదె
బర్రె జెన్గె : పైన నల్లగా క్రింద తెల్లగా వుండే జలగ, చీమిడి జలగా? (Slub)
బర్సులు బర్సులు : గరుకు గరుకు (బొమ్మ బొరుసులోని బొరుసుకీ, బరుసుకీ సంబంధం వుంది)
బలం బెట్టుడు : ఎరువు వేయడం
బలం లేని వానలు : జోరు వానలు కానివి
బలి కట్ట : బలి ఇవ్వడానికి వాడే చొప్పకట్ట
బలిజోల్లు : ఒక కులం
బలువు అవుడు : అన్నం కావాల్సినంత ఉడక్క పోవడం
బలేటోల్లు : భలే మనుషులు
బల్గం : బలగం, బంధుబలగం
బల్దియా : కార్పొరేషన్
బల్పు : గర్వం, బలిసిపోవడం
బల్మి : బలవంతం(గా), బలం, నిర్బంధం
బల్మిటికి : బలవంతాన, బలవంతంగా, నిర్బంధంగా
బల్ల : బడ్డు, మగగురి
బల్ల పీట : పెద్దపీట (డెకోలమ్ కాట్ పరిమాణంలో), మంచం సైజులో ఉన్న బల్ల పీట
బల్లి : పిసినారి
బల్లి గుడ్డల దారం : ఎంతకూ ముగియనిది అని చాట భారతంలాగా
బల్లి పల్కుడు : మాట్లాడేటప్పుడు బల్లి పల్కితే ఆ మాటలు సత్యాలు అనుకుంటారు
బల్లి పాతర : సాలెగూటి బూజు
బల్లి వడుడు : బల్లి శకునం
బల్లి, బొల్లి పూస రామాయణం : చాట భారతం
బల్సినోల్లు : డబ్బులున్నోళ్ళు
బల్సుడు : (కా) వలసి రావడం(బట్టలుకు బాతలకు ఎన్ని రూపాలు బలిసినయి?)
బవంతి : భవనం, మేడ
బవ్ గోండ్లు : గిన్నెలు
బష్ట రాలు : భ్రష్టమైన ఆలు
బష్ట(ట్టు) రాత : భ్రష్టమైన, కష్టపు రాత, తలరాత
బసవన్న : ఎద్దు, చదువురాని మొద్దు, తెలియనివాడు
బస్ (ప) : చాలు
బస్కీలు : గుంజీళ్ళు
బస్తా : పెద్ద సంచి, గోతాం
బస్తీ(ప) : పెద్ద ఊరు, పట్టణం
బాం : పాము(చిన్నపిల్లల భాష)
బాం బూచోడు : పాముా, బూచోడు
బాంచ(గాడు) : బానిస
బాంచెన్ : బానిసను అనడం, అయ్ , అయ్యా చిత్తం, బాబుగోరూ
బాకి : అప్పు, మిగిలినది
బాకి తెంపుడు(అ) : అప్పు తీర్చడం
బాకి సమందం : ఋణానుబంధం
బాగం వక్కలు : వక్కపొడి, వక్కపలుకు

(చివరాఖరకు లాంటి పదం భాగమన్నా వక్క అన్నా ఒకటే అర్థం)
బాగుండేటిది : బావుండేది
బాగోతం . భాగవతం, వీధి నాటకం, వ్యవహారం
బాగ్ : తోట
బాగ్గెం : భాగ్యం(మా బాగ్గెమే తియ్యి)
బాజ : బాజా బజంత్రీలు
బాజాప్త : నిర్భయంగా, ఖచ్చితంగా, నిరభ్యంతరంగా
బాజు(దు)కు(ప) : పక్కకు
బాజోల్లు : బాజావాళ్ళు, బాజా బజంత్రీలు
బాట : దారి
బాట్లు : తూకంరాళ్ళు
బాడ : బస్సు, రైలు చార్జి
బాడర్ : చీర మొదలైన వాటి బార్డర్, అంచు
బాడిగె : అద్దె
బాడీ : బ్రా, బనీను
బాడె : ఒక తిట్టు పదం
బాడ్కావ్ · ఒక తిట్టు
బాత : గీత
బాతకాని : మాటమంతీ, పిచ్చాపాటీ, లోకాభిరామాయణం
బాతకాల రాయుడు : మాటకారి
బాతకాలు, బాతకాండ్లు . ఉత్తమాటలు/పెగ్గెలు
బాతాల్ : పెగ్గెలు, ఉత్త మాటలు
బాదుషా : మిఠాయిలలో ఒక రకం, రాజు
బాద్దురు పని(ప) : బహుద్దూర్ పని, సాహసకార్యం
బాద్రా : మొక్కజొన్న
బాన : పెద్దకుండ, (కల్లు) కుండ
బానామతి : చేతబడి
బాప నాయిన : బ్రాహ్మణుడు
బాపనోల్లు : బ్రాహ్మణులు
బాపమ్మ : బామ్మ
బాపాయి : నానమ్మ, బామ్మ
బాపు · తండ్రి, దొర(బాబు)
బాబతు(అ) : తాలూకు
బాబు : అబ్బాయి, పిల్లవాడు
బామండ్లు : బ్రాహ్మణులు
బామని పురుగు : అందగత్తె, సుకుమారి(రుడు)
బాయి : బావి, భార్య, అక్క, అన్న
బాయి గండం : నీటి గండం
బాయిల కప్ప తీరుగ : కూపస్థ మండూకం లాగా
బార : పన్నెండు
బార కూన్ మాప్ : 12 హత్యల వరకు క్షమించవచ్చు
బార గొట్టుకునుడు : ఊద్వడం
బార దర్వాజ కుల్ల పెట్టుడు : తలుపులు బార్లా తెరవడం
బారాల్ : ఇంతకూ
బారి : కిటికి
బారి గునం : భారీ గుణం
బారి సేత : భారీ సేద్యం
బారియ : భార్య
బారిల్లు : భూరి భవనం
బారు నింపుడు : తుపాకీ మందు దట్టించడం
బారెడాకులు : ?
బార్ అమేష : ఎల్లప్పుడూ
బార్కు పోవుడు : విదేశాలకు వెళ్ళడం, మలవిసర్జనకు పోవడం
బాల కర్ర : బాణాకర్ర
బాల క్యాలి : బాల్యచేష్టలు?
బాల నాగమ్మ కుంకుమ : గులాల్ రంగు కుంకుమ
బాల సంతులు : తెల్లవారగట్ల వచ్చి వంశావళి కీర్తించే యాచకులు
బాలం : బాలయ్య
బాలమ్మ : ఒక గ్రామదేవత (ఆమెకు పండుగ జరపకపోతే బాలల్ని పీడిస్తుంది)
బాలింత రోగం : గుర్రపువాతం
బాల్ : తల వెంట్రుకలు
బాల్తీలు : పెద్ద చెవి పోగులు
బావ కట్టు : పిల్లివాణ్ణి బట్టతో కట్టి భుజాన మోయడం
బావ(ప)తులు : శుభకార్యాలలో పనివాళ్ళకిచ్చే బాబతులు(కట్నాలు)

బావాజోల్లు : బాబాజీలు
బావ్మం : భావం
బాస : ఉర్దూ, హిందీ భాష
బాసండ్లు : బోళ్ళు, గిన్నెలు
బాసర : వ్యాసర్ , వ్యాసరాయుడు కొలువున్న వూరు
బాసింగాలు : బాసికాలు
బాహర్‌కు పోవుడు : దొడ్డికి వెళ్ళడం, విదేశప్రయాణం
బి/బీ : కూడ(నేను బీ వస్త)
బింకి : కల్లు బింకి
బింగిరి : బీడీల దారపు కండె
బింది పోసుడు : ఇష్టదేవతలకు కల్లును తీర్థరూపంతో నేలపై పోయడం
బికారి : ఏమీ లేనివాడు, భిక్షుకుడు లాంటివాడు
బిగ వట్టుకునుడు : ఓపిక వహించడం
బిగు వవుడు : గట్టి గావడం
బిగెడు : ముప్పయి గుంటలు
బిగ్గిత : బిగుతుగా, బిగ్గరగా
బిచ్చపోల్లు : బిచ్చగాళ్ళు
బిచ్చాలాట, బిచ్చులాట : ఒక ఆట
బిచ్చులు : రాళ్ళను పగుల చీరగా మిగిలిన చిన్న భాగాలు
బిజ్లీ : పెట్రోమాక్స్ , కరెంటు
బిటాయించుడు : ఉండిపోవడం, బైఠాయింపు, తిష్టవేయడం
బిట్రీస్ : బ్రిటిష్ పాలనలోని ప్రాంతం
బిడాయించుడు : తలుపులు మూయడం
బిడ్డ పసిద్ది గాక అల్లుని మీద ఏడిశినట్లు : సామెత
బిడ్డె : బిడ్డ
బిత్తిరి చూపులు : బిత్తర చూపులు
బిత్తిరి బిత్తిరి : పిచ్చపిచ్చగా
బిన్ని బట్ట : ఒక రకమైన ఉత్తమ వస్త్రం
బియ్యపన్నం : వరన్నం
బిర బిర నడ్సుడు : గబగబా నడవడం
బిరక్ : బ్రేకు
బిరాన : వెంటనే
బిర్జాలు : వృషణాలు, బీజాలు?
బిర్జి : బ్రిడ్జి
బిగ్రు : భేషజం, గాంభీర్యం, బింకం, టెక్కు, బిగ్గర, తలబిరుసు
బిల్కుల్ (అ) : బొత్తిగా, మొత్తానికి
బిల్ల : నాణెం
బిల్ల దూలం : బావి హంస పాదుల్ని కలిపేది
బిశాది : ఫరవా
బిస్కీటు బంగారం : బిస్కట్ ఆకృతిగల స్వచ్ఛమైన బంగారం (విదేశాలనుండి వచ్చేది)
బిస్కీట్ : బిస్కట్
బిస్తర్ (ప) : పక్క, బేడా, పడక
బిస్తర్ గట్టిండు : పరలోకగతు డయ్యాడు
బిస్మిల్ల అయిండు : చని పోయాడు
బిస్స : స్టీరింగ్
బీంక్రం : భయంకరం
బీజ కుట్టు : వరిబీజం
బీటు : మార్కెట్ (Grains), కాపలా
బీడి కాడి : బీడీ మొదలైనవి
బీడు : పంటచేను లేని భూమి
బీమారి(ప) : రోగం
బీరి పోయి బారెడయిండు : కొయ్యబారి పోయాడు
బీరి పోవుడు : ఆశ్చర్యపోవడం, వెఱగుపడడం
బుంగ : గండి, మూతి చిన్నదైన మట్టిపాత్ర
బుంగ మీసాలు : బుర్ర మీసాలు, బొద్దు మీసాలు
బుక్క : కబళం, అన్నం ముద్ద
బుక్కుడు : (అటుకులు మొదలైనవి) తినడం, బొక్కడం
బుక్కె సోడ : వంటసోడా, సోడియంబైకార్బొనేటు
బుగ బుగ అనుడు : జ్వరసూచన
బుగులు : భయం, గుబులు
బుగ్గ : బల్బు, బెలూన్ బుడగ, అడవి చెలమ, బొగ్గ, లైటు, నీటివూట, దీపం, లాంతరు మొదలైన వాటి గాలిబుగ్గ
బుగ్గలు : బొబ్బలు
బుగ్గెండి : సీమెండి, రాతెండి
బుచ్చి : చిన్నదైన
బుజా(దా)రం : బుధవారం

బుజ్జి/బుజ్జమ్మ/బుజ్జవ్వ : అమ్మాయిల ముద్దు పేరు, బుజ్జాయి
బుట్టాలు  జరీ బుట్టాలు, డిజైన్లు, చెవుల బుట్టాలు(భూటాలు)
బుట్టి దుకానం : చిన్నకొట్టు, చిల్లర కొట్టు
బుడ బుడ అవుడు : బాగా చీముపోయడం, బాగా పులిసిపోవడం
బుడ బుడ పండ్లు : భోగిపళ్ళు
బుడాలు, బూడాలు · బజ్జీలు
బుడిమె కాయ : దోసకాయలాంటి చిన్నకాయ, బుడంకాయ
బుడు బుడుక లోడు : డుబుడుక్కులవాడు
బుడుగు : ఊబి
బుడ్ బుడ్ కల పనులు : చిన్న చిన్న పనులు, బుడిబుడి పనులు
బుడ్డ : వరిబీజం, ఒఱబీజము, చిన్నదైన
బుడ్డ గాశె పండ్లు · ఒక రకం పళ్ళు
బుడ్డ గోచి : పుట్టగోచి
బుడ్డ పర్కను జూసిన గుడ్డి కొంగ తీరుగ : సామెత
బుడ్డ పర్కలు : చిన్న పరక చేపలు
బుడ్డ పైస : చిన్న పైస
బుడ్డ పోరడు : చిన్న పోరడు
బుడ్డ బుడ్డ కానూన్లు : అనవసరమైన లిటిగేషన్లు
బుడ్డి : కొలత బుడ్డి
బుడ్డి పోవుడు · పాచిపోవడం
బుడ్డెన్ కాన్ , బుడ్డర్ కాన్ : విదూషకుడు
బుడ్డోడు · చిన్నోడు
బుడ్బుంగ : నీటిపక్షి(ఒక దగ్గర బుడుంగున మునిగి మరో దగ్గర తేలుతుంది)
బుద్దార తినుడు : కడుపార తినడం, బుద్ధి అర తినడం, మనసారా తినడం
బుద్ధావతారం  ఏమీ తెలియని మాట్లాడనివాడు
బుద్ధి అవుడు : అనిపించడం
బుద్ధి గ్యానం : బుద్ధీ జ్ఞానమూ
బుద్ధి తీర  తనివి తీరా
బుద్ధి తెల్సినంక · ఊహ తెలిసాక
బుద్ధి పుట్టుడు : ఆలోచన కల్గడం
బుద్ధి పూర్తి : ఉద్దేశ్యపూర్వకంగా, తృప్తిగా, మనస్ఫూర్తిగా
బుద్ధి పూర్వకంగ : మనస్ఫూర్తిగా
బుద్ధి మాట, బుద్ధి గల్ల మాట : మంచిమాట, హితవాక్యం, హితోక్తి
బుద్ధి(నీ) : (నీ)ఇష్టం
బుద్దూ గాడు : ఏమీ తెలియని వాడు
బునాది : పునాది (బున్ యాద్ – పర్షియన్ పదం)
బుయ్యి : మోటార్ (చిన్న పిల్లల భాష)
బుర్క పిట్ట : బుర్రుపిట్ట?
బుర్క లడ్డు : ఏమీ లేదని చెప్పడం(సింగినాదం జీలకర్ర)
బుర్కా . బురఖా
బుర్గ బుర్గ పండుడు : (మురుగ మురుగ), మురిగిపోయేలా పండడం, బాగా పండడం
బుర్ద కట్టెలు : పొలంలో ఎరువుకోసం తొక్కిన చెట్ల కొమ్మలకు సంబంధించిన కట్టెలు. వాటిని ఏరుకుని వంట చెరుకుగా వాడుతారు
బుర్ర : పెన్ను బుర్ర మొదలైనవి
బుర్ర కాయ : ఎండిన సొరకాయ బుర్ర
బుర్రున వచ్చుడు : బిరాన రావడం
బుర్సు : బ్రష్
బుర్సులు . నురుగులు
బులాకి : ముక్కు అభరణం
బుల్ బుల్ : సంతకం
బువ్వ : అన్నం
బువ్వ చెయ్యి : కుడిచేయి
బుసులు, బూసులు : కళ్ళపుసి
బుస్కోటు, బుషోటు : బుష్ షర్టు
బూక్ అర్తాల్ : నిరాహార దీక్ష
బూగ : తూనీగ
బూత్ బంగ్ల : దయ్యాల కొంప
బూదవ్వ : భూదేవమ్మ
బూమి జాగలు : ఆస్తిపాస్తులు
బూమి పుండ్లు . నేలలో ఊబిల్లా ఉండేవి
బూమి పుట్టిన కాన్నుంచి . సృష్ట్యాది నుండి

బూమి మట్రం చేసుదు : నేలమట్టం చేయడం, భూస్థాపితం కావడం
బూమ్మీద కూడొద్దుదు : నూకలు చెల్లడం
బూరు : బొచ్చు, ఉన్ని, తలవెంట్రుకలు
బూరు తువ్వాల : టర్కీ టవల్
బూరు పీకి శారు గాసుదు : విమర్శించడం (ఈకకు ఈక తోకకు తోకలాగా), శిక్షించడం
బూరు మిటాయి : పీచు మిఠాయి
బూసులు : కళ్ళపుసి, నేత్రమలం
బెంగటిల్లుదు : దిగులుపెట్టుకోవడం, బెంగపడడం
బెంగ్లూరు గూన : మామూలు బ్రైల్సు కాక బెంగుళూరు బ్రైల్సు లాంటి దీర్ఘచతురస్రాకారపు గూన
బెండ్లు : మొక్కజొన్న కంకుల విత్తులు ఒలవగా మిగిలినవి
బెండడి : పునాదుల్లో వేసే చెక్కని రాళ్ళు, బురద, సిమెంటు తడి మొదలైనవి
బెక్కన బెంగటిల్లుదు : బెంగపడడం
బెక్కు మనుదు : భోరున గుండెపగిలి ఏడ్వడం
బెక్కొట్టినట్లు : బోసి పోయినట్లు
బెగదు : భయం
బెగదు పెట్టినట్లు : భయం పుచ్చుకున్నట్లు
బెగదు సొచ్చుదు(కద్పుల) : అతిగా భయపడడం
బెగ్గంపాదు : బగ్గంపాదు(పూర్తి పాదయినది)
బెజవాద : విజయవాడ
బెట్టాలకు బెట్టాలకు తినుదు(అన్నం) : బాగా తినడం(కన్నడంలో బెట్ట అంటే గుట్ట)
బెడ్డలు : పెళ్ళలు, పెడ్డలు, బెడ్డలు
బెదిరి బెదిరి చూసుదు : మార్చి మార్చి చూడ్డం, బెదరడం(ఎడ్లు మొదలైనవి)
బెదిరిచ్చుదు : మందలించడం, భయ పెట్టడం
బెదురు : భయం
బెదురు బొమ్మ : దిష్టిబొమ్మ
బెదురు సొచ్చుదు(కద్పుల) : భయం పుచ్చుకోవడం
బెయిమాన్ (దార్) : కృతఘ్నుడు
బెయిమాన్ తనం : కృతఘ్నత
బెరికి కర్రలు : కలుపు మొక్కలు
బెరికి పుట్టుదు : అందరిలో విలక్షణంగా పుట్టడం
బెల్లం బెలుకులు : బెల్లం బుట్టలు
బెల్లపప్పాలు, బెల్లప్పాలు : బెల్లం, పిండి కలిపి చేసిన అప్పాలు
బెస్త : బోయ
బే : తిట్టు(ఏంది బే)
బే కొట్టుదు : త్రేన్పులు తీయడం
బే దకలు : ఎక్కడిదక్కడ కావడం, జోక్యం లేకుండుట
బే మర్యాద : అగౌరవం
బే యిజ్జత్ పనులు : సిగ్గుమాలిన పనులు
బేంకు : బ్యాంక్
బేంచి : బెంచీ
బేకార్ : రికామీ
బేకార్ గాదు : పనికిరానివాడు
బేకు : బేవఖూబ్ , ఒక తిట్టు
బేకోట్లు : త్రేన్పులు
బేగరి పని : సుంకరి పని
బేగారం : వెట్టి
బేగు(వు)లు : త్రేన్పులు, (త్రేవుమనేవి)
బేచైన్ అవుదు : గాబరాపడడం, కంగారు
బేజారు : నీరసం
బేటి అవుదు : కలవడం, తటస్థించడం, తారసపడటం
బేటికి : వద్దకు
బేట్లు ఎత్తుదు : నున్నగా అలికిన నేల పర్రెలు వారి పైకి లేవడం
బేడీలు : చేతులకు సంకెళ్ళు, కాలి ఆభరణాలు
బేడెం : తలుపులకు గడియ లాంటిది
బేతుక్ గ : విపరీతంగా
బేత్రిన్ గ : చక్కగా, అందంగా, మంచిగా, బ్రహ్మాండంగా
బేదాన : గింజలులేని ద్రాక్ష
బేపర్వ : పర్వాలేనితనం
బేపారం : వ్యాపారం
బేపికరు : నిర్భయం, నిర్విచారం, నిశ్చింత
బేబాకి : అప్పు తీర్చడం

బేరింగు : తపాల బిళ్ళలు అంటించక పోస్టు చేసిన ఉత్తరం
బేరె డాకులు : ఎడ్ల గంగడోల్లకిందివి
బేలన్ కోల : చపాతీలను, రొట్టెలను చేయడానికి వాడే కర్ర(వేలనం-రోలింగ్ )
బేవార్సు గాడు : పనికిమాలినవాడు
బేహోష్ అవుదు(బేహోశ్) : స్పృహ తప్పడం
బేశరం చెట్లు . పాలసముద్రం చెట్లు
బేశ్ రాం : స్టాండ్ ఎట్ ఈజ్, విశ్రామస్థితి
బేసన్ : పిట్ల(ఒక రకం వంటకం)
బేసన్ తట్ట : పిండి పిసకడానికి(పేశనముకై)వాడే లోహపాత్ర
బేసన్ లడ్డు : పొడి శనగపిండితో చేసిన లడ్డు(బందరు లడ్డు?)
బేస్తారం : గురువారం, బృహస్పతి-బేస్త
బేస్మిట్ : బేస్ మెంట్
బై : భాయీ అర్థంలో మాట్లాడేటప్పుడు వాడే పదం, భయీ
బై(లు) బై(లు) · తెల్లవారడం
బైండ్ల : బవనీలు
బైటక్ : దుకాణం(కల్లు) సమావేశం, మాసవారీ చెల్లింపు
బైటి కమ్మరోల్లు : ఒక కులం
బైటికి పోవుడు : దొడ్డికి వెళ్ళడం
బైటుండుడు : బహిష్ఠు అవడం
బైరంగం : బహిరంగం
బైరన్ : బహ్రెయిన్ దేశం(గల్ఫ్ )
బైరాగి ముండ కొడుకు : పెళ్ళాం పిల్లలు ఎవరినీ పట్టించుకోనివాడు
బైరిని బిరిని చేసుడు : తిమ్మిని బమ్మిని చేయడం
బైలరి కోడి : బ్రాయిలర్ కోడి
బైలు : మలం
బైలు కట్టు వడుడు : మలవిసర్జన ఆగిపోవడం
బైలు పెట్టుడు : మోషన్సు, విరోచనాలు
బైలు బైలు అవుదు : తుప్పలు మొదలైనవి తీసివేయగా బయలు ప్రదేశం కావడం
బైలెల్లుడు : బయలు దేరడం
బొస్ : వాగ్వివాదం(అరబిక్ బహస్ నుండి వచ్చిన పదం), వాదన
బొంకుడు : అబద్ధమాడడం
బొంగు : బోలు, డొల్ల, మైక్ , వెదురుగడ
బొంగు ప్యాలాలు : మరమరాలు
బొంగురు పోవుడు(గొంతు) : గొంతు జీరపోవుడు
బొండలు : జొన్న విత్తుల తాలు
బొండిక్కాయ : మెదకాయ, గొంతుపోక, పీక
బొండిగ, బొండిగె, బొంద్రిక్కాయ : మెదకాయ, గొంతుపోక, పీక
బొంత : పాత గుడ్డలతో కలిపి కుట్టిన లావుపాటి గుడ్డ
బొంత పురుగు : గొంగళి పురుగు
బొంతల : బోథ్ (ఆదిలాబాదు జిల్లాలోని ఊరు)
బొంద : సమాధి, గుంత
బొంద వెట్టుడు : భూస్థాపితం చేయడం, పాతరేయడం, ఖననం
బొందల వడుడు : మోన పోవడం,గోతిలో పడడం
బొంది (దు)లోల్లు : రాజపుతలు, బుందేల్ ఖండ్ నుండి వలస వచ్చినవారు
బొందులు : నాడాలు
బొంబాట్ గ : బ్రహ్మాండంగా, అద్భుతంగా
బొంబాయి మిటాయి : పీచుమిఠాయి, పిల్లలు తమ మణికట్టుమీద వాచీలాగా పెట్టుకుని నాకి తినే ఎర్రని తీపి
బొక్క : బొమిక, ఎముక, మక్కె
బొక్క కూర : మాంసం
బొక్క గాజులు : లంబాడీ స్త్రీలు ధరించేవి
బొక్క బొక్కకు నీల్లు పోసుడు : బాగా దండించడం, మక్కెలిరగదన్నడం
బొక్క బోర్ల : బోర్లా
బొక్క ముదరని పోరగాండ్లు : కౌమార దశలో వున్న వాళ్ళు
బొక్క లిర గ్గొట్టుడు : మక్కెలిరగ తీయడం
బొక్కలు కలికలి అవుదు : రెక్కలు ముక్కలు చేసుకోవడం

బొక్కలు కల్పుడు : అస్థికల నిమజ్జనం
బొక్కలు మెడల ఏసుకున్నట్లు : మరీ బహిరంగంగా
బొక్కలు రెక్కలు తెల్లవడుడు : రెక్కలు ముక్కలవడం
బొక్కలు సున్నం సున్నం అవుడు : రెక్కలు ముక్కలు కావడం
బొక్కి నోరు : బోసినోరు
బొక్కెన : చేద, బొక్కి
బొగుడ : మెట్ట లాంటి ప్రాంతం
బొగ్గలు : బొబ్బలు
బొగ్గు : నల్లగా వున్న వ్యక్తి
బొగ్గు బాయిలు : గనులు
బొగ్గుదాల బొగుడ , బోడ : మెట్ట
బొగ్గుల పొయ్యి : బొగ్గులతో వంట చేసే పొయ్యి
బొగ్గులు అల్కుడు(ఇంట్ల) : పగవాడిని చంపి వాడి యింటనే దహనం చేసి బొగ్గులతో అలికి కక్ష తీర్చుకోవడం
బొచ్చె : ఛాతీ
బొచ్చె అంత గుద్దు కునుడు : గుండెలు బాదుకోవడం
బొచ్చెడు : బోలెడు
బొచ్చెల మెరుసుడు : స్మృతిపథంలో తళుక్కున మెరవడం, కళ్ళల్లో కదలాడ్డం
బొటికెలు : మామిడికాయల్లో మరీ చిన్నవి
బొటిమె నేలు : బొటనవ్రేలు
బొట్టు పెట్టి పిల్సుడు : ప్రత్యేకించి పిలవడం
బొట్టు పెట్టె, బొట్టు నందుగు : ఆడవాళ్ళ అలంకారానికి అద్దం, పౌడర్ బాక్స్ , స్నో, కుంకుమలు కల్గిన పెట్టె
బొట్టు లేదు బోనం లేదు : వచ్చిన వ్యక్తికి బొట్టు పెట్టక తిండి పెట్టక అగౌరవించడం
బొట్లీరుసు · డబ్బులకు, ధాన్యానికి సంబంధించిన పాత కాలపు లెక్క రాసుకునే పద్ధతి
బొడిగె రాల్లు : గులకరాళ్ళు, గొడగరాళ్ళు
బొడుసు : బొప్పి
బొడ్డి : ఆడవాళ్ళను నిందార్థంలో సంబోధించడం
బొడ్డు మల్లె : కాడమల్లె, ఆకాశమల్లె
బొడ్డు, బొడ్డె : తిరగలి (విసుర్రాయి) లో కింది రాయికి మధ్యలో ఉండే కర్ర లేదా ఇనుపముక్క
బొడ్రాయి : రచ్చబండ
బొడ్లె వరాలు పోసుకుని పుట్టుడు : అగర్భ శ్రీమంతుడు, నోట్లో బంగారు చెంచాతో పుట్టడం
బొడ్లె సంచి : (మనీపర్సు, ), (క్యాష్ బాగ్)(ఆడవాళ్ళ బొడ్డు దగ్గర చీరకు చెక్కుకునే సంచి)
బొత్త వల్ల తినుడు : కడుపునిండా తినడం
బొత్త, బొర్ర : పొట్ట(బెల్లీ), చిన్న తాటిచెట్టు
బొత్తిలకు : బొత్తిగా, మిగలకుండా, ఊచముట్టుగా , నిశ్శేషంగా
బొదరు : బావినీరు పంపుద్వారా బయటకు వచ్చిన తర్వాత పడే నీటి స్థలం
బొదిగిచ్చుడు : బుజ్జగించడం
బొద్ది : గుంత(తవ్వినది)
బొద్దు : గోడమీద రక్షణకోసం నీరు జారేటట్లుగా పెట్టిన పై భాగం
బొనుగ · కాటికాపరుల గంట లాంటి పరికరం
బొప్ప : అన్న
బొప్ప గాడు : ఏమీ తెలీనివాడు, పొప్ప, మూఢుడు
బొబ్బలీరయ్య : ఎప్పుడూ అరిచేవాడు
బొబ్బలు : అరుపులు
బొమ్మాసింగ : బ్రహ్మాండంగా, బెమ్మాండంగా
బొమ్మెలు : ఒక రకపు చేపలు
బొమ్మెలె వున్నది(పిల్ల) : అందంగా వున్నది
బొయ్యారం : సొరంగం, గుహ్యాగారం
బొర్రి పోవుడు : పొర్లిపోవడం
బొర్రుడు : పొర్లడం
బొలోటు : బోల్టు, Bolt
బొల్లి : శీరరం మీది తెల్లని మచ్చలు(తల్లికి బొల్లి ఉంటె పిల్లకు సుక్క అయినా ఉంటది)
బోం బోం అవుడు : విషయం చాటింపు చేసినట్లు ప్రచారం కావడం
బోండ : జొన్నలు మొదలైన వాటి పొట్టు
బోండలు : బోండాలు
బోంది : బూంది (బిందువుల మాదిరి ఉంటుంది కదా !)
బోకె . బోకి? బొచ్చె, చిప్ప

బోకెలు : బోక్కు, కుండ పగిలి ఏర్పడిన ముక్కలు
బోగం జేసుదు   పంట చేతికి వచ్చాక గుడిలో పులిహోరాదులు చేయించి జనాలకు అన్నదానం చేయించడం
బోగపోల్లు, బోగమోల్లు : కళావంతులు
బోజయ్య : ఆదిలాబాద్ జిల్లాలో బోయవాళ్ళలో సాధారణంగా వున్న పేర్లు, ఇది బహుశా భోజయ్య నుండి రావచ్చు లేదా బోయఅయ్య కావచ్చు
బోటీ : గొర్రె మొదలైన వాటి పేగులు మొదలైనవి
బోటు : కబళం
బోడ : శిక్నం(నా బోడ మీద పెట్టు)
బోడ గుండు : బోడిగుండు, బోడితల
బోడ బోడ గవుదు(ఇల్లంత) : బోసి పోవడం
బోడ బోడ పండ్లు   భోగిపళ్ళు
బోడక్క/బోడ ముండ : విధవరాలు, కోమట్ల తిట్టుపదం
బోదు సోత్ : ఒకతిట్టు
బోడెల్తి · కొలిచేటప్పుడు కొలపాత్ర అంచుకు సరిపదా కొలవడం
బోద జేసుదు : ఒక వ్యక్తిని తనకు అనుకూలంగా మలచుకోవడం కోసం చేసే బోధ
బోదన్ చక్కెర : బోధన్ (నిజామాబాద్) ఫ్యాక్టరీలేని శ్రేష్టమైన చక్కెర
బోదిని : గైడ్
బోదునం : బోధన్ (నిజామాబాద్ జిల్లాలోని ఊరు)
బోనం : భోజనం
బోనాల పండుగ : కాళికాదేవికి రకరకాల బోనాలు (భోజనాలు ) పెట్టి చేసేది
బోని : ఆ రోజుకు మొదటి గిరాకీ, మొదటి అమ్మకం
బోన్గిరి : భువనగిరి(నల్గొండ జిల్లాలోనిది)
బోరు : సిరాలో ముంచి రాసే కలం
బోరు తలుపులు : పెద్ద తలుపులు
బోరు బాయి : గొట్టపు బావి
బోర్ల బొక్కల · బోర్లా
బోర్ల వడ గొట్టుదు : బోల్తా కొట్టించడం, మోసగించడం
బోల మనిషి : భోళా
బోలు కడెం . లోపల బోలు కల్గిన కడియం
బోలు ప్యాలాలు : మరమరాలు (లోపల బోలుగా వున్న పేలాలు) బియ్యపు పేలాలు
బోల్తా కాయిదా : ఉర్దూ బాలశిక్ష
బోల్లు : అంట్లు, వంట పాత్రలు, Bowls (లోపల 'బోలు' గల పాత్రలు)
బోసిడికె : (పర్షియన్ బోసిడా నుండి వచ్చిందా?) బోసిడా అంటే పాడై పోయిన అని అర్థం, ఒక తిట్టు
బోసు : బొడుసు, బొప్పి
బౌ రూపులోదు : బహురూపులవాడు
బౌగ : బాగా(బహుగా)
బ్యాడ : బేడ పైసలు, 2 అణాలు
బ్యాత : కబడ్డీ ఆటలో గీసిన గీత
బ్యాపారం : వ్యాపారం
బ్యారం : బేరం
బ్యారకాల్లు, బ్యారపోల్లు : బేరగాళ్ళు
బ్రమ : భ్రమ, పిచ్చి ప్రేమ, వ్యామోహం
బ్రమ్మ దేవుడు : బ్రహ్మ
బ్రమ్మయ్య : బ్రహ్మ
బ్రేవు మనుదు : త్రేన్పడం

## మ

మ(మా)రు వెండ్లి : పెండ్లయ్యాక వరుని యింటికి మొదటిసారి వధువు బంధువులు వెళ్లడం
మంకు పట్టు : మొండి పట్టు, మొసలి పట్టు
మంకు, మంకురు : మొండితనం, పెంకితనం, మంకుతనం
మంగ ముండ్లు : ఒక రకం ముళ్ళు
మంగలార్తి : మంగళ హారతి
మంగులం : పేలాలు వేయించడానికి కుండను ఒక రీతిగా పగుల గొట్టగా ఏర్పడినది
మంచం నేనుడు : వక్క వదలకపోవడం(వ్యాధిచేత) , మంచం పట్టడం
మంచి : మేలు,హితం, క్షేమం, బాగు
మంచి గున్నరా : బాగున్నారా?
మంచి చెడ్డలు : కుశల ప్రశ్నలు, యోగ క్షేమాలు
మంచి తనం : సజ్జనత్వం, సాధుత్వం
మంచి నిద్ర : గాఢ నిద్ర

మంచి నీల్ల బాయి : ఊరబావి
మంచి నీల్లు : తాగునీరు
మంచి నూనె : వంటనూనె
మంచిగ ఉండు : మంచిగా ఉండేది, మంచిగా ఉండి వుండేది
మంచీల్లు : త్రాగునీరు(మంచినీళ్ళు)
మంజన్ : పళ్ళపొడి
మంజర్ పీట : మంజీరు
మంజూరు అవుడు : సాంక్షన్ కావడం
మంజేరు : బోదకాలు
మంట : కారం, కోపం, నొప్పి
మంట పుట్టుడు : మండిపోవడం
మంటల పడ్డట్లవుడు : అగ్నిపరీక్ష కావడం
మంటలు పోట్లు : గాయాదుల వల్ల కలిగే నొప్పి
మంటి : బంటి(మోకాలి మంటి), మట్టి(ఇంటింటికి మంటి పొయ్యి)
మండ : కొమ్మ, రెమ్మ
మండి : కట్టెల కొట్టు, కూరగాయల మార్కెట్టు
మండు కచ్చుడు . మండి పోవడం, ఒళ్ళు మండడం (కోపంతో)
మండువ : కల్లు దాగు చోటు
మండె వడుడు : రాశిపడడం(బట్టలు , కట్టెలు మొదలైనవి)
మండె(కట్టుడు) : మోపు(కట్టడం)
మంతకాని : మాటామంతీ, విచ్చాపాటీ, లోకాభిరామాయణం
మంతెన మంత్రకూటం
మంత్ర గాడు · నాటకాల్లో విదూషకుడు
మంత్రం పారుడు : మంత్రం తన ప్రభావం చూపడం
మందం : దళసరి, వరకు, మలబద్ధకం, కోసం, సరిపోయినంత
మందలిచ్చుడు : పరామర్శించడం, మాట కదపడం, బెదిరించడం
మంది : జనం, పరాయివాళ్ళు, ఇతరులు
మంది కండ్లల్ల వడుడు, ఉండుడు : పదుగురి దృష్టిలో పడడం
మంది నోల్లల్ల నానుడు : విషయం అందరికీ తెలియడం
మంది బొందల మీద పెట్టుడు . చేసిన కష్టమంతా పరుల పాలు చేయడం
మంది మీద ఏడ్సుడు : ఈర్ష్య పడడం
మంది సొమ్ము మంగలార్తి . సామెత
మందిల కల్సుడు : చొరవ చూపడం, నల్గురిలో తిరగడం
మందు : ఔషధం, ఎరువు, మద్యం
మందు పెట్టుడు వశీకరణౌషధం పెట్టడం
మందుల కూడు : రసాయన ఎరువులు, పెస్టిసైడ్సు వాడి పండించిన పంటల ఆహారం
మందుల మార్లు : వశీకరణౌషధాలు పెట్టేవారు
మందెచ్చులోల్లు : యాదవుల వంశాన్ని కీర్తిస్తూ గొర్రైను గావు పట్టి మంద హెచ్చుడానికి కారకులు
మక్క అట్లు లేత మొక్కజొన్నలతో చేసినవి
మక్క బబ్బుల రాత : తాటికాయంత అక్షరాల రాత
మక్కలు : మొక్కజొన్నలు (తమిళంలో మక్కాచ్చోళమే గాని ' మొక్కాచ్చోళం ' కాదు)
మక్కికి మక్కి : తూచా తప్పకుండా, ఉన్నదున్నట్లు
మక్కుడు . పళ్ళు పండడం, పక్వానికి రావడం
మక్మల్ బట్ట(అ) : వెల్వెట్ సాటిన్ గుడ్డ
మక్రం పట్టు : మొసలి పట్టు
మగ : మఘకార్తె
మగ మనిషి : పురుషుడు
మగులు : వానకు పిట్టగోడ తడవకుండా పెంకులతో కప్పడం
మగ్గుంట : మగ్గం గుంట
మగ్గుడు : ముగ్గడం, పక్వం కావడం
మచ్చ : కళంకం, అపనింద
మచ్చర్ దాన్ : దోమ తెర
మచ్చులు : వడ్ల మచ్చులు మొదలైనవి (మచ్చు తునక ) (బియ్యం , వడ్లు మొదలైనవి కొనడానికి ముందు కొట్టువాడు మంచి రకమో, కాదో నిర్ణయించు కోవడానికి యిచ్చే సాంపుల్స్)
మచ్చెం : అసలే

మజా : రుచి, హాయిని గొలిపే అనుభూతి
మజాక్ (అ) : తమాషా, వేళాకోళం, జోక్
మజూర్ : కూలి, వేతనం
మజ్జు మనిషి : సోమరి
మజ్దూరు : కూలీ, వేతనం, కార్మికుడు
మజ్బూత్(అ) : బలవంతం, తప్పనిస్థితి
మటాష్ : గోవిందా
మట్కా : ఒక రకమైన జూదం
మట్కీలు : మొహర్రంలో వాడే మట్టి పిడతలు
మట్ట : అరచేయి పై భాగం, తాటి ఆకు మొదటి భాగం
మట్టు : నాగలి కోలకు దుంపను తొడిగే భాగం
మట్టెలు : మెట్టెలు
మట్రం : మట్టం
మడి కట్టు : మడి, పొలము, మడిచెక్క
మడిగెలు : పెద్ద పెద్ద అరుగులు,షెట్టర్లు, కొట్లు
మడుం : మణుగు, ఎనిమిది తక్కళ్ళు (తక్కెడు = 1400 గ్రాములు), 12 శేర్లు ?
మడేలమ్మ : చాకలివాళ్ళ గ్రామ దేవత
మడేలు : చాకలి, మడివాలు
మడ్గర్ : మడ్ గార్డ్
మడ్డి : కల్లు, నూనె మొదలైనవి వాటి ద్రవాల అవక్షేపం
మడ్తమాను(అ) : జాడీ(మర్తబాన్ నుండి వచ్చింది)
మత మతాన : ఎవరికీ తెలీకుండా, లోపల
మతం : అభిమతం
మతి కచ్చుడు : జ్ఞప్తికి రావడం
మతి మర్పు(తనం) : విస్మృతి
మతులావ్ (అ) : సంగతి(మతలబ్ నుండి వచ్చింది)
మత్తడి దుంకుడు : అలుగులు పారడం, చెరువు నిండి పారడం
మత్తు యిచ్చుడు : అనిస్తీషియా యివ్వడం
మత్తుగ, మస్తుగ : చాలా, తెగ
మత్పరిచ్చుడు : తెలీకుండా కాజేయడం
మదం : అతి మధురం, గర్వం, కొవ్వు, కండకావరం
మదన జెరం : కాముకత్వంతో వచ్చే తాపం
మదన్ మస్తు పువ్వు : సంపెంగ
మదర్స : బడి(ముస్లిములది)
మద్దతు : సాయం
మద్దెం : చెవులు విన రాక పోవడం
మద్దెన్న పువ్వులు : నంది వర్ధనాలు
మద్దెల : మృదంగం
మన గంజి మనం పల్చన చేసుకునుడు : కడుపు చించుకుంటే కాళ్ళమీద పడడం
మనది : మంది, మన్ది
మనా చేసుడు : కాదూ లేదనడం, మన్నించడం
మనాది : మనోవ్యాధి
మని మని : ఆగు ఆగు
మని వున్నప్పుడు : బొందిలో ప్రాణం వున్నప్పుడు (మనికి వున్నప్పుడు)
మను పోతు : అడవి పోతు
మనుమడు : మనవడు
మనుషుల గాడి : రైలు బండి
మనేల : చీట్ల పేకలో తొమ్మిది నంబరున్న కార్డు, రాజు?
మనోడు మందిల గల్సుడు : ఇంటి గుట్టు బయట పెట్టడం
మనోడు మందోడు : స్వ, పర
మన్న దిని మన్ను ఏర్గుడు : తిండి దొరక్క అష్ట కష్టాలు పడడం
మన్ను : మట్టి
మన్ను దిన్న పాము, మన్నదిన్న మంజేరు : సోమరి, జడుడు
మన్ను బుక్కి మంచి నీల్లు తాగుడు : కరువులో ఎలాగోలా బతకడం
మన్ను మశానం : మట్టీ స్మశానం, ఏమీ లేదని, వల్లకాడు
మన్నెపోల్లు : హరిజనులు, మాలలు
మన్సు : మంచు, మనస్సు
మన్సు కట్కు మనుడు : మనస్సు విరిగిపోవడం
మన్సు కస్తె మాను బావ లేకపోతె జాను బావ : సామెత
మన్సు కొట్టుకునుడు : ఇష్టపడడం, ప్రేమ చూపడం
మన్సు గట్టిగ జేసుకునుడు : గుండె దిటవు చేసుకోవడం

మన్ను గుంజుడు : మనుసు మొగ్గడం
మన్ను తొక్కు లాడుడు : మనస్సు కొట్టుకోవడం
మన్ను మీదికి తెచ్చుకునుడు : తీవ్రంగా ఆలోచించి మనస్సు పాడుచేసుకోవడం
మన్ను సెంచరిల్లుడు : మనస్సు చంచలించడం
మన్నున పట్టక : పాలుపోక, ఉబుసుపోక, తోచక
మన్నున వట్టుడు : ఒంట బట్టడం, అర్థం కావడం, మనస్కరించడం
మబ్బు : బద్ధకం, మేఘం, గర్వం, మగత
మబ్బు : పెందరాళే
మబ్బు యిర్సుడు : నిద్ర లోంచి లేచాక ఒక రకంగా పిడికిళ్ళు పట్టి చేతుల్ని చాచుతూ ఒళ్ళు విరుచుకోవడం
మమ అనిపించుడు : అయిందనిపించడం(ఏదో ఒక రకంగా)
మయిది, మాయిది : మాది
మయిమ : మహిమ
మర చెంబు : చెంబు మూతికి, మూతకు మరలు ఉన్న బాబతు
మరి : ఇష్టం
మరుగు : చాటు
మరుగు మందు : వశీకరణౌషధం
మరుమన్న తల్లి : మారుటితల్లి, సవతి తల్లి
మర్క పిల్ల : జతకట్టే వయస్సు కొచ్చిన మేక పిల్ల మొదలైనవి
మర్గుడు : అలవాటు కావడం
మర్ధి : మరియు, మరే
మర్నాగి : దేవాంగుపిల్లి(కీటకాల్ని తినే సెండర్ లోరస్ అనే చిన్ని కోతుల్లో ఒక రకం)
మర్మం తెలువ నియ్యుడు : లోతు తెలియనివ్వడు
మర్యాద : గౌరవం
మర్యాద(కొద్ది) చెప్పుడు : మర్యాద(గా ) చెప్పడం
మర్ర వడుడు, మర్ల వడుడు : ఎదురు తిరగడం, ప్రతిఘటించడం
మర్ర, మర్ల : మరల, మళ్ళీ
మర్రి మర్రి చూసుడు : వెనక్కి తిరిగి చూడడం
మర్రుడు : తిరిగి రావడం
మర్రుత లేదు(నాలుక) : తిరుగడం లేదు
మర్రేసుడు(పుస్తకాలు) : తిరగేయడం
మలాయి : మీగడ
మలీద ముద్దలు : అప్పుడే చేసిన రొట్టెకు బెల్లం, చక్కెర కలిపి చేసిన ముద్దలు, తీపి ముద్దలు
మలె వడుడు : వని పేరుక పోవడం, రాశిపడడం(బట్టలు), కొన్నాళ్ళుగా బావి నీళ్లను వాడక పోవడం
మల్క : సారి, పర్యాయం, తడవ, మెలిక
మల్కలు : ట్రిప్పులు
మల్గి పోవుడు(దీపం) : ఆరిపోవడం
మల్గుడు(కన్ను) : పడుకోవడం (కన్నడంలో 'మలగలు హోగువుదు .' )
మల్పుడు : కారు మొదలైనవి తిప్పడం, దీపాదుల్ని ఆర్పడం, బియ్యం, మొదలైనవి చేయడం, రాసినవి చెరపడం
మల్బర్ చెట్లు : పట్టు పురుగుల మల్బరీ మొక్కలు(మలబారు నుంచి వచ్చాయా?)
మల్మల్ : ఒక రకం గుడ్డ
మల్ల : మళ్ళీ
మల్ల గుల్లాలు : అనుమానాలు, వెనుకంజలు, తటపటాయింపు
మల్ల పుట్టినట్లు అవుడు : పునర్జన్మ
మల్లె శాల : భవంతికి, వంట ఇంటికి మధ్యలో ఉండు హాలు లాంటిది, శయనాగారం ?
మల్సుకొని పండుడు : ముడుచుకొని మూడంకె వేయడం
మల్సూరు : రెండవ కాన్పు
మశూర్ : హుషారు, ప్రసిద్ధుడు
మష్కి : మసి
మసాల పప్పు : వేపుడు పప్పు?
మసీదు ఎక్కుడు : నిర్దోషిత్వాన్ని ఋజువు చేసుకోవడం
మసీద్ : ముస్లిముల ప్రార్థనా మందిరం
మసుకు మసుకుందంగ : మసక చీకటిలో
మసులుడు : మరగడం, కోపంతో మండిపోవడం, ఆలస్యం చేయడం

మస్క మస్కా కాకా
మస్కంత పేగు, మస్కె పేగు : మసిగుడ్డ (మసికంత -మసికంధ-కంధ-చింపిగుడ్డ)
మస్కట్ కారటు ఏరోగ్రామ్
మస్కట్ బంగారం : దాదాపు 24 కేరట్ల బంగారం
మస్కు మస్కుల : పెందరాలే
మస్కురోల్లు : సుంకర్లు(అ)-(మష్కూర్) - మస్కరము = వెదురు (చేతుల్లో వెదురు కఱ్ఱలు పట్టుకొన్నవాళ్ళు)
మస్తి(ప) : పొగరు (మస్త్ లోంచి వచ్చిన పదం)
మస్తు : చాల మహత్
మస్సాల : ఎరువు, గరం మసాలా
మహంకాలి : మహాకాళి
మహబ్బాద్ · మహబూబాబాద్ (వరంగల్ లోనిది)
మా : మహా
మా (పోత) . వెళతాను లెండి అనడం
మా (వత్త) : ఎలాగూ వస్తాను, సరే వస్తాను
మా అండ్ల : మాలో
మా అక్కడ : మా ప్రాంతంలో, మా వైపు
మా ఆమె : మా ఆవిడ
మా ఆయినె : మా వారు
మా కె లౌడె · ఒక తిట్టు
మా యెల్లేమే మహా వేగిరం, మహా వైళమే
మా లెస్క, మా లేసుగ : మహాలెస్సగా, చాలా
మా వోల్లు · మా వాళ్ళు
(మా) సైదు : (మా) ప్రాంతం
మా(మి)డి కాయ తొక్కు : మాగాయి
మాంకాలి, మాంకాలమ్మ : మహాకాళి
మాంటె : మహా అంటే, మహా అయితే
మాగ (సంపాయిస్తడు తియ్యి) : మహాగా (సంపాదిస్తాడు లెండి)
మాగ వెట్టుడు : పండ జేయడం
మాగమాస : మాఘామావాస్య
మాగి పొద్దు : చలికాలంలో పగలు,
మాగి ముంత పాలకుండ
మాగిన వడ్లు . చాలా పాత వడ్లు
మాగుడు : ధాన్యాదులు బాగా పాతబడడం
మాట : పదం
మాట మాటకు : మాటి మాటికీ
మాట మీద నిలవడుడు : స్వవచన బద్ధుడవడం, మాటకు కట్టుబడడం
మాట ముచ్చట : నిశ్చితార్థం
మాట లేదు ముచ్చట లేదు : ఉలుకూ పలుకూ లేదు
మాట వచ్చుడు : సంబంధాలు బెడిసి కొట్టడం
మాట వోకుంట మూట వోకుంట : ఏదీ నష్టపడని రీతిలో
మాట సాయం : లిప్ సింపతీ
మాటల పుంజు : మాటకారి
మాటల్ని సూర్ల జెక్కుడు : మాటల్ని ఖాతరు చేయకపోవడం, అటక ఎక్కించడం
మాటికి : మాటి మాటికీ
మాటీలు : కమ్మసేర్లు(చెవులకు వెంట్రుకలకు కలిపే ఆభరణం)
మాటు : కుంట కన్న చిన్న జలాశయం, చెక్ డ్యామ్
మాట్లాడిచ్చుడు : పరామర్శించడం,
మాట్లాడుమని చెప్పిండు : మాట్లాడమని చెప్పాడు(వాడు నన్ను మాట్లాడుము అని చెప్పిండు)
మాట్లు : సార్లు, మార్లు
మాట్లు ఏసుడు(బిందెకు) : రంధ్రాలను కూడ్చడం
మాడ : మాడ(తలమీద నడిమి భాగం)
మాడు : అన్నం మొదలైనవి బాగా మాడినందు వల్ల అడుగున ఏర్పడినది
మాడుడు : ఆకలితో నకనకలాడ్డం
మాడ్పు మొకం : మాడ్చుకున్న ముఖం
మాత్ కార్యం : మహత్కార్యం
మాదర్ చోత్ : ఒక తిట్టు
మాన పడుడు : సిగ్గుపడడం, అభిమానపడడం
మాన, మాన్క : రెండు తవ్వలు
మానం : యోని, సిగ్గు, అభిమానం, గౌరవం
మానసము : మనస్సు
మానిక్యాలు : దీపపు సెమ్మెలు, కుందులు

మానిర్కం : మేనరికం
మాను కోట : మహబూబాబాద్
మాపక్ గ : సరాసరిగా, ఎక్కువా తక్కువా కాకుండా, మాపనం చేసినట్లు, కొలచివేసినట్లు
మాపటికి : సాయంత్రానికి
మావటికి లేకున్నా మారాజులే సావ కష్టకున్నాసౌదర్లే : సామెత
మాపటీలి, మాపటీజాం : సాయంత్రం, మాపటివేళ (మాపటించి – పోతన)
మాపు అవుడు : మాఫీ అవడం
మాపు ఇచ్చుడు : బీడీలు అప్పగించడం
మాపు కోర్సుడు(గుడ్డలు) : మైలకు ఓర్వడం
మామి : అత్త
మామిడి పిక్క : మామిడి టెంక
మామూలుగ : సాధారణంగా
మామూల్లు : లంచాలు
మామ్ లా(అ) . పని, కంట్రాక్టు (అటవీశాఖ, ఎక్సయిజ్ శాఖల బాబతు)
మాయ మంత్రం జేసుడు · మాయ చేయడం
మాయదారి మనుషులు : మాయావులు
మాయల పకీరు : మాటల మరారీ
మాయి : అమ్మమ్మ, మాయ(ప్లాసెంటా?)
మారన్నం : రెండోసారి పెట్టుకునే అన్నం
మారాకు : తునికాకు
మారాజు : మహారాజు
మారు కత్తి . గీత కార్మికులు ఈత మొదలైన చెట్ల మట్టలు తీసేందుకు వాడేది
మారు గన్ను : మెల్ల కన్ను
మారు పేరు : ఇంటిపేరు
మారు బ్యారం : మారుబేరం
మారు బ్యారకాడు : దళారీ
మారు మాట · ప్రత్యుత్తరం
మారు వెట్టుడు : మరోసారి అన్నం పెట్టడం
మారె : మరే, మరే...సందేహాన్ని వెలిబుచ్చడం
మారెపత్తు(అ) : తరపున, (మారిఫత్ నుండి వచ్చింది)
మారేసి చూసుడు . మతలబుగా మెల్లకన్నువాడు చూసినట్లు చూడడం
మార్గంగ చెప్పాలె(ఓ) : పద్ధతిగా చెప్పాలి(ధర మొదలైనవి)
మార్పులు : చేపల్లో ఓ రకం
మార్మానం : మారు మనుపు
మాల : అంతస్తు, మహల్
మాల ఏసుకునుడు : అయ్యప్ప వ్రతంలో భాగంగా మాల ధరించడం
మాల పోశవ్వ తల్లి : మాలల ఒక గ్రామ దేవత
మాలిమి : చనువు
మాలిమి అవుడు · అలవాటు పడడం, కలసిపోవడం
మాలీ : యజమాని, తోటమాలి
మాలీష్ : మసాజ్ , మాసేజు
మాల్ : సిమెంట్, ఇసుక, నగలు నట్రా, సరుకు, మహల్
మాల్ మసాల : ఆస్తిపాస్తులు, కట్నకానుకలు
మాల్గాడి : గూడ్సుబండి
మాల్లెం గట్టుడు : మేళం కట్టడం, పదుగురు ఒక్క చోట పోగవడం
మాష్టి : మాలల్లో ఒక శాఖ
మాస పత్రి : మాచిపత్రి
మాసమెత్తు : మాషము(8 గురిజల బరువు)
మాసర : మచ్చ
మాసి పోవుడు : గుడ్డలు మురికికావడం, చెరిగిపోవడం
మాసికం : నెలపెట్టడం
మాసూల్ : పన్ను
మించు కచ్చుడు : విషమించుకు రావడం, అతి కావడం, మించి పోవడం
మిండెడు : మిండగాడు, మిండ మగడు
మిండె నల్లికళ్లపాము, నకిరిలు
మిగులు వాటు : మిగులు
మిట మిట చూడంగ : ఆశపడుతూ చూస్తుండగానే
మిటకరిచ్చుడు : తాటించడం(కళ్ళు)
మిటాయి : తీపి, స్వీటు
మిటాయి లేసుడు : బండి వెనకాల వేసిన బరువు ఎక్కువై ముందు భాగం హఠాత్తుగా లేవడం

మిటికిచ్చుడు : కళ్ళు తాటించడం
మిట్ట గొట్టుడు : బండి పైకి లేవడం
మిట్ట మిట్ట చూసుడు : మిటమిటా మిటకరించడం
మిట్ట, మిర్ర(పొలం) . మెట్ట, ఎత్తు
మిడి గుడ్లేసుడు నిలువు గుడ్లు వేయడం, గుడ్లు తేలవేయడం
మిడి మిడి గ్యానం . అల్పజ్ఞానం
మిడిసులు : మెడలు, మెడల కీళ్ళు
మిడుకుడు : అదే పనిగా వదరడం, విసుక్కోవడం
మిడుతోలె పనిచేసుడు : పద్ధతి ప్రకారం చేయకపోవడం
మిత్తి : వడ్డీ(మిత్తి అంటే మృత్యువనే అర్థం)
మిత్తి తీసుడు : పెళ్ళిళ్ళలో దృష్టి తీయడం
మిద్దె : మేడ
మినాయించుకునుడు : బాకీ మొదలైన వాటిల్లోంచి మినహాయించుకొని ఇవ్వడం
మినుప గారెలు : వడలు, గారెలు, ఆవడలు
మినుప పప్పు : మినప్పప్పు
మినుప ముద్దలు : సున్నుండలు
మియ్యా : సాయెబు
మిరం : మిరప్పొడి
మిర్గం, మిర్గు : మృగశిర
మిర్గులు : మిణుగురులు
మిర్చీలు : మిరపకాయ బజ్జీలు
మిర్ప కాయలు : మిర్చీ
మిర్ప వర్గు : ఎండుమిర్చీ
మిర్రి మిర్రి చూసుడు : ఉరిమి ఉరిమి చూడడం
మిర్రు : గర్వం, ఎత్తు, మెట్ట
మిలాయించుడు : కలపడం
మిశ్రీ : కలకండ, పటిక బెల్లం
మిషిని : మిషన్
మీ అండ్ల : మీలో
మీటా పాన్ · జర్దా లేని స్వీట్ పాన్
మీటిచ్చుడు : చెడుపనులకు ఉసిగొల్పడం, పుల్లలు పెట్టడం, చాటుమాటుగా దుర్బోధ చేయడం
మీద మీద చెప్పుడు : ఉపరితల స్పర్శ
మీద మీద చేసుడు : ఉపరితలపు పని, మనస్ఫూర్తిగా చేయక పోవడం
మీది కెల్లి : పైగా, ఉపరి
మీది పని : ఇంటికి సంబంధించిన పూతలు మొదలైన పై పని
మీది పిట్టలకు మస్సాల నూరుడు : సామెత
మీది మీదికి వచ్చుడు : కొట్టబోవడం, కయ్యానికి కాలుదువ్వడం
మీది మోటర్ : విమానం
మీది లోకం : పైలోకం(స్వర్గ నరకాలు)
మీది వాడ కట్టు : పై నున్న పెద్దకులాల వీధి
మీదోడు : పైవాడు, దేవుడు
మీన : మీద
మీసాలు తీరుడు : మీసాలు మెలివేయడం, దిద్దడం, తిప్పడం
ముంగట వడుడు : వృద్ధిలోకి రావడం, చొరవ తీసుకోవడం, మార్గదర్శకత్వం వహించడం
ముంగట, ముంగల : ముందర, ఎదురుగా, ముంగిట
ముంచుడు : మోసం చేయడం
ముంజలు : ముంజి కాయలు
ముండ బొడ్లు : విధవరాండ్రు
ముండ మోసుడు : వైధవ్యం అనుభవించడం, ఖర్చుచేయడం(మొత్తం పైసలన్ని ముండమోపి రావడం)
ముండ రాలు : విధవ, వితంతువు
ముండ్ల మీదున్నట్లు : అంపశయ్యపై నున్నట్లు
ముండ్లు : ముళ్ళు
ముంత పట్టుక పోవుడు : దొడ్డికి వెళ్ళడం
ముంత పోత వాన : కుంభవృష్టి, కుండపోత
ముందర పడాలె, ముందు వడాలె : ఇన్షియేషన్ తీసుకోవాలి, చొరవ తీసుకోవాలి, మార్గదర్శకత్వం
ముందు గాల : మొదట, ముందు
ముందు భవిష్యత్తు : భవిష్యత్తు
ముందు ముందు : భవిష్యత్తు
ముందే ముక్కిడి మొకం మీది కెల్లి దగ్గ పడిశం : సామెత

ముకు వార్లు : చెప్పులవి(ఉంగుటాన్ని, వెడల్పైన పట్టీతో కలిపే చర్మపు వార్లు)
ముక్కలు (నాలుగు) : అక్షరాలు
ముక్కి పోయిన : పుచ్చిపోయిన, వాసన పట్టిన
ముక్కిటు మూతిటు పెట్టుడు : అయిష్టత ప్రదర్శించడం
ముక్కిడి(మొకం) : మూర్ఖుడు, ప్రతి దానికి అయిష్టాన్ని చూపేవాడు, దబ్బ ముక్కు గలవాడు
ముక్కిరుసుడు : అయిష్టత ప్రదర్శించడం, పెదవి విరవడం
ముక్కు ఉన్నంత సేపు పడిశం ఉంటది : సామెత
ముక్కు చెలిమెలు : ముక్కు పుటాలు, నాసికా రంధ్రాలు
ముక్కు పుల్ల : ముక్కు పుడక
ముక్కు పోగు : ముక్కెర
ముక్కు బెదురుడు : ముక్కు లోంచి రక్తం కారడం
ముక్కు మీద ఈగ వాలితె కోసుకునెటోడు : ముక్కోపి
ముక్కు మీద గుద్దినట్లు : ముఖం మీద కొట్టినట్లు
ముక్కు సూటి తనం : నిర్మొహమాటకత్వం
ముక్కుల ఎంటికెలు పీకినట్లు మాట్లాడుడు : ముఖమ్మీద కొట్టినట్లు మాట్లాడడం
ముక్కులకు సాలది : అసలే సరిపోదని చెప్పడం, ఏ మూలకూ చాలదు
ముక్కుల్దాక తినుడు : పీకల్దాకా తినడం
ముక్తసరిగ : టూకీగా
ముక్తేదార్ : రెవెన్యూ కలెక్టర్
ముగ్గు గీతలు : ముగ్గు కర్రలు
ముచ్చట తీసుడు : విషయం ప్రస్తావించడం, కదపడం
ముచ్చట, ముచ్చెట : విషయం, అంశం, విశేషం, సమస్య, మాట
ముచ్చటే లేదు : సమస్యే లేదు
ముచ్చట్లు పెట్టుకొనుడు : పిచ్చాపాటీ, కబుర్లు చెప్పుకోవడం
ముచ్చావులు : ముఖమ్మీద మచ్చలు గల ఆవులు
ముచ్చులు : ఒక రకం సన్న బియ్యం
ముట్ట చెప్పుడు . చెల్లించడం, అప్పగించడం
ముట్టి పోవుడు : అప్పు తీరిపోవడం
ముట్టిచ్చుడు(పొయ్యి) మొదలైనవి : అంటించడం
ముట్టుడు : అస్పృశ్యత, సుష్టి, తాకడం, చేరడం, బహిష్టు
ముడి వడుడు : పని మొదలైనవి పూర్తవడం, కొలిక్కి రావడం, పరిష్కారం కావడం(తమిళంలో ముడివడ్డైయ్‌వుదు అని అర్థం)
ముడిగె : కుక్క మూతిపిందె?
ముడితె మాసి పోవుడు : చాలా అందంగా ఉన్నారని చెప్పడం
ముడుగులు : ఎముకలు(మోకాలి పై భాగం)
ముడుపు గట్టుడు : మొక్కు కట్టడం
ముడుసులు : ఎముకలు(మోకాలి పై భాగం)
ముడుసులు ఇరగ్గొట్టుడు : కీళ్ళు ఇరగ దీయడం
ముడ్డి పూస బొక్క : వెన్నెముకలో చివరిది
ముడ్డి బట్ట మీద సోయి లేక పోవుడు : మొత్తానికి మొత్తంగా స్పృహ, చైతన్యం అవగాహన లేని స్థితి
ముడ్డి మొసలని పని : ఊపిరి సల్పని పని
ముత నాశినం : సర్వనాశనం
ముత్తక్క : చాలా ముసలిదని అర్థం
ముత్తడం : మొత్తం కప్పుకుని రావడం(మేఘాలు)
ముత్తెమంత : ఇసుమంత, రవ్వంత, పిసరంత, అణువంత, ఆవంత, కించిత్తు, ఈషత్తు
ముత్యాలమ్మ : ముత్తాలమ్మ
ముత్రాసి : ముదిరాజ్
ముద నష్టపు ముండ కొడుకు : ముదరష్టపు ముండా కొడుకు
ముది గారువం : అతి గారాబం
ముదోడం : ముధోల్ (ఆదిలాబాద్ లోనిది)
ముద్ద గారె : వడ
ముద్ద పప్పు . మందబుద్ధి,
ముద్ద బంగారం : కడ్డీ బంగారం
ముద్ద లింగమోలె : ఉలుకూ పలుకూ లేకుండా
ముద్దతు(అ) : గడువు
ముద్దు మొకం : అందమైన మోము
ముద్దుగ : అందంగా

ముద్దెర పరిక . వరి మొదలైన ధాన్యరాశుల నుండి ధాన్యాన్ని ఎత్తుకుపోకుండా రాశి పైన గుర్తుగా వేసే పరక (తహసీలు వారు సీలు చేయడం ధాన్యాన్ని)
మునాకలి మునివాకిలి, ముంగిట
మునాప(అ) : లాభం, మిగులు
మునాసం(అ) : భావ్యం, సబబు, తగినది, న్యాయం, మునాసిబ్ (హిందీ)
ముని మనువడు మనుమని కొడుకు
మునిగి పోవుడు(పనిల) : లీనమవడం(పనిలో)
మునీమ్ (అ) : Benefactor, కమీషన్ తీసుకుని పనిచేసే వ్యక్తి, క్లర్కు
మునుపు : పూర్వము
మున్గి పోయినట్లు : కొంపలంటుకున్నట్లు
మున్గుడు : నష్టపోవడం
మున్నూరు : మూడు వందలు
మున్నూరు కాపు : తెలగాలు, కాపులు, నాయుడు? చౌదరి? తూర్పు చాళుక్యులు? తూర్పుకాపులు
మున్నూరు కాపు కులానికి నన్నూరు మొగలన్నట్లు : సామెత
మున్పటి రోజులు : గత కాలం
ముప్పెయారు చేసుడు . చాలా(సవాలక్ష) పనులు చేయడం
ముమ్మిరి మీద ఉండుడు(జ్వరం, ఎండలు మొదలైనవి) : ముమ్మరంగా, తీవ్రంగా ఉండడం
మురబ్బత్ : సయోధ్య?
మురుసుడు : సంతోషించడం
ముర్కు చూసుడు . మూర్ఛొనడం
ముర్గ వెట్టుడు : పని పేరబెట్టడం
ముర్గం : జింక
ముర్గి : కోడి
ముర్దా బాద్ : నశించాలి
ముర్దాద్ : హలాల్ కానిది
ముర్రు పాలు : బాలెంత పాలు
ముర్రు పిల్ల · అప్పుడే పుట్టిన గొర్రె పిల్ల మొదలైనవి
ముల్కి(అ) : స్థానికుడు, పెన్సిల్ మొదలైన వాటి ములికి, పాళీ
ముల్లు ఆడిచ్చుడు : విసుర్రాళ్ళు మొదలైన వాటిపై ఉలితో కొట్టి గరుకు చేయడం, కక్కుగొట్టడం?
ముల్లు గట్టె : ముల్గర్ర
ముల్లె : మూట, ధనం
ముషాయిరా : కవి సమ్మేళనం?
ముష్కిల్ : కష్టం
ముష్టి గొల్లలు : గొల్లల్లో ఒక రకం
ముస ముస నవ్వు, ముసి ముసి నవ్వు : చిరునవ్వు
ముసలి తనం : వార్ధక్యం, వృద్ధాప్యం
ముసలి తనానికి దసర్ల పంచె, రైకె, పట్టు : సామెత
ముసలోల్లు ముడిగోల్లు : ముసలీ ముతకా(ముడి అన్న ముతక అన్నా ఒకటే కదా!)
ముసాపిర్ : ప్రయాణికుడు, బాటసారి
ముసి ముసి మబ్బుల : మసక వేకువలో
ముసురుడు : మూగడం
ముస్కురాయించుడు : నవ్వడం
ముస్తాదు యిద్సుడు : ఈదులు విడవడం?
మూకుడు : కడాయి
మూగ దయ్యం బట్టినట్లు, మూగ మొద్దోలె : ముభావంగా వుండడం
మూగ నోము : మౌనవ్రతము
మూగలు : మువ్వలు
మూగేషం : మూగ వేషం
మూట ముగ్గురు : ముగ్గురికి ముగ్గురు
మూట ముల్లె : పెట్టే బేడా
మూటి : మురా
మూటి గట్టుడు : ఒక్కటి అవడం, మురాగా ఏర్పడడం
మూడం · శుభ దినాలు కాని కాలం, మౌఢ్యం
మూడింది : నాశనమైంది, కీడు జరిగింది
మూడీటికి : మూడింటికి
మూడు కాల్ల పీట : ముక్కాలి పీట
మూడు చుక్కలు : ముప్పావలా
మూడు పానాదులు, మూడు బజార్లు : అడ్డరోడ్లు, కూడలి
మూడు ముక్కులోడు : చిన్న పిల్లల్ని తన శ్వాస

ద్వారా పీల్చుకునే రాక్షసుడు (చిన్న పిల్లల కథలలో)
మూడు ముడి కాన్ల పని : అల్పమైన పని
మూతి నల్ల వడుడు : నూనూగు మీసాలు రావడం
మూతి నాకుల్ల ముచ్చట్లు : హీనమైన పనులు?
మూతి నాకుల్లోడు · ఇక్కడివి అక్కడా అక్కడివి ఇక్కడా చేర్చువాడు
మూర్తం : ముహూర్తం
మూల గొట్టు : మారుమూల
మూల చుక్క · మూలా నక్షత్రం
మూల మంచం ఏసుడు : అలక పాన్పు వేయడం, మంచాన పడ్డం
మూల మలుపు : వీధి మలుపు
మూల మూలలు ఈగుడు . మందిలో కల్వకపోవడం, ఐసోలేట్ కావడం, అంతర్ముఖత్వం
మూలకం(గ) : మూలం(గా)
మూలకు పడుడు : మంచం పట్టడం
మెంట కన్ను : మెల్లకన్ను
మెంటల్ : పెట్రోమాక్స్ లో వెలుగునిచ్చే వత్తి, మాంటిల్ , పిచ్చోడు, మెంటోడు
మెంటోడు : మెల్ల కన్నువాడు
మెండిచ్చుడు : గునపంతో పెద్ద పెద్ద బండరాళ్ళను లేపుతున్నప్పుడు గునపం కింద మరొక చిన్నరాయిని వుంచడం(సరళయంత్రం)
మెండు మీదున్నడు : తీవ్రంగా , కోపంగా వున్నాడు
మెంతెం : మెంతి
మెక్కుడు · బాగా తినడం, దట్టంగా పట్టించడం
మెట్న : ఎత్తు పల్లాలు చూసే సాధనం(భవన నిర్మాణాదుల్లో)
మెడ కోడం : గుదిబండలాంటిది (కోడెం = 20 బట్టల చాపుల మూట = ఒక ఎద్దుమోత)
మెడ బలిమితనం : ఒళ్ళు కొవ్వెక్కడం, తలబిరుసుతనం
మెడ శింపులు : ముచ్చికల గుంటలు?, మెడ వెనుక భాగాలు
మెడ, మెడలు : మెడ
మెడకు వడుడు : తగులుకోవడం, దాపురించడం
మెడకు వద్ద పాము : అనివార్యమైన ఆపద
మెడల మీద కూసునుడు · అప్పటికప్పుడు పని పూర్తి కావాలని నిర్బంధించడం, నెత్తిమీద-గొంతుమీద కూచోవడం
మెడల మీదికి వచ్చుడు : పీకల మీదికి రావడం
మెడలిరిశి కుప్ప బెట్టుడు : పెద్దశిక్ష
మెతుకు : మెదక్
మెతుకుల బువ్వ : వరన్నం
మెత్త : దిండు, తలగడ, పరుపు?
మెత్త గాల్లు : బురదలో దున్నిన కారణం చేత ఎద్దుల పాదాలు పచ్చికావడం
మెత్త వడుడు(మొగులు) . మబ్బులు కమ్మడం
మెత్తని చినాలి : మెత్తని లంజ(మెత్తని పులి అని తిక్కన ధర్మరాజును అనలేదూ!)
మెత్తు : సాకు, బరువు
మెత్తుడు : గోడలకు మట్టిని పూయడం
మెద : కోసిన వరి మొదలైన వాటి కుప్ప
మెదడు మోకాల్లల్ల వుండుడు : తెలివిలేని తనం
మెదుగుడు : మెత్తగా నూరడం, కల్లంలో ధాన్యం రాలేదాకా మెదలు (కట్టలు) తొక్కించడం
మెదులుడు . కదలడం, ప్రవర్తించడం
మెర పెట్టుడు : గౌడులు చెట్లు గీయడం(మేర-పరిధి)
మెర మెర : మనసులో మెదలడం
మెరిగెలు : బియ్యంలో వచ్చే వడ్లగింజలు
మెరుగు : నయం, మేలు
మెరుగు పూలు : ఒక రకం పూలు
మెరుగు పెట్టుడు : నగలను కాంతిమంతం చేయడం
మెరుము : మెరుపు
మెలితం అవుడు · అలవాటు పడిపోవడం, కలిసిపోవడం, మిళితం కావడం
మెల్గుడు : బండిలో పట్టదగినంత సామాను మొదలైనవి ఒక పద్ధతిలో అమర్చడం
మెల్లెగ : మెల్లిగా (సమస్వరత – చెల్లె లాగా)
మెసులుడు : కదలడం, మసలు కోవడం
మెస్లరాదు కస్లరాదు కదలలేని స్థితి

మేజు(ప) మేజా బల్ల
మేటేషం · గొప్పవేషం, మేటి పాత్ర
మేట్న : కోణ మానిని
మేతరోల్లు : పాకీమనుషులు, మెహత్తర్, మొహర్తానీ?
మేన : పల్లకి
మేనత్ : మెహనత్, శ్రమ, తమ వైపు మాట్లాడ్డానికి ఇచ్చేది
మేనింజర్ : మేనేజర్
మేర దర్జీ(దర్జి-పర్షియన్ పదం), (మేర అంటే మేరల మేరకు కత్తిరించి కుట్టే వ్యక్తి)
మేరం : వలె
మేరుం కలర్ : మెరూన్ కలర్
మేర్బాన్, మెహర్బాని(ప) . దయ
మేల్క అవుడు మెలకువ రావడం
మేవలు పెట్టుడు : రకరకాల తిండ్లు మేపడం
మేవుక పోవుడు : అంటుకోవడం? (బిస్కట్ తిన్న - అది పండ్లకు మేవుక పోయింది)
మైదా(ప) : గోధుమలు మొదలైన వాటిపై పొట్టు తీసిన పిండి
మైదాకు : గోరింటాకు
మైదాన్ : ఆరు బయలు, మైదానం
మైన : నెల, మాసం
మైమ : మహిమ
మైల : మురికి, మకిల
మైల పోలు తీసుడు : మకిల, మలినం తీయడం (పెళ్ళిలో ఆచారం)
మైస : భైంసా(ఆదిలాబాద్ జిల్లాలోనిది) భైంసా-మహిషం(జిస్ కీ లారీ ఉస్ కీ భైంస్)
మైసమ్మ : మహిషమ్మ(మహిషాసురమర్ధని)
మైసమ్మ మూల : వాయవ్యం
మైసాచి : గుగ్గిలం, మహిసాక్షి
మైసూర్ పప్పు : సిరి శనగ పప్పు
మైసూర్ పాక్ : ఒక రకం స్వీటు
మైసూర్ బజ్జి : మైదాతో చేసిన బజ్జి
మొంటె : చిన్న చేట
మొండి గటం : మొండిఘటం
మొండి పద్దులు : ఎంతకూ అప్పు చెల్లించని పద్దులు, బాకీలు
మొండి పోవుడు : మొద్దువారడం, పదును పోవడం, మొక్క పోవడం
మొండి లాగులు : ఇప్పటి షార్ట్స్ లాంటివి
మొండి వారుడు : అన్నింటినీ సహించగల్గడం, బండ బారడం
మొందు : మొండి
మొకం : ముఖం, మొహం
మొకం కడ్గుడు : పళ్ళు తోమడం
మొకం గొట్టుడు : మొహమ్మొత్తడం
మొకం తెలివి : తలెత్తుకుని తిరగడం(మా పెద్దోడు సంపాయించి బాకీలు గట్టిండు. నాకు నలుగుట్ల జెర్ర మొకం తెలివయ్యింది)
మొకం నాలెకు ఏసుడు : తల దించుకోవడం
మొకం బంగారం అవుడు : నల్లపూస కావడం
మొకం బట్కోని : ముఖమ్మీదే
మొకం మీది కచ్చుడు : ముఖం వాచి పోవడం
మొకం లేకుంట అవుడు : తలెత్తుకుని తిరగలేకపోవడం
మొకంల కల ఉండుడు : అందంగా కళతో వుండడం, ముఖం వర్చస్సుతో వుండడం
మొకద్దమ : కేసు
మొకమంత ఎటో పెట్టు కునుడు : మొహం అదోలా పెట్టడం
మొకమంత యింత దొడ్డు పెట్టు కునుడు : మొహం ముడుచుకోవడం
మొకమ్మీద గొట్టినట్లు : మొహమ్మీదే అనడం, చెంప ఛెళ్ళుమనిపించేలా (ముగత్తిల్ అఱైయుం మాదిరి , తమిళం)
మొకల్ గ : విశాలంగా
మొకాం : మకాం, నివాసం
మొకాన : వైపు, దిక్కు
మొకాన మొద్దులు పెట్ట : తిట్టు పదం
మొకాబిల(అ) . సాటి, తీరుగ, భేటీ చేయించగలడం సాక్ష్యం ఇప్పించడం, ఎదురుగా సరేననిపించడం
మొక్కి చీపురి : మొండి చీపురు
మొక్కు : మొక్కుబడి

మొక్కేది బండ తొక్కేది బండ : సామెత
మొక్‌రార్ : నిర్ణయం
మొగ తనం : మగటిమి
మొగ పోరగాండ్లు : అబ్బాయిలు
మొగ బాయిగాళ్ళు : మగవారు
మొగడు : మగడు
మొగి : మొవ్వ
మొగిలి : మౌళి
మొగులవుడు : మబ్బులు కమ్మడం
మొగులు : ఆకాశం
మొగులు ఎద్దు వుండవుడు : ఆకాశంలో సూర్యుడున్నంత మేరా నెత్తురు పూసినట్లుండడం
మొగులు కలుపు కునుడు : మేఘాలు కమ్ముకోవడం
మొగులు కొండోలె అవుడు : మబ్బులు దట్టంగా కమ్ముకోవడం
మొగులు మెత్తవడుడు : వర్ష సూచనలు కన్పించడం
మొగులుకు తూటు వడుడు : కుంభవృష్టి
మొగుల్ల వడుడు : మబ్బులు కమ్ముకోవడం
మొగోడు : మగాడు
మొటాటీ, మోటాటి కాపులు : కాపుల్లో ఒక శాఖ
మొట్ట(చాప)లు : కొ(ర మట్టలు
మొట్లు(కట్లెలవి) : దుంగలు
మొత్తు వాసన : మూత్రానికి సంబంధించిన వాసన, గబ్బు వాసన, మూత్ర వాసన
మొదలార : ఒక తిట్టు
మొదలు : కాండం
మొదలు వెట్టుడు : మొదలెట్టడం
మొదుగాల : ముందు , మొదలే
మొద్దావతారం : ఏమీ తెలియనివాడు
మొద్దు కష్టం : మొరటు పని
మొద్దు కూర : మాంసం
మొద్దు నిద్ర : గాఢనిద్ర-Sound sleep (మీఠీ నీంద్ లాంటిది)
మొద్దు బండి : పెద్ద బండి
మొద్దు మొకం : ఒక తిట్టు
మొద్దులు : దుంగలు
మొద్దులు గొట్టుడా మొరండ్లు నరుకుడా : కొండలు పిండి గొట్టడమా?
మొన : పెన్సిల్ (మొన) మొదలైనవి
మొనలు పెట్టిచ్చుడు : గడ్డపార మొదలైన వాటికి కొలిమిలో పదును పెట్టించడం
మొన్న మొన్నటి పోరడు : అనుభవం లేనివాడు
మొర ముట్టుడు : ఏ దేవునికి మా మొర పుడుతుందో అని నివేదించుకోవడం
మొ(రి పండ్లు : ఒక రకమైన పళ్ళు
మొల : మేకు
మొలాం : మలాము, లేపనం, పూత
మొలేసి తల దీత్తదా? : శిలువ వేస్తాడా?
మొల్క నవ్వు : కందళిత హాస్యం
మొల్దారం : మొలతాడు
మొల్దారం తెంప : ఒక తిట్టు
మొల్లి : చిన్నపిల్ల
మొస : శ్వాస ఊపిరి
మొస పోసుకుంట : రొప్పుతూ , గస పోసుకుంటూ
మొస మర్రకుంట : ఊపిరి సలపకుండా
మొసాం(బ్రం : Aloes, నల్లమందు, కలబంద రసం?
మో చేతి నీల్లు : ఎంగిలి కూడు
మో యేడు : నిరుటి కన్న (క్రితం సంవత్సరం
మోంబత్తి : కొవ్వొత్తి(మోం పర్షియన్ పదం)
మోక మీద : సమక్షంలో
మోక, మోకా : అదును, అవకాశం, సందర్భం
మోకు : గీత కార్మికుడు, నడుముకు వేసుకుని తాటి చెట్టుపైకి ఎక్కడానికి వాడే మందమైన తాడు
మోచీ : ముచ్చె? చర్మకారులు
మోట : కపిలె
మోటు కష్టం : శరీర కష్టం
మోటు మాట : బూతు మాట
మోత : బరువు, మోయడం, శబ్దం
మోత కోలు : అధిక భారం గలది
మోతాదు(అ) . లెక్క , ఫరవా, ఒక స్థాయి, ఎక్కువ తక్కువకాని
మోతె బిందెలు : కాటరాక్టు(మోతీ=ముత్యాలాంటి బిందువులు)

మోతెవరి(అ) : పెద్దరికం, మోతుబరి తనం
మోత్కు చెట్టు : మోదుగచెట్టు
మోత్మీన్ సాబ్ : ఇన్ స్పెక్టర్?
మోదె గాలు : బోదకాలు
మోపు : మూట, గడ్డి మొదలైన వాటి కట్ట
మోపు జేసుడు : మొదలుపెట్టడం, అంటగట్టడం
మోపున : నిదానంగా
మోరి(ప) : మురిక్కాలువ
మోరీల్ సాబ్ : హెడ్ కానిస్టేబుల్
మోరుదోపోడు : పనికి ఓర్వనివాడు, పెడసరం మనిషి, మొరటు మనిషి (మోరత్రోపు=దేనికైనా అయిష్టంగా ముఖాన్ని విసిరేవాడు)
మోర్ : చల్ల, కల్లు
మోర్(ప) : ముద్ర(ముహర్, మొహర్)
మోస కారి : మోసగాడు, మోసగత్తె
మోస పుచ్చుడు : మభ్య పెట్టడం
మోసంబీలు : బత్తాయిలు
మౌదూలు : కారప్పూస
మౌలి సాబ్ : బడి పంతులు
మౌసి : పెద్దమ్మ, పిన్నమ్మ
మ్యాక : మేక
మ్యాత : మేత
మ్యాదకుడు : అమాయకుడు, సాధువు
మ్యాదరోల్లు : మేదరులు
మ్యాన : మేనా, పల్లకి
మ్యాన సంబందం : మేనరికం
మ్యానిర్కం : మేనరికం
మ్యానోల్లు : మేన వరుస కలవాళ్ళు

## యం

యంత్రం బెట్టుడు : దుష్టపథకం పన్నడం
యమ గొండ రాచ్చాసులు : లోహ రాక్షసుల్లాంటి వాళ్ళు, యమకింకరులు
యమ యాతన : నరక యాతన
యమ శెరల వడ్డట్టు : యముని చెరశాలలో పడ్డట్టు
యాకం(అందరు) (రాంర్డి) : (అంతా) ఏకంగా కలిసి కట్టకట్టుకుని (రండి)
యాకాశి : ఏకాదశి
యాగండ్లు : నాణెములు, డబ్బులు, ఏగాని+లు ?
యాట : గొర్రె, మేక మొదలైనవి, ప్రతి సంవత్సరము, వేట, ఏట
యాడ : ఎక్కడ
యాడాది : ఒక్క సంవత్సరం, ఏడాది
యాడాదినర్ధం : ఏడాదిన్నర
యాడాద్దినం : సంవత్సరీకం
యాత : నాటు
యాతం : ఏతం, ఏతాము
యాతం బోసుడు : అవిరామంగా పనిచేయడం
యాతన : విపరీతమైన కష్టం
యాతర జాతోల్లు : శూద్రులు
యాది జేసుడు : జ్ఞప్తి చేయడం, రిమైండ్ చేయడం, వల్లె వేయడం, గుర్తు చేయడం
యాది మర్సుడు : మరచి పోవడం
యాది(ప) : జ్ఞాపకం
యాప : వేప
యాభై : ఏబది, ఏభై
యారాలు : తోడికోడలు, ఏరాలు(వేరు+ఆలు)
యారాలు చిన్నదైతే పాలు చిన్నదా? : సామెత
యాలకులు, యాలాకులు : ఏలకులు
యాలక్కాయలు : ఏలకులు
యాల్ల : సమయం, వేళ, టైం
యాల్ల కమీన, యాల్ల కమాన, యాల్ల కామన : వేళ ప్రకారం, వేళ క్రమాన
యాల్ల పాల్ల : వేళాపాళా
యాల్ల పొద్దుగాల్ల : సకాలంలో, పెందల కడనే, ఠంచన్ గా
యాల్లం : లేనిపోని తంటా?
యాల్లాడుడు : వేలాడడం
యావ : తపన, ఆసక్తి, కన్సెర్ను
యాష్ట : వేసట, విసుగు
యాస : వంకర, ఏటవాలు, మాండలికం, ఏస
యాస మాటలు : వ్యంగ్య వచనాలు
యాసంగి : వేసవి, వేసగి
యాస్గి : వేసవి, వేసగి
యుక్తంగ : తోపాటు(పిల్లలతో యుక్తంగ రావాలె)

యొక్క : సంబంధించిన
యోగం : అదృష్ట యోగం
యోడు : ఏడు

## ర

రంకాడుడు : వ్యభిచరించడం
రంగ పొట్టు : రొయ్యలు(వైష్ణవుల పరిభాష)
రంగ రంగ అనుకుంట : హాయిగా పూలరంగడిలా
రంగు : వాలకం
రంజన్ : మట్టి, గుర్రపు లద్దె కలిపి చేసిన నీటి పాత్ర. ఇందులోని నీళ్ళు చలా చల్లగా ఉంటాయి.
రంజి, రంది : విచారం, చింత, బాధ
రంది వాసుడు : బాధ పోవడం
రంధ్రం(సూది) : బొజ్జం
రంప రాకాశి : గయ్యాళి గంప
రంపె : రంపం
రకం గట్టుదు(అ) : డబ్బులు చెల్లించడం
రక్ష : రిక్షా
రగుతం : రక్తం
రగ్గు(ప) : ఉన్నితో చేసిన దుప్పటి లాంటిది
రగ్డాయించుకొనుడు : తగవు, రగడ పెట్టుకోవడం
రజా : సెలవు
రజాకార్లు : స్వయం సేవకులు(నిజాం రాజు కాలంలో)
రజాయి : చలి దుప్పటి?
రట్టు గొట్టుడు : భట్టీయం పట్టడం
రదారుడి : వేగంగా రావడం, హడావుడి, హుటాహుటి
రతం బట్టుడు : వ్రతం పట్టడం
రతపున్నం : శ్రీరామనవమి తర్వాతి రథ పౌర్ణమి
రత్నపురి గడ్డలు : చిలగడ దుంపలు
రద్ది, రద్దీ : చెత్త, అపనింద, రష్ , తొడ తొక్కిడి
రద్దు(అ) : రఫ్ , చిత్తు, క్యాన్సె ల్ కావడం
రనం : వ్రణం
రప్తు అవుడు(ప) : అలవాటు పడడం
రప్పస్ : రద్దు
రప్పు పోసుడు : దార్నింగా చేయడం
రయ్య రుయ్య వచ్చుడు : వేగంగా రావడం
రయ్యి రయ్యి మని గాలి ఇసురుడు : గాలి వేగంతో (రయంతో) వీచడం
రవాయి : రాకపోకలు?రవాణా?
రవుతం : రక్తం
రవ్ చేపలు : ఒక రకం చేపలు(రహూ)
రవ్వ : గోధుమ మొదలైన వాటి పొడి, రవ్వ
రస రస : గొడవ
రసం : పాదరసం
రసాలు : రసాలము, రసం బాగా ఉండి చీకి తినే మామిడిపండ్లు
రసీదు టికెటు : రెవెన్యూ స్టాంపు
రసీదు(ప) : రిసీటు(బాకీ చెల్లించినట్లు ఇచ్చే చీటి)
రస్ నీల్లు : ఫ్యాక్టరీల నుండి బయటకు వచ్చే వ్యర్థజలాలు
రస్త(ప) : వీధి, (రాస్తా నుండి వచ్చింది)
రా గాడిది పో గాడిది అయింది (నా బతుకు) : గాడిద చాకిరి
రా వత్తు : క్రారవడి
రా(ను) : రావడాని(కి)
రాం రాం : నమస్తే, సెలవు
రాంగ రాంగ : రాగారాగా, రానూ రానూ, క్రమేపీ
రాంగనే : రాగానే
రాంఁడి : రండి
రాక రాక వచ్చుడు : చాన్నాళ్ళ తర్వాత రావడం
రాకచ్చిండు : రావడం లేదు
రాకట : రాక
రాకడ పోకడ : రాకపోకలు
రాకిని : జడ బిళ్ళ
రాకుడు : రాయడం, గీయడం, గీకడం
రాక్షసుడు : అసాధ్యుడు, అఖండుడు
రాగం దీసుడు : ఏడ్వడం
రాగడి, ర్యాగడి : రేగడి
రాగి చెట్టు : రావి చెట్టు
రాగోల : కంపను తీసుకెళ్ళే పంగతో వున్న కర్ర
రాచెయ్యి : విస్తురాయి పై కర్ర
రాచ్చిప్ప : రాతిచిప్ప

రాచ్చెసి : రాక్షసి
రాజ పని : శ్రేష్ఠమైన మాట
రాజ పూజితంగ : బ్రహ్మాండంగా, రాజుల చేత పూజించ బడినంత గౌరవంగా
రాజనాలు : మంచి బియ్యం
రాజన్న లోల్లు గొల్లల యాచకులు, గంగిరెద్దుల వాళ్ళు
రాజా గునం : రాజు గుణం, భారీ గుణం
రాజా బతుకు : రాజు లాంటి హాయి గొల్పు జీవితం
రాజిర్కం : రాజరికం, పెత్తనం
రాజు లేని తండ : నాధుడు లేని రాజ్యం
రాజుల పుట్టు వడి మహారాజులాంటి పుటుక, రాచపుట్టువు
రాజేశురాలు, రాయేసురాలు : రజస్వల
రాజేసుడు : పొయ్యి అంటించడం, రాజిల్లడం, వేములవాడ రాజరాజేశ్వరుడు
రాజ్ గోండ్లు : గిరిజన జాతి
రాటు : బావి నుండి నీళ్ళను తెచ్చు రాట్నం లాంటి సాధనం(రాట్టై–తమిళం)
రాటు దేలుడు : నెగ్గుకు రావడం, అన్నిటినీ తట్టుకునే స్థితికి రావడం
రాత : తల రాత
రాత పూతలు : రాత కోతలు
రాత మంచిగ అదుక్క రాక పోవుడు : చెడ్డ రాత తెచ్చుకోవడం
రాతం : ఎల్లప్పుడు, అనారతం
రాతెండి : సీమెండి
రాత్ కీ రాని : నైట్ క్వీన్
రాత్త : వీధి, దారి
రానీకి : రావడానికి
రాను పోను కర్చులు : అప్ అండ్ డౌన్ ఛార్జీలు
రామ గోస : రాముడనుభవించిన బాధలాంటిది
రామ రావన వుద్దెం : సంకుల సమరం
రామ సక్కదనం : రాముని లాంటి అందం
రామ సక్కని పిల్ల : రాముని అందం లాంటి, రామచిలుక లాంటి పిల్ల
రామా కృష్టా అనుడు : ఆధ్యాత్మిక చింతనతో కాలం గడపడం
రామాండెం : రామాయణం
రాముడెవలో రాకాశి ఎవలో : భవిష్యత్తు తెలియని స్థితి, నందో రాజా భవిష్యతి
రామ్ములక్కాయలు టమాటాకాయల్లాంటివి(చిన్నవి)
రాయసోంటి మనిషి : గట్టివాడు, ఎన్నింటినో తట్టుకోగల స్థితప్రజ్ఞుడు
రాల్ల కమ్మలు : కమ్మ పంజులు, పంజుల కమ్మలు
రాల్ల వాన : వడగళ్ళ వాన
రాల్లు దింటె అరిగే వైసు : పడుచు ప్రాయం
రావట్టు కొనుడు : తీసుకోవడం
రాషన్ : నెలకు సరిపడా తెచ్చిన దినుసులు, రేషన్
రాస కార్యం : రాజకార్యం, రాచకార్యం
రాస పుండు : రాచ వ్రణం, క్యాన్సర్
రానుకోని వూనుకోని తిర్గుడు : మరీ సన్నిహితంగా తిరగడం
రాసేది రాసుడు : అదే పనిగా రాయడం
రికాం : విశ్రాంతి , తీరిక
రికాం లేకుంట : నిర్విరామంగా, అవిశ్రాంతంగా
రికాబు(ప) : పళ్ళెం(చిన్నది?)
రిక్క : పువ్వుదళం, ఆకుదళం, పూరేకు
రిబ్బుడు : పూలు ఆకులు ఒక రకంగా తుంచడం
రిల్లలు : రెమ్మలు
రిల్లలు, రిల్లెలు వడుడు(కాల్లు) : అదే పనిగా కూచోవడం వల్ల కాళ్ళు పట్టినట్లు ఉండడం
రిల్లిచ్చుడు(ముక్కు) : ఎగరేయడం
రిల్లుడు : ఆకు లాంటివి తెంపడం
రివ రివ అనుడు : నిగ నిగ లాడడం
రీతి లేదు తర్వాయి లేదు : రీతీ రివాజు లేదు
రుంగు రుంగుల ఎంటికెలు : ఉంగరాల జుత్తు
రుకాయించుడు : ఆపడం
రుక్కవ్వ : రుక్మిణమ్మ
రుక్మత్ : రోగం, రుగ్మత
రుక్సత్ (అ) : సెలవు, తీరిక
రుచ్చాలు . (భారీ) వృక్షాలు

రుదం : రుణం
రుత్వం : వట్రువసుడి
రుద : వృథా
రుదయం : హృదయం
రుబాబు : పొగరు, గర్వం, ఆడంబరం
రుబ్బు రవుతు : రుబ్బు రాయి
రుమాలు(ప) : తలపాగా
రువ్వడి, రుబ్బడి : వేగం, రాయి, రువ్వేవడి?
రుస్తుం : సాహసి
రూటికి లేదు పాటికి లేదు : ఎందుకూ కొరగాకుండా పోవడం, రూఢికీ పాడికీ(న్యాయానికీ) లేకపోవడం
రూపు, రూపం : ఆకారం, అందం, రూపం
రూప్కంగ : రూపంలో
రూబడిచ్చుడు . వ్యక్తి సమక్షంలో నేరనిర్ధారణ చేయడం
రూల్ కట్టె : రూళ్ళకర్ర
రెండు కాళ్ల పిల్లి : మనిషి
రెండు చుక్కలు : ఎనిమిదణాలు(చుక్క= పావలా)
రెండు పైసల మిత్తి : 2 శాతం వడ్డీ
రెండు మూతుల పాము : తటస్థుడు, గోడమీది పిల్లి, ఇరుదల పాము
రెండుగ జీరుత : నిలువునా చీరి పారేస్తానని బెదిరించడం
రెండేళ్లకు వచ్చుడు : దొడ్డికి రావడం
రెండో సమందం · పునర్వివాహం(పురుషునికి?)
రెక్క లిరిగినట్లు అవుడు : కుడి భుజం పోయినట్లు కావడం
రెక్కకు బొక్కకు ఆసర . చేదోడు వాదోడు
రెక్కలు : చేతులు
రెక్కలు బొక్కలు తెల్ల వడుడు : రెక్కలు ముక్కలయిపోవడం
రెక్కలు సల్లగుండుడు : ఆరోగ్యంగా అయుష్మంతుడయి వుండడం(మా ఆయన రెక్కలు సల్లగుంటే ఈ బాకీలన్ని తీరుతయి)
రెట్టలు : చేతులు(భుజాలు), రెక్కలు
రెడ్డి పెరుగుల బుడ్డి · సామెత
రెడ్డిర్కం : రెడ్డి కులస్తుల పెత్తనం
రెప్ప గొట్టకుంట : కన్నార్పకుండా
రెప్పలు గొట్టుడు : కళ్ళు తాటించడం
రెమ్మ : చిన్న కొమ్మ
రే గాలుపు . ఇటుకలు మొదలైనవి సగమే కాలడం(అరకాలుపు)
రే చీకట్లు(బహువచనాంతం) : రేచీకటి
రేకు : గుడ్డ
రేగుతున్నాదిరా ?(చెడు అర్థంలో) : చెలరేగుతుందారా?
రేజర్ పత్తి : బ్లేడు?
రేతి : ఇసుక?
రేని పండు : రేగుపండు, రేక్కాయ
రేలు గాడి, రైలు గాడి : రైలు బండి
రేవ, ర్యావ : గోడలపై పూసే ఒక రకం మన్ను, గార?
రేవు కచ్చుడు : కాస్త బాగుపడడం, గట్టెక్కడం
రేవు రేవున పెట్టి తిట్టుకునుడు : నువ్వంత అంటే నువ్వెంత అని రక రకాలుగా తిట్టి పోసుకోవడం
రేష గొండి మనిషి : పౌరుషవంతుడు
రేషం : పౌరుషం, ఆత్మాభిమానం, రోషం, ఉక్రోషం
రైకె : రవిక, జాకెట్టు
రైను వెట్టుడు : కుదువ బెట్టడం
రైలు బొగ్గు . నేలబొగ్గు
రొం బొచ్చె : ఉరము
రొండి : నడుము, కటి
రొండు : రెండు
రొండు మూడు ముచ్చెట్లల్ల : టూకీగా
రొచ్చు రొచ్చు : బురద బురద(మలమూత్రశాలలో)
రొడ్డు : చాలా పుల్లనిది
రొప్పుడు : బండి నడపడం
రొష్టు · గలీజు?అలసట?
రోక : ప్రామిసరీ నోటు, పత్రం
రోకలి బండ · రోకలి, కన్నచిన్నది (అడుగున పొన్ను లేనిది)
రోకు : వాలకం, మూడ్
రోగం : జబ్బు, వ్యాధి

రోగం దిరుగుడు : శాస్తి జరగడం, గుణపారం కావడం
రోగం బడుడు : తెగులు సోకడం
రోగం రొష్టు : రోగం, బలహీనత మొదలైనవి
రోగపోడు : వ్యాధి గ్రస్తుడు, రోగిష్టి(వెధవ)
రోజా(ప) : తురకల ఉపవాస వ్రతం
రోజులు (బెల్లం) : ముద్దలు(పిడకల ఆకారంలో వుంటె)
రోటీ మిటాయి : పచ్చడి
రోడ్లాం : కల్వర్టు
రోత : అశుభ్రం, మలం, విరక్తి, అసహ్యం
రోతిరి : ఆటలో అబద్ధం
రోని : రోహిణి
రోమ రోమాన . అణువణునా
రోమాలు నిక్కపొడ్సుడు : రోమాంచ కల్గడం
రోయి రోయి అచ్చుడు : రోత అనిపించడం?
రౌతం : రక్తం
రౌతు : రాయి, శకట రేఫం
రౌతెండి : సీమవెండి
ర్యాక : ముంజికాయలు మొదలైనవి కట్టడానికి తాటి ఆకులతో ప్రత్యేకంగా తయారుచేసినది, రేక
ర్యాగడి : రేగడి

## ల

ల, లె : లో
లంక పిండి : లంకలు అనే ఒక రకమైన పప్పు జాతి పిండి
లంకంత కొంప . పెద్ద ఇల్లు
లంకె పీట : పశువుల మెడలో తగిలించేది
లంగ : దుర్మార్గుడు
లంగ తనం : దుర్మార్గం
లంగ పొగ లేసుడు : పెద్ద గొడవ మొదలవడం
లంగ సోపతులు . చెడ్డ సహవాసాలు
లంగని దొంగని జూసినోడు : అన్నీ తెల్సిన వాడు
లంగా లవుడా బగవాన్ దాస్ : LLBకి full form యిలా చెబుతారు తమాషాగా
లంగోటి దోస్తు . చిన్ననాటి స్నేహితుడు
లంగోటి(ప) : కట్ డ్రాయర్
లంజిర్కం : వేశ్యావృత్తి
లంజె కాన : లంజదానా అని తిట్టడం?
లంజొడుక : లంజకొడుకా
లండు : సోమరి
లంద, లందె : చనిపోయిన పశువులను వేసే గుంత(తోళ్ళు నాన బెడతారు)
లంబ చోద : చాట భారతం, ఒడ్డూ పొడుగు
లంబడి సుట్టిర్కం : కల్సినప్పుడే ఆత్మీయత ప్రదర్శించడం
లంబుకు లంబు : దృఢకాయుడు, పొడుగరి
లకెల్లి : లోంచి
లకోట : పెద్ద పార్సెల్ కవరు
లక్క పోసుడు : కుండలు మొదలైన వాటి లోపలి భాగాల్లో కరిగించిన లక్క పట్టించడం
లక్కి దువ్వ ఆట : చీట్ల పేక ఆటలో ఒక రకం
లక్కిల వడుడు : తంతే పరుపుల బుట్టలో పడ్డట్టు అదృష్టం పండడం
లక్పతి : లక్షాధికారి
లక్ష తొంబై : సవాలక్ష
లక్ష తొంబై తొమ్మిది : సవాలక్ష
లగాంచి : లగాయించి, వేగంగా
లగు : ఎరుపు, బలం(లహు-రక్తం-హిందీలో)
లగ్గ : నవనవలాడే చక్కని రేగుపండు, అమ్మాయి మొదలైనవి, పిట్ట
లగ్గం : లగ్నం, పెళ్ళి
లగ్గాలు మూర్తాలు : వివాహాదులు
లగ్గుడం : లగ్నం
లచ్చ : లక్ష
లచ్చి పెండ్లి బుచ్చి సావు కచ్చినట్లు : సుబ్బి పెళ్ళి ఎంకి చావు కొచ్చినట్లు
లచ్చింకల : లక్ష్మీ దేవి కళ
లచ్చిందేవి : లక్ష్మీదేవి
లచ్చింపతి : లక్ష్మీపతి
లచ్చింబాంబు : లక్ష్మీబాంబు
లచ్చిమి రాంగ తడుకడ్డం బెట్టినట్టు . సిరి రా మోకాలొడ్డినట్లు
లటుక్కున : గబుక్కున
లట్టు పొట్టు మాట్లాడుడు : యధేచ్ఛగా

నోటికొచ్చిందల్లా మాట్లాడడం
లడాంగురం బొడాంగురం : దుస్తులు చాలా వదులుగా వుండడం
లడాయి : కొట్లాట
లడ్గరం బొడ్గరం : వదులొదులు, పొడువు కూడా(చాలా లూజు అని)
లడ్డూలు : లాడూలు, లడ్లు
లత్కోర్ మనిషి : దరిద్రుడు
లత్త : దరిద్రం, శని, అపద, దెబ్బ
లద్ది : ఒంటె, ఏనుగు, గాడిద, గుర్రాల మలం
లద్ది లద్ది : మెత్తమెత్తగా
లపంగ(ప) : లంగ
లపోటు గాడు : చెడ్డవాడు?
లప్ప లప్ప తినుడు : తొందర తొందరగా తినడం
లప్పం : కర్రల సందుల్లో నింపే ప్లాస్టర్
లబ్బ లబ్బ మొత్తుకునుడు : లబో దిబో మనడం
లబ్బర్ : రబ్బర్
లమ్ డీ : ఒక తిట్టు
లవు, లావు : బాగుగా
లవుడ గాడు : తిట్టుపదం
లష్కర్(అ) : సికింద్రాబాద్., సైన్యం
లాకలు, ల్యాకలు : మొలకలు, నేత కార్మికులు సరి చేయుటకు వాడు కంక బద్దలు
లాక్ : లక్ష
లాగం : అలుసు
లాగు : ప్యాంటు, పంట్లాం
లాగోడి : పెట్టుబడి, లాగుబడి
లాచార్ : లోకువ, తక్కువ తినడం, నాదాన్ ?
లాటిచ్చుడు : రొట్టెలను బేలన్ కోలతో లాగించడం
లాట్ సాబ్ : ఆఫీసరు లాంటి గౌరవనీయుడు (Lord సాహెబ్ ?)
లాట్నా . రొట్టెల కోల
లాడు : గారాబం
లాత్ : తన్ను
లాపత్త : అడ్రస్ లేకుండా పోవడం
లాపర్వ : నిర్లక్ష్యం
లాభం గువ్వల కచ్చుడు . మొత్తం నష్ట పోవడం
లాయి లప్ప : నీళ్ళతో నింపిన బెలూన్ దీంతో పిల్లలు ఆడుకుంటారు
లాల : నీళ్ళు(లాలాజలంలోంచి వచ్చి వుండవచ్చు)
లాలూచి : కక్కుర్తి
లాల్ (ప) : ఎర్రని
లాల్ సలాం · ఎర్రెర్రని దండాలు
లావు లావు : చాలా చాలా
లాసిగ : బిగ్గరగా, గట్టిగా
లింగు లిట్కు మనుకుంట ఒక్కడే వచ్చుడు : ఏకాకిగా రావడం
లిక్కి : చిన్న కొడవలి
లిఫాప(అ) : కవర్
లిబ్బి : నిధి, నిక్షేపం
లీల్లు : నీళ్ళు
లుక లుక అవుడు : వదులు కావడం
లుచ్చగాడు : తుచ్ఛుడు
లూటి, లూటి మాప్ : నష్టం, పంట అయినాక పశువులతో మేపడం
లెంక : లంకె
లెంకుడు : వెతకడం, నెముకుట
లెక్క : వలె
లెక్క పక్కలు : లెక్కలు
లెక్క పత్రం : పద్ధతీ పాడూ , రీతి రివాజూ
లెల్లె పాట : బృందగానం?(బైండ్ల వారు పాడు పాట)
లెవ్వు : లేవు(నా దగ్గెర నువ్వడిగినన్ని పైసలు లెవ్వు), లెగు(అరేయ్ లెవ్వు... చాన పొద్దయింది)
లే వట్టుడు : లేపడం
లే(దు) : లా(కనిపించలా మొదలైనవి)
లేకి (లేకిడి) బుద్దులు : లేకిబుద్ధులు, పరిగ ఏరుకొని తినేవారు
లేకుంట : లేకుండా, లేకోకుండా
లేడియ : రేడియో
లేనోడు లెవ్వనోడు అందరు : అందరూ
లేనోల్లు : పేదలు
లేపేసుడు : చంపడం
లేమిడోల్లు · లేనివాళ్ళు
లేసుడు(దుమ్ము) : రేగడం(దుమ్ము)

లై(ప) : గోధుమ పిండితో వుడక బెట్టిన జిగురు లాంటిది
లైట్ గొట్టుడు : బీటేయడం
లొంక : గుట్టల మీద సహజంగా ఏర్పడిన నీళ్ళ గుంట
లొంత, లొంద : గుంత, లొంట
లొట పెట : ఒంటె, లొట్టియ
లొటాక : కవరు, సుదీర్ఘమైన ఉత్తరం, పెద్ద కవరు
లొట్ట : డొల్ల, బోలు, పాత్రలు కిందపడగానే పోయిన లొట్ట, సొట్ట
లొట్ట కండ్లు : లోపలికి పోయిన కండ్లు
లొట్ట పీసు : ఒక రకమైన చెట్టు
లొట్ట పీసు మాసపత్రి : సింగినాదం జీలకర్ర
లొట్టలు : గుటకలు
లొట్టి : కల్లు కుండ
లొట్టి మీది కాకి : బాగా వదరే వాడు
లొద కొట్టుడు : కడుపంతా కలియబెట్టినట్లు కావడం, చేపలు పట్టేముందు మడుగులోనున్న నీటిని కలియబెట్టినట్లు
లొద లొద వదురుడు : అతిగా వాగడం
లొల్లి : అల్లరి
లోక బాద : లోకులబాధ(నలుగురి వల్ల కలిగే బాధ)
లోకం తోని లొట లొట నలుగురి తోని నారాయన : మందిలో గోవిందా
లోకమ్మీద : లోకంలో
లోకులు : జనం, ప్రపంచం
లోట : ఒక పాత్ర
లోటీసు : నోటీష్
లోటు : నోటు
లోతు పాతులు : అనుపానులు?
లోపర్ గాడు : దుర్మార్గుడు
లోపలి వాకిలి : లోగిలి
లోపలికి పోవుడు : నష్టపోవడం
లోపుడు : కడుపంతా కలియ బెట్టినట్లు కావడం
ల్యాగ : లేగ
ల్యాగదూడ : లేదూడ
ల్యాత : లేత

# వ

వంక : లోపం, దోషం, సాకు, వంపు
వంకర టింకర : వంకర కొంకర
వంకర పప్పు : రొయ్యలు (వైష్ణవుల పరిభాష?)
వంకర బుద్ది : వక్రబుద్ధి
వంకర మాటలు : వ్యంగ్య వచనాలు
వంకుంగరం : ఉంకుటుంగరం
వంగ లేనోడు : పని ఇష్టపడని సోమరి
వంగ వెట్టుడు : మనిషితో పని చేయించుకోవడం
వంగితె మాయం జేసుడు : పెద్ద మోసం, నిశితమైన తెలివి(వంగితే చాలు వృషణాలను మాయం చేయడం), పశ్యతోహరుడు లాంటి మాట
వంగుడుయ్యాల : నులకతో నేసిన తూగు టూయల
వంటలకు పోవుడు : వనభోజనాలు
వందు : ఒంద్రు
వంతన : వంతున?అచారం
వంతు : అదృష్టం
వంతుకు : మొక్కుబడిగా, బదులుగా(మనస్ఫూర్తిగా కాకపోవడం)
వందురు, వంపు : పల్లం, దిగుడు
వకాలత్ : ప్లీడరీ
వకీలు(అ) : ప్లీడర్, న్యాయవాది
వక్కలు : ముక్కలు, భాగాలు
వక్కి పోవుడు : వాడి పోవడం
వగల ఏడ్పు : కపట శోకం
వచ్చి రాని ఏడ్పు : కపటశోకం
వచ్చిండు : వచ్చాడు
వచ్చిన కాడికి : వచ్చినంత వరకు
వచ్చిన మటి : వచ్చింది కాబోలు, రావచ్చు
(వచ్చిన) మట్టె · రావచ్చు, వచ్చింది కాబోలు, వచ్చాడు కాబోలు
వజన్ (అ) : బరువు, తూకం
వట్టి : ఉత్త
వట్టి చాపలు . ఎండు చేపలు
వట్టిగనే : ఉచితంగా

వడి వెట్టుడు : మెలి వేయడం, బాధ కల్గించడం
వద్క లగ్గం : ఉపనయనం
వద్దన : వడ్డింపు
వద్పుడు(నీల్లు) : నీళ్ళు, కన్నీళ్ళు కార్చడం
వడ్లు పెరుగు కల్పినట్లు అవుడు : పొంతన లేని కలయిక
వడ్లోల్లు : వడ్రంగులు
వతన్ : మిరాసి?వారసత్వముగా వచ్చు ప్రభుత్వ ఉపాధి
వత్ (దాని) : (దాని) వలె
వద వద అవుడు(మస్తు) . వధ వధ కావడం, చంపినంత బాధ కలగడం
వదురుడు : వాగడం
వద్దంటె అద్దుకొని తినెటోడు : మూర్ఖుడు
వన్క లేదు జెన్క లేదు · వణకలేదు, తొణకలేదు
వన్కు పుచ్చుకునుడు : చలిపెట్టడం, భయపడడం
వన్నె : రంగు
వయ్యా · అయ్యా (ఏందివయ్యా అట్ల మాట్లాడుతవ్?) (భయ్యా నుండి వచ్చిందా?)
వయ్యి : పుస్తకం
వర దక్షిణ : వరకట్నం
వర పూజ : పెళ్లికి ముందు వరునికి జరిగే పూజ
వరక్ కాయిదం(అ) : పాలిథిన్ పేపర్
వరి పిండి . బియ్యప్పిండి
వరి రొట్టె : బియ్యపు పిండితో చేసిన రొట్టె
వరి సంది రెండు ఇళ్ళ గోడల మధ్యన గల చిన్న సంది (తమిళంలో 'వరి' అంటే 'పంక్తి')
వరుస జెరం : టైఫాయిడ్
వర్గులు : ఎండబెట్టిన కూరగాయల ముక్కలు
వర్జెం . వర్జ్యం
వల పోత : అదే పనిగా వలవలా విలపించడం
వల్దు : తండ్రి
వల్పట : కుడి వైపు, దాపట, వలపట
వల్ల : వలదు, వద్దు
వల్లి పోవుడు : వదలి పోవడం
వల్లు : జోస్యం, శకునం చూడ్డం
వశ పడది, వశెం కాదు : సాధ్యం కాదు, వల్ల కాదు, వశం కాదు
వస పిట్ట : వాగుడు కాయ
వసతి : సౌకర్యం
వస్తాద్ : గురువు, పహల్వాన్, మంగలి
వస్త్ర కాయిదం : వస్త్రగాలితం, వస్త్రంతో జల్లెడబట్టడం
వాండ్లు : వాళ్ళు
వాక గాదు (నీకు) · సరిపోదు
వాకిలి తొక్కుడు · ఇంటికి రావడం
వాగొడ్డు : ఏటిగట్టు
వాచకం : తెలుగువాచకం
వాజీబు (అ) : తగినట్లు వుండడం
వాటం : అవకాశం, వీలు
వాటా : భాగం
వాడ కట్టు · వాడ, వీధి
వాడె (చెరుకు) : చెరుకుగడలు తీయగా మిగిలిన ఆకులు
వాన : వర్షం
వాన కోయిల : చాతకం
వానో వరుపో : వానో కరువో (తమిళంలో వరప్పు అంటే కరువు)
వాపస్ చేసుడు : తిరిగివ్వడం
వాము : వామి
వామ్మో : అమ్మో
వాయి గట్టుడు : గిన్నెమూత తీసి దానికి గుడ్డ కట్టడం (గాలికి తగిలి అహారం చెడిపోకుండా వుండేందుకు), (వాయి అంటే తమిళంలో నోరు)
వాయి వరుసలు : వావి వరుసలు
వాయిలింపు : అవులింత
వాయిలు : దశలు ? సార్లు ? Rounds
వాయ్యో వావ్వో : కుయ్యో, మొర్రో
వార వారం : ప్రతివారం
వారీ : ఒరేయ్
వార్ కట్టె : ముల్లుగర్ర చివర తోలుపట్టి గలది, చెర్నాగోల? , సెలగోల?
వాలాయించి : కావాలని, ఉద్దేశ్యపూర్వకంగా
వాలు : మొగ్గు, వంపు

వాల్ : వాల్వ్
వాసన బియ్యం : బాస్మతీ వంటి బియ్యం
వాసర : బాసర, వ్యాసరాయుని నెలవు
విడిదిల్లు : విడిది గృహం
వీండ్లు : వీళ్ళు
వీడు వాని తోక : వాడే వీడు, అచ్చం వాడి లాగే వున్నాడు
వుద్ధి : ఆట జట్టులో సమవుజ్జీ లేనప్పుడు అతని బదులు ఆటాడే జట్టు నాయకుడు
వెయ్యి గుల్ల పూజారి : వెయ్యిండ్ల పూజారి
వేములవాడ : లేంబాల వాటిక, ఒకప్పటి పశ్చిమ చాళుక్యుల రాజధాని
వైకు వైకు మనుడు : వాంతులు చేసుకోవడం
వైనం : వంక, పద్ధతులు, వాయనం
వైనాల మనిషి : ఆచారాల మనిషి, తప్పు లెంచే మనిషి
వైపు : వాటం, ఉపాయం
వైరం : సరిజోడు, సరిగా కుదరడం, మందు, విరుగుడు మందు
వొశి, వైసు : వయస్సు

## శ

శంకు, శెంకు : కోటి కన్న పెద్ద సంఖ్య, శంఖం
శకుని : భారతంలో శకుని లాంటివాడు, దుష్టుడు
శనార్తి, శెనార్తి . శరణార్థి, నమస్కారం
శనేశిరం : శనేశ్వరం, శని
శరం (ప) : సిగ్గు
శరాబ్ (ప) : సారాయి, సారా
శర్నం : శరణం
శర్నం లేదు : ధోకా లేదు, అపాయం లేదు
శాంతం పట్టుడు : శాంతించడం
శాకం : కూర, మాంసం కూర
శాత : సేవ
శాతన : వెట్టిచాకిరి, సేవ, చేతన
శాత్రం (శాస్త్రం) : సామెత మరియు పొడుపుకథ
శాత్రానికి : శాస్త్రానికి, మచ్చుకు
శాది : పెండ్లి
శాన : చాలా
శాని అవుడు : రజస్వల కావడం
శాని మనుషులు : నాగరికులు
శానిగ : నాగరికంగా, నీటుగా
శాన్ గొట్టుడు : గొప్ప చూపడం
శాపం బెట్టుడు : శపించడం
శాబాష్ బండ, శాబాద్ బండ : నాపరాయి
శాయి : సిరా
శారెడు నీల్లకు పేడ్సుడు : ఉపాధికై వేదన చెందడం?
శాలె : పద్మసాలి
శావ / శేవ : సేవ (దేవునిది)
శావణ మాసం : శ్రావణం
శికం బూములు : నీరు ఎండి పోగా మిగిలిన చెరువులోని భూములు
శికాయెత్ (అ) : ఫిర్యాదు, నేరారోపణ
శికార్ (ప) : వేట
శికురం : శిఖరం
శికె : సిగ
శికెం : శిక్యం
శిట శిట : అయిష్టం, గులగుల
శిడెం పడది : ఏ, మాత్రం పడదు, క్షణం కూడా పడదు అని
శితాలమోలె : శీతలంగా, చల్లగా
శిత్పల పండు, శిత పల్క పండు : సీతాఫలం
శిదగ్గొట్టుడు : బంగారం మొదలైన వాటిని చితక్కొట్టడం (కావలసిన రీతిలో నగలు చేయించుకోవడానికి)
శిదల్ శిదల్ అవుడు : సీతాఫలం, టమాటాలు మొదలైన వళ్లు బాగావండి శిథిలమై పొడవడం
శిబ్బి : కుండలోంచి గంజి వార్చడానికి అడ్డుగా ఉంచే వెదురుతో అల్లిన వస్తువు
శిమ శిమ : వేసవిలో చెమట కాయలతో పెట్టే దురద
శిమంత, సిమంత : చీమంత, కాసింత
శిమాంట, సిమాంట : శివమాంట, శుభమా అని
శిరస్త : సంప్రదాయం, దారి?

శిరిశెనగ పప్పు : మైసూర్‌పప్పు
శిల్కు నవ్వు : అందమైన నవ్వు
శిల్కోలె వుండుడు : చిలుకలా అందంగా వుండడం
శివ సత్తి : పూనకం వచ్చిన భక్తురాలు, శివశక్తి
శివాయె : తప్పు, మినహా
శివారు : ఎల్ల
శీకులు : బావులు తవ్వే పెద్ద మేకులు, ధాన్యం బస్తాల్లోంచి మచ్చులు తీసే మేకులు
శీగుడ్డు : పొదగడానికి వేసిన గుడ్లలో పిల్లగా మారనిది, చివికి పాడైన గుడ్డు
శీమెండి : రాతెండి
శీర్కు : వాటా, సన్నగా పొడుగ్గా ఉండే అతితక్కువ వైశాల్యంగల భూభాగం
శీర్కలు శీర్కలు : చీలికలు పేలికలు
శీలం : శుచీ, సంప్రదాయం, నిష్ఠలు
శుండల్ , సొండల్ : గుగ్గిల్లు
శుక్రారం దేవమ్మ : ఒక గ్రామదేవత
శురు : ప్రారంభం (శురూ)
శురువు : శుచీ, శుభ్రం
శెంకిని, శెంకిలి : శంఖిని
శెంటెం మీద వెట్టుడు : లెక్కకు తీసుకొనక పోవడం, నిర్లక్ష్యం చేయడం
శెక : మంట, సెగ
శెకల్ (అ) : వాలకం, తీరు
శెక్కర : చక్కెర, శక్కర
శెక్కరచ్చుడు : కళ్లు తిరగడం, చక్కర్ రావడం. కళ్ళముందు చక్రంలా తిరగడం
శెట్టాయిన . సేర్ జీ, యజమాని
శెత్త బొక్కెనోలె అవుడు : చిక్కి శల్యం కావడం
శెద్ధ : శ్రద్ధ
శెన : చేపలు మొదలైన వాట్లోని గుడ్ల సమూహం
శెనాకత్ : వైద్యుడు, మొదలైన వారు పరీక్షించి ధృవీకరించడం
శెనిగెపప్పు : పచ్చి శెనగ పప్పు
శెనిగెపిండిల బియ్యం పిండి కల్పినట్లు . పువ్వుకు తావి అబ్బినట్లు
శెబల్ : ట్రిబుల్
శెబ్బాష్ (ప) : సెబాష్ , షహబాస్
శెమ ధర్మం : దయ, క్షమాధర్మం
శెరల వడ్డట్టు అవుడు . చెరలో పడ్డట్టు బాధపడడం
శెరీక్ . ప్రవేశం, అడ్మిషన్ , ఉపస్థితి
శెర్తు వట్టుడు : మరీ పరీక్షించడం
శెర్తు మనిషి : పంతం, మొండిచేసే వాడు
శెర్తు(అ) : పందెం, బెట్టు, నిబంధన
శెర్బత్ (అ) : నిమ్మరసం
శెల్ల : శాలువా, కండువా
శెవిన వెట్టుడు : చెవులొగ్గి వినడం
శేగ : శాఖ(సెక్షన్)
శేతాలం చేతబడి
శేరు గొట్టుడు : కోడె వృషణాల్ని గుద్ది ఎద్దును చేయడం
శేరు వటాకలు : దీపావళి టపాకాయల్లో గుదిగుచ్చినట్లు వుండే చిన్న చిన్న బాంబులు
శేవాలు : సేమ్యాలు
శోక్ : సోకు
శోబగ వుంది : అందంగా శోభాయమానంగా వైభవంగా ఉంది
శోబునాల బాయి : సోపానాల బావి
శోర్వ : రసం, సూప్
శ్రీకారం పెట్టిచ్చుడు : అక్షరాభ్యాసం చేయించడం
శ్రీమంతం : ఐశ్వర్యం
శ్రీరామ లంకల బోడ కోతి, శ్రీరామ కోతులల్ల బోడ కోతి : లెక్కలోకి రాదు అని చెప్పడం

## ష

షత్రంజీలు : జంపఖానాలు
షరి చేసుడు : ?
షామియాన(ప) : పెళ్ళి మొదలగు ఫంక్షన్ లలో నీడ కోసం వేసిన పెద్ద గుడారాల్లాంటిది, టెంట్
షామిల్ అవుడు : పాల్గొనడం
షుక్రియా : కృతజ్ఞతలు
షుభా : అనుమానం
షెటాకులు : స్లిప్పర్ చెప్పులు
షేక్ సిందులు : తలార్లు, సుంకర్లు, గ్రామ సేవకులు
షోలపురం శెద్దర్లు : శ్రేష్టమైన షోలాపూర్ లో

తయారైన బెడ్ షీట్లు

# స

స(స)తంత్రం : స్వతంత్రం, అధికారం (మిమ్ముల్ని అనే ససంత్రం ఉందా?)

సం(సాం)పర్దాయకం · సంప్రదాయకం

సం(సాం)బ్రాలు · వరిలో ఒక రకం

సంక : చంక

సంక నాకి పోతడు : పాడయి పోతాడు

సంక పాపలు · చంకలో అయ్యే ఒక రకమైన పుళ్ళు, మొక్కజొన్న కర్రకు పొత్తు

సంకలు : మధ్య ఇంటిని అనుకొని కట్టిన ఇంటి భాగాలు (త్రిశాల, చతుశ్శాల భవంతులలో ప్రక్కభాగాలు)

సంకురాత్రి, సంకురాతిరి : సంక్రాంతి

సంగం : గ్రామాల్లో కమ్యూనిస్టులు ఏర్పరచిన సంఘం

సంగడి పట్టుడు : టర్ను పట్టడం

సంగతి : సమాచారం, విషయం, సంఘటన

సంగీతం : వాలకం

సంగీతం బెట్టుడు : ఏడ్వడం

సంగె మర్ మర్ : పాల రాయి

సంచకారి : Advance, సంచకరువు

సంచాలం : సంచారం

సంటర్ల : ఢిల్లీలో, కేంద్రంలో, క్రేంద్రప్రభుత్వంలో, సెంటర్లో

సంటి పిల్లను పోదన చేసినట్లు : చంటి పిల్లను పోషణ చేసినట్లు

సంటోడు : చంటబ్బాయి, చంటి

సండాస్ : అశుద్ధం, మలం, మరుగుదొడ్డి

సంత : స్వంత, సొంత

సంతం : సొంతం

సంతటి : వంశం, సంతతి

సంతన : సంతానం, దగ్గర

సంతర్పన పెట్టుడు : వంచడం, దానం చేయడం(అన్నాదులు)

సంతవూరు, సంతూరు : స్వగ్రామం, సొంతవూరు, స్వస్థలం

సంత్రాలు : నారింజలు

సంద మామలు : ఒక రకం చేపలు

సందం : దహన సంస్కారాలు

సందాన : మానాన, చందాన, (నా సందాన నేను పోతుంటే నువ్వు అడ్డమచ్చుడెందుకు?)

సంది : వీధి, సందు, నుండి

సందు : అవకాశం, వీలు, సందర్భం

సందు బొందులు : సందులు గొందులు

సందుగ, సందూక్ (అ) : పెట్టె, సముద్రక(ము)

సందుల : (ఈ)మధ్య, , (ఈ)నడుమ

సందుల బొందు : నందట్లో నడేమియా అన్నట్లు,సందులో సందు

సందె కసువు : సందెవేళ ఊడ్చి వేసే చెత్తచెదారం

సందె గదు తీసుడు : సందెవేళ గడపలు పూజించడం

సందెడు : రెండు చేతుల సందుల్లో పట్ట గలిగినంత

సందెన పడుడు : బావి గిరక మీంచి తాడు సందున పడిపోవడం

సందెన బద్ద లెక్క ఉండుడు : చీపురు పుల్లలా ఉండడం

సందెల పడుడు : సందెవేళ కావడం

సంపతి : సంపద

సంపదనం : సంపాదన

సంబందం : పెళ్ళి

సంబందీకులు : బంధువులు

సంబడం : సంబరం

సంబావన : సంభావన

సంబురం : ఆనందం, సంబరం

సంసారం : కాపురం

సంసారి : పతివ్రత

సంస్కృతం మాట్లాడుడు : బూతు మాటలాడడం

సకల సంతోషం రాత్రికి ఉపాసం : సామెత

సకినాలు : చక్కిలాలు

సకులం : అన్నీ(వాడు లంగను దొంగను సకులం జూసిండు)

సకులం ముకులం : సకలం ( అన్నీ) ముకుళింప చేసుకుని కూచొనడం, బాసికం పట్టు,

బాసీపట్టు, బాసింపట్టు
సక్కంగ : తిన్నగ, చక్కగా, నేరుగా, అందంగా
సక్కదనం : అందం
సక్కనోడా? : మంచివాడు కాదని అర్థం
సక్తు(ప) : బలవంతం
సగ జెప్పుడు . అర్థం చేయిండం
సగ మవుడు(మనిషి) : కృశించడం
సగ వల్కుడు : సమర్థించడం
సగ వెట్టుడు : చక్కబెట్టడం, సర్దడం
సగం కడ్పుకు తినుడు : అర్ధాకలి
సగం మూడు వాల్లు : ముప్పాతిక, ముప్వీసం ముక్కాలు
సగమీదు గడ్సుడు : మధ్య వయస్కులై పోవడం
సచ్చి మూడు బుక్కల మన్ను బుక్కినా గని : ఎలాంటి పరిస్థితుల్లోనైనా అని
సచ్చి సర్గం జూడాలె బతికి బంబాయి జూడాలె : సామెత
సచ్చినోని ముడ్డి కిందికయితేంది మీది కయితేంది : సామెత
సచ్చెంగ · ధర్మంగా, నిజంగా
సజ(సజా) : శిక్ష
సజ్జ : ఇళ్ళలో అటక లాగా సిమెంటుతో కట్టినది(సజ్జ–శయ్య)
సట సట : చకచకా
సట్కకు సట్క ఉంది : దిట్టంగా, దృఢంగా వుంది (సటకా–కర్ర?)
సట్కున : చటుక్కున, వెంటనే(మరాఠీలో చట్ కన్)
సట్ట కాయ : తప్పకాయ
సట్ట పోవుడు : చేను చట్టపోవడం, గింజలు పట్టక పోవడం
సట్టం : వంశం
సట్టం ఎక్కిచ్చుడు : ఇంటి నిర్మాణంలో చట్రం ఎక్కించడం (దూలాలు, మొగురాలు, సరాలు)
సట్టి అమాస : సంక్రాంతికి ముందు వచ్చేది
సట్టు : బరువు, సెట్టు(Set), గ్రీసు లేదా కందెన వాడనందువల్ల బరువుగా తిరగడం
సడక్ : రోడ్డు
సడుగులు : కీళ్ళు, నడుం కీళ్ళు, జాయింట్లు
సడె సాతోల్లు : ఏడున్నర సంవత్సరాల శనిగాళ్ళు
సడెం గొట్టుడు : చేతికందినంత వరికట్టను తీసుకొని వడ్లు రాల్చడం
సడ్డకుడు : తోడల్లుడు
సడ్డమాలిన పని : అక్కరకు రాని పని
సడ్తి : బరువు
సతగతం : సతమతం
సతాయించుడు : వేధించడం
సత్కు సత్కు అవుడు : పెరుగు మొదలైనవి సరిగా తోడుకోక నీరు నీరు కావడం
సత్కుడు : చతికిలబడినట్లు నేల లోపలికి పోవడం
సత్త,సత్తువ, సతువ : హక్కు అధికారం, సత్తా(నాకు ఆ సత్త వుండె పటికనే గద అంటున్న)
సత్తు గిన్నెలు : తగరం గిన్నెలు
సత్తు ముద్దలు : మొక్కజొన్న పేలాలు మొదలైన వరి పిండితో బెల్లం లేదా చక్కెర నెయ్యి కలిపి చేసిన ముద్దలు
సత్తు(పిండి) : స్వత్వపు (పిండి),పెసరపప్పు నూకలు కలిపి చేసిన పిండి సక్తుః (పేలపిండి)
సత్తువ : బలం
సత్తె నారాయన పువ్వులు : ఒక రకం పూలు
సత్తె నారాయన పూజ : సత్యనారాయణ వ్రతం
సత్తె నాశనం : సర్వ నాశనం
సత్తె పూస : సత్యవంతుడు కాదని వ్యంగ్యంగా అనడం
సత్యం . మనం ఏదో మాట చెబుతుండగా ఎవరైనా తుమ్మితే వెంటనే సత్యం అంటారు అంటే తాము మాట్లాడింది నిజమని చెప్పడం, Conf rmat on
సదర, సదిరె : చదరంగా వున్న చిన్న చాప(తాటి)
సదరు : పొత్తు, ఉమ్మడి, ఫలానా, మొత్తం
సదర్ సాబ్, సదర్ ముదర్సిన్ : పెద్ద అధికారి, ప్రధానంగా H.M.
సదాట్ల : ఉమ్మడిగా
సదురుడు : సర్దడం(వర్ణ వ్యత్యయం)
సదువు సంక నాకి పోవుడు : సదువు చట్టు బండలు కావడం

సద్ది దిన్న రేవు తల్సుడు : కృతజ్ఞత ప్రకటించడం(తిన్న యింటి వాసాలు లెక్కించక పోవడం)
సద్దుల బతుకమ్మ : తెలంగాణలోని బతుకమ్మ పండుగ
సద్దులు : బతుకమ్మ పండుగ నాడు చేసే ఒక రకం ఆహార పదార్థం
సను ముక్కు : చను మొన
సన్ : సంవత్సరం
సన్గులు : ఐటమ్స్
సన్నతులు : తాకీదులు,సర్టిఫికేట్లు
సన్నపు పని : ఫినిషింగ్ టచ్ (భవన నిర్మాణంలో)
సన్నపోడు కాదు : ఘటికుడు
సన్వాలు : చను బాలు
సపా : చంపడం
సపాటకు సపాట వుండుడు : పటిష్టంగా వుందని చెప్పడం
సపాయోల్లు : వీధులూడ్చేవాళ్ళు
సపోటు : సపోర్టు, సమర్థన
సపోట్ వైర్ . కరెంటు స్తంభానికి పక్కన సపోర్టుగా నేలలో పాతినది
సప్టికట్లు : సర్టిఫికెట్లు
సప్పు : యాటలో తొడ మొదలైన కండ పట్టిన భాగాలు
సప్పరిచ్చుడు : కొట్టడం
సప్పిడి కూడు : ఉప్పుకారం లేని చప్పిడి కూడు
సప్పుడు చేసుడు : పెళ్ళిల్లో బాజా బజంత్రీలు మొదలైనవి చప్పుడు చేయడం, మాట్లాడడం
సప్పుడు జెయ్యక : నిశ్శబ్దంగా
సబ గతి ముచ్చట : చెప్పగల విషయం
సబ్జి : కూర
సబ్బండ వర్ణాలు : సమస్త జాతుల కులాల వాళ్ళు, సమస్త జనాలు
సబ్బి నాడు / సబ్బిసాయిర మండలం : కాకతీయుల కాలంలో ఇప్పటి కరీంనగర్ జిల్లా ప్రాంతం
సబ్బు : సోపు
సబ్యాకు : చెవి పోటుకు వాడే సబ్బి చెట్టు ఆకు
సమందం : సంబంధం
సమఝవుడు : అర్థం కావడం
సమదనం : సంతృప్తి, మనశ్శాంతి
సమరు : నూనె
సమర్త : రజస్వల
సముదాయించుడు : అర్థం చేయించడం, ఊరడించడం
సముద్దార్ : అర్థం చేసుకోగల వ్యక్తి(సమఝ్ దార్)
సమ్తి : సవతి (తెలంగాణలో పదాదిలో లేని ' వ 'బిందువుగా మారడం)
సమ్మక్క సారక్క : తెలంగాణలోని కాకతీయులకు వ్యతిరేకంగా కొట్లాడిన గిరిజన యువతులు, తల్లీ కూతుళ్ళు(రెండేళ్ళ కోసారి వీళ్ళ పేరున ఆసియా లోనే పెద్ద గిరిజన జాతర జరుగుతుంది)
సమ్మచ్చరం : సంవత్సరం
సమ్మతం : అంగీకారం, ఇష్టం
సయంగ : స్వయంగా
సయ్ (నేను) : సిద్ధం, తయారు(నేను)
సర సర : చకచకా(సరసర లింగావసరము చెల్లించి –పాల్కురికి)
సర సర చెయ్యి ఆడిచ్చుడు : గబగబా చేయడం
సరం : వాకిలి మొగరాలపై ఉండే కర్ర
సరంజాము : సామాను
సరస్పతి, సరాస్పతి : సరస్వతి
సరాతం : పెంకమీది రొట్టెలు మొదలైనవి తీయడానికి వాడే సాధనం(ఇనుముతో చేసినది)
సరాన పడుడు, సరం పడుడు, సరం దప్పుడు : పొల మారడం, పలక మారడం (స్వరం పడడం అన్నమాట)
సరాయం : సారం(ఆకులు మొదలైనవి)
సరాయించుడు : గొంతు సవరించడం
సరి పొద్దు : మిట్ట మధ్యాహ్నం
సరింగ, సరిగ్గ : సరిగా
సరికి సరి : వంటకాల్లో ఒకటికి ఒకటి పోయడం
సరిదంటు : సమౌజ్జీ, సరిజంట
సరుదు, సర్యద్దు : సరిహద్దు
సర్కారు తుమ్మ : పట్నం తుమ్మ

సర్కారు దవాకాన : ప్రభుత్వాసుపత్రి
సర్కారు బాయి : ఊర బావి
సర్కారు ముల్లె : పెట్టుబడి, మూలధనం
సర్కారు రీలు : సినిమా కన్న ముందు వేసే న్యూస్ రీలు
సర్కారు సవాలు : వేలం పాటలో మొదలు నిర్ణయించిన మొత్తం
సర్కారు(ప) : ప్రభుత్వం
సర్గం : స్వర్గం
సర్దారు : రాజు, సిక్కుమనిషి, పంజాబీ వ్యక్తి
సర్ది : జలుబు, రొంప
సర్పించ్చుడు (గొడ్డలి) · కొలిమిలో పెట్టి గొడ్డలి మొదలయిన వాటిని చరిపించి పదును పెట్టించడం
సర్ర సర్ర : త్వరత్వర
సర్రన : వెంటనే, త్వరగా
సర్రాసుగ : చక్కగా, నేరుగా, నిరభ్యంతరంగా, సలీసుగా?
సర్వ పిండి : గిన్నెలోపల చుట్టూ బియ్యపుపిండి మెత్తి వండినది
సర్సుడు : చరవడం, కొట్టడం, తినడం
సలన్నం : చద్దన్నం
సలా · సలహా
సలాం · నమస్కారం
సలాకలు : కటకటాలు, ఊచలు, ఇంటి నిర్మాణానికి వాడే ఐరన్
సలి పిడుగు మీద వడ్డట్టు పడుదు : అశనిపాతం
సలువ గల్ల ఊరు : ఆశ్రయం యివ్వగల ఊరు
సలువలు వచ్చుడు : అదే పనిగా పనిచేసినప్పుడు బాలెంతల ఒళ్ళు చల్లనవడం
సల్పు . వెడల్పుగా సన్నగా చీలదీసిన తల్పం లాంటి రాయి
సల్ల : మజ్జిగ
సల్ల ఉన్నదా : మజ్జిగ వున్నాయా?
సల్ల జెముటలు పోసుడు : ముచ్చెమటలు పోయడం
సల్ల పులుసు : చల్లలో కారం, ఉప్పు, పసుపు వేసి తాలింపు చేసినది
సల్ల మిర్పకాయలు : చల్లలో ఊరవేసిన మిరప కాయలు
సల్ల వడుదు : సాయంత్రం కావడం, ఎండ తగ్గి పోవడం, తినడం
సల్ల వూట : పొద్దుటిపూట, సాయంత్రం
సల్లగుండ(కడ్పు) : చల్లగా వుండనీ (కడుపు)
సల్లు : జల్లు
సల్లు గొట్టుడు : జల్లుతో తడవడం
సల్లు బిగి : పట్టువిడుపులు(సడలు బిగి)
సల్వ పెయ్యి · చల్లని శరీరం
సవ సవ . జ్వరసూచన
సవరచ్చన : సంరక్షణ
సవాడోలు : అంబారి(చవుడోలు)
సవారి కచ్చురం : ఎడ్లబండే కాని సవారీ చేయడానికి వీలుగా వుండేది
సవారు : స్వారీ
సవార్లు(ఎన్ని) : బిప్పులు, మనుషులు, పల్లకీ మొదలైనవి మోయువారు
సవాలు : ప్రశ్న, సమస్య
సవ్వ సేరు · 350 గ్రాములు
ససంత్రం : స్వాతంత్రం
సస్కాని : డబ్బు
సస్త (సస్తా) : చవక
సహి(అ) : సై , సత్యం
సా.. క్కగ పో : నేరుగా వెళ్ళు
సాంగీక, సాంగీకం : సాంఘిక శాస్త్రం
సాంచె నమూన, బెల్లం మొదలైనవాటి మూస
సాంతం : మొత్తం
సాంబ్రాలు : వడ్లలో శ్రేష్టమైన రకం
సాక . (మగ్రి) ఆకుతో కల్లు తాగడం, రక్తాదులు ధార పోయడం, తర్పణచేయడం(గుండె నెత్తురు మొదలైనవి)
సాకరి(బండ) : చాకిరేవు, చాకలి పని, చాకిరం
సాకిన్ : నివాసం
సాగ దోలుడు : బంధువులను మొదలైన వాళ్ళను పంపించి రావడం, వీడ్కోలు, సాగనంపడం
సాగ, శాగ . చేగ, చేవ

సాగి వచ్చుడు · పరిస్థితులు అనుకూలంగా వుండడం, తాము అనుకున్నది సాగించుకోవడం

సాగిచ్చుకునుడు . తనమాట, పని మొదలైనవి చెల్లించుకోవడం

సాగుమానం : సహగమనం

సాగువాటు అవుడు తొలకరి పిదప భూమి దున్నడం

సాజీర : జీలకర్ర లాంటి దినుసు

సాటిచ్చుడు : దండోరా వేయడం

సాటిల్లు : చతుశ్శాలలో ఎదురెదురు గదులు

సాటు : చాటు, మరుగు

సాటు మార్గంగ . రహస్యంగా

సాదు : ఉచ్చ, బహిష్టు సమయంలో కారే రక్తం

సాతాన : ఏదణాలు

సాతాని : చాత్తాద వైష్ణవులు

సాతుం : ఏడవతరగతి

సాత్ (సాతీ) ఇచ్చుడు · సహకరించడం, అనుకూలించడం

సాద సీద : నిరాడంబరం, సీదాసాదా

సాదనా శూరులు : సాధ్యకాదు, ఇంద్రజాలం వంటి విద్యలు ప్రదర్శించేవారు(పద్మశాలీలను ఆశ్రయించేవారు)

సాదర : సాధారణ ఖర్చులకు యిచ్చే డబ్బు(పై ఖర్చులకు, చిల్లర ఖర్చులకు)

సాదా (కాయిదం) . తెల్ల (కాయితం), సామాన్యమైన

సాది సవరచ్చున చేసుడు . పోషించి సంరక్షించడం

సాదుడు : పోషించడం, సాకడం

సాద్కం కోల్లు : పెంపకపు కోళ్ళు

సానసం : చాదస్తం

సాన్పు : కళ్ళాపి, అలుకు వేయుట(ముంగిట), వాకిట్లో, కలయంపి, చానపి

సాప శింపు : చిరిగిన చాప, చింకిచాప

సాపాటు : తిండి, భోజనం

సాపుగ(అ) : నున్నగా, పరిశుభ్రంగా, సమతలంగా

సాపెన : శాపనార్థాలు

సాప్ పట్టిచ్చుడు : ఆస్తి పాస్తులు మొదలైనవి పూర్తిగా ఖర్చుచేయడం

సాఫ్ సీద : నిక్కచ్చిగా, సరిగా

సాబ్ (అ) : గారు(సాహెబ్ నుండి వచ్చింది)

సాబ్దానాలు : సగ్గుబియ్యం

సామ నలుపు : చామనఛాయ

సామాండెం : సామాన్యం

సామాను : వృషణాలు

సామాన్య, సామాన్యం : సామాన్యశాస్త్రం

సామాన్లు(ప) : సరుకులు, సామగ్రి, సామాగ్రి

సాయ పప్పు : వేయించిన పెసర మొదలైన పప్పు

సాయ మాను : ప్రధాన గృహానికి అదనంగా వేసినది, వసారా, వంటశాల

సాయం : సహాయం

సాయంత్రి : సాయంత్రం

సాయిత : స్నేహం, సాయం

సాయిత్యం : స్వయంపాకానికి ఇవ్వడం

సాయిసుతం : శాశ్వతం

సార : సారాయి

సార పల్కులు : మొర్రి పళ్ళ గింజల్లోనివి, చాఱ పప్పు

సారంగి : సంగీత వాయిద్యం

సారమ్మ : పంతులమ్మ

సారాయం : సారం, రసం

సారికి ఎల్లుడు : వాహ్యాళికి వెళ్ళడం

సార్ : మాస్టారు

సార్కలు : చారలు(పులు)

సార్గం : వంటపని, అంట్లపని

సార్తకం : సార్థకత, సార్థక్యం

సార్వీసు : సర్వీసు(మోటారు)

సాలన్ కదాలు : కాళ్ళ కడియాలు (అల్లిక గలవి)

సాలా మూలా? : పద్ధతా పాడా?

సాలు : నాగేటి చాలు, సంప్రదాయం , పద్ధతి

సాలు(ప) : సంవత్సరం

సాలె : బడి, పాఠశాల, శాలె(కన్నడం)

సాలె గాడు : బావమరిది, బామ్మర్ది

సాలె పురుగు : సాలీడు

సావ సావ గొట్టుడు : చావగొట్టడం

సావధాన్ : అటెన్షన్

సావాసం : సహవాసం

సావు చేసుడు : చాలా కష్టపెట్టడం
సావు బతుకుల పని : సత్ఫలితమియ్యని, కాని పని
సావు బతుకులోడు : కొరగానోడు
సావు మర్నం అవుడు : చచ్చినట్లు కావడం, చాలా యిబ్బంది కావడం, చచ్చినంత పని అవ్వడం
సావుకారు : కోమటి, షావుకారు
సావుదల : అవసానదశ
సింగల్ : సింగిల్ టీ మొదలైనవి , ,సిగ్నల్
సింగారం, సుంగారం : శృంగారం, అలంకరించుకోవడం
సింగిడి : ఇంద్రధనస్సు, శింజిణి, హరివిల్లు
సించుకునుడు : చీదరించుకోవడం
సిందు మాదిగలు : చిందులు తొక్కుతూ నాటకాలు వేసే మాదిగలు (మాదిగలకు ఆశ్రిత కులం)
సికిలేటు : సిగరెట్టు
సికెల్ సికెలు పట్టుకునుడు : కేశాకేశిగా కొట్లాడ్డం, సిగపట్లు పట్టడం, కచాకచిగా పోట్లాడడం
సిగం : పూనకం, (శివంలోంచి వచ్చింది)
సిగ్గు : మోమాటం
సిగ్గు దప్పినోడు : సిగ్గు లేని వెధవ, లజ్జా విహీనుడు
సిగ్గు పోతు : మోమాటం మనిషి
సిటపోటలు : కొట్లాటలు
సిట్కున : వెంటనే
సిడీలు : మెట్లు
సిడె : బండికి మధ్యలో లావుగా వుండే పొడవాటి కర్ర
సిత పతాల్లం : చాలా లోతు(సుతల పాతాళాలు లేదా శీతల పాతాళాలు)
సితం : చాలా
సిత్తారి : చిత్తరువు
సిద్దె : దివిటీలపై నూనె పోసే పాత్ర
సిద్దోగం : సిద్ధి,యోగం, ఎల్లమ్మ తల్లికి చేసే ఉత్సవం, జాతర
సిన్న బతుకమ్మ : దుర్గాష్టమినాడు పెద్ద బతుకమ్మతో పాటు పేర్చేది
సిపాయి కర్రలు, ఉపకారి : బండి నొగలకింద పెట్టే కర్రలు, మూడు కాళ్ళు ఉన్న దుంగ (జాకీ వంటిది)
సిపాయి(ప) : మొనగాడు
సిపారసు : సిఫార్సు, రెకమండేషన్
సిమ్టి : సిమెంటు
సిమ్మటిల్లుడు : చెమ్మగిల్లడం, తేమ రావడం
సిర, సిరా : రవ్వ కేసరి, అల్వా (హల్వా)
సిరంగి/సిరంగం : శ్రీరంగం
సిరఫ్ (అ) : కేవలం
సిరి : సంపద
సిరి మంతం : సంపద
సిరి మంతుడు : శ్రీమంతుడు
సిరిసిల్ల : శ్రీశాల, సిరిసిల్ల
సిరిసెనగ పప్పు : ఎర్రగా వుండే తొందరగా వుడికే ఒకరకం పప్పు
సిర్ర(దప్పు) : దప్పు మీది కర్ర
సిర్వంతం : ఐశ్వర్యం(సిరిమంతం కావడం)
సిలక్ : మిగులు, బ్యాలన్సు
సిలివేరు : సిల్వర్, చిరువేరు
సిలేటు : స్లేటు
సిల్ల : పందుల్ని పొడిచే సాధనం
సీటి : సీటు(బస్సు మొదలైన వాటిది)
సీడు : హైబ్రిడ్
సీత రామ చిట్టీలు : కాపీ కొట్టడానికి చిన్నగా రాసుకున్న చీటీలు
సీతమ్మ చీర ఆరేసుకుంది : ఇంద్రధనస్సు అకాశంలో వెలిసినప్పుడు ఆ రంగుల్ని చూసి ఇలా అంటారు
సీద(సీదా) : నేరుగా, చక్కగా
సీన్మ, సైన్మ : సినిమా
సీపుత్రుడు : శ్రీపుత్రుడు(చెడు అర్థంలో)
సీమంతం : ఐశ్వర్యం
సీము పోసుదు : చీము పట్టడం
సీల : మేకు
సీల్ బంద్ : సీల్డు
సీస వక్కలు : గాజు ముక్కలు
సుంచు : మొక్కజొన్న పొత్తుల మీది జుత్తు
సుంచు కొసుడు : తుంచు కోవడం

సుంట : శుంఠ(తల్పంలోంచి సల్ప వచ్చినట్లు ఈ 'సుంట' తుంట లోంచి రావచ్చు. తుంట మొద్దు అంటారు కదా!)
సుండు : చుండు, చుంద్రు
సుండెలుక : చుంచెలుక
సుంది : నుండి
సుక : కూడా
సుకమత్తె మొకం గడుగ తీరది : సామెత
సుకూనగ : సుఖంగా, హాయిగా, సున్నితంగా
సుకోషి పానం సున్నిత ప్రాణం, సుఖానికి అలవడిన ప్రాణం
సుక్క కోడె : చుక్కలున్న ఎద్దు
సుక్క దెగి పడ్డట్టు : అరుదుగా, ఉల్కాపాతంలా
సుక్కల పర్వతం అంత ఎత్తు : చాలా ఎత్తు అని చెప్పడం. తారాస్థాయి, పరాకాష్ఠ
సుక్కలు గనవడుడు : తలప్రాణం తోకకు రావడం
సుక్కోలె వుంది : చాలా అందంగా చుక్కలా ఉంది
సుగ : కూడా
సుచ్చు : మీట (Switch)
సుట్ట తాగెటోడని ఇడిశి పెడితె పొగాకు నమిలిటోడు దొరికె : సామెత
సుట్ట దాగుడు(సిగరెట్టు , బీడి మొదలైనవి) : పొగ తాగడం
సుట్ట బట్ట : బరువు మోస్తున్నప్పుడు తలమీద గుండ్రంగా చుట్టి పెట్టుకునే గుడ్డ , గుడ్డచుట్ట
సుట్టాకులు : మోదుగాకులు, చుట్టలు చేసుకోవడానికి ఉపయోగించే ఆకులు
సుట్టి, సుట్టు చావుకి చెందిన అశౌచం, సూతకం
సుట్టు గిరాయించుడు : చుట్టుముట్టడం, ఘెరావ్ చేయడం
సుట్టు పక్కలోల్లు : ఇరుగూ పొరుగూ
సుట్టు పెట్టు, సుట్టు ముట్టు : చుట్టు పక్కలా
సుట్టూరుగ : చుట్టూరా, చుట్టూతా
సుట్లు : ప్రదక్షిణాలు
సుడి గాద్పు : సుడిగాలి
సుడి జుట్టుకునుడు : సుడిలో చిక్కుకున్నట్లు బాధలమయం కావడం
సుడి మీదుండుడు : పశువులు పొట్టతో వుండడం
సుత, సుతికె : కూడ(సహితంలోంచి వచ్చింది), సైతం
సుతారి : మేస్త్రి, తాపీ మనిషి
సుతులు గల్సుడు : శ్రుతులు కలవడం, (ఆధునిక పరిభాషలో Wave length కలవాలనీ, tune up కావాలనీ అంటున్నాం) ఒకే మాటకు ఒప్పందానికి రావడం(రహస్యం)
సుత్తి : స్తుతి
సుత్లాయించుడు : సవరించడం, కుదురుకోవడం
సుత్లి, సుత్ని, సుత్లి పొట్టె : పురికొన, జనపదారము
సుదురాయించుడు : తోచడం
సుద్ద · ముగ్గు వేయడానికి వాడే సున్నపుపొడి
సుద్ద కట్టు నీల్లు : బావి నీళ్ళలో సుద్ద కలిసి వున్న నీళ్ళు
సుద్ద పూస : శుద్ధమైనవాడు(వ్యంగ్యార్థం)
సుద్ద మొద్దు : శుద్ధమైన మొద్దు అనీ ఏమీ రాని మందబుద్ధి అనీ అర్థాలు
సుద్దరోల్లు, సూదరోల్లు : శూద్రులు
సునేర్ : సున్హారా... బంగారు రంగులో వున్న మెరుపు పొడి
సునో : స్నో
సునోగ్రం : సున్నితం
సున్నం ఏసుడు : వెల్లవేయడం
సున్నం దబ్బి : సున్నం కాయ
సున్నతులు : సున్తీలు
సుప్పనాతి : శూర్పణఖ
సుబా : మూడు జిల్లాల మేర
సుబూత్(అ) : సాక్ష్యం
సుబ్బు, సుబ్బన్న : సుబ్బరంగా తెలివిలేని వాడు
సుబ్యం : మెడ మొదలైన భాగాలపై వచ్చే ఒక ఫంగల్ వ్యాధి
సురసుర అనుడు(కడ్పుల) : ఆకలి కావడం
సురసుర కాలుడు(కాళ్ళు) : (కాళ్ళు) కాలడం
సురాయి : కూజా
సురుకు : వాత

సురుకు దల్గుడు కనువిప్పు కల్గడం
సురుకేసుడు, సురుకు లేసుడు · వాతలు పెట్టడం, వేసవి కాలంలో మూత్రం మంటగా రావడం, వచ్చినట్లు అనిపించి రాకపోవడం
సుర్ సుర్ బానాలు : కాకరొత్తులు
సుర్మ : కాటుక
సుర్మ(ప) · పెన్సిల్
సుర్రు మనుడు : కాలడం, ఆకలి కావడం
సులీషన్ అతికించడానికి వాడే సొల్యూషన్
సులుక్కు మనుడు . చురుక్కుమనడం(ముల్లు కుచ్చినప్పుడు చీముపోసి సులుక్కు సులుక్కు మంటుంది)
సులో . స్లో
సులోప్ స్లోప్, S ope
సుల్కు బరిగె . చురుక్కుమనిపించే సన్నటి బెత్తం, బరిక
సుల్తాను . రాజు
సుల్లి మాయె : డోంట్ కేర్
సువ్వ తోషన్
సువ్వర్ : ఒక తిట్టు-పంది అని అర్థం
సుస్తు, సుస్తి(సుస్తీ) అనారోగ్యం
సూచాయగ : చూచాయగా
సూటర్ · స్వెట్టర్
సూటి : గురి
సూటి వెట్టుడు · లైన్ వేయడం, లక్ష్యమును గురి చూడడం
సూటిగ · పరీక్షించినట్లు, సరిగా, కావాలని, చక్కగా
సూడ సక్కదనం అందం, సౌందర్యం చూడముచ్చట
సూడిది . గర్భంతో వున్న పశువులు మేక , గొర్జె మొదలైనవి
సూడు సూడు మన్నట్లు . పరీక్షించినట్లు
సూత్ మార్కాన్ · పెద్ద మొనగాడు
సూత్కం . మృతశౌచం
సూది : ఇంజక్షన్
సూది బంతులు : ఒక రకం బంతిపూలు
సూదిని ముల్లెగట్టి నట్టుండెటోడు అసాధ్యుడు
సూన్యం జేసుడు లెక్కలోకి తీసుకొనక పోవడం
సూరత్ : పరిస్థితి
సూరు(కొబ్బరి) . చూర్ణం
సూర్ మార్కాన్ పెద్ద మొనగాడు
సూర్లు గొట్టుడు ఈతలో విన్యాసం
సెంచెత : చెంచెత(దుడుకు స్వభావం గల స్త్రీ అని చెప్పడం)
సెగడి : బొగ్గుల కుంపటి
సెటారం మాట . చెడుమాట
సెదువాకం చేటు, చెడుమాట
సేంది : ఈత కల్లు
సేకదా : వంద ఒక్కంటికి
సేటు : 1 యజమాని, 2.శెట్టి(కోమటి)
సేత్ సింది : సుంకరి
సేదురు బాయి చేదబావి
సేపుడు : రొమ్ములోంచి పాలు కారడం
సేపులు(ప) : సీమరేగు పండ్లు, ఆపిల్స్
సేపోయి చే బదులు
సేరు : ఒక కొలత
సేర్దారు : పెద్ద జీతగాడు
సేవాలు · సేమ్యా
సేవాలు వారగొట్టుడు సేమ్యా ఉడికించడం
సై ఉండుడు(పిల్ల) . చక్కగా ఉండడం
సై సూసుడు : చవి చూడడం
సైండీలు : బూట్ల లాంటి ప్లాస్టిక్ చెప్పులు, Sandals
సైగ సంజ్ఞ
సైడ్ ఇచ్చుడు : సమర్థించడం, ముందున్న బండివాడు వెనకబండికి ముందుకు వెళ్ళ పొమ్మని దారివ్వడం
సైతాన్ (అ) : దయ్యం
సైదాము : పిండి
సైనాట్ సంకలపాప? చంకలో పాప వుందనీ ఆటనియమం పాటించలేననీ చెప్పడం(పిల్లల ఆటల్లో)
సైన్మ : సినిమా
సైమం సమయం

సైర : సైగ
సైర మీదుండేటోడు : స్పృహలో వుండడం(తాగినప్పటికీ) సంకేతానికి ఎదిరి చూస్తుండడం, కనుసన్నల్లో వుండేవాడు
సైర్ (అ) : వాహ్యాళి
సైసదు : ఇష్టపడదు, సహించదు
సైసు సైచు, సహించు, అగు, గుఱ్ఱపు బండి నడిపే వాడు
సొంగ కారుడు చొంగ కారడం
సొంటి . శుంఠి, శొంఠి
సొంపుడు . తోచడం
సొచ్చు కచ్చుడు · చొచ్చుకురావడం
సొచ్చుక పోవుడు · చొరవగా వెళ్ళడం, కలిసిపోవడం
సొచ్చుడు : దూరడం చొరడం, ప్రవేశించడం
సొజ్జె కజ్జికాయల్లో నింపే పదార్థం
సొట్ట పడుడు గుంతలు వడడం(బిందెలు, చెంపలు, కాళ్ళు మొదలైనవి సొట్ట వడడం)
సొడ సొడలు పోవుడు అలసిపోవడం, సొటసొటలు పోవడం
సొడ్లు : తిట్లు
సొన్నాయి : సన్నాయి, షహనాయి
సొన్నారి రోగం పెదాలు పలిగే పుళ్ళు
సొన్నారోల్లు స్వర్ణకారులు, కంసాలులు
సొప్పున పద్ధతిన, రేటున, చొప్పున
సొమ్మ : మూర్ఛరోగం(సొమ్మసిల్లడం–ఈ సొమ్మలోంచి వచ్చిందా?), కాకిసోమాల
సొమ్ము : సొత్తు
సొమ్ములు : నగలు
సొయి, సోయి · స్పృహ, స్వీయమైనది
సొర వడుడు : జొరవడడం
సొరంగం ఏసుడు, సొరె గొట్టుడు · చేతులు ముందుకు అనించి ఎత్తు ప్రదేశం నుండి అధో ముఖంగా బావి నీళ్ళలోకి దూకడం
సొరంగం పెట్టుడు బావుల్లోని రాళ్లను తొలచడానికి పేలుడు మందు పెట్టడం
సొరగాన్ ప్రధాన ద్వారపు తలుపులు వేసినాక అడ్డుగా ఉంచే కర్ర
సొరికె . గుహలాంటిది
సొర్రుడు . చొరడం ప్రవేశించడం
సొర్రుదల(ఊరు) : ఊరి ప్రవేశం, మొగుదల?
సొల్గుడు : తూలడం, సోలడం(పానం సొల్గుడు=ఒళ్ళు తూలడం)
సొల్లు · జొల్లు
సోంచాయించుడు : ఆలోచన చేయడం
సోంపు సోపు(తినేది)
సోకం బెట్టుకొని ఏడ్సుడు · అదే పనిగా ఏడ్వడం
సోకనాలు పెట్టుడు : శోకాలు పెట్టడం
సోకుల గిర్క : వన్నెల విసనకర్ర
సోకులు : షోకులు, స్టైల్స్
సోగి పచ్చళ్ళు పెట్టేటప్పుడు మామిడికాయలు మొదలైన ముక్కలు కల్పడానికి ముందుగా వేయించిన కారం, నువ్వులు, ఎచ్చాలు మొదలైన వాటి పొడులతో కలిపిన మిశ్రమం, మామిడిపచ్చళ్లలో ఒక రకం
సోడు, సోలెడు : తవ్వలో సగం
సోడె లాగులు · మోకాళ్ళవరకు ఉండే నెక్కర్లు, షార్ట్స్ (చౌడా=వెడల్పు)
సోదిచ్చుకచ్చుడు(పొక్కలకెల్లి) . శోధించుకు రావడం, ఆరా తీయడం, కూపీ లాగడం
సోద్యం(చేసుడు) : వింత, చోద్యం(చేయడం)
సోప, సోపాల . బడి
సోపతి : స్నేహం, సాపత్యం
సోపతి గాళ్ళు, సోపతోల్లు : స్నేహితులు, జతగాళ్ళు సావాసగాళ్ళు
సోమిడి : ఒక రోగం
సోర పిల్లగాడు · పడుచు పిల్లవాడు
సోర పోరగాండ్లు : యువకులు
సోర్తి : లంకె, సంబంధం, ఆరా, కూపీ
సోల్బాత : వరుసగా, 'క్యూ' మాదిరి
సోసలచ్చి పడిపోవుడు · శోషవచ్చిపడిపోవడం
సౌ : వంద
సౌట (గాడు) : చవట, గొడ్డుతనంగల, బక్క పలుచని, చవటాయ
సౌదమ్మ . ఒక గ్రామదేవత

సౌదు : చవిటి మన్ను

సౌదు భూములు · చవిటి పర్రలు

సౌదర్లు : ఒక రకం రెడ్డి కులస్తులు

సౌదలు : సరుకులు

సౌరం . క్షవరం · ఆడవాళ్ళు వెంట్రుకలతో కలిపి వేసుకునేది

సౌలత్ : సౌకర్యం, వసతి

స్తానం : స్నానం

స్నేయితం, స్నేహితం · స్నేహం

సుందరయ్య గ్రంథాలయ
A C No. 92720
హైదరాబాద్-500 044

TELANGAANA PADAKOSHAM

Dr. Nalimela Bhaskar



నేనెవరిని? నా జన్మభూమి ఏది? నా మాతృభాష ఏమిటి? నేను పుట్టి పెరిగిన ఊళ్ళో మాట్లాడిన భాష, ఊపిరి తీసుకున్న శ్వాసలేవి? నా బాల్యంలో నేను నామిత్రులతో ముచ్చటించిన మాటలేవి? అన్నీ ఏమై పోయినై? నా భాషకు నేనే ఎంతగా పరాయివాణ్ణయ్యాను? జన్మనిచ్చిన తల్లితో సంభాషించి, కడుపు గట్టుకొని సాది సంరక్షించిన తండ్రితో ముచ్చటించి, కుటుంబ సభ్యులతో మాట్లాడి, మిత్రబృందంతో అలవోకగా సల్లాపించిన నా సమస్త పదజాలం ఎక్కడ మరుగున పడింది? తొక్కు పలుకుల నుండి, నాకు ఊహ తెలిసిన నాటి నుండి నాలో ఒక అవిభాజ్య అంగమైన నా మాట యివాళ నా నోటే యింతగా తత్తరపడుతూ తడబడుతున్నదెందుకు? అన్నీ ప్రశ్నలే!

తెలంగాణ రచయితల వేదిక